Vol. VII
No. 5

31st August, 1978.
(Thursday)
9 Bhadra, 1900 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	PAGES
Oral Answers to Questions	.. 569
Short Notice Questions and Answers.	.. 593
Written Answers to Questions (Unstarred).	.. 602
Point of Information :	
re : Correspondence between Prime Minister and Chief Minister	.. 610
Matters under Rule 329 :	
(1) Increase in Price of the Bread due to lockout of the various Bakeries in the City	.. 611
(2) Malpractices in the admission of Students to the Industrial Training Institutes	.. 613
Calling Attention to Matters of Urgent Public Importance :	
re : Need to Regularise the Services of Assistant Agricultural Officers	.. 615
Message from the Council :	
Transmission of a copy of the A.P. Agricultural Produce and Livestock Market (Amendment) Bill, 1978	: 617
Papers Laid on the Table	.. 618
Papers Placed on the Table	
re : Statement showing the particulars of Dasabandam Inam Lands in Alur and Adoni	.. 618
Government Bill :	
The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1978	.. 632
Announcement :	
re : Joining of some Members in the Congress (I) Party	.. 720

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1980

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker :	..	Sri D. Kondiah Chowdary
Deputy Speaker :	..	Sri K. Prabhakar Reddy
Panel of Chairmen:	..	1. Sri A. Eswara Reddy
		2. Smt. M. N. Vijayalakshmi Devi
		3. Sri S. Alwar Das
		4. Sri K. B. Siddayya
		5. Sri S. Sambiah
		6. Sri K. Govinda Rao
Secretary :	..	Sri K. Sriramachari
Joint Secretary:	..	Sri E. Sadasiva Reddy
Deputy Secretary:	..	Sri D. L. Narasimham
Assistant Secretaries :	..	1. Sri M. Ramanadha Sastry
		2. Sri S. Purnananda Sastry
		3. Sri R. N. Sharma
		4. Sri Md. Ghouse Khan.
		5. Sri T.L. Balaram
		6 Sri M. Viswanatham
		7. Sri P. Bashaiah
		8. Sri A.V.G. Krishna Murthy
		9. Sri V. S. R. Sarma
Chief Reporter :	..	Sri Habeeb Abdur Rahman

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES,

OFFICIAL REPORT.

Twenty first Day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 31st August, 1978.

The House met at Half – Past Eight of the Clock.

[Mr. Speaker in Chair]

ORAL ANSWERS TO QUESTIONS

Withdrawal of Cheque drawal Powers from sarpanchs

357—

*1405 Q.—Sri V. Sobhanadreswara Rao (Vuyyuru):— will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the Government have withdrawn the cheque drawal powers from the sarpanchs; and

(b) if so, the reasons therefor?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి. (శ్రీ) ఎమ్. భాగారెడ్డి :—

(ఎ) వర్గీకరించని గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచులు, జీతాలను చెల్లించేందుకు తప్ప వేరే ఏ అవసరానికి జిల్లాపంచాయతీ అధికారి నుండి ముందుగా అనుమతి పొందనిదే పంచాయతీ నిధుల నుండి సొమ్ము తీసుకోకూడదని 1964, ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల చట్టమునకు గల రెండవ అనుసూచిలో జారీ అయిన నియమావళిలోని 49వ నియమం క్రింద ఉత్తరువులు జారీ చేయవలసిందిగా 1.3.1978 తేదీన జిల్లా పంచాయతీ అధికార్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.

(బి) గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్న సందర్భంగా డబ్బు దుర్వినియోగం కాకుండా జాగ్రత్త వహించేందుకు ఈ చర్య గైకొనబడింది. ఎన్నికలు వాయిదా పడటంతో ప్రభుత్వం ఈ ఆదేశాలను రద్దు చేసింది.

---

*An asterisk before tha name indicates confirmation by the member

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు :—ఆదేశాలను రద్దు చేసినట్లుగా పంపిన ఆర్డర్స్ ప్రిందివరకు కమ్యూనికేట్ అయ్యాయో లేదో పరిశీలించారా ?

(శ్రీ) యం. బాగారెడ్డి :—29-5-1978 నాడు ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. అందరకూ జారీ చేయబడ్డాయి ఎక్కడైనా చేరకపోతే వెంటనే తెలియ చేస్తాము. అందరకూ తెలియ పర్చవలసిందని కలెక్టర్లకు, డిస్ట్రిక్ట్ పంచాయితి ఆఫీసర్స్‌కు పంపాము.

(శ్రీ) యం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—28వ తేది సమితి సమావేశంలో 6 నుండి సర్‌పంచ్‌లకు చెక్‌పవర్స్ ఇవ్వలేదని చెప్పారు. ఉదయగిరి సమితిలో 6 సర్‌పంచ్‌లకు ఇవ్వలేదన్నారు. కారణం తెలియ చేస్తారా ?

(శ్రీ) యం. బాగారెడ్డి :—కలెక్టర్లకు జిల్లా పంచాయితీ ఆఫీసర్‌కు ఆర్డర్స్ పంపాము అక్కడకు పంపకపోతే వెంటనే పంపిస్తాము.

(శ్రీ) బి. శోభనాద్రీశ్వరరావు:— ప్రతి పంచాయతీ ఆఫీసుకు కమ్యూనికేట్ అయ్యాయో లేదో తెలిసుకుంటారా ?

(శ్రీ) యం. బాగారెడ్డి :—మళ్లీ రిమైండ్ చేస్తాము.

(శ్రీ) బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :— చెక్ డ్రాయింగ్ అధికారాలు ఇవ్వడం వల్ల ఫండ్స్ మిస్‌యూజ్ అవుతున్నట్లు, ఎక్కువడబ్బు చేసుకొని సొమ్ము చేసుకున్నట్లు తెలుస్తున్నది కనుక ఎన్నికలు అయిన తరువాత అయినా సర్‌పంచ్‌లకు ఇటువంటి అధికారం లేకుండా వేరే ఏవైనా ఆల్టర్నేటివ్ పద్ధతులను ఆలోచిస్తారా ?

(శ్రీ) యం. బాగారెడ్డి :—కొన్ని చోట్ల దుర్వినియోగం జరుగుతున్నది. అది గ్రహించే ప్రభుత్వం రద్దు చేసింది. ఎన్నికలు అయిన తరువాత, అవి డైరెక్టు ఎలక్షన్ కనుక మంచివారు వస్తారు., సద్వినియోగం చేస్తారనే అభిప్రాయంలో ప్రభుత్వం వుంది వారి అధికారాలను తీసుకోవాలని ప్రభుత్వం ఉద్దేశం కాదు ఎక్కడైనా దుర్వినియోగం జరుగుతున్నదని ప్రభుత్వానికి కంప్లయింట్స్ వస్తే ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకోవలసి ఉన్నది

Protected Water Supply Schemes for Ichapuram and Sompet

358—

*1652 Q.—Sri B. Venkatesam Sarma (Ichhapuram) :—Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) the stage at which the protected water supply schemes for Ichapuram and Sompeta Towns in Srikakulam District is standing at present ; and

(b) the action taken so far and probable time of completion?

(శ్రీ) ఎమ్ బాగారెడ్డి :—(ఎ) ఇచ్ఛాపురం, సోంపేట పట్టణాలకు రక్షిత నీటి సరఫరా పథకాలు ఏ కార్యక్రమం క్రింద ఇప్పటివరకు మంజూరు చేయబడ లేదు.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాలేదు.

శ్రీ యం. వి.పరాంకుశం (వుణుకూరు):—ఈ ప్రొజెక్టు వాటర్ సప్లయి స్కీములను ఏ క్రైటీరియా మీద మంజూరు చేస్తున్నారు రెంటిని చేపట్ట పోవడానికి కారణం ఏమిటి ?

శ్రీ యం. భాగారెడ్డి :—ఈ రెండూ డిఫికల్టీ ఉన్న ఏరియాలని ప్రభుత్వ దృష్టికి వచ్చిన మాట వాస్తవమే. వరల్డు బ్యాంకు లోన్ క్రింద చేర్చాలని ప్రభుత్వ ఉద్దేశం. కాని దానికి ఆలస్యం అవుతుందేమో, తొందరగా మంచి నీటిసరఫరా కలగ చేయాలనే ఉద్దేశంతో నార్మల్డు ప్రోగ్రాంలో తీసుకోబడతాయి. ఇచ్ఛాపురం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కంట్రిబ్యూషన్ చెల్లిస్తామని తీర్మానం చేసి పంపించారు. కాకినాడ సూపరెంటెండెంట్ ఇంజనీర్‌కు ఎస్టిమేట్స్ తయారు చేసి పంపాలని, నార్మల్ ప్రోగ్రాం క్రింద తీసుకోవాలని ఆర్డర్స్ పంపడం జరిగింది. సోంపేట ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పంచాయితీలో తీర్మానం పాస్ చేసి ఉద్దానం ఏరియా డిఫికల్టీ ఏరియాగా గుర్తించి కంపోజిట్ స్కీముగా తీసుకోవాలని నిర్ణయిస్తున్నాము.

శ్రీ ఎ. వాసుదేవరావు (కోదాడ) :—పొల్యుటెడ్ వాటర్ సప్లయి స్కీమును రాష్ట్రమొత్తం మీద అన్ని గ్రామాలకు వర్తింపచేయటానికి ఏదైనా కార్యక్రమం ప్రభుత్వం ముందు ఉన్నదా? క్రైటీరియా ప్రకారం సెలెక్ట్ చేస్తున్నారు? ఆవివరాలు టేబుల్ పై పెట్టిస్తారా?

శ్రీ యం. భాగారెడ్డి :—డిఫికల్టు ఏరియాస్ డిఫికల్టు గ్రామాల లిస్ట్ గత సంవత్సరం ప్రభుత్వం కేంద్రానికి పంపింది. కేంద్రం ఒకటిన్నర, రెండు సంవత్సరాలకు ముందు వున్న గ్రామాలవరకూ చేస్తారా. నల్గొండలో సుమారు 14 గ్రామాలు, గుంటూరులో 21 గ్రామాలు, కరీనగర్‌లో 8 గ్రామాలు పొల్యుటెడ్. గలచోట లెదర్లాండ్ ప్రభుత్వంచేబ్బు పోర్తివైడ్ చేస్తామని చెప్పడం జరిగింది. దానిక్రింద 8 కోట్ల రూపాయలతో ఒక ప్రోగ్రాం తయారుచేసి పొల్యుటెడ్ గల గ్రామాలలో స్కీములు తయారుచేసి ఇంప్లిమెంట్ చేస్తాము. దాని కొరకు ఒక డివిజను నాలుగు సబ్ డివిజను సాంక్షను చేయబడినవి. దానితో పాటు ప్రభుత్వం వరల్డ్ బ్యాంకు నుండి 80 కోట్లు అప్పు తీసుకొని ఎక్కడెక్కడైతే డిఫికల్టు ఏరియాస్ వున్నాయో ఆ ఏరియాస్‌లో డ్రింకింగ్ వాటరు సప్లయి చేయాలనే వుద్దేశము వుంది. ఇంతకుముందు డిస్ట్రిక్ట్ కలక్టర్సు నుండి కొన్ని లిస్టులు తెప్పించటం జరిగింది. జిల్లా పరిషత్తు డిఫికల్టు గ్రామాల లిస్టులను పంపించాయి. గౌరవ శాసన భ్యుల నుండి రిప్రజంటేషన్సు వస్తున్నాయి అవి అన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపురం) :— ప్రొజెక్టెడ్ వాటరు సప్లయి స్కీమ్సు ఏర్పాటు చేస్తున్నారు. చేసిన తరువాత మేంటెనెన్సు లేక నిరుపయోగముగా తయారు అవుతున్నాయి. వాటిని మేంటేన్ చేస్తారా ?

శ్రీ యం భాగారెడ్డి :—ముఖ్యంగా రాయలసీమలో అటువంటి స్కీమును చాలా తీసుకోవడం జరిగింది. మేంటెనెన్సు కొరకు ఆదాయాలు లేనటువంటి

పంచాయతీలు మన రాష్ట్రములో వున్నవి. ప్రొజెక్టెడ్ వాటరు సప్లయి కొరకు వాడే ఎలక్ట్రిసిటి 40 పైసలు పర్ యూనిట్ చెల్లించలేని పరిస్థితిలో అవి వున్నవి. పంచాయతిరాజ్ డిపార్టుమెంటు దీనిని టాకిల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నది. అగ్రికల్చర్‌కు 16, దీనికి 40 పైసలు ఏ విధంగా సర్దుకుపోవాలనేది ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. రాయలసీమలో కొన్ని స్కీముల మేంటెనెన్సు ప్రభుత్వం భరిస్తున్నది.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రాపూర్):— క్రితంసారి రక్షిత మంచినీటి పథకము గ్రామానికి ఒక కిలో మీటరు దూరము నుండి తెచ్చుకునే చోట్ల సింగిల్ పాయింటు డిస్ట్రిబ్యూషను పెట్టి ఏర్పాటు చేయాలని చేశారు. అవి అన్నీ సక్సస్‌ఫుల్‌గా పని చేయడం లేదు. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు ఎల్.ఐ.సి. వారు ఇవ్వడం ఫేల్ కావడం జరిగింది. ఇప్పుడు వరల్డ్ బ్యాంకు ఇవ్వడం జరుగుతుంది అంటున్నారు. సక్రమంగా వాటిని నిర్వహించడానికి చూస్తారా? రెండవది, గ్రామస్తులు ముందుకువచ్చి అయ్యే ఖర్చులో నాలుగవ వంతు కంట్రిబ్యూషను యిచ్చే చోట ప్రయారిటి యిస్తారా?

శ్రీ యం. భాగారెడ్డి:— మంచినీటి సరఫరా సమస్య మన రాష్ట్రములో చాల పెద్ద సమస్య. సంవత్సరములోనో ఆరు నెలల్లోనో పరిష్కారం అయ్యే సమస్య గాదు. రెండవది, ఫేల్ అయిన స్కీమ్ను వుంటే వాటిని సక్సస్‌ఫుల్‌గా చేయడానికి ప్రయత్నం చేస్తాం. కంట్రిబ్యూషను యిచ్చే చోట ప్రయారిటి వుంటుంది. కాని ఆర్థికంగా చాలా వెనుకబడిన ప్రాంతాలు వుంటే కంట్రిబ్యూషను యివ్వకపోతే ఆ గ్రామాలలో మంచినీటి సరఫరా చేయము అనే పద్ధతి కాదు.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి):—మా గుత్తి సమితి ఏరియాలో నీరు దొరకడం లేదు. మంత్రివర్యులు మా వూరికి వచ్చారు. మా ఏరియా చూశారు, డ్రింకింగ్ వాటరు సప్లయి కొరకు అక్కడక్కడ బోర్ వెల్స్ వేస్తే బురద వస్తున్నది. అటువంటి ఏరియాస్‌లో వేరే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. దాని విషయంలో శ్రద్ధ వహించడం లేదు. మంత్రిగారు ఆదేశాలు యిస్తారా?

శ్రీ యం. భాగారెడ్డి:— రాయలసీమ ప్రాంతములో మంచినీటి కొరత వున్న మాట వాస్తవం. గౌరవనీయ సభ్యులు కూడ ఆ విషయం నా దృష్టికి తెచ్చారు. కొన్ని గ్రామాలు నేను చూశాను. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కోల్లాపూర్):— మహబూబ్‌నగరు జిల్లాలో గినివార్ము ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో సెంట్రల్ ఎసిస్టెన్స్‌తో కొన్ని స్కీమ్ను తయారు చేయడానికి - ప్రొజెక్టెడ్ వాటరు సప్లయి స్కీమ్ను - రెండు సంవత్సరాల క్రింద ప్రతిపాదనలు పంపించారు. అవి శాంక్షన్ అయినట్లు లేదు. సెంట్రల్ ఎసిస్టెన్సు వస్తుందన్నారు. ఇంతవరకు రాలేదా?

శ్రీ యం. భాగారెడ్డి:— ఆ డీటేల్సు యిప్పుడు లేవు. గౌరవనీయ సభ్యులు చెప్పినట్లు మహబూబ్‌నగరులో స్టైప్స్ వెల్స్‌లో గినివార్ము వున్న మాట వాస్తవము. ఆ స్టైప్స్ వెల్స్‌ను మార్పు చేసి గినీవార్ము డిసీజ్‌ను తక్కువ

చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి ప్రొజెక్టెడ్ వాటరు వెల్స్ సాధ్యమవుతుందేమోనని కొల్లూరు ప్రాంతము గురించి రిపోర్టు చేసినప్పుడు చూస్తానని చెప్పాను.

(శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :—చాల ముఖ్య సమస్య మంచి నీరు దొరకని ప్రాంతములో మినీ వాటరు స్కీమ్ను పెట్టారు. ఇప్పుడు ఆగిపోతున్నవి. పంచాయతీలవద్ద డబ్బు లేదు. ప్రధాన లోపం ఏమంటే విద్యుచ్ఛక్తి రేట్లు ఎక్కువ వున్నవి. పంచాయతీలు భరించే పరిస్థితిలో లేవు. విద్యుచ్ఛక్తి రేట్లు, 40, 60 వున్నాయి. ఆ మంత్రిగారితో సమావేశము జరిపి తగ్గించడానికి చూడవచ్చు. ఆలస్యం జరగడానికి కారణం ఏమిటీ ఇప్పటికైనా ఆ సమస్యను తొందరగా పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తారా?

(శ్రీ యం. బాగారెడ్డి :— గ్రామ పంచాయతీలు మేంటేన్ చేయడానికి డబ్బు లేదనేది కొన్ని పంచాయతీల విషయములో వాస్తవమే. కొన్ని పంచాయతీలు డబ్బు వుండి మేంటేన్ చేయకపోతే ప్రభుత్వముకు వేరే మార్గం లేనందున వారి సోర్సెస్నుండి డిడక్టు చేసి యివ్వవలసి వస్తుందేమోనని అనుకుంటున్నాను. రెండవది, ఎలక్ట్రిసిటి విషయములో ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ప్రొజెక్టెడ్ వాటరు సప్లయి ముఖ్యమైనటువంటిది. ఆ విషయం ఆలోచన చేస్తుందని మనవి చేశాను.

(శ్రీ వి.వి. తిరుమలయ్య (వికారాబాద్) :—వికారాబాదు తాలూకాలో కొన్ని బావులు త్రవ్వి వున్నవి. వాటిని కంప్లీటు చేయడానికి తగు చర్య తీసుకుంటామని మంత్రిగారు హామీ యివ్వాలి.

(శ్రీ యం. బాగారెడ్డి :— వికారాబాదు తాలూకాతో కూడ మంచినీటి విషయములో డిఫికల్ట్ ఏరియాస్ వున్న మాట వాస్తవము. నాకు పర్సనల్గా తెలుసు. అక్కడ డిపార్టుమెంటల్ ఆఫీసర్సు తగు చర్య తీసుకుంటున్నారు. ఏవైనా స్కీమ్సు అమలు కాకపోతే గౌరవ సభ్యులు నా దృష్టికి తెస్తే చర్య తీసుకుంటాను.

(శ్రీ పోతిన చిన్న (విజయవాడ—వెస్ట్):— గ్రామాలకు మంచి నీటి సరఫరా చేయడమనే సమస్య వచ్చినప్పుడు విజయవాడ చుట్టుప్రక్కల వున్న అప్పారావుపేట, నైనవరం, మంగళాపురము గ్రామాలలో మంచినీటి కొరకు వెల్స్ వేయడానికి ప్రభుత్వం ఆదేశము యిచ్చిందా? ఏమి చేయబోతున్నారు? బావులు తీయిస్తామని పంచాయతి నుండి డబ్బు సాంక్షన్ అయినా తీయకుండ వుండడానికి గల కారణం ఏమిటీ? తీయించినామని చెప్పి పేమెంటు జరిగినట్లు కూడ వార్త వచ్చింది. ఏమైనా చేస్తారా? విశాఖపట్నం జిల్లాలో కూడ లక్ష్మీవారిపాలెం, పోతినపాలెంలలో బోరింగు వెల్స్ తీయడానికి ఏమైనా చేస్తారా? మంచినీటికొరకు చాల యిబ్బంది పడుతున్నారు.

(శ్రీ యం. బాగారెడ్డి:—ఈ ప్రశ్న ఇచ్ఛాపురము గురించి వచ్చింది. ప్రభుత్వానికి ప్రతి గ్రామములో మంచి నీటి సప్లయి చేయాలనే వుద్దేశము వుంది. ఇట్ యీజ్ ఫిక్వెన్ట్ ఆఫ్ ప్రయారిటి. ఎక్కడ యిబ్బంది ఎక్కువ వుంటే అక్కడ మొదట యివ్వాలి. అన్ని గ్రామాలకు యివ్వాలనే ఎంత మంచి వుద్దేశము

వున్నా ఫైనాన్సియల్ రీసోర్సెస్ అనే డ్రాబేక్ వుంది. ఈ సంవత్సరము కొన్ని వచ్చే సంవత్సరము కొన్ని మొత్తము అన్ని గ్రామాలకు ఏర్పాటు చేయాలనే ప్రభుత్వానికి వుంది. వారు ప్రత్యేకమైన గ్రామాల గురించి అడిగారు. ఆ సమాచారం నా వద్ద లేదు ప్రత్యేక ప్రశ్న వేస్తే చెబుతాను.

(శ్రీ పి. చిన్న :—డబ్బు లేదని చెప్పేకంటే ఉన్నటువంటి డబ్బుతో మంచి నీటి సౌకర్యం కలుగజేయమని ప్రార్థన.

(జవాబు లేదు.)

(శ్రీ బి ప్రసాదరావు (మధిర) :—1976 వ సంవత్సరంలో మధిర తాలూకాలో ఈ వాటర్ స్కీము ఎస్టిమేట్ వచ్చింది. కాని ఇంతవరకూ శాంక్షను కాలేదు కాబట్టి దానిని శాంక్షను చేస్తారా ?

(శ్రీ ఎం. భాగారెడ్డి :—ఆ ఇన్ఫర్మేషను ఇప్పుడు నా దగ్గర లేదు. వారు తర్వాత మాట్లాడితే నేను మాస్తాను.

Sri S. Jaipal Reddy (Kalvakurthy) : —Since the question hour is only one hour time, it is incumbent to the Chair to regulate the timings. It is going on as if it is half-an-hour discussion.

Mr. Speaker : —We strictly follow the rules and see that most of the questions are finished.

Sri S. Jaipal Reddy :—Now that we are strictly following the timings, the question hour should be ended by 9-30 a. m. These lengthy discussions should not be allowed.

Mr. Speaker :—That applies to Sri Jaipal Reddy also. We shall see how far Sri Jaipal Reddy follows that.

(శ్రీ ఎం. ఆదెయ్య (పాయకరావు పేట) :—విశాఖపట్టణం జిల్లాలోకాని మొత్తం రాష్ట్రంలోకాని మంచినీరు సరఫరా చేయడం అనే సదుద్దేశం మంచిదే. చాలాచోట్ల బోర్ వెల్సు వేస్తున్నారు. ఆ బోర్ వెల్సు పని చెయకుండా ఉంటున్నాయి. అందుచేత అలాగ కాకుండా సరైన పద్ధతిలో మంచినీరు శాశ్వతంగా ఉండే విధంగా మాతులు త్రవ్వే కార్యక్రమం చేబడతారా ?

(శ్రీ ఎం. భాగారెడ్డి :—గౌరవసభ్యులు ఏ ప్రాంతంనుంచి వస్తున్నారో ఆ
8-50 a. m. ప్రాంతంలో ఏ అవసరం కావాలో దానిని దృష్టిలో పెట్టుకొని చెప్పడం జరుగుతుంది. ఈ రాష్ట్రంలో చాలాచోట్ల—అదిలాబాద్‌లో కాని తూర్పుగోదావరి జిల్లాలోకాని, హైదరాబాద్ జిల్లాలోకాని, మహబూబ్‌నగర్‌లోకాని వనపర్తిలో కాని ఓపెన్ వెల్సును త్రవ్వడం చాలాకష్టం. అక్కడ నీరు పడదు. ఆ ప్రాంతాల గురించి బోర్ వెల్సు కంపల్సరీగా వేయవలసి వస్తున్నది. ఓపెన్ వెల్సు సాధ్యం కానిచోట్ల బోర్ వెల్సు వేస్తున్నాము.

DIFFERENCE OF PAY BETWEEN L.I.M. PRACTITIONERS AND B.A.M. & S. PRACTITIONERS WORKING IN LOCAL BODIES

359—

*1360 Q.—Sri M. Venkaiah Naidu:—Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that there is difference of Pay between L.I.M, Practitioners aed B.A.M & S. Practitioners working in Local Bodies;

(b) if so, the reasons there for;

(c) whether it is also a fact that the A. P Indian Medicine Graduates Asscoiation have made a representation to the Govcrnment to treat B.A.M. & S. Practitioners on par with L.I. M. and other Practitiones; and

(d) if so, the action taken in this regard?

శ్రీ ఎమ్ భాగారెడ్డి :—

(ఎ) వాస్తవమేనండి.

(బి) 1975 లో వైద్య అధికార్ల జీతాలను సవరించడానికి ముందు ఎల్. ఎం. లకు. బి.ఏ.ఎం. అండ్ ఎస్, లకు ఇద్దరికి ఒకే విధమైన స్కేలు అంటే 200-12-320-16-400 స్కేలు ఉండేది. కాని పే రివిజను కమిషనరు అయిన శ్రీ ఆర్. ప్రసాద్, ఎల్ ఐ ఎం ప్రాక్టిషనర్లకు అధిక జీతపు స్కేలును అనగా రూ 680-30-770-35-1050ను సిఫారసు చేశారు. ఇతర ప్రాక్టిషనర్లకు మాత్రం రూ. 480-20-650-25-800 స్కేల్ ను సిఫారసు చేశారు ప్రభుత్వం పే రివిజను కమిషనరుగారి సిఫారసులను అంగీకరించి, ఆప్రకారంగా ఉత్తరువులను జారిచేసింది.

(సి) అవునండీ.

(డి) వైద్య అధికార్ల బృందం ఒకటి ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునలులో ఆర్. పి. ఒకదానిని దాఖలు చేసింది. ఈ విషయం కోర్టు విచారణలో ఉన్నది. కనుక భారతీయ వైద్య పట్టుభద్రుల సంఘం చేసిన విన్నపంపై ఈ దశలో ఏ విధమైన చర్యను తీసికొనడం సాధ్యంకాదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—ఎల్.ఐ.ఎం వారు బి.ఏ.ఎం అండ్ ఎస్. వారు చేసే వృత్తిలో కాని చదువుకునేదానిలో కాని తేడా లేదు. పే రివిజను కమిషనుకు రిఫర్ చేయకముందు వారిద్దరికి ఒకేవిధమైన స్కేలు ఉండేది. పే రివిజను కమిషనరు అయిన శ్రీ ఆర్. ప్రసాద్‌గారు ఎల్ ఐ ఎం. ప్రాక్టిషనర్లకు అధిక జీతపు స్కేలును ఇమ్మని బి.ఏ ఎం అండ్ ఎస్ వారికి తక్కువ ఇమ్మని రెకమెండు చేసారని మంత్రిగారు అంటున్నారు. ఆ పే రివిజను కమిషనరుగారు దానికి కారణం ఏమిటో చెప్పారా ?

శ్రీ ఎం. భాగారెడ్డి :—పే రివిజను కమిషనరును అపాయింటు చేసినప్పుడు ఆర్ ప్రసాద్‌గారు దానిని విచారించి ఎల్.ఐ ఎం ప్రాక్టిషనర్లకు ఎక్కువ జీతాలు ఇమ్మని ప్రభుత్వానికి రికమెండు చేసారు దాని ప్రభుత్వం అంగీకరించింది, తరువాత ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ బ్యాచ్ వారు ట్రిబ్యునల్ కు

వెళ్లడం జరిగింది. ఈ విషయం ఇప్పుడు ట్రిబ్యునల్‌లో ఉంది. ట్రిబ్యునల్ నిర్ణయం చేసిన తరువాత ప్రభుత్వం చూసి ఎవరికి అన్యాయం జరిగితే వారికి న్యాయం చేకూరుస్తుంది.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు :—ఈ తేడా పెట్టడానికి ప్రసాద్ రిపోర్టులో సూచించిన కారణాలు ఏమిటి ?

(శ్రీ) ఎం. భాగారెడ్డి :—ఇప్పుడు నా దగ్గర ఆ కారణాలు లేవు. తరువాత తెప్పించమంటే తెప్పిస్తాను.

(శ్రీ) భాట్టం (శ్రీరామమూర్తి(పర్వాడ):—ఎల్.ఐ ఎం డిగ్రీకన్నా బి.ఏ ఎం. అండ్ ఎస్. డిగ్రీ ఇన్‌ఫీరియర్ డిగ్రీయా? వారికన్నా వీరికి ఎందుకు తక్కువ ఇస్తే బాగుంటుందని అనుకున్నారు ? ఇప్పుడైనా గవర్నమెంటు దీనిని అంగీకరించి ట్రిబ్యునల్ నుంచి విత్‌డ్రా చేసుకోవచ్చు సేక్రట్స్‌కు సంబంధించి కోర్టువారిమీద ఆధారపడకుండా ప్రభుత్వంవారే వారికి న్యాయం చేకూర్చడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) ఎం. భాగారెడ్డి :—ట్రిబ్యునల్‌కు ప్రభుత్వం వెళ్లలేదు డాక్టర్సే వెళ్లారు మేము విత్‌డ్రా చేసుకునేది ఏమి ఉంది ?

(శ్రీ) భాట్టం (శ్రీరామమూర్తి : —గవర్నమెంటు ఇస్తే వారు విత్ డ్రా చేసుకుంటారు. ఉద్యోగస్తులను కోర్టులకు ఎందుకు ప్రేరేపిస్తారు ? వారు కోర్టుకు వెళ్ళవలసిన దుర్గతినుంచే రక్షించడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) ఎం. భాగారెడ్డి :—ఈ విషయమై పునరాలోచన చేస్తాము.

(శ్రీ) పూల సుబ్బయ్య :—ఇక్కడ ఒక కష్టం ఉంది. పంచాయతీ అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు, ఇండియన్ మెడిసిన్‌ది టెక్నికల్ కంట్రోలు, విరియొక్క పనులు, విధులు వీరిపై టెక్నికల్ కంట్రోలు ఉన్నవారికి బాగా తెలుస్తుంది. టెక్నికల్ కంట్రోలు, అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు ఒకేచోట ఉండడం మంచిది. కాబట్టి అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు కూడా ఇండియన్ మెడిసిన్‌కు ఇస్తే వారు సరి చేస్తారు కదా ? ఆ ఇండియన్ మెడిసిన్ వారికి అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు కూడా ఇవ్వడానికి సహాయత్నం చేస్తారా ?

(శ్రీ) ఎం. భాగారెడ్డి :—ఈ విషయం ఎగ్జామిన్ చేయవలసి వస్తుంది.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు —మంత్రిగారు ఒక డేట్ చెబితే, ఆ డేటుకు ఆ డాక్టర్సును పిలిపించి ట్రిబ్యునల్‌నుంచి విత్‌డ్రా చేసుకునేట్లు చేస్తాము. దానికి మంత్రిగారు అంగీకరిస్తారా ?

(శ్రీ) ఎం. భాగారెడ్డి:—ఈ అసెంబ్లీ పీరియడ్‌లో కష్టం. అసెంబ్లీ పీరియడ్ అయిన తరువాత కూర్చుని మాట్లాడుతాను.

Guidelines to T.T.D. Board in respect of its Budgetary Allocation

364—

*1448-E. Q.—Sarvasri S. Jaipal Reddy, L. Narayana (Secunderabad) and A. Easwara Reddy (Tirupathi):— Will the hon. Minister for Planning and Endowments be pleased to state :

(a) whether it is a fact, that the Government have issued new guide lines to the Tirumala Tirupathi Devasthanams Board in respect of its budgetary allocation ; and

(b) if so, what are the guidelines ?

ప్రణాళిక, దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ వి. వెంకట నారాయణ) :— (ఎ. మరియు బి.) మాన్య(శ్రీ) ముఖ్యమంత్రిగారు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ మరియు అధికారులతో 18-6-1978 తేదీన తమ ఛాంబర్సులో జరిపిన సమావేశంలో దేవస్థానం నిధుల వినియోగానికి సంబంధించి కొన్ని మార్గదర్శక సూత్రాలను పరిశీలించడం జరిగింది. అవి సూచనాత్మకంగా ఉన్నాయి. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—సూచనాత్మకంగా ఉన్నటువంటి మార్గదర్శక సూత్రాలు ఏమిటి ? 9.00 a.m.

(శ్రీ వి. వెంకటనారాయణ :—గైడ్ లైన్సు యింకా నిర్ణయింపబడలేదు వారికి వచ్చేటటువంటి గ్రాస్ ఇన్కమ్లో తిరుపతి తిరుమల దేవస్థానం నిధుల నుండి 10 శాతం ఉత్కృష్టమైన గ్రంథాల ప్రచురణకు, 10 శాతం సంస్కృత పాఠశాలల అభివృద్ధికి ఒక 30 కోట్ల ధనము కేవలం పబ్లిక్ సెక్టారులో వుండే పరిశ్రమలకు అన్-గారంటీడ్ డెబెంచర్స్ కొనాలని లోగడ ప్రభుత్వం నిర్ణయించిన దానికి బదులు యీ పబ్లిక్ సెక్టారులో వుండే పరిశ్రమలకు యిస్తే బాగుంటుందని అటువంటి సూచనాత్మకమైన విషయాలు కొన్ని చెప్పారు ఇవి మాకు ఉన్నటువంటి అనుమానాలకు, చట్టాలకు కొంచెము విరుద్ధముగా ఉందని కొందరు, లేదా అనుకూలంగా ఉందని కొందరు చెప్పడంవల్ల అది న్యాయ శాస్త్ర నిపుణులకు సాంకేతికమైనటి సలహాల కొరకు అవసరమైన చట్టములో మార్పులకొరకు పరిశీలనలో ఉన్నది. ఆలోచన యింకా ఒక స్థిరరూపము తీసుకొనలేదు. అవి తెలియగానే సభ్యులందరికీ తెలియబరచడం జరుగుతుంది.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ఆ కాలంలో యింత డబ్బు ఫలానా పద్దు కొరకు అని పేపర్లలో చూశాము. అది ఫైనల్ స్టేజి తీసుకొనప్పటికి కూడా ఆ సూచన ఏమిటి ? టేబిల్ మీద పెడతారా ?

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు చేసిన సూచనలు టేబిల్ మీద పెడతారా అని అడుగుతున్నారు.

(శ్రీ వి. వెంకటనారాయణ :—ఆ తప్పకుండా పెడతాము. సూచనలు వచ్చినాయి, వారినుండి వచ్చినాయి, అధికారుల నుండి వచ్చినాయి. ఇంకా వోజరు అయినటువంటి సభ్యులు చాలమంది సూచనే కాదు. సృజనాత్మకమైన

సూచనలు కూడా చేశారు. అందుచేత నేను తప్పక తమ పరిశీలనకు అన్నీ అందజేయగలను. అవి స్థిర రూపము తీసుకొని నిశ్చయింపబడాలి కనుక నేను ఈ మాత్రం చెప్పడం జరిగింది.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—స్థిర రూపము తీసుకున్న తరువాత మేము చేయగలిగింది ఏమీ లేదు. ఆ సూచనలు టేబిల్ మీద పెట్టిన తరువాత ఈ క్వశ్చన్ తిరిగి వేస్తాము. లేకపోతే డిస్కషన్ అంపూర్ణం అవుతుంది.

(శ్రీ వి. వెంకటనారాయణ:—ఇందులో న్యాయం వుందని తమరు భావిస్తే ఇక్కడ ప్రభుత్వం యొక్క పరిశీలనలో ఉన్న విషయం స్థిర పరచుకోకముందే టేబుల్ మీద పెట్టమని అడగడం, అధ్యక్షుల వారి ఆజ్ఞ అయితే నాకు ఏమీ అభ్యంతరము లేదు.

(శ్రీ గౌతు లచ్చన్న:-అధ్యక్షులవారి ఆజ్ఞ అయితే టేబుల్ మీద పెడతామన్నారు. ఇపుడు తమరు ఆజ్ఞ యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :—మినిస్టరు గారికి అనేక మంది అనేక సూచనలు చేస్తారు. అవి అన్నీ యిక్కడ పెట్టడానికి ఏలా వీలు అవుతుంది ?

(శ్రీ గౌతు లచ్చన్న :—గవర్నమెంటు ప్రతిపాదనలు ఫారమ్‌లేటు అయిన తరువాత ఫైనలైజు చేయకముందు సభకు తెలియజెస్తారా ? వారు అంగీకరించి స్థిర పరచక ముందు ప్రతిపాదనలు ఒక మేపుకి వచ్చినతరువాత ఆ మేపులో వున్న దశలో సభకు తెలియజేస్తారా ?

(శ్రీ వి. వెంకటనారాయణ :— ప్రతిపక్ష నాయకులతో కూడా నేను సంప్రదించి ఒక స్థిర రూపము తీసుకోడానికి తప్పక ప్రయత్నం చేస్తాను.

Sri S. Jaipal Reddy :—The Minister in the course of his answer has himself admitted that the Chief Minister has made a concrete, difinite suggestion in a particular meeting. All those decisions were found in the press. The press was taken into confidence but this House has not been taken into confidence. We want the decisions, as made by the Chief Minister in the undiluted form, to be placed on the Table of the House.

మిస్టర్ స్పీకర్ :—అది కాదండి. ఇతరులు ఇచ్చినట్లుగానే చీఫ్ మినిస్టరు గారు కూడా కొన్ని సజెషన్స్ యిచ్చారు. ప్రెస్‌కి ఎందుకు పోయింది, వాళ్లు ఏమీ ప్రెస్‌కి యిచ్చి వుండరు.

Sri S Jaipal Reddy :—Briefing was made by the Government Spokesman. The press did not speculate.

(శ్రీ పి. వెంకటనారాయణ:— ఎండోమెంట్ డిపార్టుమెంటునుంచి వెళ్లలేదు. మంత్రిగారు ఇవ్వలేదు. నేను ప్రెస్‌లో ఇవ్వలేదు.

Sri S. Jaipal Reddy:—He is not merely the Minister for Endowments. The Chief Minister has himself told the Press that these are

the guide lines issued. Therefore, he has got to tell us as to what are those guide lines. I have seen in the press and put the question.

Sri V. Venkatanarayana:—Unless they are decided, they cannot be said as guidelines. They are only of suggestive nature. They are being examined, Please satisfy with my reply.

(శ్రీ) భాట్టం (శ్రీరామమూర్తి:—మంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రి కూడా సూచన చేశారు. అయితే అది లీగల్ విషయమా, ఎంతవరకు తిరుపతి దేవస్థానం కోసం ఏక్టు ప్రకారంగా ఉందా పరిశీలన చేస్తున్నాము అంటున్నారు. అందుచేత ఆ ఏక్టుకి అనుగుణంగా ఉన్న సూచనలు చేస్తే ముఖ్యమంత్రిగారు చేయడం బాగుంది. అది అనుగుణంగా లేదు అన్నటువంటి అనుమానం కలుగుతున్నప్పుడు అటువంటి ఆక్షేపణలు ఉన్నటువంటి ఏక్టుకి విరుద్ధమైనటువంటి సూచన ముఖ్యమంత్రిగారి దగ్గరనుంచి రావడం సబబుగా ఉంటుందా? అప్పుడే ఎసంబ్లీలో గాని బయట గాని ఎసంబ్లీలో కూడా చట్టానికి వ్యతిరేకంగా ఉంటాయనేటటువంటి అనుమానం కలగడానికి అవకాశం ఉందని మంత్రి రు చెప్పారు. ఆలోచన చేస్తున్నాము అన్నారు. చట్టానికి వ్యతిరేకంగా ఉన్నటువంటి ఆలోచనలు పునస్కరించుకొని హామీలు కూడా ఇప్పుడే సభా వేదిక నుంచి ఇస్తున్నారు. బయట నుంచి ఇస్తున్నారు. ప్రాథమిక విద్యకు కూడా ఈ తిరుపతి దేవస్థానం డబ్బు ఖర్చు పెడతామని చెప్పి ఎసంబ్లీలో చెప్పారు. అది లీగలా, కాదా అనేది తమరు ఆలోచన చేస్తామని అంటున్నారు. అవునో కాదో ఆలోచన చేస్తున్నటువంటి అంశాన్ని అది ఇల్లిగల్ అనేటటువంటి అనుమానం ఉన్న అంశాన్ని ఎసంబ్లీలో ప్రవేశపెట్టి ఇది చేయడం ఏమైనా బాగుంటుందా? ఇలా ఈ ప్రభుత్వానికి ధర్మమా? ఈ రకమైన పద్ధతిని విని యోగించినట్లయితే వారు లీగల్ చర్య తీసుకున్నట్లు చేయడం ఎవరిపని తమరు శలవు ఇవ్వండి. మంత్రిగారు జవాబు ఇవ్వమని కోరుతున్నాను.

Mr. Speaker :—There is nothing for me to answer.

(శ్రీ) వి. వెంకటనారాయణ :—ఎసంబ్లీ ముందు పెట్టడం ఏమిటి? I am taking this information for the first time.

(శ్రీ) భాట్టం (శ్రీరామమూర్తి :—అయితే బడ్జెట్ స్పీచ్‌లో మంత్రి గారు ఏమి చెప్పారు అంటే ప్రాథమిక విద్య కోసం ఈ తిరుపతి దేవస్థానం డబ్బుని మేము ఉపయోగించ బోతున్నాము. వారు ఇస్తారు అనేటటువంటి మాట చెప్పారు. అది చట్టబద్ధము లేదు అనేటటువంటిది ఏమి ఉంది. ఇది అవునో కాదో తమకు ఆలోచన చేయడం కూడా జరుగుతోంది, ఇది మీ దృష్టికి తీసుకువస్తున్నాము.

(శ్రీ) వి. వెంకటనారాయణ :—కోరికలు అనేకము ఉంటాయి. ఆ కోరికలు న్యాయసమ్మతంగా ఉంటుందా లేదా తమరు చేసినటువంటి విలువగల ఏ సూచన అయినా సరే ప్రభుత్వం ఆలోచించడానికి సంసిద్ధముగా ఉన్నది ఒక నిశ్చయం ఇంతవరకు ఈ విషయంలో తీసుకోలేదు.

(శ్రీ) కోన ప్రభాకర రావు (బాపట్ల) :—చేసిన సూచనలు వచ్చిన సూచనలు ప్రస్తుతం ఉన్న చట్టానికి వ్యతిరేకంగా ఉన్నందున, ఉన్నవేమో అని

అనుమానంతో ఉన్న చట్టాన్ని దానికి అనుగుణంగా మార్చడానికి ఆలోచన జరుగుతున్నదని చెప్పారు. అధ్యక్షా ఇందులో స్థూలమైనటువంటి సూక్ష్మమైనటువంటి విషయం ఒకటి ఉంది. తిరుపతి దేవస్థానానికి వచ్చే ఆదాయం అంతా మతపరమైన అదాయం. దానిని మతానికి సంబంధం లేకుండా ఇతరత్రా ఖర్చు పెట్టడమనేది మీరు చట్టాన్ని మళ్ళి దానికి వీలు అయ్యేటట్లుగా ఉండడం ప్రయత్నం చేస్తే చేయవచ్చుగాని మోరల్ గా న్యాయంగా ఉండదుఅనే విషయాన్ని ప్రభుత్వం గుర్తు పెట్టుకొని ఈ చట్టాన్ని సవరింపు చేయడానికి ప్రయత్నం చేయడం మానేస్తారా ?

శ్రీ వి. వెంకటనారాయణ :—ఇది న్యాయ శాస్త్ర సమ్మతం అవునా కాదా, నైతికంగా ఎంతవరకు సమంచితం అని స్థూలంగా సూక్ష్మంగా అన్ని కోణాల నుంచి ఆలోచన చేసే దశలో ఉన్నది

శ్రీ కె. వెంకటరామయ్య :—న్యూస్ పేపర్లో వచ్చినటువంటి వార్తలు పట్టుకొని ఎసంబ్లీలో ప్రశ్నలు వేసి ఏదో చట్టానికి విరుద్ధంగా చేయబోతున్నారు, దానికి హోమీ ఇస్తారా అది విరుద్ధమా అని అడగడం చాల అసమంజసముగా ఉన్నది. ప్రభుత్వమువారు ఏమి చేయబోతున్నది చేయకముందే ఊహించుకొని చట్టానికి విరుద్ధంగా చేస్తున్నారు అనడం, న్యూస్ పేపర్లను ఆధారము చేసుకొని ప్రభుత్వ ఈ విధంగా చేయబోతుంది, చట్టానికి విరుద్ధం అనే ప్రశ్న వేయవచ్చునా?

(జవాబు లేదు)

9-10 a. m.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇంతవరకు మంత్రిగారు ఈ చట్టానికి వ్యతిరేకంగా ఆడబ్బు వినియోగించడానికి సూచనలు ఎక్కడ నుండి వచ్చినప్పటికి, వారు దానిని ప్రతిఘటిస్తూ, అది జరగకుండా చేస్తున్నారని నేను అర్థం చేసుకుంటున్నాను. అందుకు వారిని అభినందిస్తున్నాను. ఇటువైన కూడా ఈ రకమైన చర్య ఖచ్చితంగా తీసుకొని ఏ లక్ష్యంకోసం, ఏ సదుద్దేశ్యంకోసం ఆ నిధి ఉపయోగించాలని పూర్వం చట్టం చేశారో వాటికి మాత్రమే ఉపయోగపడేట్లు మరొకసారి కంకణం కట్టుకొని వారు ఈ పని చేయడానికి కృతనిశ్చయంగా ఉన్నారా ? ఎవరైనా దీనిని ప్రక్కకు మరలించడానికి ప్రయత్నం చేస్తే అలా జరుగకుండా చేస్తామనే హోమీ స్పష్టంగా ఇవ్వగలరా ?

శ్రీ వి. వెంకటనారాయణ :—ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని మనవిచేశాను. శ్రీరామమూర్తిగారు చెప్పిన సూచనలు కూడా దృష్టిలో పెట్టుకొని సమగ్రమైన, సంపూర్ణమైన నిర్ణయం చేస్తామని చెబుతున్నాను.

Sri S. Jaipal Reddy :—Sir, the Minister said that as per guide-lines, certain amount would be spared for model schools and the model schools have been set up. The Education Minister also told us that the funds for these schools were raised from the T.T.D. Now the Minister for Endowments says he has nothing to do and that the Endowments department would only share. I would like the Minister to clarify and I would like the Speaker to guide us..

మిస్టర్ స్పీకర్ :—వాళ్లు చెప్పేది ఏమంటే—ముఖ్యమంత్రిగారు సజషన్ చేసింది వాస్తవమే, విద్యామంత్రిగారు అడిగింది వాస్తవమే అయివుండవచ్చు. కానీ మేము దానికి క్లియరెన్సు ఇవ్వలేదు. ఎగ్జామిన్ చేస్తున్నాము.— whether it is in consultation with the law prevailing— కనుక దానిని నేను చెప్పేంతవరకు అది కాంక్రీటు ఫేక్టు కాదు అంటున్నారు.

(శ్రీ పూల సుబ్బయ్య :—బడ్జెటు స్పీచ్ అనేది పాలసీ స్టేటుమెంట్. Whatever it may be, it was mentioned in the Budget Speech which is a policy statement. How can he violate Sir. . .

మిస్టర్ స్పీకర్:—వాళ్లు ఇచ్చిన సజెషన్‌ను ఎగ్జామిన్ చేస్తున్నాము అన్నారు.

(శ్రీ పూల సుబ్బయ్య:—ఇక్కడ అడిగిన ప్రశ్న ఏమంటే బడ్జెటు స్పీచ్‌లో ఆపర్న మోడల్ స్కూల్సుకు టి.టి.డి. నుంచి తెచ్చి ఖర్చుపెడతాము అని పేరొక్కన్న తరువాత ——

మిస్టర్ స్పీకర్:—టి.టి.డి. ఆటానమస్ బాడి. మనం ఏమి చెప్పగలుగుతున్నాం వారి బోర్డులో ఆంగీకరించాలి— —

(శ్రీ పూల సుబ్బయ్య:—కానీ పాలసీ స్టేట్‌మెంట్‌లో పేరొక్కన్న తరువాత మేము ఆలోచిస్తున్నాము అని చెప్పడం...

మిస్టర్ స్పీకర్:— ముఖ్యమంత్రిగారు కావాలంటారు. బోర్డువారు వప్పుకోరు, కాదంటారు. Can the Chief Minister compel them to do it?

(శ్రీ పి. పూల సుబ్బయ్య:—అట్లాయితే పాలసీ స్టేటుమెంటులో పేర్కొనరు కదా ?

Sri S. Jaipal Reddy:—There is no provision in the Budget for the model schools and the funds have to be provided.

(శ్రీ గొతు లచ్చన్న:—బడ్జెటు స్పీచ్ అనేది ఆర్థికమంత్రిగారు వ్యక్తిగతంగా చేసినటువంటిది కాదని మా అందరికంటే మీకు ఎక్కువగా తెలుసు. కేబినెట్ అప్రూవ్ చేసిన తరువాతనే బడ్జెట్ స్పీచ్ అనేది పబ్లిష్ చేయబడుతుంది. కేబినెట్‌లో సమిష్టి బాధ్యతలో దేవాదాయశాఖ మంత్రిగారు భాగస్థులే. అందువల్ల ఆ భాగానికి సంబంధించినంత వరకు దేవాదాయ శాఖ మంత్రిగారి కమిట్‌మెంట్ లేదంటే బడ్జెట్ స్పీచ్‌నే అవమానం చేసినట్లు అవుతుంది. ఈ కమిట్‌మెంట్ అనేది సమిష్టిగా జరిగిన కమిట్‌మెంట్. తమరు సెలవిచ్చినట్లుగా దేవాదాయ బోర్డు అమోదం లేకుండా చేయడంలోని ఔచిత్యం గురించి పరిశీలన చేయిస్తారా ?

Sri V. Venkat Narayana:—Sir, I will read out the portion from the Budget Speech—"The organisation called Abhyudaya Pradhamika Vidya Samstha with the necessary flexibility, to improve the

Primary Education would be set up This organisation will provide the much needed inputs by tapping funds of various religious and charitable institutions and munificient public, in addition to the funds that flow from the State Government. It is only the earnest trial of the Government expressed here sir. What is the commitment in it ?

(శ్రీ) గౌతు లచ్చన్న :—చదివి వినిపించినందుకు మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. If needed, we will tap the financial resources of religious institutions అనేది అందులో ఉన్న పద ప్రయోగం. దేవాలయ ఆదాయం నుంచి తీసుకుంటాము అన్నారు అందుకు సమిష్టి నిర్ణయం ఒకటి ప్రభుత్వ స్థాయిలో జరిగింది అనేది వారు చదివిన దాంట్లో.....

మిస్టర్ స్పీకర్ :—అది టి.టి.డి.కి రాదు. అన్ని రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి అని దాని అర్థం.

(శ్రీ) గౌతు లచ్చన్న :—అన్నీ అంటే ఈ టి.టి.డి.యే అందులో ముఖ్యం. మిగతా వాటిలో అన్నవరం దేవస్థానంలో, యాదగిరిగుట్ట దేవస్థానంలో తీసుకోడానికి కొంత దొరుకుతుంది గాని మిగతా వాటిలో ఏమీ ఉండదు, వాటికే తిరిగి ఇవ్వాలి. తీసుకోడానికి నిర్ణయం తీసుకున్నారనేది ఇప్పుడు ఋజువయింది ఈ ఉపన్యాసం చదివాక. మాకు అవసరమైనప్పుడు తీసుకుంటాము అని నిర్ణయం అది.

(శ్రీ) వి. వెంకటనారాయణ :—ఇన్ ఎడిషన్ టు ది ఫండ్సు సప్లయిడ్ బై ది గవర్నమెంటు అని ఉంది. వారిని అడిగినట్లు వేరియస్ ట్రస్టుబోర్డ్సునుకూడా అడగవచ్చు. వారు ఇవ్వవచ్చు, ఇవ్వకపోవచ్చు.

(శ్రీ) గౌతు లచ్చన్న :—ప్రభుత్వం, మీరు ఈ తీర్మానం చేయండి అంటే చేయకుండా ఉండే దేవస్థానం గానీ బోర్డులు గానీ మంత్రిగారు డెవలప్ చేస్తే నిజంగా దేవుడు వారి పక్షం ఉంటాడు.

(శ్రీ) వి. వెంకటనారాయణ :—అవి అటానమస్ ట్రస్టు బోర్డ్సు. మన కోరిక వారికి పెళ్ళింది. వారు మంజూరు చేస్తే ఉపయోగపడుతుంది.

Leasing of The Shops At Simhachalam Devasthanams To The Existing Tenants

365—

* 1653 Q.-Sri K. Govinda Rao :—Will the Minister for Planing and Endowment be pleased to state:

(a) whether the authorities of Simhachalam Devasthanams Visakhapatnam district have promised to the existing tenants of shops to lease out the newly constructed shop to them after construction is completed.

(b) if so, whether more shops have been leased out to them as promised earlier ;

(c) if not, the reasons therefor ;

(d) the reasons for conducting auction violating the promise made earlier by the Devasthanam authorities and also the directions of the Government ; and

(e) whether the shops are left vacant till now ?

(శ్రీ) వి.వెంకటనారాయణ.—(ఎ) సింహాచలం దేవస్థానం కార్యనిర్వాహకాధికారి, కొత్తగా నిర్మించిన దుకాణాలను, నిర్మాణం పూర్తి అయిన తరువాత పరిస్తుతమున్న కౌలుదార్లకే కౌలుకిస్తామని వాగ్దానం చేశారు.

(బి) లేదండీ.

(సి) కార్యనిర్వాహకాధికారి ఇచ్చిన వాగ్దానం న్యాయమైనది కాదని కోర్టువారు అభిప్రాయపడ్డారు. అది ఆయన అధికారాల పరిధిలో లేదు. అది అస్పష్టంగా కూడ వుంది ధర్మకర్తల మండలి దానికి కట్టుబడి ఉండవలసిన అవసరం లేదు. అందువల్ల, నియమావళిలో పొందుపరిచిన రీతిగా దుకాణాలను బహిరంగ వేలంలో కౌలుకివ్వడం జరిగింది

(డి) ఆస్తులను కౌలు కిచ్చేటందుకు దేవస్థానం ధర్మకర్తల మండలి అధికారం కలిగివున్నది. కాని కొత్తగా నిర్మించిన దుకాణాలను పాత కౌలుదార్లకే కౌలు స్తావని వాగ్దానం చేయలేదు ఆ మేరకు ప్రభుత్వ ఆదేశాలు కూడా లేవు. కాబట్టి వాగ్దానాన్ని ఉల్లఘించా న్న ప్రశ్న ఉత్పనం కాదు

(ఇ) తగిన కిరాయిలు రావడం లేదు. కాబట్టి వేలం వేసిన 42 దుకాణాలలోనూ పరిస్తుతం 24 దుకాణాలు ఖాళీగా వున్నాయి

(శ్రీ) కె. గోవిందరావు :—పాత కౌలుదారులకు వాగ్దానం చేయలేదన్నారు అదివరకు ఉన్న కౌలుదార్లందరకు వాగ్దానం చేశారా లేదా అన్నది జాగ్రత్తగా మరొకసారి పరిశీలన చేయమని కోరుతున్నాను, ఆక్షను పెట్టిన తరువాతకూడా చాలా ఖాళీగా ఉ డిపోయాయి, అలాంటప్పుడు ఆ పాతవారికి ఇవ్వడానికి అసలు ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏమిటి ?

(శ్రీ) వి. వెంకటనారాయణ :—పాతవారు అప్పటికి ఖాళీగా ఉన్న స్థలాలు నామమాత్రపు అద్దెకు తీసుకొని వేరే ఉద్యోగాలలో ప్రవేశించారు, దానివల్ల వ్యాపారం చేసేవారు తిరిగి బాడుగకు ఇచ్చుకున్నారు. ఏడున్నర లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఈ కొట్లు నిర్మించడం జరిగింది. అందుచేత దానికి రెగ్యూనరేటివ్ రెంటల్ 2½ శాతం చొప్పున నిర్ణయించబడింది. వారు ఎప్పుడో అర్ధశతాబ్దం క్రింద వచ్చిన అద్దెలకు నామమాత్రంగా ఇవ్వాలి అని వారి కోరిక. పైగా ఈ స్థలాల పరిశీలనలో వారు ఎవరెవరికి ఇదివరకు అక్రమించి ఉన్నారో

అది ఇంకొకరికి, ఇంకొకరికి భిన్నంగా వెళ్ళింది. అందుచేత వారి పాత అద్దెలకు పాత మనుషులకు, ఆ పాత నిర్ణయాల ప్రకారం ఇవ్వడం సాధ్యపడలేదు. అయితే కోర్టువారు చెప్పినప్పటికి వారిలో నిజంగా, నిజాయితీగా ఉండి వ్యాపారం చేసుకునే వారికి సమంజసమైన అద్దెకు వారు అంగీకరిస్తే తప్పక వారికి ఇవ్వడంలో న్యాయమైన నైతిక సంబంధమైన బాధ్యత తీరుతుందని అభిప్రాయం నాకు ఉంది. తగిన అధికారులను పంపించి వారికి తగిన న్యాయము జరిగేట్లుగా చూడగలను.

9-20 a. m. (శ్రీ కె. గోవిందరావు :—సమంజసమైన రేటు ఏర్పాటు చేస్తే తప్పకుండా వారు అంగీకరించడానికి సిద్ధముగా ఉన్నారు.

(శ్రీ వి. వెంకటనారాయణ :—సభ్యులు కాని అవసరం ఉందని అంశె నేను కూడా అక్కడికి వెడతాను. న్యాయమైన ధరకు వారు పుచ్చుకోవాలి. పీరు ఇవ్వాలి. ఆ నైతిక బాధ్యత దేవాలయం అధికారులమీద ఉందని నేను భావిస్తున్నాను.

(శ్రీ గౌతు లచ్చన్న :—ఈ కొలతబద్ద నిర్వహించేది ప్రభుత్వం అవుతుంది. వారిని సంప్రదించే అవకాశం ఉంటుందా ?

(శ్రీ వి. వెంకటనారాయణ :—తప్పకుండా ఉంటుంది. సంప్రదించకుండా జరగదు. ఇప్పటికే ఇంత కాలయాపన అయింది. ఇంత పెద్ద పెట్టుబడి పెట్టాక ఖాళీగా ఉంచుకోవడం ధర్మకర్తల సంఘానికి న్యాయం కాదు. వీరు కూడా మంకుపట్టు పట్టి లొంగడ ఇచ్చిన నామమాత్రం అద్దె ఉండాలని కోరకూడదు. కాబట్టి పెద్ద మనుష్యుల ఒప్పందానికి ఉభయులు వస్తే ఉభయులకు కూడా న్యాయము జరుగుతుందని నేను అభిప్రాయపడుతున్నాను.

Upgrading of Health Centers Into 30 Bedded Hospitals

360—

616 Q.—Bhattam Sriram Murthy :—Will the Minister for Health and Medical be pleased to state:

(a) the No of health centers proposed to be upgraded to 30 beded hospitals in this State annually till the year 1983 ; and

(b) the names of those Centers?

ఆరోగ్య వైద్యశాఖమంత్రి (శ్రీ ఎ. మదనమోహన్):—(ఎ) ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఆరవ పంచవర్ష ప్రణాళిక వ్యయాన్ని ఖరారు చేయలేదు. కాబట్టి ఆరవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఎన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 30 పడకలుగల ఆసుపత్రుల స్థాయికి పెంచడానికి ప్రతిపాదించబడతాయో ఇప్పుడే చెప్పడం సాధ్యంకాదు.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మన వార్షిక ప్రణాళిక మనకు తయారై పోయింది. దానిని బట్టి ఈ సంవత్సరం మనకు ఎమి చేయబోతున్నాము అనేది కొంత చెప్పవచ్చు. కనీసం 2,000 కోట్ల రూపాయలు ఉంటుందని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. దానిని 3,000 కోట్ల రూపాయలకు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామని కూడా చెప్పారు. అంటే రఫ్‌గా the magnitude of the amount which may be available. మనకు తెలుసు. కాబట్టి సుమారుగా ఎన్ని ప్రైమరీ హెల్తు సెంటర్లను ఈ రకంగా 30 పడకలు గల ఆసుపత్రుల స్థాయికి పెంచటానికి అవకాశం ఉంటుందో ఉజ్జాయింపుగా నయినా చెప్పగలరా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—పోయినసారి ఐదవపంచవర్ష ప్రణాళికలో 84 తీసుకోవాలని అనుకున్నతరువాత 24 మాత్రమే తీసుకొని అప్‌గ్రేడు చేయడం జరిగింది. According to the yard-stick laid down by the Government of India. మరి మనకు కనీసం ఇప్పుడు 420 ప్రైమరీ హెల్తు సెంటర్లు ఉంటే 105 అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయం. 24 పోతే మరల ఇంకా 81 ఉంటాయి. ఈసారి ఇంకా అదనముగా 24 అప్‌గ్రేడ్ చేయాలని డైరెక్టర్ అఫ్ మెడికల్ అండ్ హెల్తు సర్వీసెస్ గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపించారు. వారు ఇంకా ఫైనలైజు చేయలేదు.

Construction of a 30 Bedded Hospital at Guntakal

361—

*1043 Q—Sri K. Venkata Ramaiah :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether the Government proposed to take steps to construct a 30 beded Hospital at Guntakal, Anantapur District, which has a population of about one lakh;

(b) if so, when; and

(c) if not, the reasons there for?

శ్రీ ఎ. మదనమోహన్ :—(ఎ) అవునండి.

(బి) ప్రస్తుతం గుంతకల్లులో పడకలు గల ఆసుపత్రి ఉన్నది. వైద్య, ఆరోగ్య సర్వీస్‌ల డైరెక్టరు రూ. 8.21 లక్షల అంచనా ఖర్చుతో 30 పడకలు గల వార్డును నిర్మించేటందుకు, గుంతకల్లు వర్గాలు ఇవ్వజూపిన రూ. 75,000ల విరాళంతో 1978-79లో పని ప్రారంభించడానికి పరిపాలన సంబంధమైన మంజూరు కోసం ప్రతిపాదనలు సమర్పించారు. ఈ విషయం ఆర్థిక శాఖతో సంప్రదించి పరిశీలింపబడుతున్నది.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

Starting of 30 Bedded Hospital at Markapur

362—

*1018 Q.—Sri Poola Subbaiah:— Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether there is a proposal to start 30 bedded hospital at Markapur Prakasam district; and

(b) if so the steps taken in this regard?

శ్రీ ఎ. మదన మోహన్:-(ఎ) ఉన్నదండి.

(బి) ప్రకాశంజిల్లా, మార్కాపురంలో ఇప్పటికే 10 పడకలు గల ఆసుపత్రి ఉన్నది రూ. 1.84 లక్షల అంచనా ఖర్చుతో 20 పడకలు గల వార్డును నిర్మించటానికి వైద్య ఆరోగ్యసర్వీసుల డైరెక్టరునుండి ప్రతిపాదన అందినది. ఆయన ఈపథకానికి అనువు నిధుల కేటాయింపుకు మంజూరు ఇవ్వవలసిందిగా అడిగారు. ఈ విషయం పరిశుశ్వ పరిశీలనలో ఉన్నది.

Mr. Speaker :—All the questions pertaining to the Education Minister are postponed at the request of the Members.

Sri A. Madan Mohan :—There is one more question which I am supposed to answer on behalf of the Minister for Child Welfare and Tourism.

Centres For Orphans In The State.

363—

*1622 Q.—Sri Paladagu Venkata Rao (Nuzvid) Smt. M. N. Vijayalakhmi (Tuni) and Smt. K. Prabhavatamma (Rajampet) :—Will the Minister for Tourism be pleased to state;

(a) the number of centers being run for orphans :

(b) the amount of expenditure being incurred on these centres; and

(c) whether there is any proposal to extend the centres in view of the demand?

పార్లమెంటరి సెక్రటరి (శ్రీమతి టి. సత్యవతి):—(ఎ) 47 శిశు గృహాలు ఉన్నాయి.

(బి) 1977-78

పథకేతర వ్యయం — రూ. 24,75,665

పథక వ్యయం — రూ. 2,57,700

(సి) వర్తమాన సంవత్సరంలో అటువంటి ప్రతిపాదనలు ఏమి లేవు.

Stocks of Unsold Cured Tobbaco in the State

369—

*836Q –Sri K. Govinda Rao:–Will the Minister for Agriculture be pleased to state:

(a) whether the Government are aware of the fact that huge stocks of cured tobacco (Virginia) are lying with the growers without sales in our State,

(b) whether the Government are also aware of the fact that the traders are purchasing the tobacco at very cheaper rates, and

(c) if so. the steps taken by the Government to help the tobacco growers?

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ వై వెంకటాపు):—(ఎ) అవునండి.

(బి) అవునండి.

(సి) రాష్ట్ర ప్రభుత్వం మరియు పొగాకు బోర్డు కోరిక పై కేంద్ర ప్రభుత్వం, పెంపకపు చార్లు నుండి మొత్తం 15 మిలియను కిలోగ్రాముల పొగాకు కొనుగోలు చేయవలసిందని స్టేట్ ట్రేడింగు కార్పొరేషను గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు ఆదేశించిడం జరిగింది. ఆ కార్పొరేషను పొగాకు కొనుగోలు చేస్తున్నది.

(శ్రీ పూల సుబ్బయ్య:—ఇప్పుడు మంత్రిగారు 15 మిలియను కిలోగ్రాముల పొగాకు కొనాలని చెప్పారు. ఇంతవరకు కొన్నది ఎంత? కొనకపోతే ఎందుకు కొనలేదు? అసలు రేటు విషయములో పేచీ వచ్చిందని ప్రభుత్వానికి తెలుసునా? ఆ రేటు రైతుకు గిట్టుబాటుగా లేదు. కొనుగోలు విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని చేయిస్తుందా?

(శ్రీ వై. వెంకట్రావు:—స్టేటు ట్రేడింగు కార్పొరేషన్ వారు గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారి ఆదేశానుసారం గవర్నమెంటు ఎకౌంటు క్రింద 10 మిలియను కిలోగ్రాములు, కమర్షియల్ ఎకౌంటు క్రింద 5 మిలియను కిలోగ్రాములు కొనడానికి ఏర్పాటు చేశారు. వారి దగ్గర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోతే కొన్ని సిండికేట్సు ఫారమ్ చేసి గోడౌన్ చేయించి సిండికేట్సు ద్వారా తీసుకు రమ్మన్నారు. అగ్రిమెంట్సు కూడా ఎంబర్ అయ్యాయి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేనందువల్ల సిండికేటు వారు రీడ్రైయింగ్, పాకింగు చేయడం ఆలస్యం కావడం వల్ల కొంత ఆలస్యము జరిగింది. ఏర్పాటు చేసుకొన్న టార్గెట్సు కూడా పూర్తయ్యాయి.

Stocks prepared for inspection ..	2,532 M.T.
Stocks inspected and accepted by STC.. delivered also	13,700 M.T.

Commercial account :

Stocks already procured from the growers
by the associated dealers and Cooperatives 5,000 M.T.

Out of the 5,000 M.T.s 300 మెట్రిక్ టన్నులు వారికి హేండోవరు చేయడం జరిగింది. ఇంకొక మాసము రోజులలో 15 మిలియను కిలోగ్రాములు తీసుకుని డబ్బు ఇవ్వడం జరుగుతుంది. సరయిన రేటు ఇప్పించే ఏర్పాటు కూడా చేస్తాము.

Starting of Agro-Based Industries By A. P. Agro Industries Corporation

370—

*44Q.— Sri Nallapareddi Sreenivasul Reddi (Venkatagiri) :—Will the Minister for Agriculture be pleased to state :

(a) the agro-based industries that have been started so far by the Andhra Pradesh State Agro Industries Corporation;

(b) whether the said Corporation is running on profits;

(c) whether the industries started by the Corporation are running on profits ; and

(d) if not, the reasons therefor?

శ్రీ వై. వెంకట్రావు :—(ఎ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను యీ క్రింది పరిశ్రమల యూనిట్లను ప్రారంభించి నిర్వహిస్తున్నది.

1. కర్నూలు, ఖమ్మంలలో క్రిమి సంహారకాలు తయారుచేసే యూనిట్లు,

2. పండ్లరసాలు, స్క్వాష్‌లు, జాం, మామిడి ముక్కలు మొదలైన పండ్ల ఉత్పత్తులు తయారు చేయడానికి అనంతరాజుపేటలో పండ్లను నిలువ చేసే ఫ్యాక్టరీ.

3. మామిడి పండ్ల రసాలు, ఆపిలు రసాలు మొదలగు వాటిని సరఫరా చేయడానికి రెడీటు సర్వ్ బేవరేజి బాటిలింగు యూనిటు—హైదరాబాదు.

(బి) లేదండీ. 1968-69, 1977-78 సంవత్సరాలలో తప్ప కార్పొరేషను నష్టం మీద నడుస్తున్నది. కార్పొరేషనుకు ఆడిటుకు లోబడి 1968-69 సంవత్సరంలో రూ. 43,036 లు, 1977-78 సంవత్సరంలో రూ. 9,9 లక్షలు లాభాలు వచ్చాయి.

(సి) అవునండీ.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

Rising the Rate of Mulakolukulu

371—

*648 Q--Sri Nallapareddy Sreenivasul Reddi :—Will the Minister for Civil Supplies be pleased to state :

(a) whether there is any proposal to raise the rate of paddy;

(b) if so, when it will be effected;

(c) the rate of 'Mulakolukulu and the amount to be raised; and

(d) whether it is a fact that paddy stocks in Andhra Pradesh have accumulated without sale ?

పౌర సరఫరాలశాఖమంత్రి (శ్రీ ఎ. వీరప్ప):—(ఎ) అవునండి. మరియు

(బి) (సి) కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ఇది ఆధారపడి ఉంది.

(డి) లేదండి. అయినప్పటికీ, వడ్లధర గిట్టుబాటుధర కంటే తక్కువ ఉన్నట్లు ఫిర్యాదులు అందిన చోట్ల లో, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ బడ్డాయి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—కేంద్ర ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్త 9-30 a m రాలు జరుపుతున్నారా? వడ్ల ధర పెంచేదానికి ఈ ప్రభుత్వం ప్రాసినది ఏమిటి? వారి దగ్గర నుంచి జవాబువచ్చినదా?

శ్రీ ఎ. వీరప్ప :—ఈ విషయంలో సంప్రతింపులు జరపబడినాయి. అదీ గాక యిదివరకే ఒక మీటింగ్ కూడ జరిగింది. ఆ మీటింగ్‌లో కమీషనర్ గారు, వారందరు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగారు నెక్స్ట్ మీటింగ్‌లో పాల్గొంటారు. మొలకొలకుల ధాన్యం విషయంలో ప్రపోజల్స్ కూడ పంపబడినవి. ఇప్పుడున్న ధర 87 రూపాయలు. 120 రూపాయలు చేయవలసిందిగా ప్రపోజల్స్ యిదివరకే పంపబడినవి.

శ్రీ పూల సుబ్బయ్య :—కేరళ ప్రభుత్వం వారు ప్రొక్యూర్ మెంట్ రేట్ పైన 48 పర్సంట్ క్వింటాల్‌కు పెంచుతామని పేపర్‌లో ప్రకటన వచ్చినది. మన ప్రభుత్వం గిట్టుబాటు ధర యివ్వడానికి ఎందుకు ఆలోచన చేయడం లేదు.

శ్రీ ఎ. వీరప్ప :—నేను మనవి చేశాను. ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపు తున్నారు. అదే కాకుండా ఎన్‌హాన్స్ చేయాలనే విషయంలో యిదివరకు....

శ్రీ పూల సుబ్బయ్య :—కేరళ రాష్ట్ర ప్రభుత్వమే ప్రొక్యూర్ మెంట్ రేట్ పైన 48 పర్సంట్ పెంచేదానికి నిర్ణయం చేసినది. తమిళనాడు గవర్న మెంట్ కూడ పెంచేదానికి చేసినది. మన ప్రభుత్వం ఎందుకు ఆ విషయం ఆలోచన చేయడం లేదు?

శ్రీ ఎ. వీరప్ప :—ఆ విషయం తెలియదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—మంత్రిగారు దృష్టికి ఈ విషయం తెస్తున్నాను. ధాన్యం ధర చాల తీవ్రంగా పడిపోతున్నది. దీనిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కంటె ఎక్కువ బాధ్యతగా ఆలోచించవలసిన అవసరం వున్నది. కేంద్రం నిర్ణయించిన ధరను దృష్టిలో పెట్టుకొని మన రాష్ట్రంలో మన రైతాంగానికి గిట్టుబాటు ధర యివ్వడానికి, సపోర్ట్ ప్రైస్ ఏదో డామాషాలో పెంచి వారికి కొలుగోలు చేసే గ్యారంటీ యివ్వకపోతే యిబ్బంది వస్తుంది. రైతాంగం ఆందోళన చెందుతున్నారు. రేపు ఒకటవ తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా సత్యాగ్రహం చేయబోతున్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వమే చేయాలి. చేస్తుందా?

శ్రీ ఎ. వీరప్ప :—ఈ విషయంలో నేను వెంటనే సమాధానం చెప్పడానికి వీలులేదు.

మిష్టర్ స్పీకర్ :—వారు చాల ముఖ్యమైన విషయం రైజ్ చేశారు. తమిళనాడు రాష్ట్రంలోను యితర చోట్ల సపోర్టు ప్రైస్ వడ్లకు యిస్తున్నారు. అది మీరు ఆలోచిస్తారా అని అడిగితే యిప్పుడు చెప్పడానికి వీలు లేదంటే ఎట్లా?

శ్రీ ఎ. వీరప్ప :—కాబినెట్ డెసిషన్ యిది. స్టేట్ సబ్సిడి యివ్వాలని అనుకొన్నప్పుడు అది మొత్తం నిర్ణయం జరగవలసి వున్నది. ఇప్పుడు సమాధానం చెప్పాల్సింది లేదు అన్నాను.

శ్రీ ఎమ్ వెంకయ్యనాయుడు :—కేరళ స్టేట్ గవర్నమెంట్ యివ్వాళ ఎనౌన్స్ చేసినది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—కాబినెట్ రాత్రి సమావేశం అయింది. వారానికి ఒకసారి సమావేశం అవుతుంది ప్రధానమైన సమస్య. రాష్ట్రంలోని రైతాంగానికి సంబంధించినది. బియ్యానికి, ధాన్యానికి సంబంధించిన సమస్య. కాబినెట్ దృష్టికి రాలేదా? మనం భోజనం చేయడం లేదా? ఎందుకు కాబినెట్ ఆ విషయం ఆలోచించడం లేదు. ఎందుకు రైతాంగాన్ని ఆ విధంగా ఏడిపిస్తున్నారు?

శ్రీ ఎ. వీరప్ప :—రైతాంగం యొక్క యిబ్బందులు గుర్తించే సైక్లోన్ సందర్భంలో డామేజ్ అయిన ధాన్యానికి కూడ కొంత రిలాక్షేషన్ యిచ్చి పర్ చేజ్ సెంటర్స్ పెట్టడం జరిగింది. రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యం. అటువంటి పరిస్థితి ఉత్పన్నం అయినప్పుడు తప్పకుండా చూస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—పరిస్థితి ఉత్పన్నం అయినప్పుడు అంటున్నారు. పరిస్థితి ఉత్పన్నం అయింది. దాపురించి నెత్తిమీదకు వచ్చి రైతాంగం నాశనం అయిపోతున్నది. రైతాంగం దివాళా తీస్తున్నది. పండిన పంటకు ధర లేదు. చింతపులుసు కార్తి అంటారు. కత్తెర అంటారు. ఇప్పుడు ధాన్యాలు వస్తున్నాయి. 75 రూపాయలు క్వింటాల్, కొనడం లేదు. అటువంటి అధోగతి వచ్చినప్పుడు కూడ when Rome is burning, Nero is fiddling, అన్నట్లు మంత్రిగారికి యింత బాధ్యత లేకుండా వున్నది. అంటే ఆశ్చర్యంగా వున్నది.

కాబినెట్ ఎందుకు ఆలోచించలేదు? ఈనాడు అయినా ఆలోచిస్తుందా? మంత్రిగారు బాధ్యత తీసుకుంటారా? మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పాలి.

(శ్రీ ఎ. వీరప్ప:—సైక్లోన్ ఎఫెక్టెడ్ ధాన్యం వున్నది. అటువంటి ప్రత్యేక మైన పరిస్థితులు ఉన్నప్పుడు స్టేట్ గవర్నమెంట్ అసిస్టెన్స్ యిస్తుంది.

మిస్టర్ స్పీకర్ :—రైతాంగం దగ్గర వడ్లు స్టాక్‌లో ఉన్నాయి. ఎవరూ కొనలేదు. అది తమ దృష్టికి రాలేదా? తమ దృష్టికి వచ్చినప్పటికీ దానిని డిస్‌పోజ్ ఆఫ్ చేసుకోడానికి రైతులకు సహాయం చేయాల్సిన అవసరం లేదని తమ అభిప్రాయమూ?

(శ్రీ ఎ. వీరప్ప :—అటువంటి ప్రత్యేకమైనపరిస్థితివచ్చినప్పుడు పర్‌చేజ్ సెంటర్స్ ఓపెన్‌చేసి స్టాక్ పర్‌చేజ్ చేయడం జరిగింది. చర్య తీసుకొన్నాము అదే గాకుండా సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాశాము. ఇప్పుడు గిట్టుబాటు ధరలేదు. ఎన్‌హాన్స్ చేయాలని వ్రాశాము. మొలకొలకులు ధర 87 రూపాయలు ఉంటే 120 రూపాయలు చేయవలసి వున్నదని మేము మనవి చేసుకొన్నాము. మీటింగ్‌లు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు నెక్స్ట్ మీటింగ్‌లో పాల్గొంటారు. ఇంత దుస్థితి వున్నదని, ఆందోళన వున్నదని తప్పకుండా సెంట్రల్ గవర్నమెంట్‌తో దీనిని గురించి ఆలోచన చేసి తగు నిర్ణయాలు తీసుకుంటాము.

(శ్రీ గొతు లచ్చన్న:—కేరళ ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంనిర్ణయించి ప్రొక్యూర్‌మెంట్ రేట్ కంటె43 పర్సంట్ అదనంగా ధర యిచ్చి కొనడానికి రైతులను అదుకోడానికి ప్రకటన చేశారు. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటన చేస్తుందా? లేదా? అని ప్రశ్న. జూన్‌లో ప్రతినిధులమైన రైతుయాత్ర వచ్చి ముఖ్యమంత్రిగారికి మెమొరాండం యిస్తే ముఖ్యమంత్రిగారు రైతులను ఆదుకోడానికి ఏ చర్య అయినా తీసుకుంటాను అని సభలో జూన్ 26వ తేదీన ప్రకటించారు. దానిని గురించి కాబినెట్ చర్చించలేదా? దానిమీద ఉపేక్షాభావం ప్రభుత్వం వహిస్తున్నదా? శ్రద్ధ ఉంటే ఎందుకు చర్చించ లేదు? ఇప్పుడైనా చర్చించి అదనపు రేట్ యిచ్చి ఆదుకుంటాము అని ప్రభుత్వం ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నదా లేదా?

(శ్రీ ఎ. వీరప్ప :—చర్చించలేదని చెప్పలేదు. ఇదివరకు చర్చించాము. ఉన్న విషయాలలో కొంతవరకు తోడ్పాటుగా పర్‌చేజ్ సెంటర్స్ ఓపెన్‌చేయడం జరిగింది. స్టేట్ గవర్నమెంటు కొంత సబ్సిడీ యిచ్చి పర్‌చేజ్ చేయాలి అన్నప్పుడు ఆ విషయం ఆలోచన చేయాలి అన్నాము గాని యి తకుముందు చర్చించలేదనే భావన కాదు. (సెపరల్ యింటరప్షన్స్) రైతుల యిబ్బందులు మా దృష్టికి రాలేదా, కాబినెట్ చర్చించలేదా అంటే ఆ మాట అవ్వాను. తమిళనాడు విషయం ఏ విధంగా ప్రొసీజర్ చేసినారో కనుక్కోవాలి.

మిస్టర్ స్పీకర్ :—కేరళ గవర్నమెంట్, తమిళనాడు గవర్నమెంట్ సపోర్ట్ ప్రైస్ యిచ్చి రైతులను ఆదుకొన్నట్లుగా తమ దృష్టికి రాలేదా?

శ్రీ ఎ. వీరప్ప :—ఇప్పుడున్నది. సపోర్టు ప్రైస్ స్టేట్ గవర్నమెంట్ ప్రత్యేకంగా....

మిస్టర్ స్పీకర్ :—మామూలు ప్రైస్ వున్నది, దానికన్న అదనంగా రైతులకు డబ్బుయిచ్చి తమిళనాడు ప్రభుత్వం, కేరళ ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న విషయం తెలియదా ?

శ్రీ ఎ. వీరప్ప :—పబ్లిక్ మార్కెట్‌లో తమిళనాడు ప్రభుత్వం పర్‌చేజ్ చేస్తున్నారు అని వున్నది గాని సబ్సిడీ ఎంత యిచ్చినారు అనేది లేదు

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—సపోర్ట్ ప్రైస్ యివ్వాలని వున్నదా? తమిళనాడులో, కేరళలో ఏ విధంగా యిస్తున్నారో తెప్పించుకొని మేము కూడ సపోర్ట్ ప్రైస్ యిస్తామని చెప్పాలి. రైతు అంటే నిర్లక్ష్యం అయితే ఎలా ?

Mr. Speaker :—I have received the following message from the Acting Chairman, Legislative Council.

In accordance with the Rule 147 of Rules of Procedure and Conduct of Business in the Legislative Council, I transmit a copy of the A.P. (Agricultural Produce and Live Stock) Market (Amendment) Bill, 1978 (L. A Bill No. 21/78) as passed and agreed to by the Legislative Council on 29th August, 1978 without any amendment and signed by me.

Sd/-
Acting Chairman
Legislative Council.

PAPERS LAID ON THE TABLE

Copy of A. P. Forest Contract (Disposal of Forest Produce) Rules, 1977.

Sri N. M. Nizam Vali :—Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Forset Contract (Disposal of Forest Produce) Rules, 1977, issued in G. O. Ms. No. 149, F. &. E. D. For. III Department, dated 16-2-1978, and published at pages 271-298 of Rules supplement to Part - I of Andhra Pradesh Gazette issne No. 26, dated 20-7-1978, as required under sub-section 3 of seetion 68 of the Andhra Pradesh Forest Act, 1967.

Mr. Speaker :— Papers laid.

PAPERS LAID ON THE TABLE

Statement showing the particulars of Dasabandam Inam Lands in Alur and Adoni Taluks, Kurnool District.

Sri M. Baga Reddy:—Sir, On behalf of the Minister for Revenue I beg to place on the Table a copy of the statement showing the particulars of Dasabandam Inam lands in Alur and Adoni Taluks, Kurnool Dirtrict, in pursuance of assurance given while answering L.A. Q. No. 22 (Starred) on 26-6-1978.

Mr. Speaker :—Papers placed.

(Statement)

STATEMENT AS A PART TO THE ANSWER TO THE L A.Q No. 22 (STARRED) PUT BY SRI BHATTAM SRIRAMA MURTHY, M L.A TO BE PLACED ON THE TABLE OF THE HOUSE AS ASSURED BY MINISTER (PANCHAYATI RAJ) WHILE ANSWERING THE L. A. Q ON 26-6-1978.

STATEMENT - I

Particulars of Dasabandam Inam Lands in possession of Gram Panchayats in Alur and Adoni Taluks Kurnool district where lands are actually transferred to Gram Panchayats

S. No.	Name of the Gram Panchayat	Survey Number.	Extent	Possession under whose enjoyment the land is	Income derived by the Panchayat on the lands.		Purpose for which utilised to be.
(1)	(2)	(3)	(4)	(5)	(6)		(7)
			Ac. Cts.				
1.	Narayanapuram	122	26.21	Gram Panchayat ..	.. Not fit for cultivation, Hence not leased out.		Nobody enjoying it for the last three years.
2.	Dowlathapuram	53	18 14	Gram Panchayat ..	.. Not fit for cultivation Hence not leased out.		
3.	Bapuram	127-A 147-B1 147-B2	1.46 7 07 0.36	Gram Panchayat leased out to Sri Veerabhadrappa	1974-75 1975-76 1976-77	400 00 400.00 400 00	Improvement to land repairs to drinking water sources and purchase of spare parts to hand pumps
4.	Ramadurgam	484 315	32 20 16 81	Gram Panchayat leased out to Sri Neelakanta Reddy, Sri Pedda Narasimha Reddy.	1974-75 1975-76 1976-77	1,100 00 1,235.00 890.00	Maintenance of water works payment of land revenue though it is meant for maintenance of Chattaram at Alur

1	2	3	4	5	6	7
5.	Molagavalli	850	5.75	Gram Panchayat leased out to		
		1026	35.50	Sri Kandi Narasappa	1974-75	
				Sri K. Narasanna	1975-76	1,289.25 Maintenance of wells and
						1,070.20 providing water pendals
					1976-77	1,201.30 Payment of L. R.
				Sri Bheemanna	1974-75	
					1974-75	
					1975-76	
					1976-77	
		1135	8.70	Sri Boya Anjinaiah	1975-76	
					1976-77	
				Sri Thimmappa	1974-75	
				Sri B. Nownepati	1975-76	
					1976-77	
6.	Joharapuram	578	36.28	Gram Panchayat leased out to	1976-75	2,180.00 Maintenance of water
		645	2.51	Sri K. Balabhadrappa.	1975-76	sources providing water
		646	4.53		1976-77	Pendals, and Payment
		648	8.67			of L. R.
7.	Khajipuram	49	18.97	Gram Panchayat Shrubs and	..	.. Not useful for cultivation
		50	22.26	Jungle. Hence not leased out.		
8.	Holagunda	217	18–54	Gram Panchayat leased out to	1974–75	540–00 Maintenance of drinking
				Sri Nagappa	1975–76	540–00 water source such as Vak-
					1976–77	540–00 kirani and water Pendals
						and payment of L.R.
9.	Yerur	17	4–99	Gram Panchayat leased out to		
		18	31–54	Sri R. Anjinaiah.		
				Sri D. Kondappa	1974–75	280–00 Improvements to
				Sri T. Ramappa	1975–76	280–00 Vakkirani and
				Sri Adenna.	1976–77	280–00 Payment of L.R.
		Total : ..	300–48			

In respect of Khalipuram, it was a waste land upto 1385 fasli and hnce not leased out. In fasli 1385 Exsal Patta was iven by the Tahsildars Harijans. The one year of Exsal Patta is over. The Gram Panchayat proposals to lease out during this year.

ADONI TALUK

S.No.	Name of the Gram Panchayat	Survey No.	Extent	Possession under whose enjoyment the lands.	Income derived by whose Panchayat on the lands.		Purpose for which it is being utilised.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(7)
			B.F. 300–48	Gram Panchayat during the year 1974-75.	1974–75 1975–76	860–00 860–00	To provide the water Penadals near the village.
1.	Santhakundlur	170	42–64	Under the control of Harijan Pattadars as per G.O. Ms. No. 1470 Revenue (P) dated 28-10-1975	1976–77	(Advance Payment nil.)	
		Total	343-12		As it is not under the control of the Panchayat.		

STATEMENT — II

PARTICULARS OF DASABANDAN INAM LANDS IN POSSESSION OF INAMDARS (RYOTS), ALUR AND ADONI TALUKS (B) ONLY ASSESSMENT IS TRANSFERRED.

S.No.	*Name of the Gram Panchayat.*	*Survey No.*	*Extent*	*In whose possession and emjoyment the land is (Inamdars.)*	*Income drived by way of beriz (Assessment out fo L.R. Collected) payable to Panchayats for a maintenance of water pendal well, Cheruvu Venkkoreno Chalivendra etc.,*	*Purpose for which to be utilised.*
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
			Ac. C	Ac. C		
1.	Vandavagili	42	20–66	1-59 T.B.P. Canal. 4–59 Nandagowda Laxmireddy. 5–74 Jangam Rudraiah 6–41 Noolamma Khajasab. 2–33 N. Laxmireddy. 20–66	Amount accrued from 1380 Fash to 1386 Fash as fursnished by the Tahsildar, Alur Rs. 232 50. Revenue Department have not yet adjusted the Beriz (Assessment in the L.R. collection) to the Gram Panchayat.	For upkeep of tank.
2.	Soolawayi	257	43–09	1. S. Pampanna. 2. Maregowd. 3. Buddanna Gowd. 4. Basavanna Gowd.		

1	2	3	4	5	6	7
3.	Kurukunda.	421	32 71	Karnam Ramarao M Bashi Reddy G Hulugappa. G. Devappa. G Girappa G Govindappa.	Rs. 545–55	For upkeep of well.
4.	Chinnahothur	178	30–47	14-86 J. Narasappa. 15–61 Robayya.	977–36	For upkeep of tank.
				30–47		
5.	Joharapuram	714	8-01	P. Pedda Hanurappa.		
		149	0–88	P. Venkataramappa.		
		552A	5–03	D. Hanumanthareddy. P. Krishna Reddy.		
		154	4–81	P. Krishna Reddy.		
		157	1–74	Sanjappa, Parachandrappa.		
		700	51–67	38–23 C. Narasimhappa. 13–44 Nownepati Son of Govindappa.		
		384	48–65	40–49 P. Seetharamireddy. 8–16 Pedda Baganna. Chinna Baganna Sanjanna.	8,228–00	For upkeep of well.
		385	20–86	Y. Kamneti Baganna.		
		370	8–22	P. Nelloorappa.		
		379	11–03	P. Narayanappa.		
		382	13–39	P. Badamma.		
			102–15			

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
6.	Nemakal.	140	9–39	5–15 P.P. Govindappa 0–49 Kasim 1–20 Turaka Kasimsaheb 1–22 Madappagari Kasim Saheb 1–33 Narayana Reddy. 9–39			
		136	39 98	19–15 T.B. Govondappa. 6–81 Shaik Saheb 7–09 Kasim Saeb son of Madappa 6–93 L. Narayana Reddy 39–98	5296£20	Revenue Department have not yet adjusted the Beriz amount (Asses s-ment) shown in Col. 6.	
		77	10–03	5–04 M. Hanumantha Reddy 4–99 M. Laksmana Swami Reddy 10–03		For upkeep of Tank.	
		75	58–03	16–93 V. Sanjeevareddy. 11–30 V. Venkata Reddy. 9–80 K. Guruswamy. 20–00 P. Malleswaraiah. 58–03			

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
7.	Ramadurgam	396	43–40 13–30	2230 13–30 2–88 2–32 2–60 Rs. 232–00 43–40	Rangaswamy. Martus. Chinna Gowd. Chinkna Gowd. Basava Gowd.	For maintenance of tank.	
		469	7134	11–13 8–56 1685 6–13 28–67 71–34	Ramana Gowd Basavana Gowd. C. Martin Chinkana Gowd. Annappa, Sivappa Appanna, Sivappa		
8.	Kaminahal.	231 234 229 235	252 3142 1079 2213		C inbali Suryanarayanappa. Son of Narayanappa. Maram Sivaiah Maregowd.	Rs. 1952–62	For upkeeping of a tank
9.	Agraharam. H/o Hathi Belagal.	1,442 1,430	578 803	578 143	Mandi Hanumanthappa Son of Hanuma Veeraiah. Thimmappa son of Peddaiah. T. Veeranna, Thimmakka		
		1,552	9–32		Bandi Hanumanthappa Mitchi Hanumanthu K. Veeranna, Bheevanna B. Hanumanthappa, Venkobachari		For upkeeping of a well.

(1)	(2)		(3)	(4)	(5)	(6)	(7)	(8)
				Rs.			Rs.	
			1,431	3134		B. Hanumanthappa, Mangu Hanumanthappa, Mandi Ranganna, Ramalingeswara Reddy, Yerrappa.	560–97	
10.	Halaharvi			40.37		A. V. Ramakrishna	..	1,543.77 For up keeping of a well.
11.	Sirugapuram	..	202	62.18		Ummarabadi Basappa	..	1,999.10 For up keeping of a well.
12.	Boldona	..	503	60.03	30.36	K. Narasimhappa		
					3.00	Golla Rangaiah ..	..	
					11.69	G. Veeraiah ..	..	
					5.29	Kondanagurthy Anjaneyulu	..	
					5.39	Boya Venkanna ..	..	4,853.93 For the upkeeping tank.
					4.30	B. Ramanajaneyulu	..	
					60.03			
			504	61.64		Bheemanna son of Hassal Anjanaiah.		
						Penuvalaiah son of Koneniki Anjanaiah.		
						B. Anjanaiah son of Peravalaiah.		
						Valanati Pedada Ayyappa K. Sonappa.		
			382	1.95		Ramanajaneyulu.		
			387	15.80		D. Nettekallu. K. Ramanjaneyyulu.		

(1)	(2)	(3)	(4)	(5)	(6)		(7)	(8)
			Rs.				Rs.	
13.	Bantanahal	72	41.05		Pedda Banda Goud. ..			
					Chinna Banda Goud. ..			
					Virupakshppa		1,835.15	For upkkeeping of a tank
					Veerabhadrappa. ..			
		76	6.90		Regati Hanumanthappa. ..			
14.	Yerur	560	23.72		D. Kondappa Anandam Venkatamma			
		561	40.72			3,605.83		For the upkeeping of the well.
		562	77.48		Linganna Goud Sunkanna Goud.			
15.	Degalahal ..	66.A1	40.09	9.13	Chinna Obi Reddy	1,443.03		For repairing the well called Uru Bhavi.
		66-A2 ..		12.10	Virupaksha Reddy. ..			
		66-B ..		18.86				
16.	Mallikarjunahalli ..	22	42.37		Veera Reddy and Bantanahalli Bheemappa.		..	For repairing a tank.
17.	Chippagiri.. ..	489	16.85	..	Rami Reddy and Nagi Reddy.	511.92		For upkeeping of a well.
18.	Gulyam ..	10	10.02	..	Sivasankarappa.	608.79		For the upkeeping of a Dasabandam Kunta in the village.

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
			Rs.			Rs.	
19.	Hardagiri ..	.. 215-A	14.92	2.51	H.C. Venkata Rami Reddy. ..	..	For the upkeep of a kunta
		215-B	..	2.30			
		215-C	..	5.11			
		215-D	..	5.00	H.T. Thimma Reddy. ..		
				14.92			
20.	Sankarabanda	.. 1	12.48	..	Classified as a 'Vagu' ..	284.58	For maintaining a well in the village.
21.	Neriniki	.. 257	..	5.77	R. Ranga Reddy	..	For maintaining a well
					R. Malla Reddy,		
					R. Narayana Reddy.		
22.	Muddanagiri	.. 180-A	4.79	4.29	Venkata Reddi ..	107.40	For maintaining fresh water well in the village
		180-B		0.50			
23.	Molagavalli	.. 411	23-18	23.18	Not given by the Revenue Department.	..	For maintaining Well.
			43-18				
		843	5.49				
		..	25.08	..			
		852	11.17	..			
		848	14.27	..	Ambamma ..	.. Not furnished by Revenue Department.	Not furnished by the Revenue Department.
		426	9.98	..	P. Krishnamurthy	..	
		496	34.93	17.41	Hanumanthappa ..		
					Ramalingappa ..		
					Nagayani Linganna ..		
				17.52	K. Saibaba Reddy. ..		
				34.93			

(1)	(2)	(3)	(4)	(5)		(6)	(7)
			Rs.			Rs.	
24.	Chintakunta ..	357	19.54	..	B. Venkataramappa ..		
		356	31.70	..	R. Krishnappa		
		332	15.59	..	D. Dasanna Chandra Goud Rangamma wife of Mallaiah Murugaiah.	3,783.33	For maintaining a Public well
		428	35.56	..	Gangamma, wife of Chennappa Lingamma Virupakshmamma G. Thimmappa Bheemappa Chandragoud		
	Total :		1,503.50	..	Venkappa Guruvaiah. ..		
ADONI TALUK.							
1.	V. Kondapuram ..	17A	4.88	..	Ramalinga Reddy. ..	14.44	Maintaining the water penal at Yemmiganur.
		B1	2.53	..	Mallikarjuna Reddy ..		
		B2	2.31	..	Do.	7.79 6.84	
			9.72				
2.	Kallubavi ..	.. 292A	0.39	..	Benegori Bheemareddy. ..	..	(Poramboke).
		294	0.46	..	Katakam Maddaiah Narasappa.		Maintaining a Well.
			0.85			0.90	

(1)	(2)	(3)	4)		(5)	(6)	(7)	(8)
							Rs.	
3.	Gonekal ..	.. 74	0.55	..	Bandaiah, Laxmaiah	..	0.85	Maintaining awell in good condition.
		173	4.48		Maistry Ladmaiah.		6.85	
		113	5.24	..	Malamma Ulinappa.		3.65	
			10.27					
4.	Sajjalaguddem	.. 79	19.76	..		..	33.37	Water supply.
5.	Sulikeri ..	.. 138(*a*)	7.23	..	Hussainappa, Gundaiah	..	14.17	
		(a)	1.71	..	Gundaiah.	..	3.36	
		(*c*)	1.53	..	Gundaiah.	..	3.00	
		(*d*)	0.91	..	Dodda Prenna		1.78	
		(*e*)	0.49	..	Narayanamma		0.96	
		(*f*)	0.56	..	Durga Reddy ..	..	1.10	
		(*g*)	1.50	..	Bandaiah ..	..	2.94	
		(*h*)	2.01	..	Hanumantha Reddy	..	3.94	
		(*i*)	3.18	..	Hanumantha Reddy.	..	6.23	
		(*j*)	1.73	..	Narayana Gowd.	..	3.39	
		(*k*)	1.52	..	Narayana Gowd.	..	3.03	
		(*l*)	2.73	..	Hanumantha Reddy.	..	5.35	
		(*m*)	2.33	..	Hanumantha Reddy.	..	4.57	

1	2	3	4		5		6	7	8
			Rs.				Rs.		
		(*n*)	1.92	..	Hanumatha Reddy.	..	3.76		
		(*o*)	0.98	..	Hanumantha Reddy.	..	1.92		
		(*p*)	1.22	..	Hanumantha Reddy.	..	2.39		
		(*q*)	2.90	....	HanuamthaReddy.	..	5.69		
		(*r*)	3.13	..	Hanumantha Reddy, Lingaiah	..	6.14		
		(*s*)	2 53	..	R. Ayyanna.	..	4.96		
			40.11						
H. Muravanni.	..	1,218	5.60	..			4.14	For water supply.	

Government Bills.

1. The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1978 (L.A. Bill no. 26 of 1978)

Sri M. Baga Reddy:—Sri I beg to move that the Andhra Pradehs Panchayat Samithis ann Zilla Parishads (Amendments) Bill, 1978 be taken into consideration

Mr Speaker:—Motion moved

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—అధ్యక్షా, ఈ పంచాయతీ సమితి జిల్లా పరిషత్తు అమెండుమెంటు బిల్లును మూవ్ చేస్తూ కొన్ని సేలియంట్ ఫీచర్స్ సభ దృష్టికి తేదలచుచ్చాను. పంచాయతిరాజ్ వచ్చిన తరువాత గ్రామ పంచాయతి లెవలులో గాని సమితి లెవలులో గాని జిల్లాపరిషత్తు లెవలులో గాని పంచాయతిరాజ్ యిన్స్టిట్యూషన్ నుండి పని చేసే అవకాశంకలిగింది. ఇప్పుడు వచ్చిన అమెండుమెంట్ కొత్తది కాదు. ఇంతకుపూర్వము వున్న పంచాయతిరాజ్ మినిష్టరుగారు అక్కడ క్కడ సమావేశాలు పెట్టి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొన్నిసార్లు అపోజిషన్ లీడర్సుతో మాట్లాడి అమెండుమెంట్సు గురించి నిర్ణయాలు తీసుకోబడినవి. ముఖ్యంగా యిందులో కానిస్టిట్యూషను ఆఫ్ పంచాయతి, సమితి, జిల్లాపరిషత్తు గురించి, రిజర్వేషను గురించి వున్నవి. ఈ బిల్లు తీసుకురావడానికి ముందు నేను మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక స్టేట్స్‌కు వెళ్ళి అక్కడ ఏవిధంగా ఎలక్షన్సు జరుగుతున్నాయి, అవి ఏ విధంగా పని చేస్తున్నాయి అని తెలుసుకోవడానికి అవకాశం దొరికింది.

ముఖ్యంగా రిజర్వేషను గురించి గాని కానిస్టిట్యూషను ఆఫ్ పంచాయతీల గురించి కాని తమకు తెలిసిన విషయమే. మొట్టమొదటిసారిగా రాజస్థానుకు ఆంధ్రప్రదేశ్‌కు పంచాయతిరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునే క్రెడిటుదక్కిందనే విషయం అందరకు తెలుసు. ముఖ్యంగా యీ బిల్లులో హర్షించదగ్గ విషయం, హరిజనులకు గాని గిరిజనులకుగాని పంచాయతి సమితుల్లో కొంతవరకు జిల్లాపరిషత్తులో రిజర్వేషన్సు పెట్టాం. ఇది రెవల్యూషనరీ మాట్సు అని చెప్పుతున్నాను ఈమధ్య అశోక్ మెహతాగారు 20 రాష్ట్రాలు తిరిగి పరిస్థితులను కనుగొని కొన్ని సూచనలు చేసినట్లు పత్రికలలో వచ్చింది. పంచాయతి సమితుల్లో గాని యినిస్టిట్యూషన్సులో కాని ఎస్.సి. ఎస్.టి. లకు రిజర్వేషను ఉండాలని అశోక్ మెహతాగారు రికమండు చేసినట్లు పత్రికలలో చెప్పబడింది. వారి రికమండేషన్సు ఇప్పుడు వస్తున్నాయి. మనరాష్ట్రం యీ రిజర్వేషన్సును ఒప్పుకొని బిల్లును రూపొందించిందంటే నిజంగా మొట్టమొదటి క్రెడిటు ఆంధ్రరాష్ట్రానికే దక్కుతుందని మనవి చేస్తున్నాను.

నిజం చెప్పాలంటే పంచాయతీలు, సమితులు, పరిషత్తులు ఏర్పడినప్పటి నుండి ఎన్నోమార్పులు వస్తున్నాయి. పరిస్థితులనుబట్టి చేంజెస్, అమెండుమెంట్సు వస్తున్నాయి. అశోక్ మెహతాగారు కొన్ని సూచనలు చేశారు. ముఖ్యంగా సైనాన్సెకు సంబంధించిన సూచనలు అమలు చేయాలని ప్రభుత్వ

వుద్దేశము. వారు ఇక్కడ మాట్లాడినప్పుడు చేసిన సూచనలు కొన్ని మా బిల్లులో వుండకపోవచ్చును. అవి అన్నీ పూర్తిగా యాజ్ యిట్ యీజ్ ఒప్పుకోవాలంటే మనకు యిబ్బంది వుండవచ్చు. ప్రస్తుత పరిస్థితులను బట్టి ఆ రాష్ట్రం బిల్లును తీసుకు రానలసి వుంటుంది. ముఖ్యంగా గ్రామ పంచాయితీంటయచే డీలిమిటేషను అను జరిగింది. మాటి మాటి పంచాయతి సమితి ప్రెసిడెంటు, బి.డి.ఓ.ల చుట్టూ తిరుగకుండా సర్పంచుల పిర్సేజ పెంచి వారికి రిజర్వేషను పెంచి వారిని ఫుల్ పవర్సు యివ్వాలనే ఉద్దేశముతో చేయడం జరిగింది. ఆపోజిషను గౌరవ సభ్యులు మాతో ప్రభవించినందులకు నా అభివందనాలు వారికి తెలియ జేస్తున్నాను. ఇది వరకు సర్పంచులు సమితిలో మెంబరుగా వుండేవారు. ఈ అమెండుమెంటు ప్రకారము సమితికి 20, 30 మంది కౌన్సిలర్సు డైరక్టుగా ఎన్నుకోబడుతారు. నామినేషను అనే పద్ధతి ప్రభుత్వం తన వైపు పెట్టుకోకుండా ప్రజలు డైరెక్టుగా సమితి ప్రెసిడెంటును ఎన్నుకోడానికి అవకాశం కల్పించబడింది. ఆ పాత అనుభవం వుంది. సమితి ప్రెసిడెంటు కొరకు సర్పంచులను పట్టుకొని పోయి తిరుపతి రామేశ్వరం, కాశీ, విశ్వనాథుడి వద్దకు తీసుకు వెళ్ళి పసుపు కుంకుమల చేత ప్రమాణం చేయించి, సర్పంచుకు యిబ్బంది పెట్టి, ప్రమాణం చేశాము గాబట్టి ఫలానా అతనికే ఓటు వేయాలనేది లేకుండా డైరెక్టు ఎలక్షను పెట్టాము, ఆ సమయములో ఎక్కువ డబ్బు ఎవరు ఖర్చు పెట్టుకుంటే వారు సమితి ప్రెసిడెంటు అయ్యే అవకాశం ఉండినది ఇప్పుడు డైరెక్టు ఎలక్షను పద్ధతిలో ఓటుకంటి దానికి స్కోప్ లేకుండా ఎన్నికలు జరుగుతాయని సంపూర్ణ నమ్మకం ఉందని మనవి చేస్తున్నాను. సమితిలో 14 పర్సంటు ఎస్.సి. సర్పంచులు ఉంటారు. స్టేట్ లెవెల్ లో మొత్తం 5 పర్సంటు షెడ్యూల్డు ట్రైబ్సు సమితి మెంబర్సు ఉంటారు. మైనారిటీలకు కోఆప్షలో అవకాశం పెట్టాము. దానితోబాటు బ్యాక్ వర్డు క్లాసెస్ కు కూడ మూడు సీట్లు కోఆప్షను క్రింద పొవైడ్ చేయడం జరిగింది, ఎం.పీస్ కు ఎమ్. ఎల్. ఏస్‌కు, ఎమ్.ఎల్.సిస్‌కు, కాన్సిల్ ఆఫ్ స్టేట్ మెంబర్సుకు ఇందులో పార్టిసిపేట్ చేసే ఏర్పాటు చేశాము. గౌరవనీయులైన శాసన సభ్యులు వారి నియోజక వర్గం లోపల ఏ ఏ పంచాయతీ సమితులు ఉంటాయో వాటిలో ఏ ఒక్క దానికైన వారికి చాయిస్ ఇచ్చి అందులో పార్టిసిపేట్ చేసి అవకాశం ఏర్పాటు చేసాము. అదేవిధంగా ఎం. పీస్‌కు, ఎమ్. ఎల్. సీస్‌కు, కూడా ఏ ఒక్క సమితిలో అయినా వాళ్లు పార్టిసిపేట్ చేసే అవకాశం ఇవ్వబడింది.

గ్రామ పంచాయతీలు గ్రామాభివృద్ధికి బాగా పనిచేస్తున్నాయి. అక్కడున్న 10-30 ఆసా లాండు మార్డిగేజి బ్యాంకు ప్రెసిడెంటు కాని తాలూకానుంచి రిప్రజెంటు చేసే సెంట్రల్ బ్యాంకు మెంబరుకాని కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్సుకు పంచాయతీ సమితులలో రిప్రజంటేషను ఇవ్వబడింది. జిల్లా పరిషత్‌లో అక్కడున్న కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంటు, జిల్లాలో స్టేట్ లాండు మార్డిగేజి

బ్యాంకులో సభ్యుడుగా ఎవరైతే ఉంటారో ఆయన, మెంబరుగా ఉండడానికి అవకాశం ఇచ్చాము. జిల్లా పరిషత్‌లో స్త్రీలకు, పంచాయతీ సమితులలో స్త్రీలకు, బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు కోఆప్షను అవకాశం ఏర్పాటు చేయబడింది. జిల్లా పరిషత్‌లలో కూడా మైనారిటీసుకు ఒక రిప్రజ ట్‌షను-కోఆప్షనులో ఇవ్వ బడింది. పది సంవత్సరాల కిందట మన పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్‌లు, బ్రహ్మాండంగా పనిచేసిన మాట వాస్తవం. ఈ మధ్య కొన్ని రోజులనుంచి సమితి వైస్‌ప్రెసిడెంటులు, జిల్లా పరిషత్ చైర్మెనులు లేనందువల్ల, వేరే కారణం వల్ల ఈ యాక్టివిటీసు కొంచెము తగ్గాయి. ఈ మధ్య ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీ సమితులలో గౌరవనీయులైన శాసనసభ్యులను పిలైడ్ చేయమని కార్యక్రమాలు డిపి చేయమని ఒక ఆదేశం ఇవ్వబడింది. దాని ప్రకారంగా గౌరవ సభ్యులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా పనిచేస్తూ కార్యక్రమాలలో కొంత చురుకుదనం వచ్చిన మాట వాస్తవమేనని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో వారిని అభినందిస్తున్నాను. అయితే కొన్ని సంవత్సరాలనుంచి పంచాయతీరాజ్ వ్యవస్థలో పంచాయతీ సమితిలో కాని జిల్లాపరిషత్‌లో కాని ఉన్న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సులో ఒకరికిఒకరు సంబంధములేని పరిస్థితి ఏర్పడినది. యూనానిమల్ హస్బెండరీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుకాని ఇండస్ట్రీస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుకాని.అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుకాని ఇందులోనుంచి వేరే డిపార్టుమెంటుకుపోయి దీనికి సంబంధం లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. ఈ పంచాయతి సమితులలో బి.డి.ఒలు, పి.డి.ఒలు క్లర్కున్నా. పంచాయతీ ఆఫీసర్సు తప్ప మిగిలిన ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు అంతా దీనికి సంబంధం లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. ఈ పంచాయతీరాజ్ వ్యవస్థను ఎఫెక్టివ్‌గా నడిపించాలనేదే ప్రభుత్వముయొక్క ఉద్దేశము. వీరందరిని పంచాయతీ సమితీపర్‌వ్యూలోకి తీసుకొని రావాలి, వీరందరికి సహకారం దొరకాలని ప్రభుత్వానికి ఉంది. జిల్లాపరిషత్ లెవెల్‌లోకాని, పంచాయతి సమితి లెవెల్‌లోకాని కనిపిటీలు వేసి పోయిన ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సునందరిని జిల్లాపరిషత్, పంచాయతి సమితీ కంట్రోలులోకి తీసుకొని రావాలని ప్రభుత్వానికి ఉంది. జిల్లాలలో ఎఫెక్టివ్‌గా నడిపించి ప్రతి చిన్న చిన్న విషయాలకు ప్రభుత్వం దగ్గరకు వచ్చే అవకాశం లేకుండా చేయాలని ఉంది. జిల్లా లెవల్‌లో ఒక మినీ స్టేట్‌గా వారికి అధికారాలు ఎక్కువ ఇచ్చి జిల్లాను ఎఫెక్టివ్ ఎడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌గా తయారు చెయ్యాలని ఈ ప్రభుత్వం దృష్టిలో ఉంది. జిల్లా లెవెల్‌లో కాని పంచాయితీ సమితి లెవెల్‌లోకాని గ్రామ పంచాయితీ లెవెల్‌లోకాని ప్రజల నుంచి ఎన్నుకోబడిన ప్రతినిధులద్వారా కార్యక్రమాలు నడపాలని ప్రభుత్వం ఉద్దేశం. లేకపోతే ఆర్ అండ్ బి, ఇరిగేషను డిపార్టుమెంట్సు ఉన్నాయి. స్కూలు బిల్డింగ్సు కాని రోడ్సు కాని ఈ పనులన్నీ వారు చూసుకుంటారు. ప్రజా ప్రతినిధుల ద్వారా పనులు జరగాలి. వారి ద్వారా ఈ పనులు జరగాలనే ఉద్దేశంతో ఈ పంచాయతీ రాజ్ వ్యవస్థ చేయబడింది. ప్రభుత్వ అధికారులున్నారు. ఆ అధికారులు, ప్రజా ప్రతినిధులు— వీరిద్దరూ కలసి కార్యక్రమాలు జరపాలి. సమితి ఏరియాలో సమితి, జిల్లా

పరిషత్ ఏరియాలలో జిల్లా పరిషత్, గ్రామపంచాయితీ ఏరియాలో గ్రామపంచాయితీ.. ఈ విధంగా డిసెంట్రలైజు చేసి పరిభుత్వోద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఇద్దరూ కలసి పనిచేసే అవకాశం ఉండాలని పంచాయితీ రాజ్ వ్యవస్థ ఏర్పడింది. కాన్స్టిట్యూషన్ ఆఫ్ ది పంచాయత్‌లో 2, 3 విషయాలలో అమెండ్‌మెంట్సు తీసుకొని రాబడినవి. జిల్లా పరిషత్ లెవెల్‌లో ఒక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును అప్పాయింటుచేసి వారిద్వారా కార్యక్రమాలు చేయించే ఉద్దేశం వుంది. కలెక్టరుకు లా అండ్ ఆర్డరు, యింకా కొన్ని ముఖ్యమైన విషయాలు వదలివేసి—ఈ ప్రజా ప్రతినిధులు చెప్పిన విధంగా పనిచేసేదానికి, ఎగ్జిక్యూట్ చేసేదానికి ఒక స్పెషల్ సీనియర్ ఆఫీసరును వేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి వుంది సమితి లెవెల్‌లో, జిల్లాపరిషత్ లెవెల్‌లో ప్రజా ప్రతినిధులకు స్టేటస్ పెరగాలి. వారికి లోకల్‌గా ఏవైతే పనులు ఉంటాయో ఆ కార్యక్రమాలు తీసుకోవాలి. పంచాయతి సమితి జిల్లా పరిషత్ రిజల్యూషన్ ప్రకారం ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి వుంది. మొట్టమొదటగా భారతదేశంలో ఇటువంటి రెవల్యూషనరీ బిల్లును తీసుకొనిరావడంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే ముందుంజవేసింది, ఈ క్రెడిట్ అన్ని పార్టీలవారికీ వస్తుందని మనవిచేస్తూ యీ బిల్లును గౌరవ సభ్యులందరూ సమర్థించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—అధ్యక్షా, నిన్న చాలా రాత్రి వరకు మనం గ్రామ పంచాయతీ బిల్లు చర్చించినాము. అంతరాత్రి ఇంటికి వెళ్లినప్పటికీ కూడా రాత్రి ఇది చదివాము అయితే మన మినిష్టరుగారి రివల్యూషన్ ఎక్కడా కనబడలేదు. కౌంటర్ రివల్యూషన్ మాత్రం కొట్టవచ్చినట్లుగా కనబడుతోంది. అధ్యక్షా, ఈ బిల్లుమీద మాట్లాడాలి అంటే చాల ఇబ్బందిగా ఉంది. ఎందుకంటే ఏదైనా మెథడ్ బిల్లులో ఉంటే మాట్లాడవచ్చు. షేక్‌స్పియర్ చెప్పాడు. మెథడ్ ఇన్ మేడ్‌నెస్ అని. I may describe this Bill as methodless madness. It is chaotic piece of legislation..దీంట్లో ఒక ప్రిన్సిపుల్ గాని ఒక ప్రొపోసిజర్ గాని అబ్జర్వు కాబడలేదు. ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ అశోక మెహతా కమిటీని గురించి చెప్పారు. అశోక మెహతా కమిటీ రిపోర్టు గవర్నమెంటాఫ్ ఇండియాకు సబ్‌మిట్ అయింది. ఆ రిపోర్టు గురించి మాకు ఏమీ తెలియదు. Yet, this Government in unholy, hurry is rushing through this Bill. ఎందుకు ఇంత హర్రీ అని చెప్పి నేను అడుగుతున్నాను. The Government would like to confront the State..I would not like to assess and to know about the contents of Ashok Mehta Committee, but the Government is rushing through the Bill.. అధ్యక్షా, పంచాయతీ సమితి అధ్యక్షుని ప్రత్యక్ష ఎన్నిక, జిల్లా పరిషత్తు అధ్యక్షునికి మాత్రం పరోక్ష ఎన్నిక సర్‌పంచ్‌లు పంచాయతీ సమితులు ఉండకూడదు. A new principle of delinking has been described. I am not only asking as to why these principles have not been applied to Zilla Parishads.. సర్‌పంచ్ లేమో 10-40 a m

పంచాయతీసమితిలో సభ్యులుగా ఉండకూడదు. సమితి ప్రెసిడెంటు మాత్రంజిల్లాకి సభ్యులుగా ఉండాలి సమితి ప్రెసిడెంటుకేమో డైరెక్టు ఎలక్షన్ కావాలి అక్కడ ప్రజలందరు కలిసి వేస్తారు జిల్లా విషయం వచ్చే వరకు మాత్రం పరోక్ష ఎన్నికలు కావాలి. ఎందుకు? మొన్న మేము ఏదో గాలికి నూటికి 89 ఓట్లతో చాలా మంది ఎం.ఎల్.ఏ.లు గెలిచినాము, ఒకవేళ వాళ్ళు సమితి ప్రెసిడెంటు ఓడిపోయినా మేము వాళ్లు మెజారిటీతో ఎలక్షన్ పెట్టుకుంటాము అని చెప్పే పద్ధతి పెట్టుకుంటే తప్ప దీంట్లో ప్రిన్సిపుల్ గాని పోలసీగాని ప్రొసీజర్ గాని ఏమీ లేదు It is a methodless madness. It is an immoral piece of legislation. They are running like a bull in the China Shop of Panchayat.

(Mr. Deputy Speaker in the Chair)

వాళ్ళకు ఆ పంచాయతీ గురించి ఏమీ అర్థము కాలేదు. ప్రత్యక్ష ఎన్నికలు పెట్టాలి అని నేను అడుగుతున్నాను. I am not to oppose to direct elections, but I would like the Government, to appreciate the implications of the direct election . డైరెక్ట్ ఎలక్షన్ అంటే ఒక్క పద్ధతి. డిమోక్రసీలో రెండుపద్ధతులు. పార్లమెంటరీ ఓటింగు, ప్రెసిడెన్షియల్ ఓటింగు. మరి డైరెక్టు ఎలక్షన్ అన్నప్పుడు ఇప్పుడు మన చీఫ్ మినిష్టరు ఉన్నాడు, ప్రైమ్ మినిష్టరుఉన్నాడు, ఇప్పుడు చూడండి మన రాష్ట్రంలో కాంగ్రెస్ ఐ 89 శాతముతో పరిభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని వాళ్లు గెలిచిన 175 లో 80 మంది ఎం ఎల్ ఏ లు రిపోర్టు ఉంటే ఒక మనిషి ముఖ్యమంత్రి అయిపోతాడు. కాని ముఖ్యమంత్రికి ఎన్ని పవర్స్ ఉన్నాయండి! ఢిల్లీ గవర్నమెంటు తలచుకున్నా ఆ పరిభుత్వం తీసి వేసేందుకు వీలు లేదు. ఎన్నో ఫైనాన్షియల్ పవర్స్ ఎడ్మినిస్ట్రేటివ్ పవర్స్ ఇండిపెండెంటుగా ఉన్నాయి. 40 కార్పొరేషన్‌లకు వాళ్ళు ఎప్పాయింటు చేసుకోవచ్చు. 36 మంది మంత్రిని వారు ఎప్పాయింటు చేసుకోవచ్చు ఈ మంత్రిల పెర్‌క్విజిట్స్ పవర్స్ అన్నీ తిరగవచ్చు. The Chief Minister has at his disposal as 'office of powers'. But this great Chief Minister is indirectly elected, but Samithi President must be elected by the whole people కాని సమితి ప్రెసిడెంటుకి అధికారం లేదు. సమితి ప్రెసిడెంటు ఇండైరెక్టుగా ఎలక్టు అయిన వాడు. He was the Chairman of all the Standing Committees. To-day he is the Chairman of only one Standing Committee.
అంటే ఎలక్టొరేటు బాడీ బేస్టు అయిన పట్టంలో అతని పవర్స్ కుదించబడ్డాయి. With drastically reduced powers to Electoral College of Samithi Presidents, it has been broad based to the logical level.

మరి ఈ ప్రెసిడెన్షియల్ ఓటింగులో సమితి ప్రెసిడెంటుకి ఒప్పుకొని, జిల్లా పరిషత్తుకి ఎందుకు ఒప్పుకోలేదు. కాబట్టి మేము ఒక ఎమెండుమెంటు పెడుతున్నాము. జిల్లా పరిషత్తులో కూడా డైరెక్టుకు ఎలెక్షన్ కావాలి.

Chairman of the Zilla Parishad should be elected by all the people in the district....

డైరెక్టు ఎలెక్షను ఎప్పుడైనా లెజిస్లేటర్ పోస్టుకి ఉంటుంది. ఇది ఎగ్జిక్యూటివ్ పోస్టుకి డైరెక్టు ఎలక్షను. They are introducing new The priniciple of Presedential pattern. If you are introducing principles

then stick to it and extend to the logical limitations. We call upon this Government to accept this challenge if they have faith in the people I am not in favour of either direct or indirect election. మరి సర్ పంచ్‌లు మాత్రం డీ-లింకు చేశారు. సరే I am not also to oppose to the principle of delinking. కాని ఏ సందర్భంలో -లింకు చేయవలసివచ్చింది? వారికి పరిపూర్ణమైన అటువంటి విధులు ఉన్నప్పుడు, వాళ్ళ విధులను తేల్చినప్పుడు, వాళ్ళకు పంచాయతీ సమితి మీద ఆధారపడకుండా ఉండేటటువంటి పరిస్థితి కలిగించినప్పుడు మీరు డి-లింకు పెట్టండి.

All your funds flow from Panchayat Samithis. Funds as they are made available to Gram Panchayats are meagre and immeasurable. When all funds flow through Panchayat Samithis, if you delink the institution of Gram Panchayat from Panchayat Samithi, the office of the Gram Panchayat and Samithi President is being degraded. మేము డిలింకు చేయమంటున్నాము. ఎప్పుడూ? The Government can make fund available to Gram Panchayat straigh away కాబట్టి గ్రామ పంచాయతీ పరిధిలో రివెన్యూ విలేజి నుంచి హేమ్‌లెట్ విలేజిక రోడ్డు కావాలి అంటే He has to go to Panchayat Samithi with a begging bowl and if he is not a member of the Panchayat Samithi, Samithi President will look him down more so when he has been directly elected to-day. కాబట్టి ఈ డిలింకింగ్ ప్రిన్సిపుల్ అనేది చాలా హాఫ్ బేక్డ్‌గా మనం అర్థ చేసుకుంటున్నాము. హాఫ్ బేక్డ్‌గా అప్లయి చేస్తున్నాము. ఈ గ్రామ పంచాయతీకి కావలసిన అన్ని అధికారాలు, నిధులు కల్పించినప్పుడు మాత్రమే ఈ డిలింకింగు ప్రిన్సిపుల్ ఎడాప్టు చేస్తే బాగుంటుంది తప్ప లేకుంటే The Panchayat Raj will be enervated in its function. Gram Panchayat at the basic level of village will be downgraded. కాబట్టి ఈ విషయం ప్రభుత్వం పునరాలోచించాలి. పంచాయతీ సమితి ప్రెసిడెంటు డైరెక్టుగా ఎన్నుకోబడుతున్నాడు కాబట్టి అయినా అతనికి అధికారాలు లేవు కాబట్టి నో కాన్ఫిడెన్సు మోషను అవసరం లేదని అన్నారు. 1976 లోనే ఈ నో కాన్ఫిడెన్సు ప్రొవిజన్ తీసి వేశారు. నాకు ఒక విషయం అర్థం అవడం లేదు. Provision of no confidence motion is not needed when a person is being elected to a legislative party. ఒక ఎగ్జిక్యూటివ్ పొజిషన్‌లో ఒక పర్సన్ ఎలక్టు అవుతున్నపుడు ఈ ప్రొవిజన్ లేకపోతే ఇతని మీద ఎటువంటి అంకుశం ఉండదు. ప్రెసిడెంట్ ఆఫ్ అమెరికా డైరెక్టుగా ఎన్నిక అయినప్పటికీ అక్కడ ఇంపీచ్‌మెంటు ప్రొవిజన్ ఉంది. ఏదైనా ఒక ప్రొవిజన్ కావాలి. సమితి ప్రెసిడెంటుగా ఎలక్టు అయిన వాడు 5 ఏళ్ళ వరకు ఎగ్జిక్యూటివ్ 10-50 a.m. పవర్స్‌ను ఎంజాయి చేస్తూ అతనిమీద ఎటువంటి అంకుశం లేకుండా లేకుండాపోతుంది. కాబట్టి ఇది చాలా సెల్ఫ్ కాంట్రడిక్టరీగా ఉంది. దీనిని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, రిజర్వేషన్ ప్రిన్సిపుల్ ఉంది. నిన్ననే మనవి చేశాను. మా పార్టీ రిజర్వేషన్ పద్ధతిని సమర్థిస్తుంది. సుందరయ్యగారు

మాట్లాడుతూ ఈ క్లాస్ కాన్సెప్టు అండర్ మైన్ అయిపోయి కేస్టు అనేది పైకి వస్తుంది కాబట్టి I need not emphasise, there is force in his argument.. కానీ నేను చెప్పినట్లు మన దేశంలో ఉండే పరిస్థితి ఏమంటే కాస్టుకు, క్లాసుకు అట్టె వ్యత్యాసం లేదు, ఈ విషయం డాక్టరు రామమనోహరలోహియా 20 సంవత్సరాల క్రితమే గ్రహించి కాస్టు బేసిస్ మీద ఒక్క హరిజనులకే గాక బ్యాక్‌వర్డు క్లాసుల వారికి స్త్రీలకు అందరికీ కూడా రిజర్వేషను కావాలని చెప్పారు. అందుకని బ్యాక్‌వర్డు క్లాసులకు, స్త్రీలకు కూడా రిజర్వేషను కావాలని మేము ఎమెండ్ మెంట్ కోరుతున్నాము. కాంగ్రెసు-ఐ ప్రభుత్వము వీకర్ సెక్షన్సు పేరిట, స్త్రీల పేరిట ఈనాడు ప్రభుత్వం చేస్తున్నది. They are going up the ladder on which they have climbed. వాళ్లకు అటువంటి ప్రొవిజన్ కూడా ఈబిల్లులో లేదు. కాబట్టి ఈ విషయంలో మా ఎమెండ్ మెంట్‌ను అంగీకరించమని కోరుతున్నాను. ఇప్పుడు జిల్లా పరిషత్తులో, పంచాయతీ సమితిలో, కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్సులో రిప్రజంటేషన్ పెట్టారు. ఒక ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ కొరకు Association of these people is necessary. కాని పంచాయతీరాజ్ స్ట్రక్చర్‌కు సంబంధించిన మనుషులను తీసుకువచ్చి వాళ్లకు ఓటింగు హక్కు ఇవ్వడం న్యాయం కాదు. ఎంతో మంది అధికారులను కూడా దీంట్లో పెడుతున్నారు. వాళ్లకు ఓటింగు హక్కు ఇవ్వడం న్యాయం కాదు.

Let them be made ex-offico members but without voting power. జిల్లా పరిషత్తులలో ఎందుకు మార్పు తేలేదు? మీరు ఎప్పుడైతే పంచాయతీ సమితికి డైరెక్టు ఎలక్షను పెట్టారో అదే ప్రిన్సిపల్ జిల్లా పరిషత్తుకు కూడా అప్లయి చేయమంటున్నాను. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం పెట్టినట్లయితే అంధ్ర దేశంలో ఉండే 22 జిల్లా పరిషత్తులలో కూడా కాంగ్రెసు-ఐ మనిషి వచ్చేందుకు అవకాశం ఉంది. ఎందుకంటే సమితి ప్రెసిడెంట్సు గెలవకపోయినా జిల్లాపరిషత్తులో వాళ్ళే వస్తారు. On account of deficiencies in the electoral system. 39 శాతం ఓటుతోనే 170 మెంబర్సు వచ్చి తరువాత ఆమ్మోరల్ ప్రాక్టిసెస్‌తో ఇంకో 30 మంది ఎమ్.ఎల్.లను పిలుచుకొని ఈ హౌసులో బ్రూట్ మెజారిటీ ఉంది కాబట్టి ఈ 22 జిల్లా పరిషత్తులలో కూడా కాంగ్రెసు-ఐ కేప్చర్ చేసేందుకు ఈ ఎలక్షన్ సిస్టం పెట్టారు తప్ప దీంట్లో ప్రిన్సిపల్ గానీ పాలసీ గానీ లేదు. I am therefore venturing to use a strong phrase 'immoral legislation and it is a 'politically motivated legislation'. కాబట్టి మీకు ఆత్మవిశ్వాసం ఉంటే, ప్రజలపై విశ్వాసం ఉంటే, ప్రత్యక్ష ఎన్నికలపై మీకు విశ్వాసం ఉంటే జిల్లాపరిషత్తు చైర్మన్‌ను కూడా ప్రత్యక్షంగా ఎన్నుకునేందుకు వప్పుకోవాలి.

I am throwing a challenge; if you have the political courage or a sense of conviction, you will accept my challenge. ఈ ఛాలెంజి వప్పుకున్నా వప్పుకోకపోయినా ఈ బిల్లు గెలుస్తుంది. కాని We want to go on record in this matter.

మీరు ఇన్నిరోజుల నుంచి ఎలక్షన్సు ఎందుకు జరపలేదంటే అప్పుడు మీరు గెలిచే అవకాశం లేదు. కనుక జరపలేదు. నిన్న ఒక సభ్యుడు చెప్పాడు మా ప్రభుత్వం క్రొత్తదని. వెంగళరావుగారు ఉన్నప్పుడు పి.వి నరసింహారావుగారి ప్రభుత్వం మాది కాదన్నారు. వెంగళరావుగారు పోయి చెన్నారెడ్డిగారు వచ్చేప్పటికి వారి మనుషులు పాత ప్రభుత్వం మాది కాదంటున్నారు. లీగల్‌గా, కానిస్టిట్యూషనల్‌గా ప్రభుత్వం ఒక్కటే అంతేకాకుండా పార్టీ కూడా ఒక్కటే. కాబట్టి మీకు ఎన్నికలలో ఎప్పుడు గెలిచే అవకాశం ఉంటుందో అప్పుడే ఎన్నికలు పెడుతున్నారు. 1976లో ఈ బిల్లు వచ్చినప్పుడు జూన్ లోపల ఎన్నికలు జరుపుతామన్నారు. మరి ఎందుకు జరపలేదు? ఈ బిల్లులో ఇప్పుడు ఎన్నికలు జూన్‌లో జరపాలని ఉన్నప్పటికి కూడా జరుపుతారనే విశ్వాసం లేదు. ఎప్పుడు జరుపుతారంటే వాళ్ల పార్టీకి వాతావరణం అనుకూలంగా ఉందని తలంచినప్పుడు మాత్రమే ఒక్క నిమిషం ఆలస్యం లేకుండా రూల్సు కూడా పబ్లిష్ చేసుకుండా హడావిడిగా వాళ్ళు అనుకున్న పంచాయితీ సమితులను, వాళ్ళు అనుకున్న గ్రామ పంచాయితీలను, వాళ్ళకు రావనుకున్నవి రిజర్వుచేసి ఎన్నికలు జరిపిస్తారు ఎందకంటే షేర్ ఫర్ పీపుల్ పాసిబుల్ అని ఏదైతే ప్రేజ్ ఉందో అది పంచాయతీ సమితులలో జిల్లాపరిషత్తులలో కూడా ఉంది. కాబట్టి వాళ్ళకు రావనుకునేటువంటివి అన్నీ కూడా రిజర్వు చేసే ప్రమాదం ఈ చట్టంలో ఉంది అశోక మెహతా రిపోర్టు గురించి మంత్రిగారు చెప్పారు నాకు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది ఏమంటే అశోక మెహతా కమిటీ ఫిర్యాదారీగా పంచాయితీ సమితులను ఏర్పాటు చేయమన్నారు ఈ అశోక మెహతా కమిటీ రిపోర్టు వచ్చేవరకు కూడా ప్రభుత్వం ఈ బిల్లు తేకుండా ఆగి కేంద్రప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చారు కాబట్టి They can obtain a note on it. They can make it available to us. That is not a confidential report It is in the nature of a Judical repor ఆ రిపోర్టు వచ్చిన తరువాత ఇన్ ది లైట్ ఆఫ్ దట్ రిపోర్టు మనం ఈ బిల్లు కన్‌సిడర్ చేస్తే బాగుంటుంది తప్ప ఆ రిపోర్టు ప్రభుత్వ పరిశీలనలో ఉండగానే ఈ బిల్లు తీసుకురావడంవల్ల చాలా నష్టం జరుగుతుంది. ఇన్ని రోజుల నుంచి చెప్పారు నియోజకవర్గాలు, తాలూకాలు పంచాయతీ సమితులు ఈ మూడు డీలిమిటేషన్ చేయాలని. ఈ ప్రభుత్వం తోచినపుడల్లా ఒక ప్రకటన చేస్తుంది. 11-00 a.m. ఆ ప్రకటనలో ఎన్ని వైరుధ్యాలు ఉన్నాయి, ఎన్ని వ్యాఘాతాలు ఉన్నాయి అనేది అవసరం లేదు.

Constituencies are formed from demographical method while the taluks are formed from a geographical method

ఒక నియోజకవర్గంలో ఒక మునిసిపల్ ఏరియా ఉండి 10 గ్రామాలు ఉన్నాయి. ఆ 10 గ్రామాలను పంచాయతీ సమితి పెట్టబోతున్నారా? మా తాలూకా తీసుకుంటే పెద్ద తాలూకా కాబట్టి నా నియోజకవర్గంలో కల్వకుర్తి తాలూకా, మైనస్ కల్వకుర్తి రెవిన్యూ ఫిర్కా, ప్లస్ కల్వకుర్తి ప్రాపర్ విలజీ వస్తాయి. మీరు నియోజకవర్గం సమితి ఒకటిగా పెట్టినట్లయితే నా తాలూకా లోపల కల్వకుర్తి తాలూకా మొత్తం వచ్చి రెవిన్యూ ఫిర్కా రాకుండా ప్రాపర్

విలేజి మాత్రం వస్తుంది. అప్పుడు ఆ తాలూకాకు అర్థమైలులో ఉన్నటువంటి గ్రామం ఏదైతే ఉందో అది 30 మైళ్ళలో ఉన్న అచ్చంపేటకు పోతుంది. కల్వకుర్తికి సంబంధించి ఉండదు. అదేవిధంగా ఆంధ్రప్రాంతంలో చూసివట్లయితే అక్కడ జనాభా ఎక్కువకాబట్టి చిన్నభూభాగానికి ఒక పంచాయతీసమితి వస్తుంది. ఈ కాంప్లికేషన్సు అన్నీ దృష్టిలో పెట్టుకోకుండానే ఒక గ్రాండు ఎనౌన్స్‌మెంటు Constituencies, Taluks and Samithis will be made co-terminus. మళ్లా అపోజిషను లీడర్సుతో మాట్లాడాం అంటున్నారు. అపోజిషన్ లీడర్సును షార్టు నోటీసులో పిలిచి ఏదో ఎకడమిక్‌గా చర్చించి మేము పార్టీలో కన్సిడర్ చేయలేదు. మిమ్మల్ని మా అభిప్రాయాలు ఏమిటో తెలపమంటున్నాము అంటే మేము చెప్పాము మీ పార్టీలో మేము కన్సిడర్ చేయలేదు We have not considered it. ఆ స్టీలు కొండరు తీసుకువెళ్ళి వాళ్లపార్టీలో ఏమి ఆలోచించారో ఏమో ఈ వికృతమైన బిల్లు వచ్చింది. This is a monstrous bill. ఎందుకంటే దీని కాళ్ళు ఒకతీరుగా ఉన్నాయి, చేతులు ఒకతీరుగా ఉన్నాయి. నాకు కాళ్లు లేకపోయినా I am less deform than this bill. కాబట్టి తాలూకా, సమితి, నియోజకవర్గం కోటెరిమినస్ చేస్తామని చెబుతూ వచ్చారు. వాటిగురించి ఏమీ రెఫరెన్సు లేదు. మధ్యలో చెప్పారు నియోజకవర్గంవల్ల చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి కాబట్టి తాలూకాలు సమితులు కోటెరిమినస్ చేస్తామని, కొన్ని తాలూకాలు చాలా పెద్దవిగా ఉన్నాయి కాబట్టి మేము తాలూకాల సంఖ్య పెంచుతున్నాము, సమితుల సంఖ్య తగ్గిస్తున్నాము అని అన్నారు. ఈ తాలూకాల సంఖ్య ఎప్పుడు పెంచుతారు? ఇవన్నీ ఎప్పుడు కోటెరిమినస్ చేస్తారు? వాటి రిఫరెన్సు ఇందులో ఎందుకు లేదు? ఇన్ని రోజులనుంచి చేస్తున్న ప్రకటనకు ఏమైపోయింది? కాబట్టి దీని విషయంలో స్పష్టంగా ఒక ప్రొవిజన్ పొందుపరచవలసిన అవసరం ఉంది. పొందుపరచకపోతే ప్రమాదం ఏమంటే వాళ్ళకు ఇష్టం వున్నచోట తాలూకా సమితి అన్నీ ఒకటే అయిపోతాయి. వాళ్ళకు ఇష్టంలేని చోట ఒక తాలూకాలోనే 3 సమితులు అయిపోతాయి. ఇదంతా కూడా we will be leaving the entire procedure to the trickish and complicating fancies of this partisan Government. Therefore, there is an imperative need to introduce a specific provision. కనుక ఈవిషయంలో స్పష్టంగా ఒక ప్రొవిజన్ పెట్టవలసిన అవసరం ఉంది. మరి ఇంత ఇంపార్టెంటు బిల్లును ఈవేళ పెట్టి ఈవేళే పాసు చేయాలనుకుంటున్నారు పోనీ మీరు ఎక్షన్సు గురించి ఆతృత పడుతున్నారా అంటే మీరు వచ్చింది మార్చిలో, సెప్టెంబరు అంటే అప్పుడే ఆరు నెలలు అయిపోయింది. ఈఆరు నెలల లోపల లేనటువంటి తొందర ఈ ఒక్క రోజులో మీకు ఎందుకు వచ్చింది? ఈబిల్లుకు ఎలక్టరల్ రోల్స్ పిగ్రిపరేషన్‌కు ఏమి సంబంధము లేదు. ఎలక్టరల్ రోల్స్ పిగ్రిపరేషన్స్‌కి బ్లాక్సు రివైజ్ చేయాలంటే ఏమయినా మార్పు కావాలంటే చేసుకోండి. 18 సంవత్సరాల ఓటింగు మార్పు కావాలంటే మేము దానికి ఒప్పుకున్నాము. ఈ బిల్లుకు కాని ఎలక్షన్ పిగ్రిపరేషన్స్‌కి కాని ఎటువంటి సంబంధమూ లేదు. ఇంత ఇంపార్టెంటు బిల్లును ఇంత ఇల్ కన్సిడర్ బిల్లుగా హేస్టీగా డ్రాఫ్టింగు చేయడం

బాగాలేదు. మేము రాత్రి 9-00 వరకు కూర్చొని ఎన్ని ఎమెండుమెంట్సు పెట్టినా మాకు ముట్టలేదని మంత్రిగారు చెప్పారు. ఒకవేళ కొన్ని మంత్రిగారు చూసి వారి అధికారులకు అర్థము కాలేదు. వారికి అర్థము అయినవి మాకు అర్థము కాలేదు. మరి మనగ్రామీణ పాలింతాలలో డెమోక్రటిక్ ఇనిస్టిట్యూషన్స్‌ను స్ట్రెంగ్థెన్ చేసే బిల్లును ఇంత అన్‌హోలీగా, ఇన్‌డీసెంటుగా, హరీగా మీరు ఎందుకు చేస్తున్నారని నేను అడుగుతున్నాను. ఈ బిల్లు విషయంలో తొందరపడి చేయకుండా గవర్నమెంటు పరిశిష్ట అనే ముచ్చట మరచిపోయి నేను ఇప్పుడు చేసిన సూచనలను, మిగతా సభ్యులు చేయబోయే సూచనలను దృష్టిలో పెట్టుకొని అవసరమయితే ఈ బిల్లులో మౌలికమైన మార్పులు తేవాలని మనవి చేస్తున్నాను ఈనాడు ఈ హౌసులో అటువంటి మాస్పులు తెచ్చేందుకు సిద్ధపడి ఓపెన్ మైండుతో ఉన్నట్లయితే ఈ బిల్లు గురించి చర్చించవచ్చు కాని లేకపోయినట్లయితే మేము ఇప్పుడే ఓటు చేస్తాము, ఈ బిల్లు తీసుకొని మీరు ఇంటికి వెళ్లి పోండి. నిన్న మంత్రిగారు ఓపెన్ మైండ్‌తో ఉదారంగా కొన్ని సూచనలను ఒప్పుకున్నారు. ఈవేళ కూడా మేము చేసే సూచనలు మౌలికము అయినప్పటికి, విప్లవాత్మకమైనప్పటికి వారు ఉదారంగా ఒప్పుకోవాలని ఈ బిల్లు రిపక్షనరీ. కన్‌సర్వేటింగు, కౌంటర్ రివల్యూషనరీ అని మనవి చేస్తూ వెలువుతీసుకుంటున్నాను

(శ్రీ జె.వెంకటేశ్వరరావు (పెనుగొండ):—అధ్యక్షా, ఎప్పటినుండో ఎదురు చూస్తున్న ఈబిల్లు విప్లవాత్మకమైన మార్పులతో ప్రవేశపెట్టినందుకు నేనుపంచాయతీ రాజ్ శాఖామాత్యుల వారి ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. గౌరవనీయులైన ప్రతిపక్ష ఉపనాయకుల కేవలం విమర్శ కోసమే మరి గారడీ పదజాలముతో చెప్పిన మాటలనే అనేకసార్లు చెపుతూ విమర్శ చేయడం అనేటటువంటి ఇది ప్రజాస్వామిక వ్యవస్థ పట్ల నమ్మకముతో చేసినటువంటిది మాత్రము కాదని కేవలం ప్రభుత్వాన్ని దుయ్యపట్టడమే పనిగా పెట్టుకొని చేసినదని నేను సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను, ఒకవంక ఈ సంస్థలకు ఎన్నికలు జరపడం ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నదనే విమర్శ, మరొక వంక స్వవచన విఘాతానికి పాల్పడుతూ ఇంత తొందర దేనికని ప్రశ్నించడంలో అర్థంకనిపించడంలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలే అయినప్పటికి ఈ బిల్లును సమగ్రమైనటువంటి, గుణాత్మక మైనటువంటి విధంగా ఈ సభ ముందుకు తీసుకొని వచ్చి దీనిని చట్టముగా చేసి సాధ్యమైనంత త్వరలో ఈ ప్రజాస్వామిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలి అనుకోవడమే ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం పట్ల ఎంత ప్రగాఢమైన విశ్వాసము ఉన్నదో చెప్పకనే చెప్పుతోంటని తమ ద్వారా మనవి చేస్తున్నాను. మరి ఈ బిల్లులో భారతదేశం చరిత్రలోనే ఎన్నడూ తీసుకోనటువంటి అభ్యుదయకరమైనటువంటి, విప్లవాత్మకమైన మార్పులను సామాన్య ప్రజానీకానికి, బలహీనవర్గాల వారికి ప్రాతినిధ్యం ఎక్కువగా కల్పించడానికి ప్రయత్నం జరిగిందని ఇది చాలా గణనీయమైనదని ప్రతిపక్షాలకు సవినయంగా ఈమ ద్వారా మనవి చేస్తున్నాను. అశోక్ మెహతా కమిటీవారి యొక్క రిపోర్టు పేపరులో వచ్చింది. మరి హరిజనులకు తగినటువంటి ప్రాతినిధ్యం ఇవ్వాలని వారు కూడా చెప్పారు.

ఈ ప్రజాస్వామ్య సంస్థలలో, ఈ పంచాయతీరాజ్ సంస్థలలో ప్రత్యేకంగా వారి యొక్క మంచిని వారే తీర్చిదిద్దుకొనే దానికి తగిన అవకాశం ఇవ్వాలని ఆకమిటీ రిపోర్టులో చెప్పబడింది. అది ఎప్పటికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వస్తుందో కూడా తెలియని స్థితిలో మనం ఇప్పుడు ఉన్నాము. దానికి ఇంకా ఆరు నెలలు పట్టే అవకాశం ఉంది. వారు ఏమి చెబుతారో తెలియకముందే ఆ రిపోర్టు ఏ రూపంలో ఉంటుందో ఊహించక ముందే మా ప్రభుత్వం ఇంత అభ్యుదయకరమైన నటువంటి మార్పులు చేయడుతూ ఉంటే నిజముగా ప్రతిపక్షానికి ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం ఉంటే దీనిని బలపరచాలే తప్ప ఇది ఇమ్మోరల్ అని, మరొకటని ఈ రకమైన కువిమర్శలకు దిగడం సంప్రదాయకమైనది కాదని నేను మనవి చేస్తున్నాను. మంత్రిగారు ఎంతో విశాలమైనటువంటి దృక్పథంతో వారు చేసినటువంటి కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలను అంగీకరించారని ఒక వంక చెపుతూ మరొక వంక ఎందుకు ఈ రకమైన విమర్శలకు దిగుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇప్పుడు కూడా వారు ఏమయినా నిర్మాణాత్మకమైన, ప్రజాహితమైన సూచనలు చేస్తే వాటిని విశాలమైన దృక్పథముతో మంత్రిగారు అంగీకరించడానికి ఎంతమాత్రం వెనుకంజ వేయరని కూడా నేను మనవిచేస్తున్నాను. అవి ప్రజాహితకరమైనవిగా ఉంటే తప్పనిసరిగా మా ప్రభుత్వం అంగీకరిస్తుంది. ఏదో ఒత్తిడి చేసి, అలజడి చేసి ఒప్పించాలంటే

11-10 a.m. మాత్రం ఈ ప్రభుత్వం ఎన్నడూ సిద్ధముగా ఉండదనికూడా నేను మనవి చేస్తున్నాను. ఈవేళ జిల్లాలో హరిజనులకు పంచాయతీ సమితులలో 14 శాతం రిజర్వేషను కల్పించబడింది. రాష్ట్రంలో ఉండేటటువంటి పంచాయతీ సమితులలో 6 శాతం రిజర్వేషను గిరిజనులకు కల్పించబడింది. అంతేకాకుండా మొట్టమొదటిసారిగా వెనుకబడినవర్గాలవారికి రాజ్యాంగము ఏమిచేస్తున్నది, సుప్రీమ్‌కోర్టు ఏమిచెపుతున్నది అనే అభిప్రాయములు వస్తున్నప్పటికి ఈ సవాళ్ళను అన్నిటిని తీసుకొని మరి బహుజనులకు తగినప్రాతినిధ్యం ఇచ్చేవిధంగా వెనుకబడిన జాతులవారికి, మహిళలకు, మైనారిటీలకు కూడా తగినటువంటి ప్రాతినిధ్యము ఈ బిల్లులో కల్పించబడిందని నేను తమ ద్వారా మనవిచేస్తున్నాను. అయితే ఈ ప్రాతినిధ్యం సరిపోదని, ఇంకా ఎక్కువ ప్రాతినిధ్యం కావాలని చెప్పడంలో తప్పులేదు. చెప్పవచ్చు. వెనుకబడినజాతులవారు ఈ రాష్ట్రములో 60 శాతం కంటే మించి ఉన్నారని అందరూ అంగీకరించిరదే. అందుచేత వెనుకబడినజాతుల వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలని మనము కోరవచ్చు. దానికి మంచి ఉద్దేశముతో ప్రభుత్వం కూడా ప్రయత్నము చేస్తున్నదని చెప్పి మంత్రిగారు నిన్న పంచాయతీ చట్టం మీద మాట్లాడుతూ చెప్పారు. కొన్ని రాజ్యాంగపరమైనటువంటి ఇబ్బందులు ఉండడము మూలముగా దీనిని వెనుకబడినజాతులవారికి కల్పించలేకపోయామని చెప్పారు. కాని ఇది సమితి స్థాయిలో, జిల్లా పరిషత్తుస్థాయిలో ఇప్పుడే మేము ప్రయత్నము చేస్తున్నామని చెప్పారు. అందుచేత భవిష్యత్తులో ఇంకా విస్తారమైనటువంటి ప్రాతినిధ్యము ఈ వర్గాలవారికి కల్పించబడుతుందని మనము ఆశ పెట్టుకోవడములో ఏ విధమైన సంకోచం పెట్టుకోవలసిన అవసరము

లేదని నేను మనవిచేస్తున్నాను. అయితే ఈ సందర్భంలో ఒక సూచన మాత్రం నేను మంత్రిగారికి చేస్తున్నాను. ఇప్పుడు సమితులలో, జిల్లాపరిషత్తు లో వెనుక బడిన జాతులకు చెందినవారిని కో ఆప్టు చేసుకొనే పద్ధతిని మంత్రిగారు ప్రవేశ పెట్టారు. అయితే దీనిని ఇంకా పెంచడానికి సహృదయముతో ప్రయత్నము చేయ లని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఉద్యోగాలలో వెనుకబడినజాతుల వారికి ఇచ్చేటటువంటి రిజర్వేషను దృష్టిలో పెట్టుకొని కనీసం 24 శాతము ఈ సమితులలోను, జిల్లాపరిషత్తులలోను వెనుకబడినవర్గాలవారికి. అదేరకంగా మహిళ లకు, మైనారిటీలకు కూడా ఈ ప్రాతినిధ్యం పెంచాలని నేను తమ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకు తగినటువంటి చర్య తీసుకోనడానికి ప్రభుత్వము ముందుకు వస్తే బాగుంటుందని చెప్పి కూడా వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈవేళ మన ప్రజల యొక్క అభిప్రాయం సర్పంచుల విషయంలో ఎట్లా ఉన్నదీ అన్నది కూడా దృష్టిలోకి తీసుకోవాలని గౌరవ వక్తలు జైపాల్ రెడ్డిగారు చెప్పారు. ఇది తప్పనిసరిగా జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయమని నేను అంగీకరిస్తున్నాను. ఎందుకంటే ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన సర్పంచుకి ఈవేళ స్థానం లేకపోవడం విషయములో ప్రజలు కొంచెము బాధపడుతూనే ఉన్నారు. ఈ సర్పంచుల పదవి పట్ల ఎవరికీ కూడా గ్లామర్ లేని పరిస్థితి ఈవేళ రాష్ట్రంలో కనపడుతోంది. ఇది ప్రజాభిప్రాయం. దీనిని దృష్టిలోకి తీసుకోవాలని కూడ పంచాయతీరాజ్ శాఖామాత్యులవారికి మనవి చేస్తున్నాను. కనీసం ఎక్స్ అఫిషియో సభ్యత్వం అయినా కల్పించడం సముచితం అని విజ్ఞప్తి చేస్తున్నాను. దానికి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటే మంచిది. దానిని ఆలోచించవలసిందని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్‌లకు ఉండే ఆర్థిక వనరులు చాల పరిమితంగా ఉన్న మాట వాస్తవం. ఏ రకమైన అభ్యుదయకరమైన కార్యక్రమాలు ఈ సంస్థలు చేపట్టడానికి అవకాశం కల్పించడం లేదు ఇప్పుడున్నటువంటి వ్యవస్థలో, అందుచేత వాటికి తగిన నిధులు కల్పించి సర్పంచ్‌లు సమితులమీద ఆధారపడకుండా, సమితిలు జిల్లాపరిషత్తులమీద ఆధారపడకుండా వాటి వాటికి సంబంధించిన కార్యక్రమాలకు, కనీసం ప్రజల కనీస అవసరాలను సమకూర్చే నిధులు అయినా వారికి ప్రభుత్వం ఏదోరకంగా సమకూర్చడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. ఇవ్వాళ పంచాయతీ సమితిలో రోడ్స్ గాని, అక్కడ వుండే పాఠశాలలు కాని, మరుగుదొడ్లుగాని, మంచినీటి సౌకర్యాలుగాని తక్కువ ఉన్నాయి. ఎందరు ఎన్ని రకాల రిప్రజంటేషన్స్ చేసినప్పటికి కూడ సమితులలో వాటికి ఉండే పరిమితమైన ఆర్థిక వనరులతో పూర్తి చేయలేనటువంటి పరిస్థితులు ఉన్నాయి, గ్రామీణ ప్రజాజీవితం చాలా దుర్భరంగా వున్నది. దానికి ఈ ప్రభుత్వాన్ని దుయ్యబట్టడంలో అర్థం లేదని మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు, గత ప్రభుత్వాలుచూపించలేని పొగ్రెస్ ను యివ్వాళ ఈ ప్రభుత్వం చూపించడానికి ప్రయత్నం చేస్తున్నది ఆవేళ ఆ ప్రభుత్వం అధికారంలో ఉండేటప్పుడు అధికార పక్షంలో చాలాకాలం

ఉన్నటువంటి జైపాల్ రెడ్డిగారు, ఈ విమర్శలు చేసేటప్పుడు, ఏమి చేయగలిగారు అనేది ఆలోచించుకోవలసి వున్నదని మనవిచేస్తున్నాను. సమితులకు తగిననిధులు కేటాయించాలి. అదేవిధంగా జిల్లా పరిషత్‌లకు కేటాయించాలని తమద్వారా మనవిచేస్తున్నాను. బలహీన వర్గాలకు చెందిన ప్రతినిధిగాకూడ నేను మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. వెనుకబడిన తరగతుల వారికి సమితి అధ్యక్ష పదవులు, జిల్లా పరిషత్ అధ్యక్ష పదవులు 24 పర్సంట్ కేటాయిస్తే మనం ఏ బలహీనవర్గాల యొక్క ఓట్ల ఆధిక్యతతో అధికారంలోకి వచ్చామో, ఆ బలహీన వర్గాలకు సముచితమైన న్యాయం చేసినవాళ్ళం అవుతామని దానిని కూడ ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య :— అధ్యక్షా, మంత్రిగారు విప్లవాత్మకమైన బిల్లు అన్నారు. సామాజిక మార్పులు చివరికంటా జరిగితే తప్ప విప్లవాత్మక బిల్లు తీసుకు రావటం కష్టం. ఈ సమాజం పెట్టుబడిదారీ సమాజం, పొడుగు చేతుల వారి పంజారం. ఉన్నవాడి ప్రయోజనాలు కాపాడే ప్రభుత్వం విప్లవాత్మక చట్టాన్ని తీసుకురాగలదా అని ప్రశ్నిస్తున్నాను. సాధ్యం కానిది అది. ఇక్కడనే మనం యింకొక ప్రశ్న కూడ వేసుకోవాలి. ప్రభుత్వం ఆశించిన ఫలితాలు నెరవేరాలి అన్నప్పుడు చట్టంలో మౌలికమైన మార్పులు ఏవి? చట్టంలో కొన్ని మార్పులు వచ్చాయి. మీ ప్రభుత్వానికి యింకా సుస్థిరంగా కాపాడేదానికి కొన్ని మార్పులు చేసుకుంటున్నారు. సమాజంలో వస్తున్న మార్పులను గమనించి మీ ఆధిక్యాన్ని సుస్థిరంగా కాపాడుకొనే దానికి ఈ మార్పులు అవసరమై తీసుకువచ్చారు గాని సమాజంలో మౌలికమైన మార్పులు తీసుకువచ్చే బిల్లుగా కాదు అనేది స్పష్టమైన విషయం. అధికారాలు వికేంద్రీకరణ చేసి ప్రజలను ఈ పంచాయితీలలో భాగస్వామ్యులుగా చేయాలి. మంచిదే. కాని దీనికి సంబంధించిన ముఖ్యమైన రెండు విషయాలు లోపిస్తున్నాయి. ఒకటి. ఏ అధికారాలు మీరు యిస్తున్నారు? పంచాయితీ అధ్యక్షులు ఉన్నారు. సమితి అధ్యక్షులు ఉన్నారు. సమితి అధ్యక్షుడు గాని, పంచాయితి ప్రెసిడెంట్ గాని, ఎవరైనా సరే, కలెక్టరు, ఆర్. డి. ఓ., బి. డి. ఓ. వీరి చుట్టూ తిరిగితే తప్ప పనులు నెరవేరుతున్నాయా? ప్రజాస్వామ్యంలో ప్రజలను కూడ ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలి అన్నప్పుడు మీరు యిస్తున్న అధికారాలు ఏమిటి? అధికారాలు లేకుండా అనధికారులు ఏమి చేయగలరు అని అడుగుతున్నాను. ఒక రోడ్ వేసుకోగలరా? ఒక బావికి ఉత్తరువు యివ్వగలరా? స్కూల్ కట్టించగలరా? దేనికి అధికారం లేదు. ప్రజలను ఈ ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో భాగస్వాములుగా చేయాలి అన్నప్పుడు తగిన అధికారాలు కూడ ఉండాలి. విధులు ఉన్నాయి గాని నిధులు లేవు. నిధులు లేకుండా ఏ కార్యక్రమాలు నెరవేర్చగలరు? సమితి తీసుకోండి. లక్ష రూపాయల లోపల సంవత్సరానికి నిధులు ఉంటే ఆ సమితి ఏ అభివృద్ధి కార్యక్రమాలను నెరవేర్చగలదు? కాబట్టి మీరు ఆశించిన ఆశలు నెరవేరాలంటే అధికారాలు దానికి తోడుగా నిధులు కూడ సమకూరిస్తే తప్ప లేకుంటే కార్యక్రమంలో భాగస్వాములై చేసేది ఏమిటి? కేవలం సమితి అధ్యక్షులుగా ఉండడం

మాత్రం జరుగుతున్నది గాని కార్యక్రమాలలో వారు కూడ భాగస్వాములుగా మార్పు తీసుకువచ్చేదానికి ఏ మాత్రం వీలు పడనటువంటి చట్టంగా వున్నది. మనం గమనించవలసిన విషయాలు కొన్ని ఉన్నాయి. సమితులను, జిల్లా పరిషత్‌లను, పటిష్టవంతంగా చేయాలని అన్నప్పుడు ప్లానింగ్‌ను ఎక్కడ నుంచి ప్రారంభిస్తారు? ఇప్పుడు ప్లానింగ్ జరుగుతున్నది కేంద్రం నుంచి రాష్ట్రం నుంచి. గ్రామసీమల నుంచి ప్లానింగ్ జరగనన్ని రోజులు గ్రామాలలో ఉండే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి? ఎలా ఆకళింపు చేసుకుంటారు? వాటికి పరిష్కార మార్గాలు ఎలా కనిపెడతారు అని అడుగుతున్నాను. దంత్వాలా కమిటి, అశోక్ మెహతా కమిటి ఏ కమిటినైనా వేయనీయండి. వారు చెప్పినది కూడ డిస్ట్రిక్ట్ లెవెల్ నుంచి తీసుకొని కార్యక్రమాలు ప్రారంభించండి అని చెపుతున్నారు. మన చట్టంలో అలాంటి ఏ కార్యక్రమం లేదు. కార్యక్రమం లేనప్పుడు మనం అనుసంధించే అంతా ఒక వట్టి విధానమే. సమితుల అభివృద్ధి కార్యక్రమాలు జరగవు. ప్లానింగ్ అనేది ఎసెన్షియల్. ఆ ప్లానింగ్ కార్యక్రమాన్ని యిందులో పొందు పరచకపోవడం చాల విచారకరంగా వున్నది.

సమితులలో కోఆర్డినేషన్ వున్నదా అని అడుగుతున్నాను. మొన్న ఒక ప్రశ్న వేశాను. ఒక రూరల్ హెల్త్ డాక్టర్ ఉన్నారు. ఆ రూరల్ హెల్త్ డాక్టరుకు 12 మాసాల నుంచి జీతాలు రాకపోతే అతను ఇల్లో రామచంద్రా, వెళ్లిపోతాను అంటే యిక్కడ ప్రశ్నవేసిన మంత్రిగారితో మాట్లాడి ఆ 12 మాసాల జీతం ఏదోవిధంగా కష్టపడి సంపాదించుకొన్నాము. ఎక్కడ వచ్చినది ఈ లోటు? అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ పంచాయతీరాజ్ వారు యివ్వాలి. టెక్నికల్ అప్రూవల్ ఇండియన్ మెడిసిన్ వారుయివ్వాలి. ఈ రెండింటికి సమన్వయం లేదు. మాసాలకు మాసాలు జీతాలు లేకుండా వారు అవస్థపడేటటువంటి కార్యక్రమానికి దారి తీసినది. ఈ రోజున ప్రశ్న వచ్చినది. ఎల్.ఐ.ఎమ్., ఆ రకానికి డిగ్రి హోల్డర్స్ వారు యిద్దరు సమానులే. అయినప్పటికీ అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ ఒకరికి, టెక్నికల్ కంట్రోల్ ఒకరికి ఉండడం చేత వారి యోగ్యత ను బట్టి నిర్ణయించ వలసిన వేతనాలు నిర్ణయించకపోవడం వల్ల ఆ వ్యత్యాసాలు వచ్చినాయి. కాబట్టి కో ఆర్డినేషన్ అనేది చాలా అవసరము ఈ కో ఆర్డినేషన్ యాక్టులో మీరు ఎక్కడ కన్సీవ్ చేస్తారు?

అధ్యక్షా, మరొక విషయం కూడా వుంది, అక్కడ బి.డి.ఒ. వున్నాడు. అట్లానే డాక్టరు వున్నాడు. నేను యం.బి.బి.యస్. చదువుకున్నాను. నాకు ఎక్కువ జీతము వస్తుంది కాబట్టి నేను ఎక్కువ అన్నట్లు వుంటాడు. అతను బి.డి.ఒ. కంట్రోలులో వుండాలి. చాలాచోట్ల, కొన్ని సంవత్సరాలక్రిందట నుండి, ఇది ఒక పెద్ద సమస్యగా తయారయింది. కాబట్టి వారు గొప్పవారు, వీరు తక్కువ వారు అనేది లేకుండా చేయడానికి, వారి బాధ ఏమిటో తెలుసుకోవడానికి ఒక కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ వుండాలి. ఈ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ యిప్పుడున్న స్థాయిలో గాకుండా ఆర్.డి.ఒ. కేడర్‌లో వుండడం మంచిదని నా అభిప్రాయం. లేకపోతే సమస్యలు పరిష్కారం కావు. అక్కడ తాలూకాలో పరిస్థితి ఏమిటి? 11-20 a.m.

తహసిల్దారు రావాలి, అసిస్టెంట్ డైరెక్టరు. అగ్రికల్చర్ రావాలి, డాక్టరు రావాలి. వీరంతా రావలసిన సందర్భంలో- బి.డి.ఒ అతని అధికారాలు, అతని స్థాయి పీరికంటే తక్కువగా వున్నది కాబట్టి వారెవరూ అతన్ని లెక్క చెయ్యరు. అందువలన ఆర్.డి.ఒ. కేడర్ వున్నవారిని, అదనంగా అధికారాలు యివ్వడము ద్వారా అక్కడికక్కడే సమస్యలు పరిష్కారము చేసేవిధంగా ఏర్పాటుచేయడము అవసరము, అందువల్ల బి.డి.ఒ.ను ఆ రాంక్ గలిగిన వారిని పెట్టాలని, ఆ తరువాత కో ఆర్డినేషన్ అనేది జరుపాలని, అది చాలా ముఖ్యమైన విషయమని మనవిజేస్తున్నాను.

ఇకపోతే, ఎడ్యుకేషన్ వుంది. గ్రామసీమలలో విద్యావిధానాన్నిగురించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. అసలు విద్య వుందా ? అని ప్రశ్న వేసుకుంటే దానికి సమాధానము లేదు, లేదు. లేదు అని రాకతప్పదు, మనము అక్కడ వుండే ఉపాధ్యాయులను ఏ విధంగా తయారుచేస్తున్నాం ? వారు ఆ సమితి అధ్యక్షునికి సహాయం చేసి అతని కార్యక్రమాలు నిర్వర్తించేటటువంటి, అతని గాంగ్ ఫాలోవర్స్‌గా తయారుచేస్తున్నాం తప్ప- విద్యార్థులకు చదువుచెప్పి విద్యాబోధన పెంచే పరిస్థితులలో యీనాటి సమితి పరిపాలన వుందా ? అని నేను అడుగుతున్నాను. అందువల్ల విద్యాభివృద్ధికి కృషి చేయండి. ఇంక వీరి ట్రాన్స్ ఫర్సుకు సంబంధించినంతవరకు ఒక ప్రత్యేకమైన బాడీని ఏర్పాటు చేయడము అవసరమని నేను మనవిజేస్తున్నాను. అయితే, దీనిపై ఒక ప్రశ్న రావచ్చు- మీరు అన్ని అధికారాలూ కావాలి అనధికారులకు అన్నారుగదా, యిదేమిటి యిప్పుడు యిట్లా అంటున్నారు అనవచ్చు. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. మన గ్రామాలు యింకా కక్షల స్వభావంతో, ఫాక్షనల్ టెన్డెన్సీతో కూడివున్నాయి. ఇంకా చాలా మార్పులు చెందవలసి వున్నది కాబట్టి, కొంతకాలం వరకు, చైతన్యం పెరిగేటంతవరకు. ట్రాన్స్ ఫర్సుకు సంబంధించినంతవరకు ఆ విధంగా ప్రత్యేకమైన బాడీని పెట్టడం ద్వారా యీ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలని మనవి జేస్తున్నాను. వాస్తవం చెప్పాలంటే-యీ రోజున విద్య లేదు. స్కూల్సు చాలావరకు మూసివేసి వారంతా తాలూకా హెడ్ క్వార్టర్సులో తిరుగుతున్నారు. అధ్యక్షా, చాలా ముఖ్యంగా ప్రభుత్వం గమనించవలసింది-విద్యలేనిదే మనకు అభివృద్ధి లేదు. మనం విద్యలేనిదే అభివృద్ధి చెందడం చాలా కష్టం. అందువలన, విద్యకు వున్న ప్రాధాన్యతను గమనించ వలసిందిగా నేను మనవిజేస్తున్నాను. అందువలన విద్యపై కేంద్రీకరించి పని చేయవలసి వున్నది. దానికి సంబంధించిన కార్యక్రమాన్ని మనం చేపట్టాలని నేను మనవిజేస్తున్నాను.

ఇంక ప్రైమరీ హెల్త్ సెంటర్సు వున్నాయి, గ్రామాలలో ఆరోగ్యాన్ని కాపాడాలి. కాని వాటికి యిచ్చే నిధులు ఎంత ? ఇదివరకు 15 వేల వరకు యిచ్చేవారు. యిప్పుడు 20 వేలు అన్నారు. లక్షమంది జనాభాకు 20 వేలు లెక్క వేయండీ ఎంతపడుతుంతో సంవత్సరానికి? దీనితో గ్రామసీమలలో వున్న ప్రజల ఆరోగ్యం కాపాడగలమా? ఆరోగ్యం లేనిదే ఏ దేశం కూడా బాగుపడదు

ప్రధానంగా గ్రామసీమలలో కష్టించి పనిచేసే కార్మిక, శ్రామిక వర్గాలవారి ఆరోగ్యం బాగుంటే, వారు బలంగావుంటే మనకు ఉత్పత్తి కార్యం బాగా జరుగుతుంది. కాని, మన కేటాయింపులు మాత్రం అందుకు ఏ మాత్రం దోహదం చేసేవిగా వుండడం లేదు, తలసరి మనం ఆరోగ్యం నిమిత్తం ఎంత ఖర్చు చేస్తున్నామో చూస్తే చాలా తక్కువ ఖర్చు పెడుతున్నానని తెలుస్తుంది. పాఠశాలల్లో ఆరోగ్యమే మహాభాగ్యం అని వ్రాసుకుంటూ వుంటాము. కాని, ఆరోగ్యం ఎక్కడ వుంది? సరే, మహాభాగ్యం సున్నా. ఆరోగ్యం విషయం మనం సీరియస్‌గా ఆలోచించాలి.

పోతే చట్టంలో కొన్ని మార్పులు తీసుకొచ్చారు. బలహీన వర్గాలకు, స్త్రీలకు హరిజనులకు, గిరిజనులకు రిజర్వేషన్స్ పెట్టారు. మంచిదే. డైరెక్ట్ ఎలక్షన్స్ తీసుకొచ్చారు. మంచిదే. కాదు అనలేదు. అయితే, అదే సమయంలో జిల్లా పరిషత్తు విషయం వచ్చేప్పటికి మీరు తీసుకున్న వైఖరి ఏమిటి? జిల్లాపరిషత్తు అధ్యక్షుడు ఏ విధంగా ఎన్నుకోబడుతాడు? పరోక్షంగా ఎన్నుకోబడుతున్నాడు. సమితి అధ్యక్షుడు ప్రత్యక్షంగా ఎన్నుకోబడుతున్నాడు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు పరోక్షంగా ఎన్నుకోబడుతున్నాడు. ఇంత వ్యత్యాసం వున్నది యిందులో.

అయితే కాన్‌స్టిట్యూయెన్సీ పెద్దది అనవచ్చు, పార్లమెంటరీ కాన్‌స్టిట్యూయెన్సీ కూడా పెద్దదే గదా, అది కాదు. ప్రజలను ఇన్‌వాల్వ్ చేసే విధానం వుండాలి. పరోక్షపు పద్ధతి ఏ మాత్రం సబబు కాదు. కావాలంటే ఫిర్కానో రెండు ఫిర్కాలనో పెట్టుకుని ఒక సభ్యుడిగా పెట్టుకుని, ఆ విధంగా సభ్యుల ద్వారా జిల్లా పరిషత్తు అధ్యక్షుడు ఎన్నుకోబడే విధంగా ఎందుకు పెట్టకూడదు? కౌన్సిల్ సభ్యత్వం ఎట్లా ఏర్పాటు చేశారు? సమితి అధ్యక్షుని ఎట్లా ఏర్పాటు చేశారు? జిల్లా పరిషత్తుకు సంబంధించి కూడా ఆ విధానాన్నే ఎందుకు అనుసరించడం లేదు? అందువలన, యీ లోపం సవరించుకోవాలి.

నిధులు, అధికారాలు లేకుండా విప్లవాత్మకమైన చట్టం తెచ్చాము అనడం వలన ప్రయోజనం లేదు. దీనివలన, విప్లవ ప్రతిఘాతుకంగా తయారయే ప్రమాదం కూడా వుంది. మీరు నిజంగా విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలంటే– యీ చట్టాలలోనే గాక. వ్యవస్థాగతమైన మార్పులు కూడా తీసుకొచ్చి వీటికి జోడించి, యీ ప్రజా సంస్థలలో స్ట్రక్చరల్ ఛేంజెస్ తీసుకొచ్చిన నాడే సమాజంలో మార్పులు వచ్చి, అభివృద్ధి కార్యక్రమాలు జరిగి, పరిస్థితి మెరుగుపడడానికి వీలవుతుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11-30 a. m.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—అధ్యక్షా, ఇది అందరిని ఎంతో కాలంగా కలవరపరుస్తున్న సమస్య, లేక మంత్రివర్గ సభ్యులు పదే పదే ప్రజలను కలవరపరుస్తున్న సమస్య. ఈ పంచాయతీ సమితుల సైజ్ ఎంత ఉంటుంది? అది ప్రస్తుతం ఉన్నట్లే ఉంటుందా? లేక తాలూకా వారీగా ఉంటుందా, నియోజక వర్గంతో కలిసి ఉంటుందా? దీనిని గురించి ఏమైనా చెబుతారేమో అనుకుంటే ఏమీ చెప్పకుండా ఈ బిల్లును ప్రవేశపెట్టారు. శాసన సభ సమావేశంలో

లేనప్పుడు బైట ప్రకటనలు చేస్తుంటారు, ఏవేవో చెబుతారు. శాసనసభలో మాట్లాడారు, ఇదేమిటి ? బాగా లేదు కనీసం దీనిని గురించి మంత్రి వర్గం అభిప్రాయం ఏమిటి అని అడుగుతున్నాను. జిల్లాపరిషత్ అభిప్రాయం చెప్పడానికి కూడా జంకవలసిన అభిప్రాయాలు పెట్టుకున్నారా? లేకపోతే ఎందుకు చెప్పరు? ఆప్షన్స్ ఓపెన్‌గా పెట్టుకుంటున్నాం అనుకుంటున్నారేమో కాని ఇది సభకు అగౌరవం బైట ప్రకటన ఏమో చేసి సభ నుంచి మభ్యపెట్టే పద్ధతి ఇప్పటికైనా మానుకుంటే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. పంచాయతీ సమితి ఇదివరకు ఉన్నట్లే ఇప్పుడు ఎందుకు ఉండకూడదు? ఈ నెంబరు తగ్గించాలి అంటున్నారు అంటే సమితి విస్తీర్ణం పెంచాలి. ఎందుకు? ప్రజలకు సమితికి మధ్య సన్నిహిత సంబంధం ఉండాలని కోరుకుంటున్నారా? కోరుకోనడం లేదంటే అది వేరు విషయం. నిత్య సంబంధం పెరగాలి అనుకుంటే ఈ నెంబరు తగ్గడానికి వీలులేదు. ఇప్పుడు ఉన్నట్లే ఉండాలి, వీలైతే ఇంకా తగ్గించాలి విస్తీర్ణం అంటే నెంబరు పెంచాలి. ఒక ప్రక్క రాష్ట్రాలు సైతం చిన్నవి కావాలి అనే వాదనలు చేస్తున్న పెద్దలు జిల్లాల సంఖ్య పెరగాలని చెబుతూ జిల్లాలను పెంచుతున్న పరిస్థితులలో సమితుల సంఖ్య తగ్గించి విస్తీర్ణం పెంచడానికి చేస్తే ప్రజాస్వామ్య వ్యతిరేకమైన చర్య అవుతుంది. పంచాయతీ రాజ్యాంగం ప్రజాస్వామ్య పునాది, ప్రజలు పాల్గొనేందుకు అవకాశం ఇస్తుంది అనుకున్నప్పుడు తద్భిన్నంగా ఇది తయారవుతుందని మనవిచేస్తున్నాను. దీనిని పునరాలోచన చేయవలసి ఉంటుందని చెబుతున్నాను, రాజకీయ పక్షాలు ఈ ఎన్నికలో ప్రవేశించవచ్చునా, లేదా అనేది మరొక ప్రశ్న. ఒక పార్టి అభిప్రాయంగా దీనిని గురించి ఖచ్చితంగా చెప్పదలచుకున్నాను. అనేకమైన అభిప్రాయాలున్నాయి. నేను ఒకటే అడుగుతున్నాను. పంచాయతిరాజ్ వ్యవస్థను ప్రజల కార్యక్రమం చేయడానికి ప్రజా సంస్థలుగా రూపొందించాలని అనుకుంటున్నామా, లేక రాజకీయ పక్షాల బలప్రభావాలు పెంచుకునేందుకు పుంజుకునేందుకు ఇన్‌స్ట్రుమెంట్స్‌గా టూల్స్‌గా ఉపయోగించుకోవాలి అనుకుంటున్నామా? ఇది తేల్చుకోవలసి ఉంటుంది. మనం ఏవో పార్టీలు పెట్టుకొని అగ్గనైజేషను ఉన్నా లేకపోయినా సమితియే ఒక ఆర్గనైజేషనల్ వింగ్‌గా భావించి దానిని ఉపయోగించి ఆ రకంగా రాజకీయాలు నడుపుతాం అనుకుంటే అవి చేశాం, జరిగాయి కొంతకాలం. అదే ధోరణిలో అదే దృష్టితో ఉపయోగించుకోవాలి అనుకుంటే బాగుండదని అభిప్రాయపడుతున్నాను. అన్నింటికంటే పంచాయతీలకు సంబంధించిన మేరకైనా రాజకీయ పక్షాలు ఏ రూపంలోనూ ప్రవేశించకుండా నిషేధించాలని నా ఉద్దేశం. సమితి మేరకు కూడా దూరంగా ఉండడం అవసరమని అభిప్రాయపడుతున్నాను. పరిషత్తు సంబంధించి మేరకు ఆలోచించుకోవచ్చును. దీనిమీద కూడా ఒక స్పష్టమైన యాటిట్యూడ్ అన్ని పార్టీలకు కలిపిఉంటే మంచిది. కనీసం ప్రభుత్వ ఉద్దేశమైనా బైటపెట్టడం అవసరం. మొన్న ఎన్నికల పద్ధతినే చెయ్యి చూపిస్తే మొత్తం ఓటు వస్తుందనే భ్రమతో ఉంటే నేను చెప్పలేను. ఏదైన ఆశయముతో ప్రజాస్వామిక సంస్థలను రూపొందించి రాజకీయపక్షాలకు అతీతంగా నడి

పించి దేశపునర్నిర్మాణ కార్యక్రమాలకు అంతర్భాగంగా ఉంచుకుని పెహికిల్‌గా ఉంచుకుని కార్యక్రమం నడిపించాలంటే అది వేరు విషయం. ప్రకటనలు చేసారు. పంచాయతీరాజ్ వ్యవస్థను పునర్నిర్మాణం చేయాలని ప్రకటనలు చేశారు. పునర్జీవనము చేయాలని ప్రకటనలు చేశారు. సంతోషం. ఇప్పుడున్న బిల్లు పునర్నిర్మాణము చేస్తున్నదా, పునర్జీవనం చేస్తున్నదా ? అధిక వనరులు ఇస్తున్నదా ? ఏమీ స్పష్టంగా లేదు. ఒక్కొక్కరు అళీకమెంటేషన్ కమిటీ నివేదిక మర్చించారని వింటున్నాము. అది కూడా కొద్ది రోజులలో బైటపడే అవకాశము ఉంది. దాని బెనిఫిట్ కూడా మనం తీసుకని నిర్ణయానికి రావడానికి అవకాశం ఉంది ఆ బెనిఫిట్‌కు ఎందుకు పోగొట్టుకుంటున్నారు? ఎన్నికలు పెట్టాలంటే పెట్టండి, దానికి అడ్డం రాము. నిర్ణయము తీసుకోవచ్చును. మౌలికమైన మార్పులు, సంస్థాగతమైన మార్పులు ఆర్థికపరమైన మార్పులు చూచిన తరువాతనే చేస్తే బాగుండేది. ఈ రకంగా ఒకదళలో అసమగ్రంగా పెడుతున్నారంటే సెకండ్ ఫేజ్ ఏదైనా ఉందని అనుకోవాలా? ఏ నివరణయినా కలకాలం నిలిచిపోతాయి అనుకోడానికి లేదు. ఇది కానూ, ఫుల్‌స్టాప్ కాదని చెప్పవచ్చు. తొందరగా ముందుకు వచ్చారు. ముఖ్యమైనవి వదిలిపెట్టారు. వాటిపై దృష్టిపెట్టలేదు ఈరోజునఉన్న పంచాయతీరాజ్ వ్యవస్థ నామమాత్రంగా జీవచ్ఛవంగా ఉంది. ఇదివరకు ఉన్న పద్ధతికి ఇప్పుడున్న పద్ధతికి హస్తిమశకాంతరం ఉంది. నానాటికి తీసికట్టు నాగంభొట్లు అన్నట్లు ఉందని చెప్పవచ్చు. వీటిని చూస్తే నిజంగా ఆశ్చర్యము వేస్తుంది. మొట్లో దీనిపై గ్రామాలలో ఎంతో ఉత్సాహం, ఆవేశం, ఆనందం, సహకారం కనిపించింది. ఆదరణ పోయింది. ప్రజలలో ఉత్సాహం పోయింది. పదవులలో ఉన్న మనుష్యులలో కొంతకాలం ఉత్సాహం ఉండేది. వారే ఏలేవారు పరిపాలన చేసేవారు. అది కూడా ఐపోయింది. ఆదరణ పోయింది అధికారులు నడుపుటకు వస్తారు అనుకుంటే అదికూడా లేదు.వారికి చేసే పనిలేదు.అన్నివిధాలా అన్ని రంగాలలో అంత మందికి కేవలం నిరుత్సాహం మాత్రమే ఉన్న సంస్థలు ఇవి. వీటిలో ఏదైనా ప్రాణం పోయాలంటే మౌలికమైన మార్పులు తేవలసి ఉంటుంది. అధికమైన వనరులు ఇవ్వాలి. అవకాశాలు ఇవ్వాలి, అధికారాలు ఇవ్వాలి. దేశాభివృద్ధి కార్యక్రమాలలో పంచాయతీ రాజ్ వ్యవస్థ తాలూకు పాత్ర ఏమిటి ? భాగం ఏమిటి ? ఒక రోడ్డు వేయడంలో కాలువ త్రవ్వడంలో చెరువు నిర్మాణం చేయడంలో పాఠశాల నిర్మాణంలో గ్రామానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల విషయంలో వీటి పాత్ర ఏమిటి? అవి ఎందుకు పనికివస్తాయని అనుకుంటున్నామో వాటిని వారి చేతులలో పెడతామా ? వారి పరంగా కావలసిన పనులు ఇవ్వండి, ఎడ్యుకేషను ఇవ్వండి మైనర్ యిరిగేషన్ యివ్వండి, లాండు డెవలప్‌మెంటు ఇవ్వండి, రోడ్లు ఇవ్వండి. మన చేతులలో ఎందుకు ? ఏదైనా ఆలోచన చేస్తే బాగుంటుంది. ఏది కాదంటే ఏదైనా ప్రమాదం వచ్చినప్పుడు, వరదలు వచ్చినప్పుడు, కరువు వచ్చినప్పుడు, ఉపద్రవం ఏదైనా వచ్చినప్పుడు, అటువంటి కంటింజెన్సీలోనైనా పని చేయడానికి అవకాశం ఇస్తామా ? అధికారాలు ఇస్తామా? పూచీలు ఇస్తామా? నిధులు ఇస్తామా? అవకాశాలు ఇవ్వండి, లేదు. పవర్ వదలుకోడానికి సిద్ధంగా లేము. పేదసాదలకు కూడుకు

గుడ్డకు గతి లేని వారికి అనాధలకు సదుపాయం కల్పించి, సాంఘిక న్యాయం మకూర్చేది, ఆర్థిక న్యాయం ఇచ్చేది, నూతన సమాజ నిర్మాణానికి దోహదం చేసే కార్యక్రమానికి ఉపక్రమించి నమ్మకమైన పూచీ పెడతామా. అది లేదు. బాధ్యత లేదు. భూములు పంచే కార్యక్రమం ఇవ్వండి. ఇండ్లు స్థలాల కార్యక్రమం ఇవ్వండి. ఏ రకమైన కార్యక్రమమైన పేదసాదలకు వారిపై పూచీ ఉండే పని చేయడానికి అవకాశం కల్పిస్తున్నామా అంటే ఏమీ లేదు. ఈ వేళ పరిస్థితి ఏమిటి? ఏ సమితికైనా వెడితే ఏ గ్రామానికైనా వెడితే అక్కడ చదువుకున్న వారు నిరుద్యోగులుగా ఎంత మంది ఉన్నారు. పండించే ఘంట ఏ మాత్రం పెరిగింది లేక తగ్గింది, సాగయే భూ విస్తీర్ణం ఏ మాత్రం పెరిగింది—ఇటువంటి ప్రజలకు పనికి వచ్చేది, ప్రగతి కారకమైనది, నిర్మాణాత్మకమైనది ఇన వివరాలు, అంశాలు అక్కడ దొరుకుతాయా అంటే లేదు. ఎట్లా పనిచేయాలి? నిధులు లేవు, అక్కడ నిధులు, ఇక్కడ విధులు, బాధ్యతలు
11 40 a m మొత్తము అన్నీ కలపాలి అప్పుడు మార్పు వస్తుంది. లేకపోతే ఎక్కడనుంచి మార్పు వస్తుంది? లాండ్ రెవెన్యూ వారికి యివ్వండి పంచాయతీరాజ్ సంస్థలకు యివ్వండి వారినే దీనిని ఉపయోగించనివ్వండి, ఆ ప్రాంతములోనే ఉపయోగపడుతుంది. పైకి ఎందుకు పట్టుకువెళ్ళాలి? ఏ గ్రామములో వచ్చిన ఆదాయము ఆ గ్రామములోనే ఉపయోగపడుతుంది. ఏ సమితిలో వచ్చే రాబడి ఆ సమితిలోనే పంచండి. బయటకు తీసుకురావద్దు. ప్రాపర్టీ టాక్సు, సేల్స్ టాక్సులో వాటా, మోటారు వెహికిల్స్ మీద టాక్సు, ఎంటర్ టెయిన్ మెంట్ టాక్సులో వాటా, ఎక్సైజు సుంకము దీనిమీద 100 కోట్లకు దాటి డబ్బువస్తోంది. ఇదంతా సామాన్యుల నుంచి వస్తుంది. ఆ డబ్బును గ్రామాలలోనే వుంచవచ్చు కదా, పేదవారికోసమే ఖర్చుపెట్టవచ్చుకదా. ఆ ప్రజల అభివృద్ధి కోసము అక్కడ పెట్టిన సంస్థలు యివి అవునా కాదా? వారికి అవకాశము కల్పించండి లేకుండా అన్నీ తీసుకుని మొత్తమంతా చేతిలో పెట్టుకుని తరువాత వికేంద్రీకరణ అంటే ఏమి? ఆర్థికంగా సంపద కేంద్రీకృతమైన తరువాత రాజకీయముగా వికేంద్రీకరణ అంటే ఏమిటి? ఆర్థిక వనరులు వికేంద్రీకరణ చేసేవరకు ఈ రకమైన వికేంద్రీకరణ నామమాత్రమే అవుతుంది. సరియైనది అవదు. అర్థరహితం అవుతుంది పేరుకు వున్నట్లు అవుతుంది. అందువల్ల కొంతమార్పు చేయాలని అడుగుతున్నాను. కరువు వస్తే డబ్బు రావాలి, వరదలు వస్తే డబ్బు రావాలి. లేకపోతే ఆ సంస్థలు వాడుకొంటాయి. ఆ సంస్థలకు డబ్బువుంటే అది ఉద్యోగులకే సరిపోతుంది. అక్కడ జీపులు రిపేరులో వున్నాయి. వారిదగ్గర డబ్బు వాటిని రిపేరు చేయించడానికి లేదు. ఈ సంస్థలు యిప్పుడయితే వూరికే కూర్చొన్నాయి. ఎప్పుడయినా పని జరిగితే మాత్రము పీరే కంట్రాక్టర్సుగా తయారవుతున్నారు. వీరీ మామూలు పెట్టుకొని చెరువులు త్రవ్వేది. అప్పటికీ యిప్పటికీ చాలా తేడా వచ్చింది. కరప్షన్ వుంటే వుండవచ్చు. ఇప్పుడు విచ్చలవిడిగా జరుగుతోంది. యం బుక్ కోసినట్లుగాని, చింపినట్లుగాని వున్నాయా? ఎంతకాలము అయితే కరప్షను ఈ పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రవేశించడానికి అవకాశంవుందో అంత

కాలము వీటిని రక్షించలేము. ఏరి బారినుంచి ప్రజలను రక్షించలేము. ప్రజలకు పనికివచ్చే సంస్థలుగా వుంటేనే యివి పూజనీయం. లేకపోతే నెత్తిమీద వుంటారు ధనిక భూభాగమందు వుంటారు. అన్ని అధికారాలను చేతిలో పెట్టుకుంటారు. అ మనిషిని ఎట్లా ఎదుర్కొంటారు? ఏమైనా చేయగలుగుతామా? పేద రైతు కూలీలకు, కష్టజీవులకు, నిర్భాగ్యుల ప్రాతినిధ్యము కలిగిన సంస్థలు క్రింద వుంటాయా? బలహీనవర్గాలవారికి తావు వుంటుందా ఆలోచించండి. వెనుక బడిన తరగతులవారికి 25 శాతము రిజర్వేషను అని పెట్టాను మీరు కూడనంటే మేము అడుగుతున్నామా? వారికి కూడ అవకాశం కల్పించాలి. వారిపైన ఏదో భయంతో అణుయపాత్రి నుంచి దానము చేసినది కాదు. ఈ దేశము వారిది. ఈ దేశములోఅధికారం వారిచేతులలో కూడ వుండాలి. ఆఅధికారాన్నివారికి వారు యిచ్చుకోగలరు. భయం లేదు. ఇందులో వారికి కూడా అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఈ సంస్థలు వుండినంతమాత్రమున దేశములో ఆ విద్యను, అవినీతిని పోగొట్టడానికి పూనుకొనపుడు ఎవరికి ఈ సంస్థలలో అవకాశము ఇచ్చినా దాని వల్ల ప్రయోజనం వుండదు. ఏదైనా పని జరిగితే మాత్రము లేబరు కో ఆపరేటివ్ సొసైటీలు విధిగా ఏర్పాటు చేయాలి. దేశాభివృద్ధి కార్యక్రమాలలో వారు భాగస్వాములు. ఆర్డరు వేసే వరకే మనము. తరువాత కంట్రాక్టర్సు పని చేస్తారు. మొత్తము కొల్లగొడతారు. మా నియోజకవర్గములో 30 సవత్సరాల తరువాత ఒక రోడ్ వేశారు. అది మూడు నెలల్లో మొత్తమంతా పోయింది. ఇసేమిటంటే మాట్లాడేవారు లేరు. పిటిషన్ పెట్టరు. మరల 30 సంవత్సరాల వరకు రోడ్ వేసే దిక్కు లేదు. ఏమిటీ దురవస్థ. ఇటువంటి పరిస్థితులు వుంటే ఏరకంగా బాగుపడుతుంది? పంచాయితీలు ప్రజలను తినడానికి వచ్చిన సంస్థలుగా ఉపయోగపడుతున్నాయి. కంట్రాక్టర్లను దూరంగా ఉంచండి. పేద ప్రజలను సమీకరించి పై వేటు కంట్రాక్టు సిస్టంని రద్దు చేయండి. 2 లక్షలలో, 3 లక్షలో పరిమితి పెట్టండి. ఈ లోపల వున్న ప్రతి పనీ లేబరు కాంట్రాక్టు సొసైటీలకు యివ్వండి. సొసైటీ వుండి, కాగితము వెడితే ప్రిఫరెన్సు యిస్తాము అంటారు. అటువంటి సొసైటీలను మీరే ఆర్గనైజ్ చేయండి. వారికి నిలపగించండి. పై వేటు కాంట్రాక్టు సిస్టం పోవాలి. ప్రజల కోసం కార్యక్రమము నడుపుతున్నామనేది రావాలి. మెంబర్సు ఎవరైనా కంట్రాక్టర్సుతో లాలూచీ పడితే వారి మెంబర్‌షిప్ డిస్‌క్వాలిఫై చేయండి. వారి పదవి రద్దు కావాలి. మా ఇంటికి రోడ్ వేసుకుంటాం, చెరువు త్రవ్వుతాము అనే ధోరణి రాకూడదు. గూడి క్రింద పందికొక్కులుగా తయారయ్యే ధోరణి రాకూడదు. అటువంటి పరిస్థితికి దారి తీయవద్దు.

జిల్లా పరిషత్తులకు డైరెక్టు ఎలక్షన్సు విషయం జయపాల్ రెడ్డి గారు బాగా చెప్పారు. దీన్ని గురించి పదే పదే చెప్పక్కర్లేదు. పరిషత్తులకు కూడ డైరెక్ట్ ఎలక్షన్సు అవసరం. ప్రజాస్వామిక పద్ధతిన ఎన్నికలు అన్ని స్థాయిలలో నడిపిస్తాము అని ప్రభుత్వ పెద్దలు ఒకపుడు ప్రకటన చేసినట్లు నాకు గుర్తు; జిల్లా

పరిషత్తులతో కూడ కలిపి. ఖచ్చితంగా చెప్పడానికి నా దగ్గర కాగితము ఏమీ లేదు. అట్లా వారు చెప్పినట్లు గుర్తు అని అందుకే అంటున్నాను. వెనక్కు వెళ్ళ వద్దు. సమితికి డైరెక్టు ఎలక్షను యిచ్చారు. పరిత్తుకు కూడ అవకాశం యివ్వండి. పరిత్తు దగ్గరకు వచ్చేటప్పటికి ఎందుకు జంకుతున్నారు? వెనకకు వెళ్ళడానికి వీలు లేదు. ఈ విషయంలో ఎంత కాలము ఇండైరెక్టు ఎలక్షన్సు వుంటుందో అంత కాలము కరప్షన్ వుంటుంది. సమితి ప్రెసిడెంట్లను బందిల దొడ్డిలో పెట్టి, డబ్బు ఉపయోగించి మనుష్యులను కొనుక్కొని ప్రజాస్వామ్యాన్ని భగ్నపరిచే ధోరణికి తల ఒగ్గినట్లు అవుతుంది. దీనికి అవకాశం లేదు. ఈ విషయంలో జాగ్రత్త పడకపోతే ఈ సిస్టమ్ అంతా కరప్టు అవుతుంది. సమితులను డైరెక్టు ఎలక్షను వుంటే వుండవచ్చు పరిత్తులకు లేకుండా చేస్తే దెబ్బ మింటా, ఇక్కడ యిబ్బంది అవుతుంది. మొత్తము పంచాయితీ రాజ్ వ్యవస్థలో ఇండైరెక్టు ఎలక్షనుకు జాగా లేని పరిస్థితి వుంది. ఈ రాష్ట్రములోనే మొట్టమొదట హరిజనులకు అవకాశం యిచ్చామని చెప్పారు. కాదని అనడం లేదు, హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మంచి పని చేశారు. అటునంటప్పుడు ఈ రాష్ట్రంలోనే మొట్టమొదట ఇండైరెక్టు సిస్టమ్ ఆఫ్ ఎలక్షను పోగొట్టామనే పేరు తెచ్చుకోండి. ఎన్నికలలో మేము ఏమి గెలవము, ప్రభుత్వ పార్టీ వారే గెలుస్తారు. ఆ పద్ధతులు వారికి తెలుసు. ఆ యంత్రాంగం వుంది. ఈ దేశంలో యిపుడు పార్టీలు ఏమి లేవు. వున్నదంతా ముఖ్యమంత్రిగారి పార్టీ. రాజకీయ పార్టీ అని పేరుకు మాత్రమే ఎవరు వెళితే ఆ పార్టీ ఆ పద్ధతిని ప్రవేశ పెట్టారు. డిఫెక్షన్సు విపరీతముగా జరుగుతున్నాయి. అందువల పరిత్తుల విషయములో కూడా వెనకకు వెళ్ళ వద్దు. పరిత్తుల విషయములో కూడ డైరెక్టు ఎలక్షను పెడతామని ముందుకు రావడం అవసరం. అధ్యక్షా, తమరు దయతో నాకు ఈ అవకాశము యిచ్చినందుకు తమకు కృతజ్ఞతలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

11-50 a.m. *శ్రీ వి. ఎల్లయ్య (సంతమాగులపాడు).— అధ్యక్షా, గౌరవనీయులైన పంచాయితీ శాఖామంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లు ఆమోదయోగ్యమైనదని చాలా మంది సభ్యులు తెల్పినందుకు వారిని అభినందిస్తున్నాను. ఈ బిల్లును చాలామంది ప్రతిపక్ష సభ్యులు బలపరిచినందుకు వారిని కూడా అభినందిస్తున్నాను డైరెక్టు ఎన్నికల గురించి కానీ, 14 పర్సంట్ షెడ్యూల్డ్ కాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ రిజర్వేషన్ గురించి కాని శ్రీ రామమూర్తిగారు కొన్ని సూచనలు చేశారు. వారు లోగడ ప్రభుత్వంలో బలహీన వర్గాల సంక్షేమ మంత్రిగా వున్నారు. హరిజన సెమినార్ ఏర్పాటు చేశారు, అక్కడ కొన్ని తీర్మానాలను పాస్ చేయడం జరిగింది. నేను జిల్లా ప్రతినిధిగా ఆ సెమినార్‌కు హాజరైనాను. లోగడ డైరెక్టు ఎలక్షన్ అంటే భయపడి అమలు జరపటానికి ధైర్యం లేనివారు ఈనాడు దాని గురించి మాట్లాడటం బాధగా వుంది డైరెక్టు ఎలక్షన్స్ పెట్టినందుకు, 14 పర్సంట్ రిజర్వేషన్ పెట్టినందుకు ఈ మంత్రిగారిని అభినందిస్తున్నాను. సుందరయ్యగారు మాట్లాడుతూ 60 నెలల అధ్యక్షుల పాలనలో 20 నెలలు, 40 నెలలకు ఒకరు చొప్పున వుండాలని అన్నారు. మొదట

వున్న వ్యక్తి కొన్ని కార్యక్రమాలు చేబడితే, వాటికి వునాదిగా వు పె తరువాత వచ్చిన వారికి వాటిపై అంతస్టు కట్టటానికి, వాటినే చేపట్టి వూ ర్తిచేయటానికి అవ కాశం వుంటుందా? అది అంత మంచిది కాదని మనవిచేస్తున్నాను. మైనారిటి వర్గాలగురించి, స్త్రీల గురించి కొంతమంది సభ్యులుచెప్పారు. మన రాష్ట్రంలో స్త్రీ ఓటర్లు ఎక్కువమంది వున్నారు. వారికి ఇవ్వకూడదనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. మన రాష్ట్రంలో మూడు ప్రాంతాలు వున్నాయి. ఆ ప్రాంతాలకు అభివృద్ధి సంఘాలు ఏర్పాటు చేశారు. ఈ మూడు ప్రాంతాలలో మూడు జిల్లా పరిషత్‌లను హరిజనులకు కేటాయించాలని కోరుతున్నాను. గత చరిత్రలో ఏ ప్రభుత్వమూ చేయని మంచి పనులు ఈ ప్రభుత్వం చేస్తుందని ఆశిస్తున్నాను. గణపతిరావుగారు స్టాండ్ డ్యూటి గురించి చెప్పారు. వాటిని దీనిలో చేర్చి పంచాయితీల ప్రతిపత్తిని పెంచాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శివరామకృష్ణారావు (బద్వేల్):— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన పంచాయతి సమితులకు సంబంధించిన బిల్లుపై పెద్దలు ముఖ్యమైన విషయాలను చెప్పడం జరిగింది. ఈ బిల్లులో చెప్పుకోదగిన కొరిలేషన్ లేదని చెబుతున్నాను. గ్రామపంచాయితీకి ఎన్నుకోబడిన సర్ప చ్‌కి సమితిలో ఎలాటి పొజిషన్ లేదు, వారు సమితిలో మెంబర్సు కారు. సమితికి ఎన్నుకోబడిన కౌన్సిలర్స్‌కు జిల్లాపరిషత్‌లో సభ్యత్వంలేదు. సమితి ప్రెసిడెంట్లు మాత్రమే అక్కడ సభ్యులుగా వు టారు. పంచాయతిసమితిప్రెసిడెంట్లుగా ఎమ్.ఎల్.ఎ.లు; ఎమ్.ఎల్.సి.లు, ఎం.పి.లు వుండేవారు కాని కొత్త బిల్లులో జిల్లా పరిషత్తులలో వారిని చేర్చలేదు. సమితిలో కౌన్సిలర్స్‌ను ఎన్నుకొనే పద్ధతి ఎందుకు పెట్టారో అర్థంకావడంలేదు. ప్రత్యేకమైన ఈ కేడర్‌ను సృష్టించవలసిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. పంచాయితి ప్రెసిడెంటులు, పంచాయితీరాజ్ సిస్టమ్ వచ్చినప్పటినుండి మెంబర్స్‌గా వున్నవారు వున్నారు, పంచాయితి ప్రెసిడెంటులను సమితి సభ్యులుగా తీసివేయడం దురదృష్టకరమని మనవి చేస్తున్నారు. ఒక్కొక్క సమితిలో 60, 70 మంది పంచాయితి ప్రెసిడెంట్లు సభ్యులుగా వుండేవారు. ఇప్పుడది తొలగించి 20, 30 మంది కౌన్సిలర్సును ఎన్నుకొనడం ఎంత వరకూ సమంజసమో, ఎంతవరకూ ప్రజల అభినందనలు దీనికి అందుతాయో అర్థంకావడంలేదు. ఇటువంటి విచిత్రమైన బిల్లును కొత్త పంథాలో తీసుకు వచ్చామని చెప్పడం విచారకరమైన విషయం. పంచాయితి ప్రెసిడెంట్లను సమితిలో సభ్యులు చేయడం అవసరమని మేము తీసుకువచ్చే ఎమెండుమెంటును ప్రభుత్వము తప్పక ఆమోదించాలని కోరుతున్నాను. జిల్లాపరిషత్తుకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును పోస్టుచేస్తామని చెప్పారు. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కాని ఎప్పుడు ఎలా చేస్తారో మంత్రిగారు చెప్పలేదు. కలెక్టరుగారికి లా అండ్ ఆర్డర్ ఇచ్చి చీఫ్ ఎగ్జిక్యూటివ్ అఫీసరు ఐ.ఎ.ఎస్.వారిని వేసి వారికి జిల్లాపరిషత్ యాక్టివిటీస్ ఇస్తామని అంటున్నారు. వెంటనే ఈ పనిని చేపట్టవలసిందిగా, వారిని పోస్టు చేయవలసిందిగా కోరుతున్నాను. విద్య గురించి చెప్పాలంటే పీటి క్రింద ఎడ్యుకేషన్ లేకుండా మొత్తం ఎడ్యుకేషను ఒక డిపార్టుమెంటు క్రింద

వుండాలనే ఎమెండుమెంటు తీసుకురావాలని కోరుతున్నాను ఈనాడు ఎలిమెంటరీ ఎడ్యుకేషనులో చదివు చెప్పటంలేదు. టీచర్లు స్కూల్సుకు రాకుండా జీతాలుతీసుకుంటున్నారు. వారిని పొలిటికల్ యాక్టివిటీస్‌కు ఉపయోగించుకోవడం జరుగుతున్నది కనుక ఎగ్జామినేషన్‌ను ఒకే డిపార్టుమెంట్ క్రింద వుంచడం అవసరమని మనవిచేస్తున్నాను. పంచాయితి సమితి ప్రెసిడెంటుకు డైరెక్టు ఎన్నికలు అయిన తరువాత ఎక్కువ పవర్స్ ఇస్తామంటున్నారు. నేను నాలుగైదు మీటింగులకు ప్రిసైడ్ చేశాను. మాకు జనరల్ ఫండ్ క్రింద సున్న. 40, 50 పైసల గ్రాంటు క్రింద పద్దు చాలా తక్కువ. సంవత్సరానికి ఒక్కపని కూడా చేసే పరిస్థితిలేదు.

12-00 noon

ఎకనామిక్ సిట్యుయేషన్ యింప్రూవ్ చేయడానికి వేరే సోర్సెస్ ఏవైనా కల్పించారా అంటే యీ బిల్లులో అటువంటిది ఏమీ లేదు. దాని గురించి ఏమి ఆలోచన చేస్తున్నారు? ఎక్సయిజు నుండి దండిగా డబ్బు వస్తుందని శ్రీరామమూర్తిగారు చెప్పారు. కొంత పర్సంటేజ్ జిల్లా పరిషత్తులకు పంచాయతీలకు కేటాయించే మార్గం వుంది అలాంటి అమెండుమెంటు తీసుకువస్తున్నారా? ఎం. ఎల్. ఎ. మాదిరిగా సర్పంచుకు డైరెక్టు ఎలక్షను పెట్టి ఎన్నుకుంటున్నారు. డైరక్టుగా పవర్సు యిస్తున్నారు. ఎం. ఎల్. ఎ గా మాకు సేత్తైనది యిక్కడ చెబితే ప్రభుత్వం చేస్తే చేస్తుంది లేకపోతే లేదు. అతనికి డైరెక్టుగా పవర్సు వుంటవి. ఎలాంటిఫండ్సు యివ్వకుండా మీటింగులు పెట్టమని చెబుతున్నారు. పనులు కల్పించడం లేదు.

ఇక పంచాయతీసమితులలో ప్రైమరీ హెల్త్ సెంటర్సులో మెడికల్ ఆఫీసర్సు వున్నారు వారికి జీపులు యిచ్చారు స్టాఫ్ యిచ్చారు, రెసిడెన్షియల్ బిల్డింగ్సు యిచ్చారు. మా సమితిలో రెండు హెల్త్ సెంటర్సు ఉన్నవి. ఒక్కొక్క సెంటరులో యిద్దరు డాక్టర్సు చొప్పున నలుగురు డాక్టర్సు రెండు జీపులు వున్నవి. ఏ ఒక్క డాక్టరు ప్రైమరీ హెల్త్ సెంటరు హెడ్‌క్వార్టర్సులో వుండడం లేదు. వారు వుండే ప్లేస్ నుండి సెంటరుకు రావడానికి పోవడానికి జీపు ఉపయోగిస్తున్నారు. పెట్రోలు ఖర్చు ఎవరు భరిస్తున్నారు? ప్రభుత్వమా? డాక్టర్సు భరిస్తున్నారా? జీపులు ఎందుకు యిచ్చాలి? హెల్త్ సెంటర్సులో పని చేసే డాక్టర్సు హెడ్‌క్వార్టర్సులో వుండి ప్రజలకొరకు పని చేయాలని జీపులు యిచ్చారు. తాలూకా హెడ్‌క్వార్టర్సులోనే సమితి హెడ్‌క్వార్టర్సులోనే వుండి హెల్త్ సెంటరుకు వచ్చి పోతూవుంటారు. ఆ జీపులను ఎందుకు విత్‌డ్రా చేయకూడదు? ప్రివింటివ్ సిష్టం కొరకు అని ప్రైమరీ హెల్త్ సెంటర్సును పెట్టారు. The very aim and basic idea of implementing the Primary Health Centres are just to prevent the cases.....కాని అక్కడ ప్రివెన్షన్ కొరకు అవకాశం లేకుండాపోతున్నది. ఎందుకంటే కలరా వచ్చినప్పుడు డాక్టర్సు దగ్గర వుంటే ప్రివెంటు చేయగలుగుతారు. దూరములో ఎక్కడో వుంటే ఆయన వచ్చేసరికి ఆ రోగం నాలుగైదు గ్రామాలకు పాకిపోతుంది. పది మంది చని పోతారు. అందుకని డాక్టర్సు హెడ్‌క్వార్టర్సులో వుండేట్లు చూడాలి.

ఇక కోఆర్డినేషన్ గురించి జయపాల్ రెడ్డిగారు చెప్పారు. తాలూకా సమితి ఒకటిగా వుంటుంది, కానిస్టిట్యూయన్సీ సమితి ఒకటిగా వుంటుందా?

ఏమిటో తెలియడంలేదు. యాంబిగ్యూస్‌గా వుంది. మేము ఇక్కడి నుండి యింటికి వెడితే సమితి తాలూకా ఒకటిగా వుంటుందాఅని ప్రజలు అడిగితే చెప్పలేనిస్థితిలో వున్నాము.ఈ బిల్లు పాసు అయ్యే లోపల ఆ విషయం క్లారిఫై చేయండి లేకపోతే దీనినివాయిదా వేస్తే బాగుంటుంది.

స్టాఫ్ విషయం. ఏసమితికి వెళ్ళినా కనీసం మూడు వెకన్సీస్ వున్నవి. జిల్లా పరిషత్తులో తాలూకా ఆఫీసులో పనిచేయడానికి ఒప్పుకోటున్నారు. సమితిలోకి రావడం లేదు. కనరల్ ఫండు వుండదు, జీతాలు రావని రావడం లేదు. జనరల్ ఫండ్‌నుబాగుపరిస్తేతప్ప స్టాఫ్ పనిచేయరు, డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ జరగవు.

ఎలక్షన్సుకు సంబంధించి కోఆరిలేషను లేదు. జిల్లాపరిషత్తుకు డైరక్టు ఎలక్షను పెట్టడానికి ఎందుకు భయపడుతున్నారు. పంచాయతికి సమితికి డైరక్టు ఎలక్షను పెట్టి దానిని తాకకుండా వుండడం అన్యాయం. వీరికి డైరక్టు ఎలక్షన్ లేదంటే పంచాయతి సమితి ప్రసిడెంటు కూడా యిండైరెక్టు ఎలక్షను పెట్టండి. ఎలక్టోరల్ కాలేజి పెట్టాలి. ఒకదానికొకటి కోఆరిలేషను లేకుండా కిల్లును తీసుకురావడం మంచిది కాదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—అధ్యక్షా, ఈ బిల్లులో కొన్ని అస్పష్టంగా వున్నవి. ఇందాక జయపాల్ రెడ్డిగారు చెప్పినట్లు సమితి, తాలూకా, కానిస్టిట్యూయెన్సీ కోటర్మినస్ చేయాలి. ముఖ్యంగా తాలూకా, సమితీ చేసిన కానిస్టిట్యూషను 30 ఏండ్లదాకా మారదు. కన్వెన్షన్ క్రింద పెట్టుకున్నా ఒకటి రెండు గ్రామాలు ఆటుయిటు వచ్చినా రూల్సు క్రింద నియోజకవర్గంలో చేర్చుకోడానికి యిబ్బంది వుండదు. సమితి ఏరియాను తాలూకా ఏరియాను సమానంగా చేస్తామని బిల్లులోప్రతిపాదించకపోవడానికి కారణం ఏమిటో తెలియదు రూల్సు క్రింద చేయవచ్చునంటే ఎప్పుడు చేస్తారో చెప్పడం మంచిది. రెండవది, ఎక్స్‌టెన్షను ఆఫీసర్సు అందరు సమితి ఆధ్వర్యములో వుండాలన్నారు. దాని గురించి యిదమిద్ధంగా ఏమీ లేదు. జిల్లా ఆఫీసర్సు జిల్లాపరిషత్తు యాజమాన్యం క్రింద వుండాలి యాక్టు మార్చవలసి వుంటుంది. రూల్సు ఎప్పటికప్పుడు మార్చుకోవచ్చు. మూడవది మంత్రిగారు చెప్పారు, కొత్త పంచాయతి సమితులు ఎన్నుకోబడేదాకా ఎం.ఎల్.ఏకు అధ్యక్షత వహించే హోదా యిచ్చారు. కాని బి.డి.ఓ తన యిష్టంవచ్చినట్లు ట్రాన్సుఫర్సు మిగతా పనులు చేసినతరువాత ఈ మా వేళములో గ్రీవెన్సెస్ చెప్పడమే మావంతు అవుతున్నది. పెండింగ్ ఎంఎల్ఏ సలహాలు తీసుకొని ఆయన చేయాలనేఆర్డర్సు పంపించామని మంత్రిగారు చెప్పారు. కాని మా సమితికి యింతవరకు రాలేదు సర్వాధికారాలు బి.డి.ఓకు వున్నా ఈ ఎం.ఎల్.ఏ సలహా ప్రకారము చేయాలనే రీతిగా లేదు గ్రీవెన్సెస్ పైకి మోసే వారి క్రింద తయారవుతున్నాము.

శ్రీ యం. భాగారెడ్డి :—అధ్యక్షా, పెద్దలు సుందరయ్యగారు చెప్పినట్లు బి డి ఓ. గాని స్పెషల్ ఆఫీసర్ గాని ప్రిసైడింగు మెంబరుయొక్క అడ్వయిస్ పైన చేయాలని ఆర్డర్స్ పంపించాము. చేరకపోతే మళ్ళీ పంపిస్తాము.

Mr. Deputy Speaker —Nobody has received it and I don't think it was received...

శ్రీ బి. నిరంజనరావు :—ట్రాన్సఫర్స్ గురించి ఎజండా గురించి బి.డి.ఓకు పూర్తి అధికారాలు యిచ్చారు.

శ్రీ యం భాగారెడ్డి :—పంచాయతి సమితి మీటింగుకు తహసిల్దారు, ఎక్స్ టెన్షను ఆఫీసర్స్, లీడు బ్యాంకు ఏజంటు, సమితి ఏరియాలో ఎకనామిక్స్ ప్రోగ్రాం చూచుకునేవారు. అందరిని ఇన్ వైట్ చేయాలని, ఎక్స్టెన్షన్ ఆఫీసర్సు అందరు రావాలని ఆర్డర్సు పంపించడం జరిగింది. ఒకవేళ ఏ కారణంచేతనైనా అందకపోతే కలక్టరు ద్వారా వారి బి.డి.ఓకు యింకొక కాపి పంపించే ఏర్పాటు చేస్తాము.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :—పంపిన కాపి to the extent of conveniug meeting should be consulted and not to the extent of other things are concerned.

శ్రీ యం, భాగారెడ్డి :—మొదటి దానిలో అలాగ వుంది. తరువాత యింకొక ఆర్డరు పంపించడం జరిగింది. దానిలో క్లియరుగా వుంది.

శ్రీ పి. సుందరయ్య :—మంత్రిగారు మరోసారి పంపిస్తున్నామన్నందుకు సంతోషము. వారంరోజుల క్రిందట సర్పంచుల మీటింగుకు హాజరు అయినప్పుడు బి.డి.ఓ గారిని అడినాను. ఇటీవల ఆర్డరు పంపించామని చెబుతున్నారంటే ఆయన ఒక ఆర్డరు తెప్పి చూపెట్టాడు. అందులో యిదివరకు స్పెషల్ ఆఫీసర్ కు వున్న అధికారాలను బి.డి.ఓకు యివ్వడం తప్ప ఎమీ లేదు ఇంకొక ఆర్డరు ఏమైనా వచ్చిందా అంటే లేదన్నారు. పదికోజుల క్రిందటి సంగతి. ఏ కారణంచేత నైనా వెళ్ళకపోతే తిరిగి అలాంటి ఆరరు పంపించకపోతే మేము అధ్యక్షత వహించడం కేవలము నిరుపయోగము.

అందుచేత అదిలేకపోతే ఇటు ఎమ్. ఎల్. ఎ.లుగా అటు ప్రిసైడింగు ఆఫీసర్సుగా ఉండడంవల్ల సమితి అధ్యక్షునికి ఉన్న అధికారాలన్నీ మాకు ఉన్నట్లు అంగరూ అనుకుంటారు. అసలు జరిగేదంతా ఆఫీసర్సుద్వారా. కాని అది మాకు అగౌరవం, శాసనసభకూ అగౌరవంగా ఉంటుంది. ఆ పరిస్థితులలో బి. డి. ఓ. లను చేస్తే సర్పంచులు చేయగలిగింది చేసుకుంటారు. ఆ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను.

ఈ బిల్లులో కొన్ని సందేహాస్పదమైనటువంటి విషయాలు వస్తున్నాయి, సర్పంచులలో రిజర్వేషన్సు ఆరంభించేసి ఆఖరికి సమితి సభ్యులు ఎలాగుండాలి అనేదాని లోక్లాజు లిలో మామూలు సభ్యులకుకూడా రిజర్వేషను పెడుతున్నారు.

సమితిలో ఎంతమందికి రిజర్వేషను చేయాలి అన్నప్పుడు షెడ్యూల్డు కాస్టుకు కాని షెడ్యూల్డు ట్రయిబ్సుకు కాని అక్కడున్నటువంటి జనాభాను బట్టి రిజర్వేషను చేయడం అనేదానికి రాజ్యాంగం అవకాశం ఇస్తుంది. కాని ఇక్కడ జనాభాకు ఏమాత్రమూ సంబంధం లేకుండా మొత్తం రాష్ట్రంలో ఉన్న జనాభాకు దృష్టిలో పెట్టుకొని ఒక్కొక్క సమితిలో 14 శాతం లేక 5 శాతం ఈ స్థానాలు ప్రొవైడ్ 12-10 p. m. చేస్తున్నారు. కాబట్టి లో ఉన్న విషయం గురించి వినిపిస్తాను.

Clause (3) :— 'Reservation of seats for members of Scheduled Castes and Scheduled Tribes "Out of the total number of elected members as determined under section 3-A of all the Panchayat Samithis in the State, five per cent thereof or all the elected members of the Panchayat Samithis constituted for the Blocks, wholly situated in the scheduled areas whichever is more shall be reserved by rotation....." మొత్తం రాష్ట్రంలో ఉన్న జనాభానుబట్టి ఎన్ని సీట్లు మేము రిజర్వేషను చేస్తాము అన్నారు. అక్కడ షెడ్యూల్డు ట్రయిబుకు సంబంధించి రిజర్వేషను చేస్తే అక్కడ ట్రయిబల్ పీపుల్ ఉండాలని ఆదివరకు ఒక క్లాజు ఉంది. అంటే ఫలానా 25 శాతానికి మించినప్పుడు ఉండవచ్చు అన్నప్పుడు అంతకన్నా తక్కువ ఉన్న చోటనో, షెడ్యూల్డు ఏరియాలో ఏ సమితిలో కూడా నెంబర్సు ఉండకూడదని ఇక్కడ అర్థం వస్తుంది. All the elected members of the Panchayat Samithis constituted for the Blocks, wholly situated in the scheduled areas".. అంటే షెడ్యూల్ ఏరియాలో ఎన్ని సమితులున్నాయో- ఆ సమితులలో ఎలక్టెడ్ మెంబర్సు సంఖ్య తీసుకొని- ఆ సంఖ్య, మొత్తం రాష్ట్రంలో జనాభా ప్రకారం 5 శాతం ఉంటే అదులో ఏది ఎక్కువ ఉంటే—అన్ని సీట్సు రిజర్వు చేస్తాము అంటున్నారు షెడ్యూల్డు ఏరియాలలో సమితి సభ్యులందరూ షెడ్యూల్డు ట్రయిబ్సుగా ఉండాలనే ఏమైనా నిబంధన ఉందా? ఉందని నేను చెప్పలేను. అలాగ ఉంటే సీట్సు రిజర్వు చేయవలసిన అవసరం లేదు ఏమైనా ఇది జాగ్రత్తగా పరిశీలించాలి. ఈ రిజర్వేషను లీగల్‌గా ఉండాలి అనుకుంటే జనాభాను ప్రాతిపదికగా పెట్టుకొని ఇంత జనాభా ఉంది కనుక ఈ సమితిలో కన్ని సీట్సు వారికి రిజర్వు చేస్తాము అని పెట్టాలి కాని జనాభాకు మించి అదనంగా సీట్సు రిజర్వు చేయడమనేది ఏ రకంగా సవ్యంగా ఉంటుందో ఆలోచించండి. ఆదివరకు పంచాయతీ యాక్టు వచ్చినప్పుడు సమితులలో రిజర్వేషను గురించి చెప్పేను. సవ్యంచులవిషయం వచ్చినపుడు చెప్పాను. అదేరకంగా సమితి. సమితులలో 14 శాతం అని కాకుండా ప్రతి సమితిలో ముగ్గురితో ఏర్పాటు చేయాలని అక్కడ చెప్పాను. ఆ సవరణే ఇక్కడ పెడుతున్నాము. మా దృష్టి ఇంటిగ్రేషను మీద తప్ప కులాల మీద కాదు. ఇప్పుడు ఆ సూత్రం ప్రకారం చేస్తున్నారు. నిన్న, ఈవేళ కొంత మంది సభ్యులు చెప్పారు-హరిజనులకు, గిరిజనులకు రిజర్వేషన్ చాలా ఉపయోగకరమని. దానిని సుందరయ్య ఎందుకో వ్యతిరేకిస్తున్నారని కాంగ్రెస్ — ఐ సభ్యులు చెప్పారు. సుందరయ్య రెడ్డికులంలో పుట్టాడు కాబట్టి వ్యతిరేకిస్తున్నాడు అని ధ్వనించేట్లు మాట్లాడడం జరిగింది. ఏ కులంలో పుట్టడం అనేది నా చేతులలో

లేదు, నేను ప్రజల కోసం చేస్తున్నాను. కష్టపడి పనిచేసేవారి కోసం మా పార్టీ వారం పని చేస్తున్నామ ు తప్ప హరిజనులకే పని చేస్తాము అని కాని, గిరిజనులకే పని చేస్తాము అని కాని మేము ఎప్పుడూ హామీ ఇవ్వలేదు. అది ఇవ్వడం కూడా చాలా పొరపాటు. మేమి పెత్తందార్ రీతనమునకు, భూస్వాములకు, కోటీశ్వరులకు వ్యతిరేకంగా పనిచేస్తాము అని చెప్పాము కాని ఒక కులానికి మేము పని చేస్తాము అని కాని వేదలందరి తోసి వీరికి చేస్తాము అని కాని మా సిద్ధాంతం కాదు. కొంతమంది బెదిరించారట కాబట్టే మీకు ఈ గతి పట్టిందని, కాబట్టే కేరళలో ఈ గతి పట్టిందని అన్నారట. ప్రజలలో ఇంకా ఎక్కువ కాలం పని చేయాలని అనుకుంటాము. ఒక ఎన్నికలో ఓడిపో డమనేది కాదు మా పార్టీ భవిష్యత్తు. ఏమి జరుతుందనేది చరిత్రలో చరిత్రే వివరిస్తుంది. ఏమైనా జాగ్రత్తగా ఆలో చించుకోండి. 14 శాతం రిజర్వేషను కాదు, అన్ని గ్రామాలలో ము మాట చెల్లుబడి అయ్యే పద్ధతి చెబుతున్నాను , 5 సంవత్సరాలలో మీరు ఉండాలని మేము అవకాశం ఇస్తూ ఉంటే దానివల్ల లా ం లేదని చెబుతున్నారు. 25 సంవత్సరములకు ఒకసారి అయినా వస్తే చాలు అనుకుంటే అంతకెన్నా వారికి ఎక్కువ చెప్పవలసిన అవసరం లేదు. ఈ సూత్రాన్ని ఇంకొకసారి చెబుతున్నాను. ఈ సమితులలో, జిల్లా పరిషత్‌లలో నామినేషను పద్ధతి ఒకటి తీసుకొనివస్తున్నారు. దానిని మీరు కోఆప్షను అన్నారు. సమితులలో, జిల్లా పరిషత్‌లలో స్త్రీలకు సభ్యత్వం ఇవ్వడంలో అన్ని వర్గాలకు చెందిన స్త్రీలు ఉన్నారు. అటువంటివారికి రిజర్వేషను సూత్రం అంగీకరించినప్పుడు—2, 3 స్థానాలు సమితులలో, జిల్లా పరిషత్‌లలో ఎన్నికలు వచ్చినప్పుడు రిజర్వు చేయడం మంచిది కాని కోఆప్షను పద్ధతి పెట్టడం మంచిది కాదు. ఎలక్టెడ్ మెంబర్సుతో కోఆప్షను పెడితే మెజారిటీ పార్టీ తన మెజారిటీని సుస్థిరంగా చేసుకొనడానికి వీలుంటుంది. అందుచేత ఎలెక్టెడ్ మెంబర్సు యొక్క మాట త్రోసివేసి అధికారంలో ఉన్న పార్టీ వారో, ఇద్దరో మెజారిటీ శాశ్వతంగా తీసుకొనడానికి అది దారి తీస్తుంది కనుక స్త్రీలకు రిజర్వేషను అనేది కోఆప్షను పద్ధతిలో కాకుండా ఇవ్వదలచుకుంటే ఎలక్షను పద్ధతిద్వారా చేయాలి ఆదే సందర్భంలో బ్యాక్‌వర్డు కమ్యూనిటీకి ఎందుకు ఇవ్వకూడదని చాలామంది సభ్యులు అన్నారు. అసలు ఈ కులాలమీద ఆధారపడి రిజర్వేషను పద్ధతికి వస్తూ ఉంటే—30 సంవత్సరాలనుంచి ప్రయత్నం చేసాము దేశంలో దాని ఫలితం ఏమిటో చూస్తున్నాము. కుల భేదం, మత భేదం లేకుండా ఉన్నటువంటి సెక్యులర్ రాజ్యాంగాన్ని, ప్రజా తంత్రాన్ని నెల కొల్పాలని బయలుదేరి ఆఖరికి ఈ చట్టాన్ను పొడిగిస్తూ పొడిగిస్తూమత ప్రాతిపదిక మీద,కుల ప్రాతిపదికమీద సర్పంచులు-అన్నీ చేసుకునే రాజ్యాంగంగా చేస్తున్నారు. ఇది సరైనది కాదు. కొంత కాలంవరకు మినహాయింపులు పెట్టాము. దానిని దాదాపు శాశ్వతంగా చేసే పద్ధతిని, బ్యాక్‌వర్డు కమ్యూనిటీతో ఇతర కులాలకు వర్తింప చేసే పద్ధతిని అనుసరించడం సరైనది కాదని పెంచరిస్తున్నాము ఇక్కడకు వచ్చేప్పటికి ఆ పద్ధతిని వ్యతిరేకించవలసి వస్తున్నది.

ఇప్పుడు జైపాల్ రెడ్డిగారు చెప్పారు కులం వర్గం రెండూ ఒకటే అని. నేను వారితో ఏకీభవిస్తున్నాను. అయితే కులం, వర్గం రెండూ ఒకటే అన్నారు గాని 12-20 p.m.
హరిజనులు బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ రెండూ కలిపితే అది ఒక వర్గము అని అనలేదు ఒక పర్యాయం మనం చూస్తే, పనిలేని వ్యవసాయ కార్మికులు వృత్తిలేని వారు కూలీమీదనే జీవించేవారు ఆని చూసుకుంటే హరిజనులు అంతా అటువంటివాళ్ళు ఏమీ కాదు. నూటికి 95 మంది అటువంటి వాళ్ళు ఉన్నారు— హరిజనులలో. వెనుకబడిన తరగతులలో నూటికి 65 మంది, 60 మంది ఉన్నారు. మిగిలిన నూటికి 40 మంది వ్యవసాయ కార్మికులు దు, అదే రకంగా చిన్న రైతులు హరిజనులలో ఒక శాతము, రెండు శాతము ఉంటే వెనుకబడిన తరగతులలో ఆ జనాభాలో 25 శాతము దాకా ఉంటే అ తక్కువ పైన ఉన్నటువంటి వారు 70, 60 శాతం ఉంది. అందుచేత ఇలాంటి పరిస్థితులలో కూడా కులాన్ని వర్గాన్ని రెండూ కలిపేసి కులరిత్యా చేస్తే వర్గానికి అంతా చేసినట్లుగా భావించడం అంటే దేశంలో ప్రజలను, పీడింపబడే వారిని ఒక వంతు పీడించే వారు ఒక వంతు అని కాకుండా కులాలవారీగా మాసే పీడింపబడుతున్న ప్రజలు కూడా ఆ కులము పేరు చెప్పేప్పుడు మతము పేరు చెప్పేప్పుడు వాళ్ళు పెత్తందార్లు క్రిందనే పోతారు తప్ప వేదలతో కలసి ఉండడానికి వీలు లేదు. అయితే ఈ కులప్రాతిపదిక మీద మత ప్రాతిపదిక మీద ఏ రిజర్వేషను ఇచ్చినా, ప్రోత్సహించే ఏ పనికి ఇచ్చినా దానిని మేము వ్యతిరేకిస్తాము. దాని యొక్క ఫలితాలు ఇప్పటికే పాడయి పోయాయి అని చెప్పవలసిన అవసరం లేదు దేశంలో అన్ని మూలలలో చూసే ఈ కుల ప్రాతిపదికమీద మత ప్రతిపాదికమీద జరుగుతున్న చిక్కులు అందరు ఆలోచించాలి. దీనిని ఇప్పటి కైనా అందరూ ఆలోచించి ఏ రకంగా సరిఅయిన మార్గానికి పోతాము ఆని కాకుండా దీనిని మరింత ప్రోత్సాహం చేస్తూ ఉన్న రీతిగా పోవడం మాత్రం న్యాయం కాదు. ఆ తరువాత ఆంధ్రరాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక గౌరవం ప్రత్యేకత కావాలి అనుకుంటే, సరే, సర్ పంచ్ లోనూ వాటిలోనూ రిజర్వేషన్స్ పెట్టాము అన్నారు. దానిని ఆపలేదు. కాని అధ్యక్షా, ఆఖరికి మత ప్రాతిపదిక మీద ఒక రెలిజియన్ మైనారిటీ. లింగ్విస్టిక్ మైనారిటీ వీటికి కూడా మేము కోఆపషన్ చేస్తాము అని చెప్పి, ఈ సమితి బిల్లులోనేచూసుకోండి ఇక్కడ కోఆపషన్ పేరుతో వచ్చారు నిన్న శ్రీరామమూర్తిగారు గ్రామ పంచాయతీ బిల్లు విషయంలోకూడా ఈ మత ప్రాతిపదిక మీద, భాషా ప్రాతిపదిక మీద అన్ని మైనారిటీలకు కూడా ప్రాధాన్యము ఇవ్వాలి అంటే మేము వ్యతిరేకించాము. గవర్నమెంటు లోపల అంగీకరించినా బిల్లులో మార్పు ఎందుకు లేదు. ఎందుకు వ్యతిరేకించారు అని చెప్పి నేను ఆపాదించను గాని దీనిని వారు వ్యతిరేకించారు. కాని ఆ రకంగా వ్యతిరేకించిన వారు మళ్ళీ ఈ సమితి వచ్చేప్పటికి ఈ జిల్లా పరిషత్తు సంగతి వచ్చేప్పటికి దొడ్డి దారిన కోఆప్షన్ పెట్టింది. కోఆప్షన్ అంటే ఎన్నికలు లేవు. అదో రకమైన ఎన్నికలు పరోక్ష ఎన్నికలు. ఆ సూత్రాన్ని అంగీకరించిన తరువాత మీరు ఈ మత ప్రాతిపదిక మీద ఏదైతే గత 50 ఏళ్ళుగా స్వాతంత్ర్యోద్యమం వ్యతిరేకిస్తూ వచ్చిందో తిరిగి ఆ మత ప్రాతిపదిక మీదకు పోతున్నారు. ముస్లిమ్ మైనారిటీలకు గాని ఏ మైనారిటీకి గాని లింగ్విస్టిక్

మైనారిటీకి గాని హక్కులుఇవ్వాలి. ఈవేళ హక్కులు ఇవ్వండి. అన్నీ ఇవ్వండి. ఈ రిజర్వేషన్ అనే రకంగా మీరు మొదలు పెట్టినట్లయితే ఎక్కడికి దారితీస్తుందో దేశాన్ని ఎక్కడికి తీసుకుపోతారో ఆలోచించండి. మరి మెజారిటీ ఉందని కాదు. ఇది చాలాతప్పు సిద్ధాంతం. థిస్ ఎండ్ ఆఫ్ ది ఎడ్జి ఆఫ్ ది డిస్ట్రిక్షన్ ఆఫ్ ది కంట్రీ- దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఒక ఆరంభసూచన తప్ప ఇంకోటి ఏమీ కాదు. మేము ఇదివరకే విన్నవించాము ఇది ఎప్పటికయినా మీ ముఖ్యులు (మళ్లీ మేము ఇంకో పర్యాయం విన్నవిస్తున్నాము) కనీసం ఈ కోఆప్షన్ మతప్రాతిపదిక మీద, భాషా ప్రాతిపదిక మీద అనే దానిని విరమించుకోవడం మంచిది అని విజ్ఞప్తి చేస్తున్నాను. అదే రకంగా ఎక్స్ అఫిషియో పద్ధతి పెట్టారు. కొంత మంది ఆఫీసర్స్ పార్టిసిపేట్ చేస్తే మాకేమీ అభ్యంతరం లేదు గాని వారికి రైట్ ఆఫ్ ఓటింగ్ ఇచ్చేపద్ధతి మాత్రం ఉండకూడదు ఇది ఉందో లేదో నాకు తెలియదు అనేక క్లాజులు .

శ్రీ ఎం. బంగారెడ్డి —లేదు.

శ్రీ పి. సుందరయ్య :—రైట్ ఆఫ్ ఓటింగు లేకపోతే మాకు ఏమీ అభ్యంతరం లేదు. అదే రకంగా సమితిలో ఉన్నవారికి కూడా రైట్ అఫ్ ఓటింగు లేదా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—లేదు.

శ్రీ పి. సుందరయ్య : తరువాత, సుమారు ఎన్నికల సమయానికి వచ్చినప్పుడు ఈ సమితి పరిధిని అంతా ఒకటిచేసి—లదివరకు మా ప్రతిపాదన ఉండనేఉంది. దానిని అంగీకరించలేదు - కాని సమితి అధ్యక్షులను ఎన్నుకున్న తరువాత వారిని మేము జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా చేస్తున్నాము అని చెప్పి ఉన్నారు. మా సూచన సమితులు లేవు మీరు ఎన్నుకున్నవాడిని పెడుతున్నారో, ఆ ఎన్నుకున్న వాడిని ఎప్పుడైతే మీరు జిల్లా పరిషత్ అధ్యక్షులుగా చేస్తున్నారో అది నిజమైన ప్రజాతంత్రం కాదు. మీరు సమితి అధ్యక్షులను ఒక సమితికి ఒకరిని ఎన్నుకొని వారిలో ఒకరిని జిల్లా పరిషత్తుకి చేస్తున్నారు. మా సూచన ఏమిటంటే సమితి పరిధిలో నుండి ముగ్గురు ముగ్గురు చొప్పున ఎన్నుకోబడేటట్లు చేసి అందులో ఒకరు ప్రొపెసిడెంటుగా ఉంటారు. అది మా సూచన అనుకోండి పోనీ అది అంగీకరించక పోయినా డైరెక్టు ఎలక్షనే పెట్టి ఈ ముగ్గురిని జిల్లా పరిషత్తు సభ్యులుగా ఎన్నుకోబడేటట్లుచేసి, ఆ ముగ్గురు, అట్లా ఒక జిల్లా పరిషత్తులో 18, 20 సమితులు ఉంటాయనుకొండి ఒక 54 మంది ఉంటారు. ఈ ముగ్గురిని దామాషా ఓటింగు కానివ్వండి. డిస్ట్రిబ్యూటివ్ ఓటింగు కానివ్వండి, ఇతరులు ఉన్నా కాని వాళ్ళకు కూడా అవకాశం వస్తుంది. ఎంపిక ఎన్నుకోవడం మెరుగు గాని సమితి అధ్యక్షులలో ఒకరు ఉండి అతనినే జిల్లా పరిషత్తు అధ్యక్షునిగా ఎన్నుకుంటే అది తగిన న్యాయం కాదు ప్రజాతంత్రం కాదు. అందుచేతనే మైపాలరెడ్డిగారు చెప్పిన రీతిగా దానినయినా అంగీకరించండి.

జిల్లాపరిషత్తుకు కూడా డైరెక్టు ఎలక్షన్ పెట్టండి. సర్పంచిలకు సరాసరి ఎన్నికలు పెట్టారు సమితి అధ్యక్షులకు సరాసరి ఎన్నికలు పెట్టారు, ఎన్నుకోబడిన సమితి అధ్యక్షులు జిల్లా పరిషత్తు సభ్యులుగా ఉంటారు. మరి రెండు స్థాయిలలోను ఏ రకంగా మీరు అధ్యక్షులను ఎన్నుకున్నారో సరాసరి ప్రజలను ఓటర్లు గా పెట్టి అదే పద్ధతిలో జిల్లా పరిషత్తు అధ్యక్షుని సరాసరి ప్రజలు ఎన్నుకోవాలి అంటే అంటే అంటే, అనేది కాదు ఇక్కడ సమస్య. అందుచేత ఏదో ఒక పద్ధతిని ఆవలంబించండి, సభ్యులను ప్రజలు ఎన్నుకుంటారు, అధ్యక్షులను ప్రజలు ఎన్నుకుంటారు అనుకున్నప్పుడు జిల్లాపరిషత్తు దగ్గరికి వచ్చేటప్పటికి వెనుక్కి పోవలసిన అవసరం ఏమిటి పోని మీ సభ్యత్వం ప్రత్యక్షమైనా సభ్యులనే కాకుండా అధ్యక్షులను కూడా ప్రజలచేతచే సరాసరి ఎన్నుంచుకుంటాము అంటే జిల్లా పరిషత్తుకి కూడా చేస్తే ఒక పద్ధతి వానికి ఒక సూత్రం ఉంటుంది, అందుచేత మిగిలిన రెండిటిలో కూడా పరోక్ష ఎన్నిక ఏర్పాటు చేసినప్పుడు జిల్లా పరిషత్తు అధ్యక్షుని కూడా సరాసరి ఎన్నుకోవడం న్యాయమైనా పద్ధతి అనేది నేను చెబుతున్నాను రాజకీయపార్టీలు ఓటింగు సంగతి నేను మరొక పర్యాయం మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సమితి ఎన్నికలలోనూ జిల్లా పరిషత్తు ఎన్నికలలోనూ రాజకీయపార్టీలు పాల్గొనేదానికి అవకాశం ఇచ్చి వాళ్ళ కాండిడేట్స్‌కి బ్రీఫింగ్ ఇస్తారా లేదా అనేది మీరు స్పష్టం చేయాలి ఎందుకంటే ఇక్కడ ఎం ఎల్.ఏలు, ఎం. పిలకు అని ఒక క్లాజు ఉంది, వారు కూడా పోటి చేయవచ్చు అని ఉంది. రాజకీయ పార్టీలో ఎం. ఎల్. గా వచ్చే జిల్లాపరిషత్తు, సమితి సభ్యులకు మరి రాజకీయ పార్టీలు లేవు మేము పార్టీలకు అతీతము అని చెప్పుకోవడం అర్థము లేని మాట. ఏదీ ఇక్కడైనా మీరు మిమితి జిల్లా పరిషత్తు ఎన్నికలలో అయినా రాజకీయపార్టీలు వారి యొక్క సింబల్స్‌తో పోటీచేసేదానికి అనుమతి ఇవ్వాలి. తరువాత ఇన్నుడైనా మీరు దిగిగి ఆలోచించాలి అశోక మెహతా కమిటీని గురించి చెప్పారు చాలా బాగుంది. అశోక మెహతా కమిటీ రాజకీయపార్టీలు పాల్గొనే దానికి అవకాశం ఇవ్వాలని చాల స్పష్టంగా చెప్పింది. అవసరం వచ్చినప్పుడు అశోక మెహతా కమిటీ, మరి వ్యతిరేకంగా ఉన్నప్పుడు అవసరం లేనప్పుడు అశోక మెహతా కమిటీ వ్యతిరేకం. అశోక మెహతా కమిటీని బలపరిచినందుకు జైపాల్ రెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అశోక మెహతా కమిటీని మీరు బలపరిచినందుకు చాల సంతోషం. కాని అశోక మెహతా చెప్పిన ఒక సూచన మీద మీరు గట్టిగా వ్యతిరేకించారు. రాజకీయ పార్టీలు పోటి చేయకూడదు అని. అసలు రాజకీయపార్టీలకు అతీతంగా ఏ గ్రామంలోనూ ఎవరూ ఉండరు. అయితే గ్రామీణ సమస్యలు వచ్చినపుడు... ...

శ్రీ ఎన్. జైపాల్ రెడ్డి:—ఈ వేళ వచ్చిన రిపోర్టు పరికారంగా అశోక మెహతా గారు ఒక ఫిర్యాదును గ్రామ పంచాయతీ చేయమన్నారు. మన బిల్లులో ఏమిటంటే 500 పాపులేషన్ ఉన్నా కూడా గ్రామ పంచాయితీ అవుతుంది. అంతచిన్న గ్రామ స్థాయిలో పొలిటికల్ పార్టీ ప్రమేయం మంచిది కాదు. ఒక వేళ the entire report of Ashok Mehta is accepted by the Government, I am prepared to accept it.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, నేను ఆశోక మెహతా గారితో ఆ కమిటీ వచ్చినప్పుడు మాట్లాడాను. అశోక మెహతాకూడా ఒకప్పుడు గ్రామ స్థాయిలో స్థానిక సంస్థల రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా అతీతంగా ఉండాలి అన్నారు. అదికూడా వారే ఒప్పుకున్నారు అది సాధ్యమయ్యే పని కాదని. ఏమైనా 300, 400 అని కాదు. వాళ్ళకు కావలసినడబ్బు ఇచ్చే అనుమతి లేకుండా ఇంకోదానికి ఖర్చుపెట్టేదానికి వీలులేదు అనే పద్ధతిలో పెట్టండి. అంతేగాని ప్రతిదానికి చిన్న చిన్న పంచాయతీలు చేస్తే లాభంలేదు. ఏమైనా అశోక మెహతా గారు చెప్పిన టూ టైర్ సిస్టం మన రాష్ట్రానికి సాధ్యం
12-30 p.m. కాదు. అది కేరళ, బెంగాలు వంటి జనాభా చాలా కిక్కిరిసి ఉన్నచోట సాధ్య పడుతుంది. బెంగాలులో అరమైలుకు ఒక గ్రామం ఉండి వరసగా ఒకే గ్రామం అని చెప్పేటట్లుగా ఉంటుంది. అక్కడి వారికి దేశము, అంశము అది ఉండేది. ఎడ్మినిస్ట్రేటివ్ విలేజి అది. దానిప్రకారంగా 10 వేలకు తక్కువ కాకుండా 20 వేల వరకు జనాభా ఉంటుంది. దానినే వారు పంచయితీ అన్నారు. చారిత్రికంగా అంశం అనేది ఒక గ్రామం, మన మజరాలు పంచాయితీల కిందకు వచ్చేది. కానీ జనాభా ఎక్కువ అయిపోతున్న కొద్దీ 10 వేలకు తక్కువ కాకుండా ఉన్న దానిని గ్రామపంచాయితీలు చేశారు. అమర్త్య బల్వంతరాయ కమిటి ప్రకారం చూసిన మొత్తం 2 కోట్ల జనాభాకు వెయ్యి పంచాయితీలు ఉన్నాయి. 11 జిల్లాలు ఉన్నాయి. జిల్లాకు 9 పంచాయితీలకన్నా ఎక్కువ లేవు. కనుక అక్కడ రెండు స్థాయిలు సరిపోతుంది. మనం అందరం అంగీకరించి, ప్రజలకు నచ్చచెప్పగలుగుతే మనం కూడా ఎడ్మినిస్ట్రేటివ్‌గా 10 వేల జనాభాకు ఒక పంచాయితీ, అనండి, అలాంటి పంచాయితీలు పెట్టి 50 పంచాయితీలు ఉంటే ఒక జిల్లా చేస్తే అప్పుడు జిల్లా స్థాయిన జిల్లాపరిషత్తు ఈ పంచాయితీ స్థాయిలో టూ టైరు సిస్టం చేయవచ్చు తప్ప అది దేశం అంతటికి వర్తించదు. ఏమైనా ప్రధాన సమస్య ఏమంటే ఈ సమితి జిల్లాపరిషత్తు లెవెల్‌లో అయినా రాజకీయ పార్టీలు ఎన్నికలలో పాల్గొనేందుకు, వాటి సింబల్స్ మీద పాల్గొనేందుకు అవకాశం ఇవ్వాలి తప్ప, స్థానిక సంస్థలు అనే పేరుతో, రాజకీయాలకు అతీతంగా పెట్టాలనే పేరుతో, రాజకీయ పార్టీలను కానీయకుండా చేయడం అర్థం లేదు. దానికి తగిన సవరణలు తీసుకువస్తాము. ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వరరావు (చింతలపూడి):—అధ్యక్షా, సమాజ అవసరాలకు, అణుగుణంగా మారుతున్న ఈరోజులలో నూతనచరిత్రను సృష్టిస్తూ ఈపంచాయితీ బిల్లును తీసుకువచ్చినమంత్రి గారిని అభినందిస్తున్నాను. అధికార వికేంద్రీకరణకుచాలా అవకాశం కలుగుజేశారు. మారుమూలన ఉన్న చిన్నచిన్న గ్రామాలకుకూడా పంచాయితీలుఏర్పాటుచేశారు. గ్రామాలలో విద్య పెంపొందడానికి, మంచినీటి కొరత తీర్చడానికి, ఇంకా అనేక ఇబ్బందులు తీర్చడానికి ఇందువల్ల వీలు ఏర్పడుతుంది. రహదారులు, చెరువులు మరమ్మత్తుకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. చిన్న గ్రామంలో కూడా ఒక సర్‌పంచ్ ఉన్నందువల్ల

అక్కడ ఏనిధమైన అవకతవకలు జరగకుండా చేసేందుకు, ఒకవేళ్ల జరిగినా వాటి అధికారుల దృష్టికి, పెద్దలు దృష్టికి తీసుకురావడానికి ఎక్కువగా ఉపయోగపడుతుంది. ఇప్పుడు చాలా పెద్ద గ్రామాలకు మాతగ్రిమే పంచాయితీలు ఉన్నాయి. ఈ సవరణవల్ల మారుమూల ఉన్న గ్రామాలలో కూడా పంచాయితీలు ఏర్పాటు చేయడంజరుగుతున్నది. ఇప్పుడుజరుగుతున్న అవకతవకలు ఇక ముందు జరగకుండా ఉండేందుకు చాలా ఉపయోగపడతాయి. హరిజనులకు కొంత శాతం రిజర్వేషను ఇచ్చారు. దానివల్ల చాలా ఉపయోగం ఉంది. మా మెట్ట ప్రాంతంలో ఉన్న పంచాయితీలకు ఆదాయం చాలా తక్కువగా వస్తున్నది. అందువల్ల వాటి పరిస్థితి అంగా ల్యాండు రెవిన్యూ నుంచి సెస్సులో కొంత భాగం ఈ పంచాయితీలకు కేటాయిస్తే తప్ప అవి అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి వీలుండదు. ఈ సమితులకు ఇప్పుడు 20, 30 మంది సభ్యులను ఇచ్చినందువల్ల ఈ పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్లు రాజకీయాలకు దూరంగా ఉండడమే కాకుండా ఈ 20, 30 మంది సమితి ప్రెసిడెంటుతో కలిసి ఇంకా ఎక్కువగా ఆ గ్రామాలను అభివృద్ధి చేయడానికి, ముందుకు తీసుకుపోవడానికి ఉపయోగపడుతుంది. ఇటువంటి విప్లవాత్మకమైన ఈ పంచాయితీ బిల్లు ఆంధ్రరాష్ట్రానికే పేరుప్రఖ్యాతులు తెస్తుందని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— అధ్యక్షా, ఎన్నో రోజుల నుంచి ఎదురు చూసిన ఈ పంచాయితీ బిల్లు ఈరోజు మన ముందుకు తెచ్చారు. మొదట్లో మంత్రిగారు వివరిస్తూ ఇది చాలా విప్లవాత్మకమైన బిల్లు అని చెప్పారు కానీ ఈ బిల్లులో విప్లవాత్మకమైన మార్పులు ఏమీ లేవని చెప్పడానికి విచారిస్తున్నాను. ఒకవైపున పంచాయితీ ఎన్నికల సందర్భంలో కొంతమంది పెద్దపెద్ద అధికారులు ఈ రాజకీయ ఎన్నికలలో లక్షలు ఖర్చుపెట్టి, తిరిగి లక్షలు సంపాదించుకోగలిగారు. ఈ మహానుభావులు లోగడ ఎట్లా చేశారో దానిని అరికట్టడం కోసం ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికలు పెట్టామన్నారు. కానీ ఈరోజున వీరు తెచ్చిన ఈ జిల్లాపరిషత్తు చట్టంలో అందరు లక్షలు ఖర్చుపెట్టి జిల్లాపరిషత్తు చైర్మన్ అయి తిరిగి లక్షలు సంపాదించడానికి అవకాశం ఉంచారా తీసివేశారా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఒకవైపు ఈ మంచి పద్ధతి ప్రత్యక్ష ఎన్నికలు కావాలి అనుకొని సమితి అధ్యక్షుడికి ప్రత్యక్ష ఎన్నికలు పెట్టుకొని జిల్లాపరిషత్తు అధ్యక్షుడికి మాత్రం పరోక్ష ఎన్నిక పెట్టడం అంటే ఈరోజున మీరు 200 మంది శాసనసభ్యులు లేక 15, 20 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారనిచెప్పి జిల్లాపరిషత్తులు కేప్చర్ చేయడం కోసం అధికారం దుర్వినియోగం చేయడం కాదా అని మంత్రిగారిని ప్రశ్నిస్తాన్నాను. జిల్లాపరిషత్తు అధ్యక్షునికి కూడా అదేరోజున ప్రత్యక్ష ఎన్నికలు పెట్టేట్లుగా ఈ చట్టంలో మార్పు తీసుకువచ్చి అప్పుడు శాసనసభ ఆమోదం పొందవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు మేము ప్రజాప్రతినిధులుగా, శాసనసభ్యులుగా ఈ సభలో ఉంటూ మన ప్రభుత్వంయొక్క కార్యకలాపాలు, ప్రభుత్వ విధానాలు ఇక్కడ జరిగే చర్చలలో పాల్గొంటూ, మా ప్రాంతాలలోని సమస్యలను ఇక్కడ

రాష్ట్ర మంత్రివర్గ దృష్టికి తెచ్చి పీలైనంతవరకు వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడంకోసం మమ్మల్ని ప్రజలు ఎన్నుకొని ఇక్కడికి పంపించడం జరిగింది. ఈనాడు గ్రామాలలో పంచాయితీ సర్పంచ్‌కి ప్రత్యక్ష ఎన్నిక పెట్టి గ్రామాలలో ఉన్నటువంటి యావన్మంది కూడా అతను సమర్థుడని అభిమానించి ఎన్నుకొన్నటువంటి వ్యక్తికి పంచాయితీ సమితిలో అసలే భాగస్వామ్యం లేకుండా అతనికి అందులో ప్రవేశం లేకుండా పర్చాటుచేయడం అనేది ఎందుకు ఇట్లా చేస్తున్నారో అర్థం కాదు. ఈ పంచాయితీ సర్పంచ్ పదవిని మీరు అవహేళన చేయడం అవుతున్నది. ఆ ప్రజలు విశ్వాసంతో ఎన్నుకున్న వ్యక్తికి ఆ పంచాయితీ సమితిలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామి అయి, ఆ పంచాయితీలో జరిగే విషయాలగురించి సమితిలో చెప్పుకొనే అవకాశం ఉండాలి. ఎందుకంటే సమితిలోనే కదా ఎలాట్‌మెంట్స్ జరిగేది, ఆ జరిగేదాంట్లో అభివృద్ధికి జరిగిన కార్యక్రమాల మీద ఆ సర్పంచ్ చెప్పి ఇంకా కావలసిన వాటి గురించి అడిగే దానికి అవకాశం లేకుండా చేయడం చాలా దురదృష్టకరం. దీనిని ప్రివిలేజి అనుకోకుండా పంచాయతీ సర్పంచ్‌నికూడా పంచాయతీ సమితిలో సభ్యుడుగా ఉండే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఈ చట్టంలో పంచాయతీ సమితి ప్రెసిడెంటుకు జరిగే ఎన్నిక వేరుగాను, గ్రామ పంచాయతీకి మెంబర్సుకు జరిగే ఎన్నిక వేరేరోజున జరిగేట్లు పెట్టడం అనేది కేవలం దురుద్దేశ్యంతో చేసింగే అని భావిస్తున్నాను. దానివల్ల ప్రభుత్వానికి ఎంత అధిక వ్యయం అవుతుంది? ఈ ఎన్నికల వ్యయం అంతాకూడా ప్రభుత్వమే భరిస్తుందని వివరణలో చెప్పారు. ఒకేరోజున పంచాయతీ మెంబర్సుకు పంచాయతీ సర్పంచ్‌కు, సమితి ప్రెసిడెంటుకు, జిల్లా పరిషత్తు చైర్మన్‌కుకూడా ఎన్నికలు పెడితే చాలా తక్కువ వ్యయంతో ఈ ఎన్నికల కార్యక్రమం పూర్తిచేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అట్లా కాకుండా డీలింక్ చేసినట్లయితే దీనివెనుక రాజకీయ దురుద్దేశ్యం, కుట్ర ఉందని ప్రతిపక్షాలుగానీ, గ్రామాలలో ఉండే ప్రజానీకంగానీ భావించవలసిన అవసరం ఉంటుంది. అట్లాగే

17 40 p.m మరి ఈ రోజున ప్రత్యేకించి హరిజనులకు, గిరిజనులకు పంచాయతీ సమితులలోను, జిల్లా పరిషత్తులలోను ఒక సీటు కేటాయించడం సంతోషకరం. అయితే ఈరోజున ప్రభుత్వం యొక్క ఈ వైఖరివల్ల మిగిలినటువంటి బలహీన వర్గాలవారు పూర్తిగా తమను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని తమ యొక్క ప్రయోజనాలకు ప్రభుత్వం ఏమీ కృషి చేయడంలేదు అనేటటువంటి భావన, అట్లాగే తమ పట్ల తగిన ప్రాతినిధ్యం కల్పించడం లేదనేటువంటి ద్వేషం కలుగుతూ ఉండడానికి అవకాశం కల్పిస్తోంది హరిజనుల కన్నా వెనుకబడిన కులాలవారి సంఖ్య ఎక్కువగా ఉంది అంతేకాకుండా వెనుకబడిన వర్గాలలో హరిజనుల కన్నా కూడా ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు ఎక్కువ మంది ఉన్నారు. అందుచేత కనీసం హరిజనులకు జిల్లా పరిషత్తులలో ఏవిధంగా ఒక సీటు రిజర్వు చేశారో అదే విధంగా వెనుకబడిన జాతుల వారికి కూడా ఒక సీటు రిజర్వు చేయాలని నేను మంత్రిగారిని మీ ద్వారా వేడుకుంటున్నాను. అట్లాగే నిన్న

పంచాయతీ సర్పంచ్‌ల విషయంలో మనమందరం కూడా మనవిచేసుకున్నాము. అయితే ప్రభుత్వ సభ్యులు కొందరు అంగీకరించినా మంత్రిగారు అంగీకరించలేదు. ఈ రోజున సమాజంలో నూటికి 50 మంది మహిళలు ఉన్నారు. ఇన్ని సంవత్సరాల నుంచి కూడా మహిళలు వెనుకబడి ఉండడం జరుగుతోంది. అటువంటి మహిళలను దేశంలో జరిగే అన్ని కార్యక్రమాలలోనూ మగవారితో సమానంగా ముందడుగు వేసే పరిస్థితికి తీసుకురావాలంటే వారికి కూడా రిజర్వేషను కల్పించాలని మనవిచేస్తూ కనీసం ఈ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులలో ప్రభుత్వం వారు ఈ విషయంలో అంగీకరించి వారికి కూడా కొంత రిజర్వేషను కల్పించాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఈ చట్టములో దురదృష్టము ఏమంటే ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని శంకించవలసిన పరిస్థితి ఉంది. 5 సంవత్సరాలకు ఒకసారి ఎలక్షను అని పెట్టి అవసరం అయితే 5 సంవత్సరముల తరువాత పొడిగించుకొనే అధికారం మీకు ఎందుకు ఉండాలి అని నేను అడుగుతున్నాను? లోగడ మన రాష్ట్రములో 1970 లో ఎలక్షన్సు అయితే ఈరోజు వరకు కూడా ఎలక్షన్సు అవలేదు. మరి అదృష్టవశాత్తు కేంద్రములో జనతా ప్రభుత్వం రావడం మూలాన, ఇక్కడ ప్రభుత్వం మారడం జరిగింది ఇప్పుడు మంత్రిగారు వచ్చే సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలలో ఎలక్షన్సు పెడతామని చెపుతున్నారు అంటే దాదాపు 7, 8 సంవత్సరముల తరువాత మీరు ఎలక్షన్సు పెట్టబోతున్నారు కాంగ్రెసు ఐ ఉన్న ఇతర రాష్ట్రాలలో 10 సంవత్సరాలుగా పంచాయతీ ఎలక్షన్లు పెట్టలేదు. 12, 15 సంవత్సరాలు అయినా ఎలక్షనులు జరగని పరిస్థితులు ఉన్నాయి. మనము ఈ రోజున పెట్టేటటువంటి ఈ చట్టములో ఎట్టిపరిస్థితులలోను 5సంవత్సరాలకుమించి ఎలక్షన్సు పెట్టకుండాఉండడానికివీలులేదని తప్పకుండా 5 సంవత్సరములు పూర్తి కాగానే ఎలక్షనులు జరిగి తీరాలని పెట్టాలి. ఏదైనా భారతదేశానికిఇతర దేశాలతోయుద్ధంసంభవిస్తే లేకదేశములోడిస్టర్బెన్సెస్ ఏమయినా వచ్చి అక్కడ పార్లమెంటులో ఉన్నటువంటి అందరు సభ్యులు ఒప్పుకొని అత్యవసర పరిస్థితి పెట్టవలసిన నిర్ణయం తీసుకొని అటువంటిది ఉంటే తప్ప ఏ పరిస్థితులలోనూ 5 సంవత్సరాలకు మించి ఎలక్షన్సును పోస్టుపోను చేయడానికి వీలులేదు. అట్లాగే సమితి ప్రసిడెంటు, జిల్లాపరిషత్తు అధ్యక్షులనుండి పదవీకాలాన్ని ఎట్టిపరిస్థితులలోనూ 5 సంవత్సరాలకు మించి పొడిగించకూడదు. అటువంటి అవకాశాన్ని ఈ చట్టములో కల్గించాలని మనవి చేస్తున్నాను.

ఇంకొక చిత్రమైన విషయం ఉంది. జిల్లాలో ఉన్నటువంటి మార్కెటింగు ప్రెసిడెంటును, కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంటును జిల్లా పరిషత్తు కమిటీలకు ఎక్స్ అఫీషియో మెంబర్సుగా నామినేట్ చేస్తూ ఈ చట్టములో పెట్టారు. మంచిదే జిల్లా పరిషత్తు కార్యక్రమాల్లో పాల్గొనడానికి వారు కూడా అక్కడికి వచ్చి, అక్కడ వారికి సంబంధించిన విషయాలను క్లారిపై చేసి వారి స్టాండు ఏమిటో చెప్పడం మంచిదే, అవసరం కూడా. అయితే ఇందులో ఉన్నటువంటి ప్రావిసస్‌లో వారికి మాట్లాడేహక్కు తీసివేసే విధంగా రైట్ టు స్పీక్ అనేదానిని

బమిట్ చేస్తూ ఈ చట్టములో పెట్టారు. అయితే ఓటింగులో పాల్గొన వచ్చని మంత్రిగారు చెప్పారు. అంటే ఇది కాంటర్డిక్టరీగా ఉంది. పైన వారిని ఎక్స్ అఫిషియో మెంబర్సుగా ఉంచారు. క్రింద ఇంకో ప్రొవిజన్‌లో They lose their right to speak. ఈ రెండూ కూడా ఎట్లా పొసుగుతాయో నాకు అర్థం కావడంలేదు. తరువాత దీని గురించి మంత్రిగారు తమ సమాధానంలో చెప్పవచ్చు.

ఇకపోతే సమితి, నియోజకవర్గం. తాలూకా అన్నిటిని కోఆప్షన్‌గా చేస్తామని దాదాపు రెండు నెలక్రిందటే చెప్పారు మీరు చట్టములో తీసుకు వచ్చి పాస్ చేస్తున్నారు. తప్పనిసరిగా కనీసం ఒక పంచాయితీ సమితి, ఒక తాలూకా కోఆప్షన్‌గా చేయవలసిన అవసరం ఉంది. నియోజక వర్గంకూడా దానితోపాటు కోఆప్షన్ అయితే మంచిది. మరి ఈవేళ డిలిమిటేషన్ చట్టం ప్రకారంగా అప్పుడప్పుడూ కొన్ని సంవత్సరాలకు నియోజక వర్గాలను జనాభాను బట్టి లిమిట్ చేస్తూ ఉంటారు. కాబట్టి దానిసంగతి ఎట్లా ఉన్నా ఒక పంచాయితీ సమితిని, తాలూకాను కోఆప్షన్‌గా చేయాలని మనవి చేస్తున్నాను.

మంత్రిగారు వారు పంపించిన ఆర్డరు ప్రకారంగా తాలూకా తాసిల్దార్‌ను కూడా సమితి మీటింగులకు ఇన్ వైటు చేయాలన్నారు. అవసరం కూడా. ఈరోజున రెవెన్యూవారికి చాలా అధికారాలు ఇచ్చారు. లోన్స్ కలక్టు చేయడం, లాండ్సు ఎక్వయిర్ చేయడం, ఇంకా అనేక మైన బాధ్యతలు వారికి ఈనాడు ఉన్నాయి. వారు పంచాయతీ సమితి మీటింగులలో పాల్గొంటూ ఉండడం చాలా అవసరం కాబట్టి మీరు ఈ తాసిల్దార్లను కూడా ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా నియమించడం అవసరం వీరిని కూడా ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

పంచాయతీ వ్యవస్థ మన గ్రామాల స్వరూపాన్ని మార్చుతుందని, ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, గ్రామపునర్నిర్మాణానికి దారి తీస్తుందని అందరూ కూడా ఆశించడం జరిగింది కాని దురదృష్టం ఏమిటంటే మనము వాటిని ఈ రాజకీయ చదరంగములో పావులుగా వాడుకున్నాము. వెంగళరావు గారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఉండే జిల్లా పరిషత్తు అధ్యక్షులు అందరూ తమకు పూర్వం ఉన్న ముఖ్య మంత్రిగారి శిష్యులనే అభిప్రాయముతో వారందరి పదవులను ఊడ గొట్టడం జరిగింది. ఎన్నికలు జరుపుతామని చెప్పి ఒకటిన్నర సంవత్సరం అయింది. మరి ఈ ప్రభుత్వం వచ్చి ఆరునెలలు అయింది. ఎలక్షన్సు వెంటనే పెట్టిస్తామని ఇదివరకే చెప్పారు. ఈవేళ ఈ చట్టము చూస్తే దీనిలో అవకతవకలు ఉన్నాయి. మరి వీటిని రెక్టిఫై చేయవలసిన అవసరం ఉంది. సభ్యుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని, ప్రిస్టేజి విషయం పెట్టుకోకుండా, నిన్న పంచాయతీ బిల్లులో సభ్యులు చెప్పిన కొన్ని సూచనలు అంగీకరించినట్లే ఈ పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తుల చట్టం విషయంలో కూడా మీరు మంచి మార్పులు చేస్తారని నేను

ఆశిస్తున్నాను. అట్లాగే ఈరోజున పంచాయతీ సమితులకు ఆర్థిక వనరులు ఎట్లాగ పెంచాలి అనేటటువంటి అంశం ఈచట్టములో లే పోవడం చాలా దురదృష్టకరం. కనీసం ఎలిమెంటరీ పాఠశాల పాక పడిపోయినా దానిని వేసుకోడానికి కష్టముగా ఉంది. మా ప్రాంతము సముద్రతీర ప్రాంతము కాబట్టి తుఫానులు తరచు వస్తూ ఉంటాయి. పాఠశాలలకు పాకలు, గ్రామాలలో కనీసం రోడ్లు వేసుకొనే అవకాశం కూడా ఉండడం లేదు. ఎందుకంటే పంచాయతీలకు ఆదాయము ఉండడం లేదు. ఉన్న ఆదాయంలో నూటికి ఎనభై వంతులు గుమాస్తాల జీత భత్యాల కిందనే, కరెంటు బిల్లుల కిందనే ఖర్చయిపోతూ ఉంటే మిగిలిన 20 శాతం మాత్రమే గ్రామాభివృద్ధికి ఖర్చు పెట్టడానికి మిగులుతోంది. పంచాయతీ సమితుల పరిస్థితి కూడా ఇంతే. ఇక ఈ సమితులలో బి.డి.ఓలు ఉన్నారు. వీరు చేసేపని ఏమిటో భగవంతుడికే తెలియాలి. ప్రజలకు మాత్రము తెలియదు. ప్రజలకు ఏమయినా కష్ట కాలం వస్తే ఒకటి రెండు సార్లు వచ్చి తనిసడి వెడతారు. వారు చేస్తున్న పని చాలా స్వల్పము. మీరు వారికి ఏదయినా వర్కు అదనంగా ఇవ్వండి. వారికి కొన్ని బాధ్యతలు అప్పచెప్పండి వారి కిందనే విపరీతమైన వ్యయం అవుతోంది పంచాయతీ సమితులకు ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చేట్టుగా దానికి సోర్సెస్ ఎట్లాగా ఏర్పాటు చేయాలి అనే దానిమీద మీరు ఆలోచించాలి. పంచాయతీ సమితులు కేవలం నామ మాత్రంగా ఎవరో కొంతమంది కూర్చొనే విధంగా ఎక్కడం, దిగడం లేకుండా అది ఒక ఇన్‌స్ట్రుమెంట్‌గా ఉపయోగపడే విధంగా తగినటువంటి మార్పులు చేయవలసినదిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ కాసు వెంకటకృష్ణారెడ్డి (నరసారావుపేట) :—అధ్యక్షా, మనం ఒక మహోత్తరమైన దేశంలో జన్మించాము. పురాతనమైన దేశంలో జన్మించాము. అనేక కులాలు, అనేక మతాలు, అనేక ప్రాంతాలు, అనేక రాష్ట్రాలు, అనేక భాషలు, అనేక నదులు, అనేక మనస్తత్వాలతో కూడుకొన్నటువంటి దేశంలో జన్మించాము. మహానీయులు మహానుభావులు స్వరాజ్యం కావాలని, ఈ దేశంలో ప్రజలు ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని పరిజ్ఞాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలువిరివిగా పాల్గొనాలనే ఉద్దేశ్యంతో పూజ్య బాపూజీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, యింకా అనేకమంది మహానీయులు దేశంలో గ్రామీణ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పంచాయితీ రాజ్ వ్యవస్థ ఏర్పరిచారు. భారత దేశంలో సుమారు లక్షా 80 వేల గ్రామాలున్నాయి. ఎక్కువ మంది గ్రామాలలో నివసిస్తూ గ్రామీణ జీవితంపై అధారపడి రైతాంగ పద్ధతితో జీవిస్తున్న రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం. మనం ఏకార్యక్రమం తీసుకున్నా గ్రామాభివృద్ధి చెందిన రోజునే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశ్యం తోనే పంచాయితీ రాజ్ వ్యవస్థ ఏర్పరచుకొన్నాము. దురదృష్టవశాత్తు తక్కువస్థాయి రాజకీయాలకు ప్రాధాన్యత నిస్తూ ఏ పార్టీవారు ఆ పార్టీ కోరకు గ్రామాలలో వాటికే ప్రాధాన్యతనిస్తూ ఉండడంవల్ల గ్రామ కార్యక్రమాలు కుంటుపడినాయి అని చెప్పడానికి సాహసిస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రంలో 16వేల గ్రామాలుఉన్నాయి. ఈగ్రామాలలో ఎంతవరకు కార్యక్రమం

12-50 p.m.

జరిగిందని మనం ఈ విధంగా కలుసుకొన్నప్పుడు ఆలోచించవలసిన బాధ్యత వున్నది. మనకు స్వరాజ్యం వచ్చి 30 సంవత్సరాలు అయినప్పటికి కూడా గ్రామానికి పోవాలంటే చక్కటి రోడ్డు లేదు. ఈ కార్యక్రమాలవల్ల జరిగే లాభం ఏమిటి? పంచాయతీ రాజ్ వ్యవస్థను స్థాపించుకొన్నది–ప్రజలు ప్రజా కార్యక్రమాలలో వివిధంగా పాల్గొనాలని, వారి మంచి వారు తెలుసుకొని వారు ఎక్కువగా యిందులో పాత్రధారులయి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు పోవాలని పంచాయితిరాజ్ వ్యవస్థ స్థాపించుకొన్నాము, దురదృష్టవశాత్తు తక్కువ స్థాయి రాజకీయ విధానంవల్ల ప్రజలు పంచాయితిరాజ్ వ్యవస్థ ద్వారా న్యాయం జరుగుతుందనే ఆశ కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితిలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికి అందరితో కూలంకషంగా ఆలోచించి కార్యక్రమాలు తీసుకోవలసిన అవసరం వున్నది పార్టి తత్వం లేకుండా కార్యక్రమం తీసుకోవాలి, గ్రామాలలో చక్కటి రోడ్లులేవు. 30సంవత్సరాల తరువాతకూడ గ్రామానికి సక్రమమైన రోడ్డు లేకపోతే రైతుఏ విధంగా బాధపడుతున్నాడు, రైతు కూలి ఏ విధంగా బాధపడుతున్నాడు,రైతు ఏవిధంగా నష్టపోతున్నాడనేది ఆలోచించాలని మనవిచేస్తున్నాను. రైతులు బస్తాకు అర్థ రూపాయి, రూపాయి యిచ్చుకోవలసిన ప్రాంతంలో రెండు మూడు రూపాయలు నష్టపోతున్నాడు. ప్రైమరి హెల్తు సెంటర్స్ ఉన్నాయి. ప్రైమరి హెల్తు సెంటర్‌కు పోతే పలకరించే నాధుడు లేడు. డాక్టర్సును అడిగితే యిక్కడ మందులు ఉంటే గదా యిచ్చేది అంటారు. చాల ప్రైమరి హెల్తు సెంటర్స్‌లో పేషెంట్స్ పోతే పలకరించేవాడు ఉండడు. ఎవరైనా డాక్టర్ సహృదయంతో, మానవత్వంతో పది మందికి సహాయపడతాము, నాకు కూడ సమాజంలో బాధ్యత వున్నది, తక్కువ వాడిని ఆదుకోవాలి అనే భావం ఉండినా అతనికి చేయడానికి అవకాశం ఉండదు. ప్రజాస్వామ్య పద్ధతిలో సర్‌పంచ్‌ని ఎన్నుకుంటున్నాము. రెండు వేలు, మూడు వేలు జనాభా ఉన్న గ్రామంలో చక్కటి వ్యక్తిని, యితనివల్ల గ్రామం అభివృద్ధి చెందుతుందని, యితనివల్ల హరిజనుడికి గాని, తక్కువ స్థాయివాడికి, బలహీన వర్గాలవారికి అభివృద్ధి జరుగుతుంది, మంచి జరుగుతుంది ఈ రాష్ట్రానికి అని ప్రగతి పథంలో ముందుకు పోతుందని సర్‌పంచ్‌గా ఎన్నుకుంటాము. కాని యింకా గ్రామాలు ఏ విధంగా ఉన్నాయో మనకు తెలుసు. ఇలాంటి పరిస్థితిలో మంచి చేయవలసిన వారు, ప్రభుత్వంవారు చిన్నవాడు, తక్కువ స్థాయివాడు, హరిజనులు, గిరిజనులు బలహీన వర్గాల మద్దతుతో ప్రభుత్వాన్ని స్థాపించాము అనే ప్రభుత్వంవారు దృష్టిలో పెట్టుకోవాలి. వారియొక్క నూతన విధానాన్ని, సామాజిక విధానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా సర్‌పంచ్, గిరిజన, హరిజన, బలహీన వర్గాల లేక పై అంతస్థులలో ఉన్నవారు ఎవరైనా సరే, గ్రామంలో కార్యక్రమం చేయాలంటే అతనికి కొంత బాధ్యత ఉండాలి. ప్రజాభిప్రాయంతో, ప్రజలయొక్క మద్దతుతో ప్రజా జీవిత సంక్షేమం కొరకు కార్యక్రమం తీసుకోవలసి వచ్చినప్పుడు ఆ సర్‌పంచ్ రాష్ట్ర ప్రభుత్వం దగ్గరకు పరుగెత్తారు.

జనాతా పార్టీవారు అయితే కేంద్రానికి పరుగెత్తాలా ? ప్రభుత్వంవారు దయతో ప్రెస్టిజ్‌గా ఆలోచించకుండా సామాన్య ప్రజల బలంతో ఎన్నుకోబడ్డారు కాబట్టి వారిని దృష్టిలో ఉంచుకొని వారి ఆర్థిక విధానాన్ని, నైతిక శక్తిని పెంచుకోవాలంటే సర్‌పంచ్ బాధ్యత ఏమిటో దృష్టిలో ఉంచుకొని ఆ విధంగా చానిని సవరిస్తారని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి నా ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ బి. మల్లీందరరావు (సికింద్రాబాద్—కంటోన్‌మెంటు) :—అధ్యక్షా, పంచాయతీరాజ్ మంత్రిగారు పెట్టిన ఈ ఎమెండ్‌మెంట్ బిల్లును వ్యతిరేకిస్తూ కొన్ని సూచనలు చేయుచున్నాను. అశోక్ మెహతా కమిటి సూచనల ప్రకారంగా కొన్ని రిజర్వేషన్స్ కేటాయించినారు. గ్రామాలు అభివృద్ధికావడం లేదు. సమితి ప్రెసిడెంట్ గాని, జిల్లా పరిషత్ చైర్మన్‌గాని వారి వారి గ్రామాలను ముందుకు తీసుకుపోతున్నారు గాని బీద ప్రజల గ్రామాలు, బలహీనవర్గాలకు చెందిన గ్రామాలు పైకి రానివ్వరు. రోడ్ల నిర్మాణం గాని, మరుగుదొడ్లు గాని, లైట్స్ గాని సక్రమమైన పద్ధతిలో చేయడంలేదు. రాజకీయ ప్రభావాలవల్ల వారి గ్రామాలు మంచిగా అభివృద్ధి అవుతున్నాయి. తెలంగాణాలోని జిల్లాలు చూస్తే వెంగళరావుగారి ప్రభుత్వం ఉన్నప్పుడు వారి జిల్లా పైకి తీసుకువచ్చారు గాని వేరే జిల్లాలు పైకి రాలేదు. అందుచేత ఒక ప్రోగ్రామ్ ప్రకారం ముందుకు పోవాలి. ఈ అమెండ్‌మెంట్ ప్రకారం 14% రిజర్వేషన్ సమితులలో యిచ్చినారు. జిల్లా పరిషత్‌లలో యివ్వలేదు. జిల్లా పరిషత్‌లలో 14% రిజర్వేషన్ షెడ్యూల్డ్ కాస్ట్, 5%, షెడ్యూల్డు ట్రైబ్స్ వారికి యివ్వవలెనని నా మనవి. సమితి ఎన్నికలు, జిల్లా పరిషత్ ఎన్నికలు షెడ్యూల్డు ఏరియా డిలిమిటేషన్ అంటున్నారు. హరిజనులు ప్రత్యేకంగా స్థలాలు కేటాయించి జాతీయ నాయకుల పేర కాలనీలు కట్టి వేరుచేసి షెడ్యూల్డ్ ఏరియా చేశారు. గ్రామాలలో మమ్ములను వేరుచేసి ఇండ్ల స్థలాలు కేటాయించి చేస్తున్నారు. కాని గ్రామాలలో ప్రజల మధ్య మమ్ములను వుంచి పాప్యులేషన్ ప్రకారం రిజర్వేషన్ యిచ్చి, కులాలను చూపించకుండా ఎలక్టోరల్, సెపరేటు డిలిమిటేషన్ లేకుండా చేసినప్పుడే సహకారం వుంటుంది. అంతేగాని వేరే షెడ్యూల్డ్ ఏరియా చేయకూడదని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. షేడ్యూల్డు ఏరియాస్‌లో మమ్మల్ని వుంచి అక్కడ నుంచి ఎన్నుకుంటే ఏమి లాభం ? మీ కాన్‌స్టిట్యూయెన్సీస్‌లో మమ్మల్ని కూడా వుంచి, అక్కడ రిజర్వేషన్ అమలుజరిపితే మాకు అప్పుడు మంచిగా వుంటుంది. గ్రామాలలో, సమితులలో, తాలూకాలలో, జిల్లాలలో ఆ స్థాయిలలో సర్వాధికారాలు యిస్తే అక్కడి పనులు వారు అక్కడనే సక్రమంగా చేసుకోడానికి వీలవుతుంది. పొలిటికల్ ఇన్‌ఫ్లుయెన్స్ ఎక్కువగా వుండడంవలననే, టీచర్సు ట్రాన్స్‌ఫర్స్ గాని యితర్రా కొన్ని విషయాలలో నిమ్నజాతులకు, తదితర బీద వర్గాలవారికి మేలు జరగడంలేదు.

అలాగే షెడ్యూల్డు కాస్టు, షెడ్యూల్డు ట్రైబ్స్, హరిజనులు తదితర బీద వర్గాల వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడానికి, వారిని అభివృద్ధి చేయడానికి సక్రమమైన పునాదులు వెయ్యాలని నా మనవి.

1-00 p.m.

(శ్రీ) కె. నరసింహారెడ్డి :— అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖామంత్రిగారు (శ్రీ) బాగారెడ్డిగారు ప్రవేశపెట్టిన యీ పంచాయతి సమితుల బిల్లును బలపరుస్తూ చాలా రోజులుగా ఎదురుచూస్తున్న యీ పంచాయతి సమితుల బిల్లును తీసుకొచ్చి నందుకు వారిని అభినందిస్తున్నాను. ఆయితే, యీ సందర్భంలో కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకురావలసి వుంది. వెనుకబడిన కులాల ప్రాతిపదికపై యిందులో రిజర్వేషన్స్ ఏర్పాటు చేశారు. గ్రామాలలో కొన్ని కులాల వారు పెత్తనం చేస్తున్నారని, ఆ పెత్తందార్ల వ్యవస్థను రద్దు చేయడానికి యీ రిజర్వేషన్సు వుండాలనే ఆలోచనతో పెట్టారు. అయితే, గత 30 సంవత్సరాలలో. యీ గ్రామీణ వ్యవస్థలో నయా పెత్తందార్లు ఎంతమంది తయారైనారో కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. స్వరాజ్యం రాకముందు పది గ్రామాలకు ఒకదొర వుండేవాడు, లేక 20 గ్రామాలకు ఒక దొరవుండేవాడు, లేదూ గ్రామానికొక దొర వుండేవాడు. కాని, యీనాడు ప్రతిగ్రామంలోనూ 10—20 మంది పెత్తందార్లు తయారైనారు. ఇంకా ఎక్కువ మంది కూడా వుండవచ్చు వారి చేతిలో యీ వ్యవస్థను పెట్టినప్పుడు, యీవాళ యీ ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినప్పటికి, వారు గ్రామంలో తిరుగుతూ, జనాన్ని అదుపులో పెట్టుకుంటూ వారక్కడ ప్రవర్తిస్తున్నారు. ఈ వికేంద్రీకరణ విధానంలో యీవిధంగా రిజర్వేషన్స్ పెట్టిన ప్రతిపాదన నాకు అంత సమంజసంగా కనబడడం లేదు. నేను అనేదేమంటే—యీ రిజర్వేషన్ పెట్టేటప్పుడు, అక్కడ వారి ఆర్థిక సామాజిక పరిస్థితి ఏమిటి? అనేది ఆలోచించాలి. ఒక హరిజనుడిని రిజర్వేషన్ ద్వారా తీసుకురావాలన్నప్పుడు అందులో మంచి వారిని చూసి తీసుకురండి, కాని, ఆ గ్రామంలో మనీ లెండర్సునో, భూములుగలవారినో తీసుకొచ్చి పదవి యివ్వడంవలన ప్రజలకేమిలాభం? పాత పెత్తందారుపోయి, కొత్త పెత్తందారు వస్తున్నాడన్న మాట. అందువలన కొంతమంది తిరిగి కొత్త సంస్థానాలు ఏర్పాటు చేసుకోవడానికి తప్ప, న్యాయంగా బీదవాడికి, వెనుకబడిన వాడికి యిందులో ప్రాతినిధ్యం దొరుకుతుందా? అని నేను ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. కొత్త పెత్తందార్లు ఏర్పడడానికి యిది వుపయోగపడుతుంది. రిజర్వేషన్‌లో ముఖ్యంగా వారి ఎకనమిక్ కండిషన్ చూడాలి. బీదవారు, వెనుకబడినవారు అక్కడికి వచ్చేట్లు చూడాలి.

ఇకపోతే, మీకు తెలుసు, యీ పంచాయతీరాజ్ వ్యవస్థను స్థాపించిన తరువాత గత పదేళ్లలో ఏవిధంగా క్రమేపి దీనిని తీసివేయ జేశారో, డాక్టర్ చెన్నా రెడ్డిగారు ప్రణాళికా మంత్రిగా వున్నప్పుడు, ఏదయితే ఒక ఖచ్చిత మైన వ్యవస్థ వుండెనో. ఎదయితే ఎంతో పటిష్టంగా వుండెనో, ఏదయితే ఎంతో విస్తృత ప్రాతిపదికపై వుండెనో—ఆ తరువాత వచ్చిన రాజకీయ కారణాలవల్ల నయితేనేమి, కొంత మంది సమితి అధ్యక్షులు తరువా చాలా పెద్దవారు అయి

పోతున్నాగన్న కారణం వల్లనయితేనేమి, ఇతర కారణాలవల్లనయితేనేమి యీ వాతావరణంలో కొంత మార్పు వచ్చింది. కాని, తమరు యోచించండి, సమితి అధ్యక్షులకు వున్న అధికారమేమిటి ? వారికి అధికారాలేమీ లేవు. వారు పెద్ద వారయిపోతున్నారనుకోవడం సరికాదు. మీకు తెలుసు, మీరు కూడా సమితి ప్రెసిడెంటుగా చేసారు. వారికేమీ అధికారాలు లేవు. గత పది సంవత్సరాలలో యీ వాతావరణంలో మార్పు తీసుకువచ్చి, కోఆర్డినేషనే లేకుండా చేయడం జరిగింది. అలాగే 62కు ముందు ఆఫీసర్సు ఎవరువున్నారో, వారు ఏవిధంగా వుండేవారో అది కూడా తమరు గమనించండి. ఈనాడూ వారేవున్నారు. కాని ఫంక్షన్సులో ఎంతో తేడా వచ్చింది. పెటరినరీ డాక్టరును తీసివేశారు, మరొకరిని పెట్టారు. ప్రైమరీ హెల్తు సెంటర్సులో కూడా ఏ విధంగా చూసినా, ఒక విధమైన కోఆర్డినేషన్ లేకుండా పోయింది. సుబ్బయ్యగారు బి. డి. ఒ వద్దు ఆర్. డి. ఒ కేడర్ కావాలి అన్నారు. మనకు తెలుసు-యీ బి. డి. ఒ. ఆర్. డి. ఒ కేడర్స్ ఆనాడు బ్రిటిష్ వారు ఎందుకు పెట్టారంటే, బ్రిటిష్ గవర్నమెంటుకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం కోసం ఒక గెజిటెడ్ ఆఫీసర్ అవసరమని అనాడు వారా విధంగా పెట్టారు. ఇవాళ దురదృష్టవశాత్తూ ఐ. ఎ. ఎస్ కలెక్టరు కూడా క్లెరికల్ జాబ్ చేస్తున్నాడు. అక్కడి పరిస్థితులకు అనుగుణంగా, అయా ప్రాంతాలలో లోకల్‌గా నిర్ణయాలు తీసుకునే గెజిటెడ్ ఆఫీసర్ యీనాడు లేడు. అందువలన కేడర్ పెంచినందువలన లాభం లేదు. ఎవరినిపెట్టినా, అక్కడి ప్రజలకు పుప యోగపడేవిధంగా అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకుని పనిచేసేవారు కావాలి. ఎవరున్నా పుటప్ అనే పద్ధతిలో క్లెరికల్‌గా చేయడంవలన లాభం లేదు. అంతే గాక, మొదట పంచాయతీరాజ్ వ్యవస్థను స్థాపించినప్పుడు ఎలక్ట్రిసిటీకి యింత ప్రాముఖ్యత లేదు. ఇవాళ ఎలక్ట్రిసిటీకి చాలా ప్రాముఖ్యత వచ్చింది. ఇవాళ గ్రామాల కనిస అవసరాలలో ఎలక్ట్రిసిటీ వుంది. అందువలన ఎలక్ట్రిసిటీ ఎక్స్టెన్షన్ ఆఫీసర్‌గా, ఎ. ఇ ని కంపల్సరీగా మీటింగుకు వచ్చేట్లు చేయాలి. తహసిల్దారు, యితర ఎక్స్టెన్షన్ ఆఫీసర్సు వస్తున్నట్లుగానే యితను కూడా రావాలి. బ్లాకు కంట్రోల్‌లో వుండే వీరంతా తప్పక మీటింగుకు రావాలి. అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకుని ప్రజలకు వుపయోగపడేవిధంగా పద్ధతులను ప్రవేశపెట్టి కార్యక్రమాలు చురుకుగా నిర్వహించే విధంగా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలువుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులకు సంబంధించిన బిల్లు చాలా ప్రధానమైనదనే విషయం మీకు తెలుసు. మన రాష్ట్రంలో యీ వికేంద్రీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటినుంచి, మనం చాలా అనుభవాలు గడించాము. ఈ వికేంద్రీకరణ ప్రధానంగా, స్థానిక స్వపరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు అమలు, పునర్నిర్మాణ కృషి, పంచవర్ష ప్రణాళికలు రూపొందించడానికి వాటిని అమలు జరపడానికి, ప్రజల భుజస్కంధాల

పైవున్న బాధ్యతను గుర్తించవలసి : మండలాల్లో ప్రత్యక్ష పాలనతో నిర్ణయాలను చేయడంలో, నిర్ణయాలను అమలు జరపడంలో ప్రజలే ప్రధాన భాగస్వాములుగా వుండడానికి ఉద్దేశించబడింది. అప్పుడే వాస్తవంగా సమస్యలు అర్థమవుతాయి, పరిష్కారమవుతాయి. లేక బ్యూరాక్రాట్స్‌పైనే ప్లాన్‌ను నిర్ణయించడం, అమలు జరపడం వదిలేస్తే ప్రజల అవసరాలకు అనుగుణంగా, నిత్యజీవితంలో వారు ఎదుర్కొనే సమస్యలకు వాస్తవికమైన పరిష్కారాలు లభ్యం కాకుండా పోయే అవకాశముందని, ప్లాన్‌కు ఆచరణకు పొంతన లేకుండా పోతుందని, యీ విధంగా వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని తీసుకురావడం జరిగింది. కొన్ని అనుభవాలు వచ్చిన
1-10 p.m. తరువాత, కేంద్ర ప్రభుత్వం తిరిగి దీనిని ఎసెస్ చేయడానికి ప్రయత్నించింది. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అశోక మెహతా కమిటీ తమ సిఫార్సులు అంద చేసినట్లు పత్రికలలో చూశాము. ఈ మధ్య చర్చలలో కూడా దీనిపై అనేక అంశాలు వచ్చాయి. ఈ వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని యీ పంచాయతీ రాజ్యాన్ని అనేక అంతస్థులలో, అనేక అంచెలలో నిర్వహించేటప్పుడు, అనుభవంలో వచ్చే గుణ పాఠాలను చేర్చుకుని వాటిని దృష్టిలో పెట్టుకుని కొన్ని మౌలికమైన మార్పులు చేయవలసిన అవసరంవున్నదనే విషయాన్ని మంత్రిగారు గుర్తించివుంటారు అవన్ని ఆచరణలో చట్టాలలో రావాలని మనవిచేస్తున్నాను. మనం పిల్లర్సుకట్టి వదిలితే లోపల రూమ్సు వేసినట్లుగా, కొన్ని స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసి కొన్ని స్థూపాలను తయారుచేసి మంత్రిగారు మన ముందు వదిలారు. గ్రామ పంచాయతీ ఏ విధంగా ఉండాలి, పంచాయతీ సమితి ఏ విధంగా ఉండాలి, జిల్లా పరిషత్తు ఏ విధంగా ఉంటాలి అనేవి స్థూపాలుగా మన ముందుంచి ఆంతరంగిక నిర్మాణం విషయంలో రూపు రేఖలు, అందచందాలు దిద్దే విషయంలో ఇందులో ఏమీ పెట్టకుండా వదిలివేస్తే వాటిని మరల ఎవరు చేస్తారు ? ఎవరూ చేయజాలరు. సాధ్యమైనంతవరకు పాత పద్ధతిలో చట్టం తయారుచేయడం కంటె చట్టాన్ని పరిపుష్టం చేసి దానికి సంబంధించిన వివరాలు చట్టంలో పొందుపరచి సర్వాంగ సుందరమైన రూపకల్పన చేయకపోతే స్థూపాలు, చిత్రాలు నిర్మించి పై నుంచి వదిలిపెడితే ఎవరో చేసుకుంటారు అనుకోడం పొరపాటు. మనం నేర్చుకున్న గుణపాఠాలను ఉపయోగించుకోకుండా వదలిపెట్టినవారం అవుతాము. కనుక ఈ చట్టం మొత్తాన్ని మౌలికంగా సవరించడం తప్ప మరొక మార్గం లేదని మనవి చేస్తున్నాను. ముఖ్యమైన నాలుగైదు అంశాలు చెబుతాను. వాటిని విడదీసి చూస్తే లాభం లేదు. వాటిని క్రోడీకరించి పరస్పర సంబంధంతో పరిశీలించాలి. మొదటిది డీలిమిటేషన్ అఫ్ ది కాన్‌స్టిట్యుయెన్సీ—అంటే వీటి పరిధి. శాసన సభ నియోజక వర్గం ఆధారంగా చేసుకుని తాలూకాలు, సమితులు సమీకృతం చేయాలని ఒకే విధంగా ఉండాలని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఏవిధంగా చేస్తారో చూడవలసి ఉంది. హామీ ఇచ్చిన మేరకు ఖచ్చితంగా అమలుచేస్తే మనం కొంత సర్దుకోవచ్చు. ఎక్సెప్షన్స్ తప్పకుండా ఉంటాయి. డూప్లికేషన్, ద్వంద పరిపాలన, చర్విత చరణం, ఒకే పని నలుగురు చేయడం, సమయం

వృధాగావడం—ఇవన్నీ పోతాయి ఆ విధంగా జరిగినప్పుడు. ఒక సమస్యపై ఒకే దళంలో ప్రజాప్రతినిధి విచారణ చేయడానికి ఉపయోగపడే విధంగా ఉంటుంది. తొందరగా ఆలోచించి తొందరగా నిర్ణయానికి వచ్చి ఖచ్చితంగా అమలుచేసే పద్ధతి ఉండాలంటే ఈ మార్పు కావాలి. దీనిని తప్పకుండా అమలు చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు 3-టయర్ సిస్టం ఉంది, అశోక మెహతాగారి రిపోర్టులో 2-టయర్ సిస్టం రికమెండ్ చేసినట్లు కనిపిస్తుంది. 10-15 వేల జనాభాకు ఒక గ్రామ పంచాయతీ, తరువాత డిస్ట్రిక్టు పరిషత్తు, మధ్యలో ఏమీ లేదు—వారు సూచించినది ఈ విధంగా ఉన్నట్లుంది. జనసమ్మర్దత ఉన్న మనకు ఆ పద్ధతి అంతగా ఉపయోగపడదు కనుక మనకు 3-టయర్ సిస్టం బాగా ఉంటుంది. అనుభవంలో కూడా అది ఉపయోగపడింది. గ్రామ పంచాయతి, సమితి, జిల్లా పరిషత్తు — ఈ మూడు - టయర్స్, అంతస్థులు అవసరమనే నేను భావిస్తున్నాను. ఈ మూడింటి మధ్య ఉండే సంబంధం ఏమిటి? అశోక్ మెహతా రిపోర్టులో ఇవి పరస్పరం డిలింక్ అయిపోవాలని సూచించారు. పరస్పరం సంబంధం ఉండకూడదు. మూడు స్వతంత్రమైనవిగా—స్వతంత్రం అంటే రెలిటివ్ అనుకోండి, సర్వ స్వతంత్రులు ఎవరూ కాదు—కార్యక్రమాలు రూపొందించుకోవడంలో పనరులు సమకూర్చుకోవడంలో నాయకత్వం నిర్వహించడంలో స్వతంత్రులుగా వ్యవహరించాలని. ఎవరి పనులు వారు చేస్తారు. అందువల్ల విశాలమైన విస్తృతమైన పద్ధతిలో వికేంద్రీకరణ జరిగి జయప్రదం అవుతుంది. ఇందులో పూర్తి డీలింకేజి కావాలి. గ్రామ పంచాయతీ నుంచి సమితి మెంబర్లు కాకుండా డిలింక్ చేసారు. వేరే నియోజక వర్గాలు ఏర్పాటు చేసారు. అది బాగానే ఉంది. సమితి అధ్యక్షులకు ప్రత్యక్ష ఎన్నిక పెట్టారు. చాలా డెమాక్రెటిక్‌గా ఉంది. సందేహం లేదు అందులో. కాని జిల్లా పరిషత్తు వచ్చే సరికి దానిని చెడగొట్టేసారు. జిల్లా పరిషత్తు శాసన సభ్యులు, ఎమ్. ఎల్. సి. లు, పార్లమెంటు మెంబర్లుతో కూడిన కో-ఆర్డినేటింగ్ కమిటీగా చేసారు తప్ప స్వతంత్రంగా సర్వ బాధ్యతలతో జిల్లా స్థాయిలో అలోచన చేసి ప్రజలతో ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన బాధ్యత గల సంస్థగా జిల్లా పరిషత్తు లేదు ఇప్పటికీ నా దృష్టిలో. నా మౌలికమైన విమర్శ ఏమిటంటే—ఏ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని దృష్టిలో పెట్టుకుని స్వతంత్ర ప్రతిపత్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రణాళికలను రచించుకుని అమలు చేయడానికి ఏ పద్ధతిలో అలోచన చేసారో, ఏ ఆలోచనలతో గ్రామ పంచాయతీ, సమితి స్థాయిలలో నిర్మాణం చేసారో, జిల్లా స్థాయిలో అటువంటి ఆలోచనను వదలిపెట్టి కో-ఆర్డినేటింగ్ కమిటీగా తయారు చేసారు. అదే పద్ధతిలో ప్రత్యక్ష ఎన్నికలతో జిల్లా పరిషత్తులను ఆలోచించకపోడం ప్రధాన లోపంగా భావిస్తున్నాను. అది కూడా ఉంటేనే కాని దీనికి పరిపుష్టి రాదు. దీని ఫలితాలు అనుకున్న విధంగా సాధించలేము. 50 వేల జనాభాకు ఒక కాన్‌స్టిట్యుయెన్సీ పెట్టండి. ఒక 40 నుందితో జిల్లా పరిషత్తు ఏర్పడుతుంది. చైర్మన్ ప్రత్యక్షంగా ఎన్నుకోబడతాడు. గ్రామ లెవెలులో వార్డు సర్పంచ్,

సమితి లెవెలులో వార్డు, అధ్యక్షుడు, ఇంకా ఎన్ని ఎన్నికలు అనవచ్చు. ఒకే రోజున ప్రజాస్వామ్యానికి గొంతుకలో పోయాలని ఎక్కడా లేదు. లేకపోతే జీర్ణం కాదనుకోనక్కరలేదు. వేరే వేరే ఎన్నికలు జరిపినప్పటికి ప్రజలు ఆలోచించుకుంటారు ఎవరిని గెలిపించాలో, ఎవరిని ఓడించాలో. జిల్లా పరిషత్తు లెవెలులో ఈ విధంగా చేయడంవల్ల కుండెడు తేనెలో ఒక నీటి చుక్క వేసినట్లు చేస్తున్నారు. గ్రామ, సమితి స్థాయిలలో అనుసరించిన ప్రజాస్వామ్య పద్ధతి జిల్లా స్థాయిలో కూడా విస్తరింపచేయాలని నేను కోరుతున్నాను. మరొకటి రిజర్వేషన్సు—ఈ విషయంలో చాలా మందిలో భిన్నాభిప్రాయాలున్నాయి. అదృష్టమో, దురదృష్టమో, అన్ని పక్షాలలో మనమందరం ఈ విషయంలో విభజింపబడి ఉన్నాం. భిన్న స్వరాలతో ఉన్నాము. అభిప్రాయ భేదాలు పొడసూపుతున్నాయి. ఈ వేదిక పై పరిష్కారం చేయలేని విషయం. కొన్నాళ్ళ అనుభవం ద్వారా గుణ పాఠం ద్వారా నేర్చుకోవలసిందే కాని చర్చల ద్వారా తేలేట్లు లేదు. మా పార్టీకి సంబంధించినంతవరకు మేము రిజర్వేషను సిద్ధాంతం అమలు చేయడం తప్ప మరొక గత్యంతరం లేదనే నిర్ణయానికి వచ్చాము. లోహియాగారు చెప్పిన అభిప్రాయం ఉంది. కాదనడం లేదు. కులాలనేవి ఎలా ప్రారంభమైనవో భారత దేశ చరిత్రను పరిశోధన చేసిన పాశ్చాత్య శాస్త్రవేత్తలు, కారల్ మార్క్సుతో సహా చెప్పినవి ఉన్నాయి. ప్రారంభంలో వర్ణ వ్యవస్థ ఏర్పడినప్పుడు పని విభజన ఆధారంగా విభజన జరిగినట్లు తెలుస్తుంది. సాంఘిక కార్యక్రమాల నిర్వహణలో పని పంపకం జరిగి ఆ కార్యక్రమాలలోనే కొంత కాలం గడచిన తరువాత అదే క్రమేణా కుల వ్యవస్థగా వర్ణ వ్యవస్థగా మారిందవే అభిప్రాయం ఉంది. భారతంలోనో భాగవతంలోనో చెప్పినట్లు భగవంతుడు నాలుగు వర్ణాలు సృష్టించినట్లు ఎన్ని కథలున్నప్పటికి చరిత్ర పరిశోధన చేస్తే వర్ణ వ్యవస్థ వర్గ పునాదులపై వచ్చింది అనుకోడానికి అధారం ఉంది. అంతమాత్రంచేత వర్గాలు, వర్ణాలు ఒకటే అని చెప్పడం అశాస్త్రీయం అవుతుంది. వర్గమనే మాట మోడరన్‌గా వచ్చింది. కాపిటలిస్టు సమాజం ఉత్పన్నమైన తరువాత ఎవరు పెట్టుబడి పెట్టి ఇతరుల శ్రమ దోచుకుంటాడో వాడు పెట్టుబడిదారు, ఎవరు తమ శ్రమను అమ్ముకుంటున్నారో వారు కార్మికులు అనే భావంపై వర్గ విభజన జరిగింది.

1-20 p. m. ఆధునికమైన పద్ధతులను పరిశీలనచేస్తే వర్గాలకు వర్ణాలకు ఏకత్వము వుండదంటే అశాస్త్రీయమవుతుంది. తప్పకుండా వర్ణాలకు వర్ణాలే, వర్గాలకు వర్గాలే, వర్గాలు, వర్ణాలు యీ రెండింటికి మధ్య ప్రజల ఆలోచల్లో ఒకచోట కలిసిరావడము, ఒక చోట భిన్నత్వము రావడం జరుగుతున్నది. చాలచోట్ల కష్ట జీవులు, ధనికవర్గాలు కలసిమెలిసే విధానము తీసుకొండాము. బాక్‌వర్డ్ క్లాసెస్ రిపోర్టు వుంది. అనేక కులాలు కమ్మరి, కుమ్మరి అని ఒక జాబితా తయారుచేసి బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అన్నాం. అవన్నీ కూడా యీ క్లాసెస్‌తో కోఆర్డినేట్ అవుతాయి. చారిత్రాత్మకంగా చేయవలసి వుంటుంది. సిద్ధాంతము మీద చేయలేదు. ఒక విధమైన సామీప్యత వుంది. భిన్నత్వము వుంది. ఆలోచనా ధోరణిలో భిన్నత్వము వుంది. కార్మికులంతా ఒక వర్గము వారా? కాదు

వర్ణాలు వేరు. తప్పించుకోడానికి వీలులేని వర్ణ వ్యవస్థలో వున్నాము. కమ్యూనిష్టు, మార్క్సిస్ట్, లెనినిస్ట్ అని అనేక అనుభవాలు గడిస్తున్నాము. అప్పుడుగాని నిర్ణయానికి రాలేము. ఇది చాల చిక్కుతోకూడిన సమస్య. రిజర్వేషను సిద్ధాంతంనుంచి మీరు తప్పించుకోడానికి వీలులేదు. ఎంతవరకు వర్గచైతన్యము రాదో, వర్గ చైతన్యము వర్గ పోరాటాలద్వారా వచ్చి ఆ ప్రయాణములో సమైక్యత ఏర్పడి, అధికార పార్టీలను కూలద్రోసి దాని స్థానములో కష్ట జీవుల వర్గ పాలన రాదో, సాంఘిక వ్యవస్థ మారదో అంతవరకు మనము అనేక ప్రాయశ్చిత్తాలు చేయవలసిన అవసరము వుంది. ఈ సందర్భములో అనేక వర్గాలకు కొంతవరకయినా ప్రాతినిధ్యము యివ్వాలి. అదేనా శ్రీరామ రక్ష, అదే పరిష్కార మార్గమా, దీనిద్వారనే స్వర్గాన్ని చేరుకోవాలి. అంతే కాదు. శాస్త్రీయము కాదు. వర్ణవిభేదాలు పోయి కష్టజీవులు ఐక్యముగా పోరాడితే తప్ప మార్గము లేదు. హరిజన సమస్య వచ్చినపుడు ఎందుకు రిజర్వేషను యిచ్చాము? కుల తత్వాలను పెంచుతోందని రెలిజియస్ మైనారిటీస్‌కి, లింగ్విస్టిక్ మైనారిటీస్‌కి ఒక్కొక్క సీటు రిజర్వ్ చేయడం అంటే వారికి ఇంక ఆశ కల్పించడం కాదా? వర్ణ వ్యవస్థలో పని చచ్చిపోదానుని అనుకోవచ్చు. అది సబ్జెక్టివ్. మన మనుస్సులో వున్నకోరికలు వేరు. ఈ నాడు ప్రజాస్వామిక, సాంఘిక ప్రయాణములో పరిణామాలు ఈ దశలో తప్పవు. తప్పనిసరిగా వెనుకపడిన కులాలకు, హరిజనులకు, గిరిజనులకు రిజర్వేషను యివ్వవలసిన అవసరం వుంది. షెడ్యూల్ కులాలకు 14 శాతం, షెడ్యూల్ తరగతులకు 6 శాతము రిజర్వేషను అమలుపరిచి తీరాలి. అమలులో సార్థకత చేస్తే తప్ప వారికి అర్థముకాదు. మనస్సులో వున్న బలహీనత. నేను బలహీన వర్గము వాణ్ణి. నేను సమితి ప్రెసిడెంటును కాలేను, జిల్లా పరిషత్తు అధ్యక్షుణ్ణి కాలేను అనే భావన తొలగిపోవాలి. అంటే హరిజనుడు సర్పంచ్ అయి, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు అయి మంచో, చెడో కీర్తి సంపాదించుకొంటే మేము కూడ ఈ ప్రస్తానములో అందరిలాగ భాగస్వాములము అనే భావము వస్తుంది. అంతవరకు దూరముగా వున్నాము, అనే విడిపోయిన భావమే వస్తుంది. దానినుంచి దూరము చేయాలంటే మెయిన్ స్ట్రీమ్‌లో కలుపుకొనడానికి ఇలాంటి రిజర్వేషన్లు తప్పవు. వాటిని మా పార్టీ బలపరుస్తుంది. ముఖ్యమైన ఈ చట్టములో పెట్టడం లేదు. పెట్టకపోతే ఇది చట్టము కాదు. చప్పని పప్పు తప్ప ఇంకేమీ కాదు. ఎంతవరకు పంచాయతీలకు, సమితులకు, పరిషత్తులకు నిధులు కేటాయించబడవో, ఇతమిద్ధమైన నిధులు కేటాయించబడవో వాటి బాధ్యతలు ఏమిటో తెలియదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళికను రూపొందించాలని అనుకొంటున్నాము. వారి అవసరాలు వారే నిర్ణయించుకోవాలని అంటున్నాం. డెవలప్‌మెంటు కార్యక్రమాలు, కాపిటల్ ఎక్స్‌పెండిచరు ఎక్కువగా జిల్లా పరిషత్తులు, సమితులు నిర్వహించాలని అనుకొంటున్నాం. నిధులు కేటాయించకపోతే, చట్టము ద్వారా యిచ్చే గ్యారంటీ యివ్వకపోతే ఏదో తలకు 30 పైసలు అని భిక్షము వేసే పద్ధతిలో కేటాయిస్తే

అది ఉద్యోగుల, టీచర్ల జీతాలకే సరిపోతుంది అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క పైసా కూడ లేదు. రోడ్ రిపేర్సుకు ఒక్క రూపాయ కూడ లేదు. నామకేవాస్తే పంచాయతీలను పెట్టుకోదలిస్తే ముంచుకు పోదు. గ్రామ పంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తు వీటికి ముందు డబ్బు కేటాయించాలి. మిగతా బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వము, కేంద్రం నిర్వహించాలి. అవసరమైతే అమెరికా నుంచి గాని, రష్యా నుంచి గాని ఋణము తెచ్చుకొని మన బాధ్యతలను నిర్వహించుకోగలుగుతాము. ప్రజల కృషితో వచ్చిన డబ్బు ప్రధానంగా ప్రజా సంస్థలకే చెందాలి. వారిమీదనే బాధ్యత వుంటే ప్రభుత్వము మీద కంప్లెయింట్ చేయదు. ఎన్ని స్కూల్స్ వున్నాయో ఎంతమంది ఉపాధ్యాయులు కావాలో నీవే అప్పాయింట్ చేసుకో, డబ్బు యిదిగో అంటే మన దగ్గరకు రారు. బాధ్యతను వారు గుర్తిస్తారు. ఇరిగేషను సమస్య, విద్యా సమస్యలు, వైద్య సమస్యలు వాటికి అవసరమైన డబ్బు వారికి ఇచ్చి, సపోర్టింగ్‌గా మనము పైన వుండి భారము అంతా వారిపైన పెడితే ఏవైనా పొరపాట్లుచేసినా గుణపాఠము నేర్చుకుంటారు. ముందుకు వస్తారు. ప్రజాసమస్యల పరిష్కారానికి డబ్బును కేటాయించడం చాల ముఖ్యము. ఇవ్వించుకోడానికి వీలులేదు. వారిపైన బాధ్యతను పెట్టే ఆలోచన అయినా లేదు. ఎందుకు ఈ ధైర్యము రావడము లేదు? అప్పుడే చట్టము తీసుకురావాలి. లాంఛనప్రాయంగా తీసుకువస్తామని మాటలతో కోటలు కడతాము అనుకుంటే సరికాదు పంచాయతీ ఎన్నికలలో రాజకీయ పార్టీలకు తావు వుండాలి. ఓటు వేసేవారు అక్కడి ప్రజలే కదా, పార్టీలు వెళ్ళి, వారి వారి సిద్ధాంతాలు, కార్యక్రమాలు ప్రజలకు చెప్పి ఓటు అడిగే మార్గము తప్ప ఇంకొక మార్గము లేదు. అభ్యర్థులు దొరకరేమో అని బాధపడకండి. గ్రామ స్థాయినుంచి కేంద్రము స్థాయి వరకు ఎవరి పార్టీని వారు నిర్మాణము చేసుకొందాము. ప్రజాస్వామ్యములో అన్ని పార్టీలకు ఛాన్స్ట్ అయితే మంచో, చెడో అక్కడ తేలిపోతుంది కదా. ప్రజలు తమ యిష్టమయిన వారిని ఎన్నుకొంటారు. బలమైన పార్టీ మిగులుతుంది. ఎవరికి కోపము అక్కర్లేదు. కాంపిటిషను రావాలి. పార్టీలు ప్రజాసేవ కొరకు వున్నాయి. 30 సంవత్సరాలుగా నేర్చుకున్న పొరపాటు అనుభవాలకు స్వస్తి చెప్పి ప్రజాస్వామిక పద్ధతిలో పోవాలి అంటే అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలలో పాల్గొనాలి. అవసరమైతే కష్టసుఖాలు అనుభవిద్దాము. సోషలిస్టు దేశాలు చూస్తే ఆశ్చర్యము వేస్తుంది, ఒకచోట ఒక పోలీసు కాన్‌స్టేబుల్ పంచాయతీ సమితి అధ్యక్షులైనారు. ఎప్పుడో నెలకొకసారి సమితి మీటింగ్ అయినప్పుడు ఆ డ్రెస్ వదులుకొని మీటింగ్‌కి హాజరవుతాడు పోలీసు కాన్‌స్టేబుల్ ఎట్లా సమితి ప్రెసిడెంటు అయాడు అనుకొంటే అతను అక్కడి ప్రజల అవసరాలు తెలుసుకుని వారి విశ్వాసపాత్రుడైనాడు. అట్లాగే ఇంకొకచోట ఒక హైపిస్టు జిల్లా పరిషత్తు చైర్మన్ అయిన సంఘటన వుంది. నేను జిల్లా పరిషత్ చైర్‌మన్‌గా వస్తానంటే నువ్వేం చేస్తావయ్యా అని అడిగితే నాకు నెలకు నాలుగైదు రోజులు హైమ్ వుంటుంది, కారు తీసుకుని ప్రయాణం చేసి నా భాగ్యతను నేను చెక్ వ

చేసుకుంటాను తరువాత నా పైపిస్టు ఉద్యోగాన్ని నేను చేసుకుంటాను అంటే ఈ దేశంలో దర్జాలు, దర్పాలు చూసిన వారికి ఇతర దేశాలలో మామూలు ఉద్యోగంలో వుండి ప్రజలతో ఎన్నుకోబడి గురుతర భాధ్యత నిర్వహిస్తుంటే మనకు ఆశ్చర్యంగా వుంటుంది. వికేంద్రీకరణ సిద్ధాంతంలో ప్రజల ముందుకు పోయి, ప్రజల సమస్యలను ప్రజల ద్వారా పరిష్కరించే విధానంలో చాలా ఉత్కృష్టమైన పని ఇది. దీనిని నిండుమనసుతో అమల పరచు కొందామని మనవిచేస్తూ నేను ముందు మనవిచేసిన మౌలికమైన అంశాలను ఈ బిల్లులో పొందుపరచి పరిపూర్ణమైన చట్టంగా తయారుచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker :—The House now stands adjourned to meet again at 4-00 p.m. today, 4-00 p.m.

(The House then adjourned to met again at 4-00 p.m.)

(The House reassembled at 4-00 p. m.)
(Mr. Speaker in the Chair)

The A. P. Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1978 (Continued.)

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :—అధ్యక్షా, నిన్న గ్రామ పంచాయతీల సవరణ చట్టము యీ హౌస్ చర్చించి భిన్నాభిప్రాయాలు వున్న ప్పటికి ఎనాక్టుమెంటు చేయడం జరిగింది. ఈ రోజు పంచాయతీ సమితి. జిల్లా పరిషత్తుల అమెండుమెంటు బిల్లును గురించి తీసుకురాబడిన కొన్ని సవరణల విషయములో చర్చిస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థ ఎగ్జిస్టెన్స్‌లోకి వచ్చిన నాటి నుండి త్రిటైర్ సిస్టం ఆఫ్ పంచాయతిరాజ్ అమలులో వుంది. ఈ వ్యవస్థలో మేము నేర్చుకున్న పాఠాలను అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మార్పులు ప్రవేశపెట్టాలని చాలా దీర్ఘకాలముగా అనుభవం గడించినటువంటి రాజకీయ నాయకులు. రాజకీయ పార్టిలు యోచిస్తున్నారు. అఖిల భారత స్థాయిలో సమగ్రమైనటువంటి చట్టం అన్ని రాష్ట్రాలకు వుపయుక్తంగావుండే ఆదర్శప్రాయ మైనటువంటి చట్టం సిద్ధంచేయడానికి తగిన సలహాలుయివ్వడానికి కేంద్రప్రభుత్వం కూడ అప్పుడప్పుడు యీ విషయములో పరిశీలక బృందాలను ఏర్పాటు చేసి పరిశీలిస్తున్నది. ఆ పరిశీలక బృందాలు సమర్పించిన నివేదికలు చర్చింపబడుతున్నాయి. చివరకు ఒక సౌండ్ ఎచ్చీవ్‌మెంటు లేకుండా పోయింది. ఇటీవల కాలంలో కేంద్రంలో అధికార భాధ్యతలు స్వీకరించిన జనతా పార్టి ప్రభుత్వం అశోక్ మెహతా లాంటి మేధావి. ఆర్థిక శాస్త్రవేత్త, కాకలుతీరిన రాజకీయ నాయకుడు. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామములో మహత్తరమైన పాత్ర వహించిన స్వాతంత్ర్య యోధుడు, వారిని యీ పంచాయితిరాజ్ వ్యవస్థ

అమలులో వున్న తీరును పరిశీలించి ఆయా రాష్ట్రాలు సాధించినటువంటి ఫలితాలను వారు ఎదుర్కొంటున్న సమస్యలను చాలా సాకల్యముగా సాంగోపాంగంగా పరిశీలించి అందరికి ఉపయుక్తంగా వుండే సూచనలు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన కారణంచేత వారు స్వల్ప కాలములోనే రాష్ట్రాలు అన్ని పర్యటించి ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయా రాష్ట్రాలలో అమలులో వుండే చట్టాలను, వ్యవస్థను ఆయా ప్రాంతాల వారీగా ఆ రంగములో ప్రవేశమున్న పెద్దలను కలసి తరువాత తమ నివేదికను భారత ప్రభుత్వానికి సమర్పించినట్లు పత్రికలలో వచ్చింది.

ఈ పంచాయతిరాజ్ వ్యవస్థలో పంచాయతి సమితులు చాలా కీలకమైనటువంటి పాత్రను వ్యవహరిస్తున్న సంగతి నేమ చెబితే అతిశయోక్తి కాదు. కీలకమైనటువంటి పాత్రను నిర్వహించవలసిన యీ పంచాయతి సమితులు నేడు జీవం లేని జీవచ్ఛవంలాగా ప్రత్యక్షమవుతున్నాయి. ఈ పంచాయతిరాజ్‌లోనే భారత దేశములో వుండే మేధావి వర్గానికి అవకాశం లేకుండా పోయింది. బేసిక్ యూనిట్ అఫ్ అడ్మినిస్ట్రేషను. డీసెంట్రలైజేషను పేటర్న్‌లో ప్రధానమైనటువంటి పాత్రను నిర్వహించడానికి శక్తి కలిగినటువంటి ఈ పంచాయతి సమితులు తమ విధులను తమ పాత్రను యధోచితంగా నిర్వహించలేని కారణంచేత ప్రజలలో అసంతృప్తి, అవిశ్వాసం ఏర్పడినమాట వాస్తవం. కాని గ్రామ పంచాయతిలలో వాటి అనంతరం పంచాయతి సమితులను అనివార్యంగా మనం నాటికి ప్రాణం పోసి పోషించవలసిన అగత్యం ఎంతయినా వుంది. అయితే త్రిటైర్ సిస్టం అఫ్ పంచాయతిరాజ్‌లో నాకు విశ్వాసం లేదు. టు టైరు సిస్టంలో విశ్వాసం వుంది. అశోక్ మెహతా కమిటీ కూడా టుటైరు సిస్టమ్‌నే ప్రవేశపెట్టాలని సలహాలు ఇచ్చినట్లు పత్రికాముఖంగా తెలుస్తున్నది మన ఆంధ్రప్రదేశ్‌లో

4-10 p.m.

గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితులు కాస్తో, కూస్తో నిర్మాణాత్మకమైనటువంటి పాత్ర నిర్వహించ గలుగుతున్నాయి కాని జిల్లా పరిషత్తులు మాత్రం సిక్స్తు ఫింగర్ లాంటిది. వాస్తవంగా జిల్లా పరిషత్‌లు పెద్ద పోస్టాఫీసులుగ పని చేయగలుగుతున్నాయి, కాని అవి ప్రజలకు అంటుఅంటులో వుండి ఉపయోగపడే కార్యక్రమం చేబట్టే అవకాశం లేదు. ఒకవేళ ఏదైనా అవకాశం వున్నా అది నామమాత్రమేనని మనవిచేస్తున్నాను, ఈ ఎడ్యుకేషనును జిల్లా పరిషత్‌లనుంచి విడదీసి ఇండిపెండెంటు సెటప్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషను ఏర్పాటు చేస్తే డిస్ట్రిక్టు బోర్డ్సు ఆఫ్ ఎడ్యుకేషనులాంటివి స్థాపిస్తే ఈ జిల్లా పరిషత్‌లు వృధా అయిపోతాయి. అందుచేత జిల్లా పరిషత్‌లను ఎబాలిష్‌చేయమని ఎడ్వకేట్ చేసేవారిలో నేనొకడిని, జిల్లా పరిషత్‌ల స్థానంలో డిస్ట్రిక్టు లెవెల్ కో ఆర్డినేటివ్ బాడీ–డిస్ట్రిక్టు బోర్డ్సు లాంటివి ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ జిల్లా పరిషత్ అనే టటువంటిది ఒక వైట్ ఎలిఫెంటు లాంటిదని నేను భావిస్తున్నాను. జిల్లా పరిషత్‌లవల్ల ఏ మాత్రమూ ప్రయోజనం లేదని నా అనుభవం ద్వారా తెలుసుకున్నాను ఈ నాడు ఈ పంచాయతీసమితి యాక్టులో మార్పులు ప్రవేశపెడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కేవలం బలహీన వర్గాలకు లేక హరిజనులకు, గిరిజనులకు సీట్లు రిజర్వేషన్సు పెడుతూ సమితి అధ్యక్షుని ఎన్నిక తాలూకు ప్రస్తుతం అమలులో

ఉన్న ఇండైరక్టు ఎలక్షను విధానానికి స్వస్తి చెప్పి డైరక్టు ఎలక్షన్సు తీసుకొని వచ్చారు. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా సమితి ప్రెసిడెంటును నియామకం చేసే పద్ధతి చాలా శ్లాఘనీయమైనది. రే ప్రత్యక్ష ఎన్నికలు ఉండాలని మొదటిచుంచీ వాదిస్తున్న వాళ్ళలో నేనొకడిని. పంచాయతీ సమితి సెటప్‌ను మనం పటిష్టం చేయనంతవరకు వాటివల్ల ప్రయోజనం ఉండదు. గ్రామ పంచాయతీలు. పంచాయతీ సమితిలకు తగిన హంగులు మనం సమకూర్చక పోతే ప్రయోజనం లేకుండా పోతుంది. పరిపాలనా వికేంద్రీకరణ పేరుతో సిద్ధాంతాలు వల్లిస్తున్నాము. సూత్రాలు ప్రవచిస్తున్నాము. కాని వాస్తవంగా ప్రయాణంలో ఎక్కడికి పోతున్నాము? డిసెంట్రలైజేషను పేరుతో సమితి అధీనంలో ఉన్నటువంటి శాఖలను విడదీసి సమితిని రెక్కలు విరిగిన పక్షిలాగ చేస్తున్నాము. శాఖలు తుంచబడిన ఒక మానులాగ తయారై చేస్తున్నాము. సమితిలో కోఆపరేటివ్ డిపార్టుమెంటు తాలూకు సబ్ రిజిస్టార్ స్థాయిగల వ్యక్తి ఎక్స్టెన్షన్ ఆఫీసరుగా ఉండేవాడు. ఆ సబ్ రిజిస్టారును తాలూకా లెవెల్ కోఆపరేటివ్ ఆఫీసరుగా నియామకం చేసి ఇండిపెండెంటుగా సెటప్ చేసాము. ఇప్పుడు నామమాత్రంగా ఒక ఇనస్పెక్టరు ఉన్నాడు. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు కంట్రోలు ఉంచే ఉండవచ్చు. కాని అతను తాలూకా లెవెల్ కోఆపరేటివ్ అధికారికి కూడా జవాబుదారిగా ఉండవలసి వస్తున్నది. ఏ డిపార్టుమెంటుకు ఆ డిపార్టుమెంటు స్వాతంత్ర్యం ప్రకటించుకొంటున్నాయి. పంచాయతీ సమితుల నుంచి విడిపోయి స్వేచ్ఛగా జీవించడానికి ప్రయత్నం చేస్తూ ఉంటే మీరు ప్రోత్సహిస్తున్నారని మీ మీద ఛార్జి పెడుతున్నాను. తాలూకా లెవెల్‌లో సెపరేటుగా ఒక పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు పోస్టు క్రియేట్ చేసారు అది ఎందుకు చేసారు? తాలూకా లెవెల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు ఒకనాడు పంచాయతీ సమితి అధీనంలో పనిచేసేవాడు. అక్కడ ఎక్స్టెన్షన్ ఆఫీసరుగా పనిచేసేవాడు. అడియో విజువల్ ఎక్విప్‌మెంటు ద్వారా ఆ ప్రచార సాధనాన్ని వినియోగించుకొని మన కార్యక్రమాలను ప్రచారం చేస్తూ వచ్చాము. ఈ నాడు తాలూకా లెవెల్‌లో తాలూకా పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు అని-డిస్ట్రిక్టు లెవెల్ పబ్లిక్ రిలేషను ఆఫీసరుకు సహాయ్ డిస్ట్రిక్టు ఆఫీసరు అని ఏర్పాటుచేసి పంచాయతీ సమితుల నుంచి విడగొట్టారు. అట్లాగ యింకా చాలా ఉన్నాయి. చాలా శాఖలవారు ఆ పద్ధతిలో ఆలోచిస్తున్నారు. అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్సు విషయంలో ముందుముందు అటువంటి డెవలప్‌మెంట్సు రాబోతున్నాయని మనవిచేస్తున్నాను. It is a contradiction in terms, ఇక్కడ ఇంక్రెస్టు క్లాష్ అవుతున్నాయి. అవి లేకుండా చేయలేకపోతున్నారు. ఈ పంచాయతీ సమితులను పటిష్ఠమైన సంస్థలుగా రూపొందించదలచుకుంచే స్వతంత్ర ప్రతిపత్తి నికలుగజేసుకున్నటువంటి అన్నింటిని సమితి అనవంలోకి తీసుకొని రావాలి. రెవిన్యూ అడ్మినిస్ట్రేషను కూడా సమితి కంట్రోలులోకి వచ్చేట్లు చూడాలి. ఈ విధంగా తాలూకా, సమితి—ఈ రెండింటిని కోఆర్డినేట్ చేసి సమితిని తాలూకా లెవెల్‌లో బేసిక్ యూనిట్‌గా తీసుకొని రెవిన్యూ అడ్మినిస్ట్రేషను కూడా సమితి కంట్రోలులోకి తెస్తే చాలా ఆదర్శప్రాయంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు

ఎగ్జిస్టింగు యాక్టులో వి.డి.ఒలు, సమితి ప్రెసిడెంట్లు పరస్పరం ఘర్షణపడే అవకాశాలు చాలా ఉన్నాయి. ఆ విధంగా వారు ఘర్షణపడే అవకాశం లేకుండా చేయాలని కోరుతున్నాను. సమితి ప్రెసిడెంట్లకు సంపూర్ణమైన స్వేచ్ఛ ఉండే పద్ధతి ఆలోచించి ఆ ఘర్షణకు తావు లేకుండా చేయాలి. డైరక్టుగా ఎలెక్టు అయినటువంటి సమితి ప్రసిడెంట్లకు ప్రత్యేకమైన అధికారాలు కల్పించినప్పుడు తాలూకాస్థాయిలో పార్లల్ రిప్రజంటేషన్‌ను అవకాశం ఏర్పడుతుంది. అప్పుడు కన్‌సర్న్‌డ్ లెజిస్లేటరుకు, సమితి ప్రెసిడెంట్లకు అప్పుడప్పుడు తగాదాలు వచ్చేఅవకాశం ఉంటుంది. లీడర్‌షిప్ మీద తగవులాటలు జరుగుతాయి. సమితి ప్రెసిడెంటు పరువు ప్రతిష్టలు పెరిగిపోతే లెజిస్లేటరుయొక్క పరువుప్రతిష్టలు పడిపోయే ప్రమాదం ఉంది కనుక లెజిస్లెటర్ స్థాయిని కాపాడడానికి సమితి ఆధీనంలోఉన్న వెహికల్‌ను సమితి ప్రెసిడెంటే వాడుకునే పద్ధతిలేకుండా ఈ లెజిస్లేటరుకూడా వాడుకునే అవకాశం కల్పించాలి. ఆవిధంగా లెజిస్లెటరు ప్రతిపత్తికి సరిపోయే గౌరవం ఇవ్వాలని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

4-20 p. m.

(శ్రీ) వి. వద్మరాజు (బూరుగుపూడి) :—అధ్యక్షా. పంచాయతిరాజ్ శాఖా మాత్యులు ప్రవేశపెట్టినటువంటి బిల్లును నేను అభినందిస్తున్నాను. కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. గ్రామ పంచాయతీలకు డైరెక్టు ఎలక్షన్స్ పెట్టారు. సమితులకు కూడా డైరెక్టు పద్ధతి పెట్టారు గాని జిల్లా పరిషత్తులకు కూడా డైరెక్టు పద్ధతి పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. పంచాయతిలు, సమితిలు, జిల్లా పరిషత్తులు అంటే స్టేటు గవర్నమెంటు ఎలాగయితే నేటును పరిపాలన చేస్తుందో అలాగే జిల్లా పరిషత్తు జిల్లాల యొక్క యోగక్షేమాలు చూడవలసిన బాధ్యత దానిమీద వుంది. అట్లాగే సమితికి బ్లాక్ లెవెల్ ఉండే సాధకబాధకాలు చూడవలసిన బాధ్యత ఉంటుంది. అట్లాగే గ్రామ పంచాయతిలలో అన్నిటికి దిగువలో ఉన్నటువంటి, ప్రతి ఆపీసుకు దూరములో ఉన్నటువంటి దాని యోగక్షేమాలు పంచాయతి చూడవలసి ఉంటుంది. ఇప్పుడు డైరెక్టు ఎలక్షన్స్ ఏర్పాటు చేశారు కాబట్టి గ్రామంలో ఎవరైతే సవ్యముగా పరిపాలన చేస్తారో అని ప్రజలకు తోస్తుందో వారిని ఎన్నుకొనడానికి పూర్తిగా స్వేచ్ఛ ఉంది కాబట్టి ఈ సిస్టమ్ ఆఫ్ ఎలక్షన్స్‌కి నేను పంచాయతీరాజ్ మంత్రిగారిని అభినందిస్తున్నాను. గ్రామ పంచాయతీలకు, సమితులకు అధికారాలు అంటే ఇచ్చారు గాని నిధులు లేకపోతే ఆడుకునే కుర్రాళ్ళు వీడు రాజు వాడు మంత్రి అని అన్నట్లుగా అవుతుందేమో అని భయపడుతున్నాను, అందుచేత జిల్లా పరిషత్తులో గాని. సమితిలో కాని, గ్రామ పంచాయతీలలో గాని తగినటువంటి నిధులు, వారు స్వయంగా పరిపాలన చేసుకోగలిగినటువంటి. ఆ గ్రామాలకు ఆరోగ్యం విషయంలో గాని పరిపాలన విషయంలోగాని విద్య విషయంలోగాని సానిటేషన్ విషయంలోగాని వారు తగిన ఏర్పాట్లు చేసుకోడానికి స్థోమత కలిగే పద్ధతిగా నిధులు సమకూర్చాలి. గ్రామంలో ఉన్నటువంటి మంచినీళ్ళు చెరువులో చేపలుకూడా వారు పూర్తిగా వేలము వేసుకునే ఏర్పాటు ఉండాలి, రెండవ వారికి దీనిమీద పెత్తనం ఉండకూడదు. అ ఆ విధంగా చేసినట్లయితే ఆ గ్రామం యొక్క సౌభాగ్యం ఆ నర్పంచి అలాగే

సమితి ప్రెసిడెంటు చేయడానికి వీలు కూడా ఉంటుంది. ఇంకొకరికి పెత్తనం ఉన్నట్లయితే అది ఎంతమాత్రం సాధ్యపడదు ఎందుకంటే ఒక పల్లెవారికి ఇచ్చినట్లయితే వారికి ఒకరికే ప్రయోజనం ఉంటుంది. గ్రామ పంచాయతీల అధీనంలో ఉన్నప్పుడు సర్వ ప్రజానీకానికి అన్ని జాతులకు అన్ని ముఠాల యొక్క క్షేమాన్ని చూడడానికి వీలు అవుతుంది కాబట్టి అటువంటి ఆస్తిపాస్తులు ఇతరులకు దఖలు పడకుండా సర్వం కూడా పంచాయతీలకే అధికారం కలిగి ఉండేట్లు బిల్లులో ఏర్పాటు చేయాలి. పంచాయతీలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు లేనిపక్షంలో ఒక ఉద్యోగస్తుని వేసుకోవాలి అంటే అతనికి 25 రూపాయలు, 30 రూపాయలు అంటే ఈ రోజులలో రోజు కూలీ కూడా అ జీతానికి రావడం లేదు. కాబట్టి ఇది చాల అన్యాయంగా ఉంది. కనీసం ఒక వంద రూపాయలు అయినా సరే ఆ ప్రెసిడెంటు గుమాస్తాని వేసుకొని పంచాయతీ బాధ్యతలు కూడా నిర్వర్తించడానికి తగిన మార్పులు చేయాలని కోరుతున్నాను. కోరుకొండ పంచాయతి సమితి. అక్కడి గ్రామస్తులు, ప్రజలు కొంతమంది ఏజన్సీ ట్రయిబల్స్ గవర్నమెంటు జూనియర్ కాలేజీ స్థాపించుకున్నారు, ఆ కాలేజీలో ఆర్ట్స్ సెక్షన్స్ ఉన్నాయి. ఎం పి సి. బైపి. సి. సెక్షన్స్ లేవు. కాబట్టి అక్కడ అ సెక్షన్స్ పెట్టించమని కోరుతున్నాను. అది అంతా బాక్ వర్డు ఏరియా ఏజన్సీ ఏరియా, రాజమండ్రికి సుమారు 16 మైళ్ళ దూరములో ఉంది. అంతా బీద పిల్లలు, 5 ఎకరాలు, 4 ఎకరాలు ఉన్నటువంటి కూలీల పిల్లలు. రాజమండ్రి పోవాలి అంటే 16 మైళ్ళు సైకిలు మీద వెళ్ళగలరా? బస్సులమీద వెళ్ళడానికి డబ్బులు ఉంటాయా? It is too difficult for ordinary people to go sucha long distance to prosecute their studies. I therefore request the Government to see that necessary subjects are immediately introduced in the college meant for the poor people i Korukonda College. That is the only request I am making at this stage.

Mr. Deputy Speaker:—Minister for Education is not here. Then what is the point in.

శ్రీ పి. పద్మరాజు:—నాకు ఇదే ముఖ్యమైన విషయం కాబట్టి విన్నవించుకున్నాను.

శ్రీ సిహెచ్. విటల్ రెడ్డి—అధ్యక్షా, ఈ పంచాయతి సమితి బిల్లుపైన చాలమంది గౌరవనీయ సభ్యులు తమ అమూల్యమైన సందేశాలు ఇచ్చారు. కొన్ని ప్రధానమైన విషయాలు నేను మీ దృష్టికి తెస్తాను. అసలు ఈనాడు ప్రజాస్వామ్య వికేంద్రీకరణ జరుగుతున్నదా జరగడంలేదా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ఎట్లా కావాలి అనేది ఈనాడు ప్రధానంగా మన ముందు ఉన్న సమస్య. నివాచాలు ఇస్తే సరిపోదు, ఈ ప్రజా స్వామ్య వికేంద్రీకరణకు కొన్ని మూల సూత్రాలు ఉన్నాయి. ఆ మూల సూత్రాలు మరచివట్లయితే ప్రజా స్వామ్య వికేంద్రీకరణ పోయి కేంద్రీకృత వికేంద్రీకరణ అమలు జరుగుతుంది,

కేంద్రీకృత వికేంద్రీకరణ ఈనాడు సంపూర్ణంగా అమలు జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. ఈనాడు కేంద్రంలో ప్రజాస్వామ్య కేంద్రీకరణకి అనుకూలంగా ఉన్నాయి అధికారాలుకూడా. ఈ కేంద్రీకృత వికేంద్రీకరణ ఈనాడు సెక్రటరియేట్‌లో ఉన్నవాళ్ళ చేతుల్లో, బ్యూరోక్రాట్స్ చేతుల్లో, ఈ ప్రభుత్వ యంత్రాంగం చేతుల్లో పెట్టుకొని ఇక్కడ ఈనాడు ప్రజాస్వామ్య వికేంద్రీకరణ అనే నినాదాలతో ముందుకువస్తున్నారు, ఇది సరిదిద్దవలసిన అవసరం ఎంతో ఉన్నది అధ్యక్షా, తాము అనుభవజ్ఞులు సమితి ప్రెసిడెంటుగా కూడా చాలాకాలం పనిచేశారు. ఈనాడు ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో జరిగేది ఏమిటి? ఈనాడు ఒక మామూలు సమితిలో పనితీసుకున్నా, దానిలోబాటు జనరల్ ఫండు యూజ్‌చేసినా కంట్రిబ్యూషన్ కావాలి అని కోరినా, లేకుంటే వరుసగా తొందరగా ఆరంభించమని కోరినా కనీసం మంచినీళ్ళు కాలని కోరినా లేకుంటే గ్రామంలో ఇళ్ళ స్థలాలు కోరినా ఇవిఅన్నీ ఎవరు శాంక్షన్ ఇవ్వాలి? కలెక్టరుగారు, లేకుంటే హైదరాబాదులో ఉన్న కార్యదర్శిగారు, వారువాళ్ళ పైవాళ్ళను డిపార్టుమెంటు శాంక్షన్ ఇవ్వాలి. కాని ఇప్పటిదాకా మన చేయడానికి వీలులేదు మనం ముట్టడానికి వీలు లేదు ఈనాడు ఏ సమితి అయినా యొక్వలైజేషన్ ఆఫ్ ఫండ్సు ఏర్పాటుచ్చినా కేంద్రీకృత వికేంద్రీకరణ జరుగుతున్నది కాని ప్రజాస్వామ్య వికేంద్రీకరణ లేదని స్పష్టం చేయదలచుకున్నాను. ఈనాడు చూసినట్లయితే ప్లాను ఎట్లా జరుగుతున్నది యంత్రాంగంలో అనేది చూసినట్లయితే బ్యూరోక్రాట్స్ ఈ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ తీసివెయాలని ప్రజాస్వామ్య వికేంద్రీకరణ నాశనము చేయాలని కూడా చాలమంది ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. నేను గ్రామాలలో మంచి నీళ్ళ బావులు గురించి లెటరు కలెక్టరుగారికి వ్రాస్తే వారికి ప్రజలతో ఎన్నుకొనబడిన వారివైన విశ్వాసం ఉండదు. కాని అదే బి డి ఓ గారు ఏదిఫార్సు చేస్తే అదే శాంక్షన్ అవుతుంది. ఇది ప్రజాస్వామ్య వికేంద్రీకరణ కాదు. అందుకే అధికారాలు అన్నీ ప్రజలచే ఎన్నుకోబడిన వాళ్ళ చేతుల్లో సంపూర్ణంగా పెట్టాలని మనవి చేస్తున్నాను. ఈ సమస్యలు అన్నీ పరిష్కారం చేయకుండా మీరు ఎన్ని ఎన్నికలు తెచ్చినా, ఎన్ని విప్లవాత్మకమైన మార్పులు తెచ్చినా మీకు ఎన్నికల్లో ఏదో కొన్ని వర్గాలను ఓటులు చూపించినా ఏమీ ఉపయోగం లేదు అని స్పష్టంగా చెప్పదలచుకున్నాను అందుకే అన్ని అధికారాలు మనం ప్రజలచే ఎన్నుకొనబడిన వారి చేతుల్లోనే అమలు జరిగేటట్లు పెట్టాలని మనవి చేస్తున్నారు. వికేంద్రీకరణ అంటే ఎమిటి? వికేంద్రీకరణ అంటే ప్రజలు భాగము పంచుకోవాలి. ప్రజలకు అధికారంలో భాగము ఉండాలి. ప్రజలే ఇక్కడి కార్యక్రమాలు చేట్టాలి, ప్రజలే నిర్ణయించాలి ప్రజలే అమలు జరపాలి ప్రజల చేతిలోనే అధికారం ఉండాలి. అదే ప్రజాకేంద్రీకరణ దానికి స్పష్టమైన నినాదం కాబట్టి దీని దృష్టిలో ఉంచుకోవాలని నివి చేస్తున్నాను ప్లానింగుకి పంచాయతికి పొత్తు లేదు. ఇది చాల విచిత్రమైన విషయం. ఒక కాలంలో ప్లాని గు పంచాయతి ఒక్కటే ఉండేది. కాని కొద్ది రోజుల తర్వాత ప్లానింగు వేరు అయింది. పంచాయతీరాజ్ వేరు అయింది ప్లానింగుకి పంచాయతీరాజ్‌కి కోఆర్డినేషన్ లేదు పంచాయతీ

4-30 p.m.

ఒకటి అంటే ప్లానింగువారు ఇంకోటి అంటారు. కాబట్టి నేను చెప్పేది ఏమిటంటే ప్లానింగు అనేది పైమంచి వచ్చేది కాదు. ప్లానింగు ప్రజలనుంచి పంచాయతీ కమిటీ నుంచి సమితి నుంచి జిల్లా పరిషత్తు నుంచి చర్చించి ఒక స్వరూపము వచ్చిన తరువాత ఆ బేసిస్ పైనే ప్లాను అమలు జరగాలి. అప్పుడే మన దేశం తొందరగా అభివృద్ధి కలుగుతుంది. కాని ఇది మనం గుర్తించుకోవలసిన అవసరం వుంది. ఈనాడు పరిధానంగా అది జరుగుతున్నది. కోఆర్డినేషన్ విషయం చూస్తే సమితిలో చాలా విచిత్రంగా వుంది. ఒక శాఖకు ఇంకొక శాఖకు మధ్య ఏమాత్రం కోఆర్డినేషన్ ఉండడం లేదు. అన్ని శాఖలు యునైటెడ్‌గా పనిచేస్తేనే పనులు సమన్వయం జరుగుతాయి. ఈనాడు ఎవరికి వారే ఏదో పనిచేసుకుంటూ పోవడం తప్ప వివిధ శాఖల మధ్య సమన్వయం వుండడం లేదు. ఈనాడు మన సమస్యను పరిష్కరించవలసిన అవసరం వుంది. వివిధ శాఖల మధ్య కోఆర్డినేషన్ సమకూరుస్తేనే గాని ఏ అభివృద్ధి కార్యక్రమాలైనా జయప్రదంగా అమలు జరగడానికి అవకాశం ఉండదు. పంచాయతీరాజ్ మంత్రిగారు ఎన్నికలతోనే సంతృప్తి పడకుండా ఈ మార్పులు కూడా తీసుకురావాలని కోరుతున్నాను. ప్రత్యక్షంగా ప్రజలచే ఎన్నుకోబడిన వారి చేతికి సర్వాధికారాలు ఇవ్వాలని పంచాయతీరాజ్ మంత్రిగారికి ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈనాడు సర్వాధికారాలు కలెక్టర్ల చేతిలో ఉండడం మూలంగా ప్రజలచే ఎన్నుకోబడినవారు కలెక్టర్ల ఇళ్ళ చుట్టూ తిరగవలసివస్తున్నది. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఇప్పుడు వారు కలెక్టర్ల దయపైన ఆధారపడవలసివస్తున్నది. ఈ పరిస్థితిలో మార్పు తేవాలని కోరుతున్నాను. ప్రజాస్వామ్యవికేంద్రీకరణ అయ్యేదాకా పాలనాయంత్రాంగంలో వున్న బ్యూరోక్రాటిక్ దృక్పథం పోవాలి ప్రజలచే ఎన్నుకోబడిన వారందరూ కలిసికోఆర్డినేషన్‌లో ఉండి మన ముందు ఉన్న సమస్యలను ఎట్లా పరిష్కారం చేసుకోవాలి అని అంతా సమిష్టిగా ఆలోచించి పనిచేసి ఈ పరిపాలనా వికేంద్రీకరణను కాపాడుకోవలసిన అవసరం వుంది ఈనాడు తీసుకువచ్చిన జిల్లా పరిషత్తు చట్టం ఏదో కొన్ని మార్పులతో తీసుకువచ్చిన చట్టమే తప్ప ఈనాడు దేశంలో వస్తున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని మౌలికమయిన అవసరములను తీర్చేదిగా లేదు. జిల్లా పరిషత్తులకు పరోక్ష ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదో తెలియదు. ప్రజాస్వామ్య పద్ధతిలో పంచాయతీలకు ప్రత్యక్ష ఎన్నికలు ఉన్నాయి. సమితులకు ప్రత్యక్ష ఎన్నికలు ఉన్నాయి కాని జిల్లాపరిషత్తులకు పరోక్ష ఎన్నికలు ఎందుకు పెట్టారు? ప్రజలకు అన్ని అధికారాలు ఇచ్చేందుకు మీకు అభ్యంతరం ఎందుకు? భయం ఎందుకు? జిల్లా పరిషత్తులకు కూడా ప్రత్యక్ష ఎన్నికలు పెట్టాలని ప్రజలచే ఎన్నుకోబడిన వారి చేతిలో ఎక్కువ అధికారాలు పెట్టాలని, ఆర్థిక వనరులు కూడా వారికి ఎక్కువ ఇవ్వాలని, అప్పుడే వారు ప్రజల సమస్యలను ఆలోచించగలుగుతారని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. గణపతిరావు (నగరం):— అధ్యక్షా, జిల్లాపరిషత్తు, పంచాయితీ ఎన్నికలు జరపడంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నేను బలపరుస్తు

న్నాను. గ్రామ పంచాయితీలలోనూ, పంచాయితీ సమితిలలోను గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి భూస్వాముల వత్తిడికి తట్టుకోలేక పేదపజలకు తగినటువంటి ప్రాతినిధ్యం కల్పించాలనే వుద్దేశంతో పరోక్ష ఎన్నికలు పద్ధతి పెట్టడం జరిగింది పరోక్ష ఎన్నికలు ఉంటే పంచాయితీ సభ్యులను, సమితి సభ్యులను గ్రామాలలో ఉన్న ధనికులు రామేశ్వరమో, తిరుపతో తీసుకువెళ్ళి, దేవాలయాలలో ప్రమాణాలు చేయించి, ఆనేక ప్రలోభాలు పెట్టి లోబరుచుకుని, అధిపత్యం సంపాదించి అధికారం చెలాయిస్తున్నారు. ఆ పరిస్థితికి అవకాశం లేకుండా చేయడానికే ఈ ప్రత్యక్ష ఎన్నికలు ఇప్పుడు పద్ధతి పెట్టారు. ఇది చాలా సంతోషించ తగ్గ విషయం. అయితే గ్రామాలలో ఉన్న పంచాయితీ పరిపాలన దృష్టిలో పెట్టుకొని ఆలోచించినప్పుడు జిల్లాలలో ఉన్న జిల్లా పరిషత్తుల పరిపాలన రాష్ట్రంలో ఉన్నటువంటి పంచాయితీరాజ్ మంత్రి కంటే ఎక్కువ హోదా కలిగియున్న విషయం గుర్తుంచుకోవాలి ఇదివరకు ఉన్న పంచాయితీరాజ్ వ్యవస్థలో జిల్లాలలోని పెద్ద భూస్వాములు, ధనవంతులు ఓటర్లను చేతిక్కించుకొని, సమితులకు, జిల్లాపరిషత్తులకు రావడం జరిగింది. ఈ ధనికులను అధికారంలోకి రాకుండా చేయాలన్న తలంపు మనకు ఉన్నప్పుడు జిల్లాపరిషత్తులకు పరోక్ష ఎన్నికలు జరిపితే తిరిగి అదే పరిస్థితి ఉంటుందనే భయం మాకు ఉంది. కనుక ఈ విషయం ప్రభుత్వం తిరిగి పరిశీలించాలని, అలాంటి దృష్టితో ఆలోచించాలని, భూస్వాములకు, ధనవంతులకు అటువంటి అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు పూనుకోవాలని మనవి చేస్తున్నాను. జిల్లాలోని అందరు ఓటర్లచేత చైర్మనును ఎన్నుకోవడం సాధ్యపడక పోయినట్లయితే ఆ జిల్లాలోవున్న పంచాయితీ అధ్యక్షులు సమితి ప్రెసిడెంట్ లెజిస్లేటర్సు కలిసి ఎన్నుకునే పద్ధతి అయినా పద్ధతి పెడితే బాగుంటుందని మనవి
4-40 p.m. చేస్తున్నాను ఈ జిల్లా పరిషత్తులలో, పంచాయితీ సమితులలో ఇంత గందరగోళం శయారు కావడానికి, ఇంతరద్దీ తయారు కావడానికి, గ్రామాలలోను తాలూకాలలోను, జిల్లాలలోను రాజకీయంగా లిటిగేషన్లు పెరగడానికి ప్రధానమైనటువంటి కారణం నేటి విద్యా విధానమని నేను మనవిచేస్తున్నాను. ఈ విద్యా విధానం పంచాయితీ సమితుల, జిల్లా పరిషత్తుల అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అసలు విద్య సరిగా లేకపోవడమే కాకుండా గ్రామసీమల్లో పాఠశాలలలో ఉన్న ఉపాధ్యాయులు, హైస్కూల్సులో ఉన్న ఉపాధ్యాయులు ఏదో రకంగా పంచాయితీ ప్రెసిడెంటును, సమితిప్రెసిడెంటును, లెజిస్లేటర్లను లోబరచుకొని అక్కడ నుంచి ఇక్కడికి. ఇక్కడి నుంచి అక్కడికి ట్రాన్సఫర్లు చేయించుకోవడం మూలంగా నేడు విద్యా విధానం కుంటుపడి పోతోందన్న విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. అందుచేత మన రాష్ట్రంలో, ముఖ్యంగా, విద్యా విధానం బాగుపడాలన్నా, విద్యా విధానంలో మార్పు రావాలన్నా ప్రధానంగా ఈ స్థానిక సంస్థల నుండి విద్యా విధానాన్ని వేరు చేసే పరిస్థితిని ప్రభుత్వం ఆలోచించాలి. ఇది మనం చాలా దూర దృష్టితో ఆలోచించాలి. దానిని దృష్టిలో పెట్టుకొని మన ప్రభుత్వం ఈ పంచాయతీ సమితులలో ఉన్నటువంటి విద్యా విధానంలో ఎవరికీ లోబడి ఉండకుండా అవసరమైన మార్పులు తీసుకురావడానికి ఆలోచించాలని

మనవిచేస్తున్నాను. అందుచేత ముఖ్యంగా ఈ విద్యా విధానాన్ని ప్రత్యేకమైన విభాగంగా ఏర్పాటుచేసి పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులకు లోబడకుండా చేసినట్లయితే విద్యా విధానం బాగుపడి గ్రామాలలోను, తాలూకాలలోను లిటిగేషన్లు తగ్గడానికి అస్కారం ఉంటుందని మనవి చేస్తున్నాను.

రిజర్వేషన్ల గురించి ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయం చాలా హర్షించదగిన విషయం. రాజ్యాంగరీత్యా హరిజనులకు, గిరిజనులకు ఏర్పరచబడినటువంటి హక్కును పురస్కరించుకొని వారికి రాజ్యాంగ రీత్యా దఖలు చేయబడిన రిజర్వేషన్లను ఈ ప్రభుత్వం వారికి ఇచ్చిందే కాని అదనముగా ఏమీ ఇవ్వలేదని, ఇది ఎవరి యొక్క దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి చేయలేదని నేను మనవి చేస్తున్నాను. ఇది రాజ్యాంగ ప్రకారంగా మాకు లభించిన హక్కు. ఈ హక్కును రిజర్వేషన్ల రూపంగా ప్రభుత్వం పరిరక్షణ పెట్టడం చాలా గర్వించవలసిన విషయమని మీకు ముఖ్యంగా మనవిచేస్తున్నాను. ఇదే సందర్భంలో పంచాయతీ సమితులకు, గ్రామ పంచాయతీలకు చేసిన రిజర్వేషన్లను జిల్లా పరిషత్తులకు ఏర్పాటు చేయకపోవడం చాలా శోచనీయమైన విషయమని మీకు గుర్తుకు తెస్తున్నాను. 14 శాతం పంచాయతీ సమితులలోను, పంచాయతీలలోను ఇచ్చినప్పుడు 22 జిల్లా పరిషత్తులకు ఒక జిల్లా పరిషత్తు మాత్రమే కేటాయించడం ఏమిటని దాని గురించి ప్రభుత్వాన్ని ఆలోచించమని కోరుతున్నాను. ఎందుచేత నంటే అది కమ్యూనల్ రొటేషన్‌లో రాలేదా. అందుచేత ఈ విషయాన్ని కూడా సూక్ష్మదృష్టితో ఆలోచించి 14 శాతం రొటేషన్‌లో కూడా కొన్ని జిల్లా పరిషత్తులలో రిజర్వేషను ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వం వారిని సవినయంగా కోరుతున్నాను. ప్రభుత్వం నిర్ణయించినటువంటి రిజర్వేషన్లను హరిజన, గిరిజనులలో కూడా కొంత బాగా ఉన్నవారు మాత్రమే అనుభవిస్తున్నారని దానివల్ల ఈ రిజర్వేషన్లు వారిలో బీద ప్రజానీకానికి ఉపయోగపడడం లేదన్న విషయాన్ని ఇంతకు ముందు మాట్లాడినటువంటి గౌరవసభ్యులు సభా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇది చాలా మంచి విషయమే. చాలా ఆలోచించదగిన విషయమే. కాని అదే సందర్భంలో ఈ రోజున గ్రామసీమల్లో, గ్రామసీమల యొక్క పట్టుత్వాన్ని చేజిక్కించుకుంటున్న భూస్వాములు లేకపోతే ప్రజా వ్యతిరేక వర్గాల చేతిలో ప్రభుత్వం ఉండేటప్పుడు ఆ రకమైన అనర్హతలను వారికి కూడా శాసనరూపంగా కలుగచేసినట్లయితే, అనగా ఒక 10, 15 ఎకరాలు లేకపోతే కొన్ని వేల రూపాయల ఆదాయం కలిగిన వ్యక్తులకు రాజ్యాంగములో ఓటుచేసే హక్కు అనుభవించే హక్కులేదని చట్టం తీసుకు వచ్చినట్లయితే, ఈ రిజర్వేషన్లు హరిజన, గిరిజనులలో పేదవారికి మాత్రమే ఏర్పాటు చేయడం సబబని ప్రభుత్వం వారిని ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. ఈ విషయాలను అన్నిటిని దృష్టిలో పెట్టుకోవాలని ప్రభుత్వం వారు ప్రవేశపెట్టినటువంటి జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితుల చట్టాన్ని నేను మనస్ఫూర్తిగా ఆమోదిస్తూ ప్రభుత్వం దానిని ప్రవేశపెట్టినందుకు వారిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి పెాచ్. జంగారెడ్డి (ప్యాం పేట) :—అధ్యక్షా, పంచాయతీ సమితులు 1959వ సంవత్సరంలో ఏర్పడ్డాయి. గాంధీగారు చెప్పిన సూత్రాల ప్రకారంగా 1959వ సంవత్సరంలో గ్రామాల్లో అధికార వికేంద్రీకరణ జరిగినప్పుడు ప్రజలకు మేలు జరుగుతుందని ఆశించాము. ముఖ్యంగా, మన విద్యాసంస్థలు వాటికి అప్పగించడం జరిగింది. అయితే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పాఠశాలలు కానివ్వండి. సమితి, జిల్లా పరిషత్తు ప్రాంతాలలో ఉన్న హైస్కూల్స్ను కానివ్వండి వాటి ఆధీనములోకి వచ్చాయి ఆ సంవత్సరంలో నేను టీచరుగా ఉన్నాను. 1—11—1959 అంటే టీచర్లకు భయం. ఒక నల్ల జెండా అని వారు అంటున్నారు. 1—11—1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు కూడా అది ఒక పీడ కల అని ఆ నాటి టీచర్సుకు, ఈ నాటి టీచర్సుకు అలా ఉందని మనకందరకు తెలుసు. 1—11—56లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినా, ఈ నాడు తెలంగాణా ప్రాంతములో ఉన్న పరిస్థితి ఆంధ్ర ప్రాంతములో ఉన్న పరిస్థితిని సమానంగా తీసుకురాలేక పోయాము. కనీసం ఆంధ్ర ప్రాంతములో ఉన్నటువంటి డెల్టాను. తీసుకురాలేక పోవచ్చు. కాలువలను త్రవ్వలేకపోవచ్చు. ఒకే రాష్ట్రంలో రెండు మూడు రకాలుగా ఉన్న ఎడ్యుకేషన్ సిస్టమ్ను ఒకేరకంగా చేయలేకపోయామని నేను మనవిచేస్తున్నాను. తెలంగాణా ప్రాంతములో ఉన్న మున్సిపల్ హైస్కూల్స్ను, ప్రైమరీ స్కూల్స్ను మన చేతిలో లేవు. ఆంధ్ర ప్రాంతములో రకరకాల మేనేజిమెంట్లుతో టీచర్సు బాధ పడుతున్నారు. తెలంగాణా ప్రాంతములో పంచాయతి సమితుల. జిల్లా పరిషత్తుల స్కూల్స్ను, హైస్కూల్స్ను మాత్రం పంచాయతీరాజ్ క్రింద ఉన్నవి. అయితే ఈ రెండింటిని సమన్వయం చేయడానికి, ఇక్కడ మున్సిపల్ హైస్కూల్స్ను కార్పొరేషన్కి అప్పచెపుదామని, ప్రైమరీ స్కూల్స్ను కార్పొరేషన్కి అప్పచెపుతామని వరంగల్లులో ఉన్నటువంటి హైస్కూల్స్ను గవర్నమెంటుకు అప్పచెపుతామని ఎన్నోసార్లు ప్రయత్నములు చేసినా చేయలేకపోయాము. కారణం ఏమిటంటే సమితులలో టీచర్సు బాధపడుతూ ఉన్నప్పుడు వీరందరిని ఎందుకు బాధ పెట్టాలి అనుకోవచ్చు. కాని ఆంధ్ర ప్రాంతములో టీచర్సు సంగతి చూసినప్పుడు వారు ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్సు చుట్టూ తిరుగుతూ ఉండే పరిస్థితి ఈనాడు మనకు కనపడుతుంది. విద్యా విధానములో అయినా కనీసం అక్కడా ఇక్కడా సమానంగా ఉండేలా ఏకీకృతం అయిన చట్టాలు తీసుకువచ్చి విద్యా విధానాన్ని ఒకే విధంగా ఉండేలా సమకూర్చలేకపోయామని చెప్పడానికి నేను చాలా విచారిస్తున్నాను. మన దగ్గర విద్యా విధానానికి సంబంధించి ఉపాధ్యాయుల తరపున సందర్భంలో ప్రత్యేకంగా ఇచ్చిన 429 జి వో. ఉపాధ్యాయులకు ఒక పీడకల. ఆ 429 జి.వో.కి ఎన్నో అమెండుమెంట్సు ఇచ్చారు. నిన్న కాక మొన్న కూడా అమెండుమెంట్సు ఇచ్చారు. 5, 6, 7 అమెండుమెంటులో ఇచ్చారు. ఒక్క జి.వో.కు ఇన్ని ఎమెండుమెంటులు ఎందుకో ? ఆ జి వో.ను వీరు ఇంప్లిమెంటు చేసే పరిస్థితిలో లేదు. ఇంప్లిమెంటు చేయలేరు వీరు అమెండుమెంటులు ఇచ్చారు. రెండు సంవత్సరాలలో ఇన్ని అమెండుమెంటులా? నేను ఎందుకు చెపుతున్నాను అంటే సమితి అధ్యక్షులుగాని, జిల్లా పరిషత్తు

అధ్యక్షులుగానిఉపాధ్యాయులను తబాదలాచేయకపోతే స్థానచలనముజరక్కపోతే అసలు బ్రతుకే లేదు పంచాయతీ సమితిలో పనులు చేద్దాము అంటే పైసలు లేవు. రోడ్లు వేద్దాము అంటే డబ్బులు లేవు. నెలనెలా సమితిలో మీటింగ్స్ ఫిక్సైడ్ చేసే అధికారం మంత్రి భాగా రెడ్డిగారు మాకు ఇచ్చారు. అక్కడ మీటింగులు జరుగుతూ ఉంటే మా ఊరికి రోడ్డు కావాలి, బాట కావాలని వారు అడుగుతున్నారు. మా దగ్గర పైసలు లేవు. మా సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన గోధుమలు తీసుకోమని చెప్పవలసిన పరిస్థితి వస్తోంది. అంతకు తప్ప ఏమీ లేదు. ఈవేళ పంచాయతీరాజ్‌కి రోడ్ల పేరుతోటి 50 లక్షల రూపాయలు ముందు ఇచ్చారు, తరువాత రూ. 1.00 కోటి ఇచ్చారు. దానిలో రూ. 25 లక్షలు, రూ. 2½ లక్షలు స్పెషల్ రోడ్స్‌కి పోతే మిగతా డబ్బు 22 జిల్లా పరిషత్తు కు రూ. 3 లక్షలు, రూ. 4 లక్షలు ఇస్తే ఒక్కొక్క జిల్లా పరిషత్తులో ఎన్నో కిలోమీటర్ల రోడ్డు అవుతుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ అసిస్టెన్సు ప్రోగ్రాము క్రింద కిలోమీటరుకు రూ. 80 వేలచొప్పున ఇస్తే మనవారు రూ 5 లక్షలు ఒక్కొక్క రోడ్డుకు ఇచ్చారు. సరే దానిని బంద్ చేశారు. ఎందుకు బంద్ చేశారో తెలియదు. రూ. 5 లక్షల చొప్పున జిల్లాలో రోడ్లు కేకవ్ చేయాలి అంటే మనము మొత్తము ఒక్కొక్క జిల్లా పరిషత్తులో 14, 15 సమితులుంటే ఒక్కొక్క సమితికి రూ. 10 వేలు ఇస్తే ఇది ఏమయినా తిరుపతి ప్రసాదమా లేక తిరుపతిలడ్డా, ఈవేళ గ్రామాలకుపోయే రోడ్లమీద మనుష్యులు నడవడానికి వీలు లేదు. శవాలనుకూడా బండిలో వేసుకపోవడం కష్టమే, ఒకవేళ చేతకాని మనిషి నడచిపోయే పరిస్థితి లేనటువంటి విధంగా మనరోడ్లు, గ్రామాలుమన దగ్గర ఎన్నో ఉన్నాయని నేను చెపుతున్నాను. 1959లో పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడ్డది. 19 ఏండ్ల తరువాత ఈ నాటికి కూడా గ్రామీణ రోడ్ల పరిస్థితి చూస్తే అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. సిటీలలో రోడ్స్ డెవలప్ అయినాయి కాని గ్రామాలలో రోడ్స్ డెవలపు కాలేదు దానికి కారణాలు ఏమిటి? గ్రామీణ వికేంద్రీకరణ పంచాయతీరాజ్ ద్వారా ఫండ్స్ యివ్వకుండా ఉంటే జరిగేది ఏమిటి? ఇవ్వాళ పంచాయితీరాజ్‌కు యిచ్చిన ఫండ్స్ బిడి ఒ లజీతాలకు సేవి లజీతాలకు అక్కడున్న ఇ ఒ.లకు తప్పమిగతా ఏమిఫండ్స్ యిస్తున్నారు? ఉద్యోగస్థుల జీతాలు లెక్క పెట్టండి డెవలపుమెంట్ యాక్టివిటీస్ లెక్కపెట్టండి కేవలం జనరల్ పండ్స్ మినహాయిస్తే మిగతా ఫండ్స్ ఏమి లేవు 20 సంవత్సరాల క్రితం కట్టిన బిల్డింగ్స్ తప్ప వేరే బిల్డింగ్స్ లేవు సమితి అధీనంలో స్కూల్ బిల్డింగ్స్ షెల్టర్ ప్రొవిజన్ లేమ పంచాయితీరాజ్ వారిని అడిగితే ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ వాను డైవర్టు చేయాలి అంటున్నారు ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ వారు మాకు గ్రాంట్స్ యివ్వాలి అంటున్నారు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ యిస్తే తప్ప మేము ఏమి చేయలేకపోయాము అంటున్నారు ఈ పరిస్థితి ఉంటే ఈ పంచాయితీ వికేంద్రీకరణ ఎవరి కొరకు అని అడుగుతున్నాను. ఎవరికీ లాభం? కొంతమంది వ్యక్తులు ఓడిపోయిన వారు సమితి ప్రెసిడెంటు, జిల్లా పరిషత్ అధ్యక్షుల పదవులు అంటగట్టేందుకు ఉపయోగ

4-50 p.m.

వడింది తప్ప ఈ 20 సంవత్సరాల కాలంలో ఎంత అభివృది జరిగింది అని చూస్తే ఏమి లేదు. రాజకీయంగా హైస్కూల్ పెడతారు. ఖమ్మం జిల్లాలో ఎన్ని స్కూల్స్ ఉన్నాయో లెక్క పెట్టండి. ఎన్ని జూనియర్ కాలేజెస్ ఉన్నాయో లెక్క పెట్టండి. వరంగల్ జిల్లాలో ఎన్ని ఉన్నాయో లెక్క పెట్టండి. ఖమ్మం జిల్లాలో ఒక కిలోమీటరకు రెండు కిలో మీటర్స్‌కు స్కూల్స్ ఉన్నాయి ఒక పంతులుకు ముగ్గురు పిలవాళ్లు ఉన్నారు. వరంగల్ జిల్లాలో ఒక పంతులుకు 100 మంది పిల్లలు వాళ్ళు ఉన్నారు. రాజకీయంగా ఒత్తిడి తేస్తే సమితి ఎలిమెంటరి స్కూల్స్, జిల్లా పరిషత్ హైస్కూల్స్ యిస్తారు. నిన్న గాక మొన్న ఎడ్యుకేషన్ మినిష్టర్ గారితో మనవి చేశాను. సండూరు కొండ్ర హైస్కూల్. నలుగురు పంతుళ్లు ఎస్.జి.బి.టి. ఉన్నారు బి.ఎ., బి.ఇడి లేరు. వారు మెట్రిక్యులేషన్ ఎట్లా పాస్ అవుతారు, వారు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఎట్లా అవుతారు. తాసిల్దారు ఎట్లా కాగలుతారు? ఈ విధంగా కేవలం రాజకీయంగా వారు అడుగుతున్నారు కాబట్టే యిస్తున్నాము అంటే ప్రయోజనం లేదు. సమితికిరావలసిన ఫండ్స్ డైరక్ట్‌గా యివ్వవలసిందే గాని ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ నుంచి ఎయిడ్ రావలసి వున్నది. వారి ఫండ్స్ నుంచి రావలసిందే అంతే కంటె మేము ఏమి చేయలేము అంటే మంచిది కాదు. స్కూల్ బిల్డింగ్ కట్టాలి. సమితి ఆధ్వర్యంలో చేసే పని లేదు ప్రతిసారి మేము పోయినప్పుడు సమితిలో ఈగలు కొట్టుకుంటూ ఉంటారు. ఐ.ఎమ్.ఎస్ రోడ్స్ వేస్తాము అంటే రెండు లక్షల మూడు లక్షల రూపాయలు యిస్తారు. అది కూడ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు యివ్వాలి. ఆ ఇ.ఒ.గారు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ డైరక్టర్‌గారు యివ్వాలి అని చెప్తారు. ఈ ఉద్యోగస్థులు వారి మదర్ డిపార్ట్‌మెంట్‌కో ఫాదర్ డిపార్టుమెంట్‌కో దాసోహం అనడం తప్ప ఈ పంచాయితీరాజ్‌కు ఏమి అధికారం లేదని మనవి చేస్తున్నాను. 1959లో ఉన్నటువంటి పాటర్న్ యివ్వాళ లేదు. ఇ.ఒ. యిండస్ట్రీస్ లేదు. సి.ఎస్ కు. కాడర్ లో ఉండే కోఅపరేటివ్ యినస్పెక్టర్ లేడు. పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ లేడు. వీరందరు కన్సీలేషన్ తగ్గుతున్నారు. రాను రాను పంచాయితీరాజ్‌లో మిగిలేది సమితి అధ్యక్షులు, సర్ పంచ్‌లు, బి.డి.ఒ.లు మాత్రం మిగులుతారా అనిపిస్తుంది. 1959 లో పెట్టినప్పుడు అన్ని డిపార్టుమెంటుకు సంబంధం ఉండేది కాని యిప్పుడు ఆ డిపార్టుమెంట్స్‌తో సంబంధం లేని పరిస్థితి వున్నది, ఇవ్వాళ పంచాయితి సమితులకు పోయినప్పుడు ఆ ఆఫీసర్స్, ఉద్యోగులు ఈగల కొట్టుకుంటున్నారు. చేనికి చూసినా మందు. నేను ఊరికి పోయినప్పుడు గొర్రెలు చచ్చిపోతున్నాయి పశువులు చచ్చిపోతున్నాయి. డాక్టర్‌ను అడిగితే నేను ఏమి చేయాలి, అసిస్టెంట్ డైరక్టరు దగ్గరకు పోయాను. వెటర్నరి డిపార్టుమెంట్‌లో మందులు లేవు అన్నారు. అసిస్టెంట్ డైరక్టర్ దగ్గరకు పోయి అడిగితే నన్ను ఏమి చేయమంటారు, పట్టణం పోయి తెచ్చుకోవాలి అంటున్నారు. ఈ పంచాయితీరాజ్ ఎవరికి కొరకు? ఏమి లేదు. ఫాదర్ డిపార్టుమెంట్‌తోనే వారికి సంబంధం వారు కాన్ఫిడెన్స్ రిపోర్టు వారు వ్రాస్తారు. సమితి ప్రెసిడెంట్‌కు సంబంధం లేదు. బి.డి.ఒ. లకు లేదు. ట్రాన్స్‌ఫర్స్ మొదలైనవి

వీరికి సంబంధం లేదు. విలేజ్ డెవలపుమెంట్ ఆఫీసర్, బ్లాక్ డెవలపుమెంట్ ఆఫీసర్ తప్ప యింక మిగిలింది ఏమి లేదు. ఏ డిపార్టుమెంట్ నుంచి వస్తే వారికి యివ్వడం జరుగుతోంది. ఈ మధ్య హౌస్ సైట్స్ వ్యవహారం వచ్చినప్పుడు మేము మీటింగ్‌లో కూర్చున్నప్పుడు అందరూ తిడతారు. వీకర్ సెక్షన్ పేరు చెపుతారు యిళ్ళ స్థలాలకు అని. మా తాసిల్దారు చేయడం లేదు. మమ్మల్ని ఏమి చేయమంటారు అని బి.డి.ఓ గారు చెపుతారు. వీటికి సమన్వయం కుదరడం లేదు. ఈ రెండింటికి సమన్వయం చేయడానికి బ్లాక్స్ తాలూకా తిస్తున్నారు. మంచి పద్ధతే గాని కాన్‌స్టిట్యూయన్సి వైజ్‌గా బ్లాక్స్ 5-00 p.m.
ఏర్పాటు చేస్తారు అంటున్నారు. అది చాల పొరపాటు. వరసింహం కమిటీ వచ్చినది. వెంగళరావు కమిటి వచ్చినది. వెంగళరావు గారు పొతూ సమితికి డైరక్ట్ ఎలక్షన్ అన్నారు. పంచాయతికి డైరక్ట్ ఎలక్షన్ సమితికి డైరెక్టు ఎలక్షను. జిల్లా పరిషత్‌లకు యిండైరక్టు ఎలక్షన్ ఏమిటి? అది అర్థం కాలేదు. జిల్లా పరిషత్ అధ్యక్షుల ఎలక్షన్‌కు పంచాయితి సర్‌పంచ్‌లను మెంబర్సును చేయవలసిన అవసరం వున్నది. ఇవ్వాళ కౌన్సిల్ సిస్టమ్ పెట్టబోతున్నాము. గ్రామంలోకి పౌల్ట్ ఆఫీసర్ గాని, ఇ.ఓ.కో ఆపరేటివ్ గాని టూర్ చేస్తున్నారా లేదా అని గ్రామసర్‌పంచ్‌కి తెలుస్తుంది తప్ప కౌన్సిలర్ కెలియదు. కెలిసేది ఉండదు. ఇవ్వాళ మన మంత్రం ఎమ్.ఎల్.ఎలము అసెంబ్లీలో కూర్చున్నాము. మన అసెంబ్లీలో జరిగే కార్యకలాపాలు తప్పి సమితులలో జరిగే వ్యవహారాలు తెలియవు. ఇవ్వాళ గ్రామాలలో సమితి ప్రెసిడెంట్‌కు ఎమ్.ఎల్.ఎలకు సంబంధం లేదు. డే టు డే యాక్టుతో ఆయనకు సంబంధం వున్నది. గ్రామాలలో ఏ గోగం వచ్చినా ఏ పశువులకు ఏమి వచ్చినా, ఏదైనా కలరా వ్యాపించినా పంచాయితీ సమితులలో రెపూర్ట్ చేయాలంటే సర్‌పంచ్‌కు ఉన్న నాలెడ్జి కౌన్సిలరుకు లేకుండా పోతుంది. సరపంచ్ పోయి కౌన్సిలరుకు చెప్పుకుంటే కౌన్సిలరు గారు సమితిలో చేయాలి. సమితి ప్రెసిడెంట్ మాకు చెపితే మేము అసెంబ్లీలో ఎలా మొత్తుకుంటున్నామో అదే అక్కడ పరిస్థితి జరుగుతుంది. 1969లో ఫండమెంటల్‌గా పెట్టినప్పుడు గ్రామాలలో సరపంచ్‌ని ఆధారంగా చేసుకొని దాని ప్రకారం ఏలక్షన్స్ కావాలని యిండైరక్టు ఎలక్షన్ పెట్టారు. నో కాన్‌ఫిడెన్స్ మోషన్ పెడతారనే ఉద్దేశ్యంతో సరపంచ్‌లకు సమితి అధ్యక్షులు లొంగుతున్నారు. వారు చెప్పిన పని చేయకపోతే అవిశ్వాస తీర్మానం పెడతారనే ఉద్దేశ్యంతో డైరక్టు ఎలక్షన్ పెట్టినారు. అదే విధంగా సరపంచ్ డైరక్టు ఎలక్షన్ పెట్టారు. సంతోషమే. మళ్ళీ కౌన్సిలర్సు ఎందుకు? ఈ రెండు ఎలక్షన్స్‌లో రాకుండా చేయడానికి, 1971లో ఇందిరాగాంధి, అసెంబ్లి ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలను విడదీసి, అసెంబ్లీలో మీరు ఎటా అయినా చావండి, నేను మటుకు గెలుస్తాను అని పెట్టినదో దాని రిఫ్లక్షన్ దీనిమీద పడకుండా చేయడానికి చేసిన పన్నాగం మాత్రమే ననిపిస్తున్నది. అర్స్ గారి ప్రభావం అనుకుంటాను. ప్రక్కన ఉన్న కర్ణాటకలో బహుళ వారి అభిప్రాయం మనమీద పద్ధతి అనిపిస్తు

న్నది. గ్రామాలలో పరిస్థితుల బట్టి గ్రామ రాజకీయాల బట్టి సర్పంచ్ ఎన్నిక అవుతాడు ఆ ఓట్స్ సమితి ప్రెసిడెంట్‌ను పడతాయి. దానికి దీనికి సమన్వయం అయితే సర్పంచ్‌లు పిల్ల వాళ్ళు వచ్చేటట్లు లేరు కాబట్టి కౌన్సిలర్స్ అనే పదవి పెట్టి కౌన్సిలర్స్ ఎన్నికలు జరుపుకొని సమితి ప్రెసిడెంట్ ఎన్నిక జరుపుకొని వీరు బైట పడతారు. సర్పంచ్ ఎవరు వస్తే మాకేమి అని తప్పుకోడానికి రాజకీయంగా పలుకుబడిని కల్పించడానికి వచ్చినటువంటిది ఎమ్. ఎల్. ఎ సంగతి మనకు తెలుసు. పలుకబడి లేనివారు ఆ గాలిలో వచ్చినారని ఆ నాడు చెబుతున్నాను. ఈ నాడు చెబుతున్నాను అమ్మ గారి గాలిలో వచ్చినట్లు శ్యామల రావుగారు అంగీకరించారు. సంతోషమే. గ్రామ రాజకీయాలను ఉపయోగించుకొని గ్రామాలలో మీకు గ్రిప్ రాలేదు కాబట్టి ఈ కౌన్సిలర్స్ పద్ధతి పెడుతున్నారు, తప్ప వేరు కాదు ఈ రెండిటికి ఒకేసారి ఎన్నికలు జరపరు. దీనికి వేరే ఎన్నికల ఖర్చు ఇందులో 250 లక్షల రూపాయలు చూపెట్టినారు. ఈ పైసలు ఎక్కడ నుంచి వచ్చినాయి. ఎక్కడ నుంచి ఖర్చు పెడుతున్నారు? ఈ రెండింటికి ఎన్నికలు ఒకసారి జరపరా? పంచాయతికి పంచాయతి సమితులకు జిల్లా పరిషత్‌లకు ఒకసారి ఎన్ని లు జరపకూడదా? 1971 లో ఏదైతే యిందిరా గాంధిగారు పార్లమెంట్ ఎన్నికలు అసెంబ్లి న్నికలు విడదీసినదో అదే ఉద్దేశ్యంతో చేసి సమితి ప్రెసిడెంట్ మీద గ్రిప్ సంపాదించుకొనే దురుద్దేశ్యంతో, ఈ కౌన్సిలర్స్‌ను చేసినది తప్ప యింకొకటి కాదు. సర్పంచ్‌లలో రియాక్షన్ వస్తున్నది. సర్పంచ్‌లు సభలు పెడుతున్నారు. సర్పంచ్‌లకు డైరెక్ట్‌గా సంబంధం పెట్టి పోయినట్లయితే కష్టంతో కూడిన పని అవుతుందని మనవిచేస్తున్నాను కౌన్సిలర్స్‌ను 20 మంది ని పెట్టండి. 100 మంది ని పెట్టండి. రిహాబిలేట్ చేయడానికి. అది జనరల్ బాడీ పెట్టండి. సర్పంచ్‌కి కూడ సమితిలో ప్రాధాన్యత పెట్టండి. పైసలు లేని ఈ సమితులలో సర్పంచ్‌లు లేకపోతే ఇ. ఒ. లు ఏమి యిష్టం వచ్చినది ప్రాసుకొని మన్త్లీ మీటింగ్ పెట్టుకొని ఫిక్సెడ్ టి. ఎ. తీసుకొని యింటికి పోవలసిన పరిస్థితి వస్తుంది తప్ప గ్రామాలలో జరిగే విషయం ఏమి లేదని మనవిచేస్తున్నాను. తప్పకుండా ఈ సర్పంచ్‌లకు దానిలో అవకాశం కల్పించాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను. 1959 లో ఉన్న పద్ధతి ప్రకారం రావాలి. తాసిల్దారుకు బి.డి ఒ లకు సమన్వయం ఏర్పాటు చేయాలి ఈ రెండవది మధ్య ఏదో ఒకటి ఉండాలి. ఈ రెండిటి మధ్య రైతులు చచ్చిపోతున్నారు. మంత్రి వర్యులు పునరాలోచించి సర్పంచ్‌లకు అవకాశం కల్పించాలని మనవి చేస్తున్నాను

శ్రీ కె. వెంకట్రామయ్య:—అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన యీ పంచాయతీసమితులు, జిల్లా పరిషత్తుల సవరణ చాలా యోగ్యమైనది. వారు దీనిని ప్రవేశపెట్టినందుకు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

ఈనాడు దేశంలో రావలసిన మార్పులను దృష్టిలో పెట్టుకుని, ప్రజారాజ్యం రావాలని, గ్రామరాజ్యం సుస్థిరంగా వుండాలని కలలుగన్న మహాత్మా గాంధీగారి సిద్ధాంతాలపై ఆధారపడి, హరిజనులకు, ఇతర వెనకబడిన జాతుల

మోతుంకోరకు వారు తపించి నడిపిన ఉద్యమాలను దృష్టిలో పెట్టుకుని, నిజంగా ప్రజారాజ్యం వస్తుందా అని ప్రజలు కాచుకుని వున్న సమయంలో ప్రభుత్వం యీ మార్పులు తెచ్చినప్పుడు, ప్రతిపక్షాలు చాలావరకు పీటిని మెచ్చుకోవడం లేదు. కారణమేమిటో నాకు అర్థం కావడంలేదు. మన కాన్‌స్టిట్యూషన్‌లోని Directive Principles of State Policy Article 40. "The State shall take steps to organise village panchayats and endow them with such powers and authority as may be necessary to enable them to function as units of self—Government".

(శ్రీ) యన్. జైపాల్ రెడ్డి :— సభ్యులు అభ్యంతరపడుతున్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎవరూకూడా పంచాయతీరాజ్యాన్ని వ్యతిరేకించలేదు. మీరు పెట్టిన తలతోకా లేని బిల్లును వ్యతిరేకిస్తున్నాం. అందువలన. వారు సందర్భశుద్ధి లేకుండా కాన్‌స్టిట్యూషన్ ఆర్టికల్ యీ సందర్భంలో చదువుతున్నారు.

*(శ్రీ) కె. వెంకట్రామయ్య :— మేము చెప్పదలచుకున్నది చెప్పిన తరువాత వారు చెబితే బాగుంటుంది. ఎప్పుడో ఒకసారి మాకు అవకాశం వస్తుంది. మేము మాట్లాడుతున్నప్పుడు యీవిధంగా అడ్డుతగలడం ఏమి బాగుంటుందో నాకు అర్థం కావడం లేదు. కొంత ఓర్పు కావాలి. ఇప్పుడు వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ ట్రైటయర్, వికేంద్రీకరణ వుండకూడదనే విధంగా చెప్పారు ఇటువంటి భావాలు కలిగిన సభ్యులు యిక్కడ వున్నారు. మా అభిప్రాయాలు వెలిబుచ్చే వాళ్ళు మాకు కూడా వున్నది. ఈవిధంగా అడ్డుతగలడం మంచిదికాదని జైపాల్ రెడ్డిగారికి మనవిచేస్తున్నాను. మాకు కూడా అభిప్రాయాలున్నాయి; వాటిని వెలిబుచ్చే అవకాశం మాకు కూడా యివ్వాలి.

ఈనాడు వారు తీసుకువస్తున్న సవరణ నిజానికిఎప్పుడోరావలసింది. ఈనాడు 5 10 p.m.
గ్రామాలలో విచిత్రమైన పరిస్థితులువున్నాయి. హరిజనులకు, వెడ్యూల్డు కాస్టులకు, వెకర్‌బ్స్‌కు సహాయం చేయలేకపోతున్నాం. కాన్‌స్టిట్యూషన్‌లో రాసుకున్నాం. కాని, ఆచరణలో పెట్టలేకపోయినాం. ఇదివరకు పారిడిటరీ రైట్సు అధ్యక్షుని ఎత్తుకపోవడం, మెంబర్సును కిడ్నాప్ చేయడం, కోర్టులకు వెళ్ళడం యిటువంటి పరిస్థితులు మాత్రం, గ్రామంలో ప్రజలరాజ్యం వుండాలనే వుద్దేశంతో, డైరెక్టుగా సమితి ప్రెసిడెంటును ఎన్నుకోవాలని పెట్టడం యిది నిజంగా మెచ్చుకోవలసిన ఇటువంటి పరిస్థితిలో యాంటి-డెమొక్రటిక్ సెంటిమెంట్సు వెలిబుచ్చడం సరికాదని మనవిచేస్తున్నాను. సమితి అధ్యక్షుని డైరెక్టుగా ఎన్నిక చేయడమంటే, మేము ప్రజలకు సేవచేయడానికి వచ్చినవారం అనేభావం వారిలో ఉంటుంది. ఇప్పుడు యీ రిజర్వేషన్లకు కొంతమంది అడ్డుతగులుతున్నారు. ఇది సరియైనది కాదని, యిది కులతత్వానికి దారితీస్తుందని అంటున్నారు. సెక్యులరిజం అంటున్నారు. అధ్యక్షా, మీకు బాగా తెలుసు. కాన్‌స్టిట్యూషన్‌లో ఆర్టికల్ - 15(4) చూడండి.

"Nothing in this Article shall prevent the state from making any special provision for the advancement of any socially and educationally backward classes of citizens,. or for the scheduled Castes and scheduled Tribes,". . .

అని అందులో తెలియజేయడం జరిగింది. దీనికి అనుగుణంగా ఎప్పుడో చేయవలసింది. తద్వారా వారి భవిష్యత్తు ఎప్పుడో బాగుపడి వుండేది. ఈనాటికి గ్రామాలలో అన్‌టచ్‌బులిటీ వుంది. ఈనాటికి గ్రామాలలో హరిజనులు నీళ్ళు తెచ్చుకోవడానికి బావి దగ్గరకు రావడానికి వీల్లేదు. నేను వెళ్ళి దేవాలయానికి వెడదాం రమ్మంటే - గ్రామంలోని పెద్దలు తగాదాలు వస్తాయని అడ్డుతగిలారు. కాన్‌స్టిట్యూషన్‌లో ప్రొవిజన్ వున్నప్పటికి ఆచరణలోమాత్రం పరిస్థితి అదేవిధంగా వున్నది. రిజర్వేషన్ పెట్టినట్లయితే వాళ్ళు కొంతవరకు మనుషులుగా గుర్తింపబడటానికి, గ్రామ రాజ్యంలో వారు కూడా పెత్తనం వహించడానికి అవకాశం ఇస్తే వారి పరిస్థితి సాంఘికంగా అభివృద్ధికావడానికి వీలవుతుంది. అలాంటి ఉద్దేశంతో పెట్టిన యీ సవరణను తప్పకుండా బలపరచాలని నేను కోరుతున్నాను.

తరువాత మిత్రులు ఎడ్యుకేషన్ విషయం చెప్పారు. గ్రామాలలో విద్య మంచి పరిస్థితిలో లేదు సింగిల్ టీచర్ స్కూల్సు ఉన్నాయి. ఒక్కొక్క క్లాసులో 40 మందికి పైగా వుంటారు అయిదు క్లాసులకూ కలిపి ఒకే టీచర్ ఈనాడు కాలేజీలలో ఒక్కొక్క సబ్జెక్టును ఒక లెక్చరర్ చొప్పున వున్నారు. అలాంటిది అయిదు క్లాసులకు, అన్ని సబ్జెక్టులకు ఒక టీచర్‌ను వేయడంవలన విద్యా ప్రమాణం ఏవిధంగా వుంటుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. వారు స్కూల్సుకు రావడంలేదు చివరకు యాంటి సోషల్ ఎలిమెంట్సుగా తయారయ్యే పరిస్థితి వుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని. మా నాయకుడు చెన్నారెడ్డి గారు యీ పరిస్థితిని బాగుపరచే ఉద్దేశంతో, చక్కని అభ్యుదయ భావాలతో - అభ్యుదయ ప్రౌఢమిక విద్యాసంస్థలనే పేరుతో ఒక స్కీము తయారుచేశారు, దానిని ఆర్థికశాఖామాత్యులు రాజారాంగారు బడ్జెట్‌లో పొందుపరిచారు. కాని, దానిపై కూడా ప్రతిపక్ష సభ్యులు ఎంతో గగ్గోలు పెట్టారు, ఈ సంస్థలకు రెలిజియస్ ఎండోమెంట్స్ అండ్ చారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్‌నుంచి డబ్బు తీసుకోవడం మంచిది కాదన్నారు. ఈవిధంగా వారు ప్రతిదానికి అడ్డుతగులుతుంటే మనం ముందుకుపోవడం ఎలా? ఈనాడు తిరుపతినుండి, ఇంకా అనేక రెలిజియస్ ఇనిస్టిట్యూషన్స్‌నుండి సహాయం తీసుకొని మనం అనేక ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్సు నడుపుతున్నాం. విశ్వవిద్యాలయాలు నడుపుతున్నాం. అందువలన, వీటికి యీ ఇనిస్టిట్యూషన్స్ నుండి సహాయం తీసుకోవడం చట్టవిరుద్ధమనడం సరికాదు. మరింక వీటిని ఎట్లా నిర్వహించాలని వారనుకుంటున్నారో అర్థం కావడంలేదు. దేశంలో మార్పు రావాలంటే చిన్నతనం నుండి విద్యార్థులలో గురువు, దైవము, తల్లి దండ్రులయందు భక్తికలిగి వుండాలి ఆవిధంగా వారు క్రొయిన్ అయితే జీవితంలో వారు ముందుముందు మంచిప్రవర్తన కలిగి వుండడానికి అవకాశం వుంటుంది. ఈ విషయాలన్నీ దృష్టిలో వుంచుకొని మా ముఖ్యమంత్రిగారు ఇంత మంచి స్కీమును తయారుచేశారు. ప్రతిపక్షసభ్యులు నిజంగా యిది మెచ్చుకోవ

వలసిన విషయం. నేషనల్ కాకెక్టర్‌ను తీర్చిదిద్దడానికి ప్రయత్నించడము తప్పు కాదు. అందువలన యిది చట్టవిరుద్ధం అనడంలో అర్థంలేదు.

శ్రీ యస్. జయపాల్ రెడ్డి :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. మన హవుసులో ఒక కన్వెన్షను వుంది. హోస్‌లో చర్చ జరుగుతున్నప్పుడు తప్పకుండా ఒక కాబినెట్ మినిస్టర్ వుండాలి. సాధారణంగా, వుండవలసింది కన్‌సర్న్‌డ్ మినిస్టరు. ఆయన లేకపోతే కాబినెట్ మినిస్టరు వుండాలి. కాబినెట్ మినిస్టరు కూడా లేకుండా యిక్కడ చర్చసాగడం శోచనీయం. ఈ ప్రొసీడింస్సకు వాల్యూ లేదు.

We want a ruling because it has been the established convention of this House and I raised a point of order in the last session and that point of order was upheld and right now in the House, we do not have a singale Minister of a Cabinet rank.

Mr. Deputy Speaker : — As far as possible, a Minister or the concerned Minister must be there. I agree with the convention. If you want to go too technically, it will be difficult. 5-20 p.m.

(At this stage Sri M. Baga Reddy, the Minster for Panchayat Raj entered the House)

శ్రీ కె. వెంకట్రామయ్య :—అధ్యక్షా, ఈనాడు తెస్తున్న సవరణలవల్ల గ్రామాలకు గ్రామ ప్రజలకు మంచి రోజులు రాసున్నవని చెప్పడంలో సందేహం లేదు. కొన్ని లోపాలుండవచ్చను రోడ్ల విషయంలో స్కూల్సు విషయంలో ఆర్థిక వనరులు విషయంలో కొన్ని లోపాలున్నాయి. కాని 3-టయర్ పద్ధతి బాగా లేదని 2-టయర్ ఉండాలని వికేంద్రీకరణ పనికిరాదని కేంద్రీకరణ కావాలని చెప్పడం మొండివాదన అని నా అభిప్రాయం. మా నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రాథమిక హక్కులతో బాటు రాజ్యాంగంలో ప్రాథమిక బాధ్యతలు కూడా ఉండాలని 42 వ రాజ్యాంగ సవరణలో పెట్టారు. ఆర్టికల్ 51-ఎ లో—"It shall be the duty of every citizen of India to strive towards excellence in all spheres of individual and collective activity, so that the Nation constantly rises to higher levels of endeavour and achievement." అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మనం యోచన చేసినట్లయితే ఏ మార్పు తెచ్చినప్పటికి రాజ్యాంగంలో నిర్దేశించబడిన ఉద్దేశాలకు అనుగుణంగా ఉంది కనుక పంచాయతీ రాజ్ శాఖామాత్యులు తీసుకువచ్చిన బిల్లును నేను బలపరుస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :—అధ్యక్షా, 24 క్లాజులతో పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తుల సవరణ చట్టం సభ ముందు ప్రవేశపెట్టారు. ఈ క్లాజులకు మేము ఇచ్చిన సవరణలు తరువాత చర్చించబడతాయి. ఈ సందర్భంలో క్లాజులలోని అంశాల లోతుపాతులకు పోయేముందు ఈనాడు మొత్తం

పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క వాస్తవ పరిస్థితి ఏమిటో చూసుకోవడం చాలా అవసరం. అప్పుడే మన భావి కర్తవ్యాలు నిర్ణయించుకోగలుగుతాము. నిన్న గ్రామ పంచాయతీ సవరణ చట్టం ఆమోదించబడింది. ఈ రోజు సమితుల, జిల్లా పరిషత్తుల సవరణ బిల్లు చర్చిస్తున్నాం. దీనితో మొత్తం పంచాయతీ రాజ్ వ్యవస్థపై చర్చ పూర్తి అవుతుంది. మన అనుభవాన్ని పరిశీలించినట్లయితే ప్రజలు ప్రత్యక్షంగా పంచాయతీ రాజ్ సంస్థల పరిపాలనలో వాళ్లోని తమ గ్రామ, తాలూకా, జిల్లా, రాష్ట్ర అభివృద్ధి సాధించాలనేది లక్ష్యంగా పెట్టుకుని ప్రవచిస్తూ వచ్చినవి ఆచరణలో ఏమైనా జరుగుతున్నాయా అంటే దానికి భిన్నమైన పరిస్థితి మనకు కనిపిస్తుంది. మొదటి విషయం—ప్రజల పాత్ర కేవలం ఓట్లు వేసేవరకే ఉంటుంది. తరువాత ఏ ఒక్క కార్యక్రమం విషయంలోను సంప్రదించడం కాని సహకారం తీసుకోడం కాని ఉండదు ప్రజలమీద పెత్తనం చేయడానికి, వారిని దోచుకుతినడానికి పంచాయతీ రాజ్ వ్యవస్థ ఉందా అని నడకలో చారి తెన్నులలో అనిపిస్తుంది. ఈ వ్యవస్థ మొత్తంగా చూస్తే లంచగొండితనానికి కేంద్రం, ఆశ్రిత పక్షపాతానికి కేంద్రం. బంధు ప్రీతికి కేంద్రం. రాజకీయ కక్షలకు ముఠా రాజకీయాలకు కేంద్రం చివరకు సమితులలో జరిగే పాలక వర్గం కొట్లాటలు చూస్తేసవతుల పోరు మాదిరే తయారవుతుంది. అనేక విధాలుగా అప్రతిష్ట పాలైన పంచాయతీరాజ్ వ్యవస్థ అంటే అందరి చేత ఏవగించబడుతోంది. అసహ్యించబడుతోంది. ఈ విషయం అందరూ గమనించడం చాలా అవసరం. ప్రజల చేత ఎన్నుకోబడిన కమిటీలున్నాయి. ఈ కమిటీలకు అధికారులపైన ఏ విధమైన యాజమాన్యపు హక్కు లేదు. అధికారులకు లోబడి కమిటీలు పని చేయడమా, కమిటీలకు లోబడి అధికారులు పని చేయడమా అన్నప్పుడు అధికారుల ఇష్టం ప్రకారం నడుచుకోవలసిన విధంగా పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు ఉంటున్నాయి కాని వాటి సలహాలకు నిర్ణయాలకు విలువ లేకుండా పోతోంది ఇవి కేవలం రివ్యూ కమిటీలుగా ఉంటున్నాయి తప్ప వాటినిర్ణయాలకు విలువ లేకుండా ఉంది. ఏ అధికారి ఐనప్పటికీ ఈ కమిటీ చేసే నిర్ణయాలను అమలు చేసే విషయంలో బాధ్యతగా ఊహించడం లేదు తనది ఒక స్వతంత్ర రాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. నేను అనేక సమితి మీటింగునలో జిల్లా పరిషత్తు మీటింగులలో చూచాను. అధికారులు వీటిని ప్రాధాన్యంలేని కమిటీ మీటింగులుగా భావించడం, అంతా ఒక వేళాకోళం క్రింద తయారైనది. ఇతర జిల్లాలలో కూడా ఇదే విధంగా ఉందని విన్నాను. దీనికి బాధ్యత పాలక వర్గానిది మాత్రమే. గ్రామ పంచాయతీలలో సమితులలో జిల్లా పరిషత్తులలో తమ గ్రూపు వాడే వుండాలి, తమకు అనుకూలమైన వాడే ఉండాలి, కొద్దో గొప్పో డబ్బువస్తే వానికే చెందాలి అధికారులు తమ చెప్పు చేతలలో ఉండాలి, ఉండాలంటే వారు చేసే సర్వ పాపాలకు రక్షణ కల్పించాలి—ఇది పరిస్థితి. అధికారులు చేసే సర్వ పాపాలకు రక్షణ కల్పించాలనే మంత్రులు పాలక వర్గంలో కూర్చున్న తరువాత అధికారికి భయ పడవలసిన అవసరం ఏమి ఉంది. క్రింది నుంచి వచ్చిన విమర్శ ఖాతరు చేయవలసిన

అవసరం ఏమి ఉంది? క్రింద ఉన్న కమిటీలకు, సమితిలోనైనా, జిల్లా పరిషత్తులోనైనా, బాధ్యత వహించవలసిన అవసరం ఏమి ఉంటుంది? ఈ విధమైన దుర్వ్యవస్థ ఏర్పడడానికి ప్రధానమైన బాధ్యత అధికారంలో ఉన్న వర్గానిది. పాలక వర్గానిది అని మనవి చేస్తున్నాను కమిటీలో ఎటువంటి చర్చలు జరుగుతాయి? ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు ఎక్కడికు వెళ్ళాడు? ఇంతంత ఖర్చు అయిందని ఒక దండకం చదువుతారు. ఏ ఒక్క రోజునైనా వ్యవసాయ కార్మికులకు నిర్ణయింపబడిన కనీస వేతనాలు అమలు జరుగుతున్నాయా అని కాని బంజరు భూముల పంపకం క్రమంగా జరుగుతున్నదా అని కాని సీలింగ్ వ్యవహారం సరిగా జరుగుతోందా అని కాని అప్పుల్యూత నివారించబడుతోందా అని కాని బాండెడ్ లేబరు నివారించబడుతోందా అని కాని ఇటువంటి పునాది సమస్యల మీద ఏ కమిటీ మీటింగులోనైనా చర్చించారా అని అడుగుతున్నాను. ఎన్నడూ ఇటువంటివి చర్చకు రావు. ఆజమాయిషీ ప్రయత్నాలు జరుగవు. ఇవన్నీ వాటి పరిధిలోనివి కావా అంటే అన్నీ వాటి పరిధిలోనివే. వాటిపై ఎందుకు అజమాయిషీ ఉండడం లేదు? దానికి ఒకటే కారణం. పాలక వర్గ పార్టీకి వాటిని అమలు చేసే ఆసక్తి లేదు. ఆసక్తి ఉంటే ప్రజల చొరవ పెంచండి. ప్రతి కార్యక్రమంలోను పాల్గొనేట్లు చేయండి. సమితులు, జిల్లా పరిషత్తులు తమ కోసమే పని చేస్తున్నాయనే విశ్వాసం ప్రజలలో కలగాలి. అందుకు నా సూచన ఒక్కటే సమితి స్థాయిలో జిల్లా పరిషత్తు స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలతో కూడిన కమిటీలను చేయండి. వాటిని సలహా కమిటీలనండి, సమన్వయ కమిటీలనండి. వాటికి స్టాట్యూటరీ హోదా ఇవ్వండి. అందుకు చట్టంలో సవరణ తీసుకురండి. ఎవరు లంచం తీసుకున్న వెంటనే దుర్మార్గం చేసినప్పటికీ చెక్ చేయడానికి వీలుంటుంది. తుది నిర్ణయాలు తీసుకునేది సమితియే, జిల్లా పరిషత్తే. అజమాయిషీ, సలహాలు ఇవ్వడానికి అన్ని రాజకీయ పార్టీలతో కూడిన కమిటీలుంటేనే అంకుశం మావటి అదుపులో పెట్టడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. దీనిని గురించి తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను.

ఈనాడు ఫండ్స్ పొజిషన్ చూస్తే ఒక వెయ్యి రూపాయలు వీరి జీతము క్రింద పోతూవుంటే 500 కాదు కదా 100 రూపాయలు కూడ లంచం నూటికి 10 వంతులు కూడ అభివృద్ధి కార్యక్రమాల కోసము ఖర్చుపెట్టడానికి వీలు ఏర్పడదము లేదు. ఈనాడు పంచాయతీ వ్యవస్థ దివాలా తీసిన జాగీరుదారు దగ్గర పెద్ద ఏనుగు వున్నట్లు వుంది. దానిని మేపడానికి నానా యిబ్బంది పడిపోతున్నారు. అందుకల్ల తగిన ఆర్థిక వనరులు చూపించాలి. అభివృద్ధి కార్యక్రమాలలో రెండు అంశాలు కన్పిస్తున్నాయి. కంట్రాక్టు. ఏదైనా వర్కు తీసుకోవాలని ఎస్టిమేటు చేయడంలో రెండు రకాలైన సమస్యలు. లంచము యిచ్చినవారికి ఎస్టిమేట్, రివైజ్డు ఎస్టిమేటు నిమిషాలలో వూర్తి అవుతాయి. కాస్త వాటా యివ్వకపోతే నిండా మునిగిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అవి అమలులోకి రావు. పంచాయతీ రాజ్ వ్యవస్థలో పెట్టి విద్యా కార్యక్రమాలలో అభివృద్ధిని సాధించాలనుకొన్నాము. ఇవాళ దానినుంచి 5-30 p. m.

విడగొట్టాలనుకుంటున్నాము. మురా రాజకీయాలకు స్థావరంగా విద్యాలయాలను తయారుచేశారు. నాకు ఉపాధ్యాయులంటే ఎంతో గౌరవం వుంది. గ్రామాలలోని స్కూల్సులో చదువులేదు. ఉపాధ్యాయులు మురా రాజకీయాలలో దిగబడుతున్నారు అనేక స్కూల్సు చాల అరాచకమైన కేంద్రాలుగా తయారవుతున్నాయి. దానికి బాధ్యత పాలకవర్గానిదే. ఈ రోజున మనం కొన్ని ముఖ్యమైన విషయాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ప్రజలు ప్రత్యక్షముగా పాల్గొనేట్లు చూడడము చాల అవసరమని మనవిచేస్తున్నాను. ఈ సందర్భములో కుల, మత తత్వాలను నిర్మూలన చేసేది మరొక ముఖ్యమైన విషయం. హరిజనులను, గిరిజనులను తేలికగా కొనవచ్చు అనే భావము బలపడుతున్నది. అగా లేకుండా చేయాలంటే కులాలు లేకుండా పేదవారు అంతా ఒక్కటి అయ్యే కార్యక్రమాలు తీసుకునిరావాలి. కూలీకు కూలి రేటు పెరగడం, బంజరు భూమి పంపకం, మిగులు భూముల పంపకం, బాండెడ్ లేబరు రద్దు మొదలైన తీవ్రమైన కార్యక్రమాలు అమలుచేయడానికి సమితులకు అధికారాలు యివ్వాలి. ఇందులో జరుగుతున్న లంచగొండితనము, ఆశ్రిత పక్షపాతము, బంధుప్రీతి, ముఠాతత్వము ప్రబలకుండా చేయాలంటే అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కూడిన కమిటీలు సమితి స్థాయిలో, జిల్లా పరిషత్తు స్థాయిలో వేయవలసిన అవసరం వుంది.

పంచాయతీ రాజ్ భారం వుంది. అది ఎందుకూ పనికిరాని, ఉపయోగంలేని వ్యవస్థ. దానిని రద్దు చేయాలి. పంచాయతీ రాజ్ వ్యవస్థలో అనేకవేల మంది వర్కుచార్జుడ్ ఎంప్లాయీస్, యస్ యం ఆర్ ఎంప్లాయీస్ వున్నారు. 15, 20 సంవత్సరాలనుంచి పని చేస్తున్నారు. వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ చేయలేదు. పెన్షన్ లేదు, శలవు లేదు. వారందరిని రెగ్యులరైజ్ చేసి పెర్మనెంట్ చేయాలనివారి సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

(శ్రీ సిపెచ్. శ్యామలరావు (చీపురుపల్లి) :— అధ్యక్షా, పంచాయత్‌రాజ్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన సమితుల, జిల్లాపరిషత్తుల అమెండ్‌మెంట్ బిల్లును బలపరుస్తూ కొన్ని ముఖ్య విషయాలు తీసుకురాదలిచాను. పంచాయతీల బిల్లు అయినా సమితులు, పరిషత్తుల బిల్లు అయినా నిన్నటినుంచి అన్ని విషయాలు డిస్కస్ చేయడం జరుగుతున్నది. ఈ సందర్భముగా నిన్న కాని, ఇవాళ కాని చాలమంది గౌరవసభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలయితే నేమి, చేసిన ఆరోపణలు అయితేనేమి దృష్టిలో పెట్టుకని కొన్ని విషయాలను మనవిచేయదలచుకొన్నాను. గౌరవ సభ్యులు జయపాల్ రెడ్డిగారు ఉదయము మాట్లాడుతూ కేవలము వారికి అవకాశము వున్నపుడు ఎన్నికలు జరపడానికి ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది. సకాలములో ఎన్నికలు జరపడానికి కావలసిన ఏర్పాట్లు చేయలేదు. ప్రభుత్వ పక్షానికి ఎప్పుడు గెలిచే అవకాశము వుంటే అప్పుడే బిల్లును హడావుడిగా సంయము లేకపోయినా తీసుకువచ్చి ఎన్నికలను జరపాలనే దురుద్దేశ్యము తప్ప సకాలములో, సక్రమముగా జరపాలనే సద్దుద్దేశ్యము లేదని ఆరోపణ చేశారు. అది

చాల పొరపాటు అయిన ఆరోపణ అని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి ఆ దురుద్దేశ్యము వుంటే మేము అఖండ మెజారిటితో గెలిచిన రోజులలోనే, ప్రజల ఆదరాభిమానాలు వున్న తొలి రోజులలో మొదటి సెషనులోనే హడావుడిగా బిల్లును తీసుకవచ్చి మాకు అనుకూలముగా చేసుకోవాలనుకొంటే ఏ మే నెలలోనో. జూన్‌లోనో ఎన్నికలు జరిపివుండేవారము. ఇంతకాలమయిన తరువాత సక్రమమైన బిల్లును తీసుకువచ్చి, ప్రజామోదము కొరకు దీనిని తీసుకువచ్చి, సమగ్రమైన సవరణలతో తీసుకువచ్చి మనముందు పెట్టారు. ఎవరికయినా ఉపయోగపడనివ్వండి అనే సదుద్దేశ్యము తప్ప దురుద్దేశ్యము ఏమీ లేదు దురుద్దేశ్యమేమంటే ఇంతకు ముందే వచ్చివుండేది. గతములో జనతాపార్టీ కేంద్రములో అధికారములోకి వచ్చిన తరువాత రాజ్యాంగ విరుద్ధముగా వారికి అనుకూలమైన వాతావరణము వుండడమువల్ల కాంగ్రెసుపార్టీ ప్రభుత్వాలను కూలదొసి ఆరోజున జనతా ప్రభుత్వం ఎన్నికలు జరిపిన విషయం ఆలోచిస్తే దురుద్దేశ్యము ఎవరిదో, అవకాశ వాదము ఎవరిదో తెలుస్తుంది. ఆటువంటి దురుద్దేశ్యము మా ప్రభుత్వానికి లేదు. ఈ రోజున మాకు మెజారిటీ వుంది. 200 మంది పైన సభ్యులు ఇటువైపున వున్నారు. ఈ బలాన్ని ఉపయోగించుకుని సమితులను, పరిషత్తులను స్వాధీనము చేసుకోవాలనే దురుద్దేశ్యముతో అనితికరమైన పద్ధతులద్వారా ఆకట్టుకుంటున్నామనే ఆరోపణ చేశారు, జయపాల్ రెడ్డిగారు మహామేధావి. తెలివైనవారు. సీనియర్ పార్లమెంటేరియన్. అదిలోనే హంసపాదు అన్నట్లు యాంటీ డిఫెక్షన్ను బిల్లుకు వారి పార్టీలోనే ఆటంకం ఏర్పడినది. అక్కడ ఆ బిల్లును పాస్ చేసి వుంటే వారు అనుకొన్నట్లు అవనీతికరమైన పద్ధతులకు అవకాశము ఉండేది కాదు. జయపాల్ రెడ్డిగారు ఇక్కడ ఈ ప్రసంగం చేయడానికన్న కేంద్రములో వారిపార్టి ప్రభుత్వమే వుంది కాబట్టి పార్టీలమార్పిడి నిరోధిస్తుబిల్లును తీసుకురావడానికి ప్రయత్నముచేసి డిఫెక్షన్ను అపితే చాల బాగుంటుంది. ఈ ఎన్నికలలో పార్టీలకు పోటీ చేసే అవకాశం కల్పించవలసిందిగా ప్రతిపక్ష సభ్యులు సూచించారు. పార్టీల ప్రమేయం ఎన్నికలలో వుండాలనే ప్రతిపక్షాల సూచన సమంజసంగానే వుందని నా అభిప్రాయం. ఎసెంబ్లికి, పార్లమెంటుకు పార్టీల మీదనే ఎన్నికలు జరుపుకుంటున్నాము, దీనికి ఒక ప్రత్యేకమైన, ప్రత్యక్ష మైన పద్ధతిలో పెట్టాము కాబట్టి ఈ ఎన్నికలలో పార్టి పద్ధతి ప్రవేశపెట్టటం సమంజసంగా వుంటుందని అభిప్రాయపడుతున్నాను.

గౌరవసభ్యులు కొందరు రీజర్వేషన్స్‌కు సంబంధించి కాని, బ్యాక్‌వర్డ్ క్లాసు వర్గాలకు, ఇతర వెనుకబడిన వర్గాలకు సంబంధించి కాని కొన్ని ఆరోపణలు చేశారు. ప్రత్యేకించి ఈ ప్రభుత్వం హరిజన గిరిజనులకు మాత్రమే తప్ప మిగిలిన వర్గాల వారికి ఏ విధమైన ప్రాతినిధ్యం కల్పించడం లేదని, మిగిలిన వర్గాల వారిని అలక్ష్యం చేస్తున్నారనే అపోహను కల్పించటానికి వారు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రభుత్వానికి హరిజనులు, గిరిజనులు మిగిలిపోయి మిగిలిన వారిలో కమ్యూనల్ వార్ క్రియేట్ అయితే దానిని పార్టి ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చుననే

దురుద్దేశంతో కూడుకున్న విమర్శ తప్ప ఇది సద్విమర్శ కాదని మనవి చేస్తున్నాను. ఈరోజు 14 పర్శంటు హరిజనులకు రిజర్వేషన్ ఇచ్చినంతమాత్రాన ఇంత ఆందోళన చేస్తున్నారే, ఒక్క హరిజనులకే కాదు. ఎవరికి ఈ రిజర్వేషన్ ఇవ్వలేదో ఆలోచించవలసిందని కోరుతున్నాను. దేశంలో హరిజనులకు రిజర్వేషన్ ఇచ్చాము. గిరిజనులకు రిజర్వేషను ఇచ్చాము, ఎకనమిక్ బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి రిజర్వేషన్ ఇచ్చాము. వారి ఇంకా ఆర్థిక పరిస్థితులను మెరుగు పర్చటానికి అన్ని కులాల వారికి, అన్ని మతాలవారికి సమాన ప్రాతినిధ్యం ఇస్తూ వారి అభ్యున్నతికి సరైన అవకాశాలు ఇస్తూ రిజర్వేషన్స్ కల్పించింది తప్ప ఈ ప్రభుత్వం ప్రత్యేకించి ఒక కులానికి పరిమితమై, మిగిలిన కులాలకు అభివృద్ధి నిరోధకంగా లేదు. ఈరోజు ఒక్క వెనుకబడిన తరగతులకే రిజర్వేషన్ కాదు, ఎకనమికల్లీ బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికే రిజర్వేషన్ కాదు. ఒక రకంగా చెప్పాలంటే ధనవంతులకు, భూస్వాములకూ కూడా రిజర్వేషన్స్ ఇచ్చాము. 27 ఎకరాల పల్లం వుంచుకో, 60 ఎకరాల మెట్ట వుంచుకో అని రిజర్వేషన్ ఇచ్చాము. పట్టణ ఆస్థి రి లక్షల వరకూ వుంచుకో అని రిజర్వేషన్ ఇచ్చాము. ఈ విధంగా పెద్దవారికి రిజర్వేషన్సు ఇచ్చాము ఫస్టు క్లాసు కంపార్టుమెంటులో, ఎయిర్ కండిషన్డు కంపార్టుమెంటులో, పెద్ద పెద్ద హోటల్స్‌లో, విలాస భవనాల్లో వారికి రిజర్వేషన్స్ వున్నాయి. ఇన్ని రిజర్వేషన్స్ అగ్రకులాల వారు అనుభవిస్తూ కేవలం 14 పర్శంటు హరిజనులకు ఇచ్చినంత మాత్రాన ఇంత రచ్చ, ఇంత రభస ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. కొందరు వారి సాంఘిక ఆర్థిక పరిస్థితి మెరుగుపరచండి అంటున్నారు. కొందరు ఎందుకు ఈ రిజర్వేషన్ అనే వాదం వాదిస్తున్నారు. ఎందుకు ఇవ్వడం లేదని మరికొందరు వాదిస్తున్నారు. రిజర్వేషన్ అంటూ లేకుండా తరతరాలుగా, యుగయుగాలుగా అడుగున పడివున్న హరిజన, గిరిజనులు ఏవిధంగా పైకి వస్తారు ? ముఖ్యంగా సాంఘికంగా, రాజకీయంగా వారికి ఉన్నతమైన స్థానం కల్పించందే వారు సమాజ లో ఏవిధంగా పైకి రాగలుగుతారు ? ఆర్థిక అభివృద్ధి అంటే సాంఘిక అభివృద్ధికి సంబంధించి ది. రాజకీయ అభివృద్ధికి సంబంధించింది అని మనవి చేస్తున్నాను. ఈ సభలోని మంత్రులు వెంకటస్వామిగారికి లేని అస్పృశ్యత మల్లయ్యగారికి లేని అస్పృశ్యత గ్రామంలో కాఫీ హోటలుకు వెళ్ళే హరిజనునికి ఎందుకు వుండాలి ? వీరూ హరిజనులే అతనూ హరిజనుడే. ఈయనను పూజిస్తున్నాము, గౌరవిస్తున్నాము, ఈయనకు లేని అస్పృశ్యతఆయనకు ఎందుకు వచ్చిందంటే అక్కడ సమాజంలో సైతికంగా, రాజకీయంగా, వారి ప్రతిష్ట పెరగక పోవడ . మంత్రి వెంకటస్వామిగారికి ఓట్లు ఆర్పిస్తున్నారు. సన్మానాలు చేస్తున్నారు. గ్రామంలో సామాన్య హరిజనున్ని కాఫీ హోటల్‌కు రానివ్వడం లేదు. ఇక్కడలేని అస్పృశ్యత అక్కడ ఎక్కడ వచ్చింది ? ఒక హరిజనుడు షుర్ పంచ్‌గా తీర్చిదిద్దివానాడు. తప్పనిసరిగా గ్రామ అధిపత్యం అతని చేతులో పెట్టిన నాడు ఈ అసమానత తొలగి అతనూ నేనూ సంఘంలో మనుషులమే, నాకు ఈ గ్రామాన్ని పరిపాలించే బాధ్యత వుంది అనే సైతిక ప్రవృత్తి అతనిలో వస్తుంది, అతనిపట్ల ఆ గ్రామంలో సదభిప్రాయం ఏర్పడుతుంది తప్ప ఇంకో అభిప్రాయం కాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ యం. ఓంకార్ :—నూటికి పదాన్నలుగు గ్రామాలలో మాత్రమే అధికారంలోకి వస్తే బాగుంటుందా లేక నూటికి నూరు గ్రామాలలోనూ అధికారంలోకి వస్తే బాగుంటుందా ?

(శ్రీ సిహెచ్ శ్యామలరావు :—ఈ ప్రశ్నకు కూడా నేను సమాధానం చెబుతాను. ఇది మన సాంఘిక పరిస్థితిమీద ఆధారపడి వుంది. మనం ఎంత కాలం ఈ హరిజనుడ్ని తెర వెనుక పెడతాము ? చరిత్ర తాలూకు చీకటి కోణాల్లో అణచి పెడతాము. అనేది ఆలోచించాలి వారిపట్ల ప్రత్యేకమైన అభిమానంతో కాదు. ఇదంతా దయాదాక్షిణ్యాలమీద ఇస్తున్న రిజర్వేషన్ కాదు. రాజ్యాంగం నిర్దేశించింది ఇస్తున్నాము. మానవతా దృష్టితో ఆలోచించినా వారిని ఎంత కాలం వెనుకబడి వుంచుతాము? శతాబ్దాల తరబడి వెనుకబడివున్నారే ? 30 సంవత్సరాలలో అభివృద్ధి చెందని వారు ఎప్పటికి అభివృద్ధి చెందుతారని కొందరు. అడుగుతున్నారు కొన్ని శతాబ్దాలుగా కరుడు కట్టుకుపోయిన ఈ సమాజ వ్యవస్థ, జానిస వ్యవస్థ నుండి వాటి పైకి లాగి అభివృద్ధి చేయాలంటే 30 సంవత్సరాలుచాలదు, కనీసం 300 సంవత్సరాలైనా చాలదేమో, కొన్ని వేల సంవత్సరాల నుండి వెనుకబడివున్న వారిని అభివృద్ధిలోనికి తీసుకురావడానికి 30 సంవత్సరాలు చాలదు. రిజర్వేషన్స్ ముందు పది సంవత్సరాలు ఇచ్చారు, తరువాత 20 సంవత్సరాలు ఇచ్చారు, ఇప్పుడు 30 సంవత్సరాలు ఇచ్చారు అని అంటున్నారు, అది చాలదు, వారు అభివృద్ధి చెందేవరకూ ఇచ్చి తీరవలసిందే, కొన్ని గుణగాలు అన్ని సౌకర్యాలు, అన్ని సదుపాయాలు, అన్ని సంపదలు కొన్ని గ్రూపుల చేతుల్లో, కొన్ని కులాల చేతుల్లో కేంద్రీకృతమైన పరిస్థితిని రూపుమాపి, మార్చి 14 పర్సంటు, 4 పర్సంటు వారికి ఇచ్చినంత మాత్రాన వారు ఉన్నత స్థాయికి పెరగగల్గుతారా? పెరిగే అవకాశం లేదు, వారు చిరకాలంగా సనాతన తాలూకూ చాందస ఆచారాలకు బలైపోయిన ఈ సమాజంలో అట్టడుగున వున్నారు. ఈ సమాజపు రథ చక్రాల క్రింద నలిగిపోయారు. అనాదిగా వారి ఆశపోయి, ఆశయం పోయి, ఆదర్శంపోయి, ఆవేశంపోయి, కలలన్ని అట్టకట్టి. భూమికలన్నీ ప్రోగుపట్టి ఈ భూస్వామ్య వర్గాల తాలూకూ, ఈ ధనవంతుల వర్గాల తాలూకూ, ఈ ధనవంతుల వర్గాల తాలూకూ కోపాగ్ని జ్వాలలకు, వారివాద్దులకు, ఆశలకూ అంతులేని కోర్కెలకూ, అడ్డులేని చట్టాలకు, అన్యాయంగా, అక్రమంగా, అమాయకంగా బలి అయి స్వేచ్ఛ లేక, శక్తిలేక, భుక్తిలేక నిత్తెజమై, నిర్జీవమై నిరీశ్వర్యమైన స్థితిలో ఆ ధనవంతుల, ఆ భూస్వాముల దివ్య భవ్య హర్మ్యరాజాల ముందు దిష్టిబొమ్మలా నిలబడి ఎదురుగా కనిపించే వారి తాలూకూ దివ్యభవ్య హర్మ్య రాజాలను, ఆ సుందర నందనోద్యాన వనాలను; వారి సుఖ శాంతులతో, భోగభాగ్యాలతో, అష్టయిశ్వర్యాలతో, అమితానంద కందలిత హృదయారవిందులై స్వర్గవాహినీ సుధానంద వీచికల్లో తేలి, సోలి వాలిపోతుంటే ఆ ధనవంతులు. ఆ భూస్వాములు ఖాన, దాన ఖజానాలలో తరిస్తుంటే ఈ హరిజనుడు పాయిఖానా ప్రక్కన గడుపుతున్న పరిస్థితులు ఈ సమాజంలో ఎంతకాలం వుండాలని అడుగు

5-40 p m

తున్నాను. జైపాల్‌రెడ్డిగారూ, ఇది భూస్వామ్య కాదు బూర్జువా కపెత్వం కాదు, ఆవేదన. ఈ ఆవేదనను అర్థం చేసుకోవాలి. మా బాధను అర్థం చేసుకోండి. వారి చరిత్రను అర్థం చేసుకోండి. ఈ విదంగా అట్టడుగున పడిపోయిన ఆ బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఎన్ని రిజర్వేషన్స్ ఇస్తే అభివృద్ధి చెందుతారో ఆలోచించండి. దాని కోసం ఎందుకింత గోల చేస్తున్నారు ? మీరు ఆలోచనచేయండి. వారిని పైకి తీసుకురావడానికి ఇందిరా కాంగ్రెస్(ఐ) నాయకత్వములో చెన్నారెడ్డిగారి నాయకత్వములో వున్న ప్రభుత్వం ఆరోజు యిచ్చిన వాగ్దానాలకు తృణ ప్రాయంగా మాత్రమే చేయగలుగుతున్నదని చెబుతున్నాను గొప్పగా చెప్పడానికి కాదు. ఇంత తృణప్రాయంగా చేసినంతమాత్రాన హరిజనులను వుద్ధరిస్తుంది, గిరిజనులను వుద్ధరిస్తుంది తప్ప మిగతా కులాలన్నింటిని పతనం చేసింది నాశనం చేసింది అనే ఒక దురాలోచనను దేశములో సృష్టించడానికి యీ రోజు ప్రతిపక్షాలు కుట్ర పన్నాయి. ఇది వాస్తవం కాదు. ఈ ప్రభుత్వం అన్ని కులాలకు అన్ని తరగతులకు సమాన ప్రాతినిధ్యం యిస్తుందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం. ఓంకార్ :— హరిజనులను నాశనం చేయడానికే యిందిరా కాంగ్రెస్ చేస్తున్నది.

(చాలామంది గౌరవ సభ్యులు లేచి నిలబడిరి)

(ఇంటరప్షన్స్)

శ్రీ యం. వెంకయ్య నాయుడు:— బేక్ వర్డు క్లాసుకు చెందిన రాజారాం గారిని ముఖ్యమంత్రిగాకుండా చేసిండి మీరే. హరిజనులు వెనుకబడినవారు అని మాట్లాడుతున్నారా యీ రోజు. మీరు పెట్టుబడిదారులు కాదా?
What happened to the Backward class people?

Mr. Deputy Speaker:—Please resume your seats.

Sri S. Jaipal Reddy: Mr. Deputy Speaker, Sir..

(Interruptions)

Mr. Deputy Speaker:— Mr. Shyamala Rao will continue his speech.

(Interruptions)

Sri S. Jaipal Reddy:— I am clarifying the position on behalf of the opposition.

(Interruptions)

(చాలామంది సభ్యులు లేచిరి)

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :— సభకు, చైర్‌కు మర్యాద ఇవ్వకపోతే ఎలాగ? I am requesting all the Members to resume their seats.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— ఇక్కడ ప్రతిపక్షాలు - జనతా, కాంగ్రెస్, సి.పి.ఐ. పక్షాలు రిజర్వేషను పద్ధతిని హృదయపూర్వకంగా సమర్థించాయి. అంతే

గాకుండా బలహీన వర్గాలకు, స్త్రీలకు దీనిని ఎక్ స్టెండు చేయాలని కూడా చెప్పారు. కాని ఒక్క సి.పి ఎమ్. పార్టీవారు-శ్రీ సుందరయ్యగారు మాత్రం ఒక దృక్కోణం నుంచివారి అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. 14 శాతం గ్రామాలే కాకుండా 100 శాతం గ్రామాలలో హరిజనులకు వాయిస్ రావాలని ఆయన ఒక పథకాన్ని సూచించారు. ఈ భారత దేశంలో బీదల గురించి, హరిజనుల గురించి, తపించిన వాడు, పాటుపడిన వాడు వారికంటె ఎవరూ లేరు. అతని నిజాయితి విషయంలో శంకించడం చాలా అన్యాయమని మనవిచేస్తున్నాను.

(చాలామంది సభ్యులు లేచిరి)

5-50 p.m.

శ్రీ ఎమ్. భాగారెడ్డి:- ఇప్పుడు మనం పంచాయితీ బిల్లుమీద ఒక వర్షన్ కోసం మాట్లాడుతున్నాము. మేము అనని విషయాలు వారు అంటున్నారు. అందరూ వ్యతిరేకించారనే సమస్య లేదు. చాలామంది సచ్చిన విషయాలను మెచ్చుకున్నారు, సచ్చని విషయాలను క్రిటిసైజు చేసారు. కొన్ని సూచనలు కూడా ఇచ్చారు. మేము చెప్పిన విషయాలను అపోజిషన్‌లోని కొందరు చెబుతున్నారు. మేము ఓపికతో వింటున్నాము. అక్కడకూడా ఓపికతో వినాలి. అవకాశం వచ్చినప్పుడు క్రిటిసైజు చేయాలి. ఇటు సభ్యులు మాట్లాడుతున్నప్పుడు అవరోధజి కల్పించకూడదు.

(చాలామంది సభ్యులు లేచిరి)

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:- అభిప్రాయాలు వెలిబుచ్చుకొనడం, చర్చలలో పాల్గొనడం చాలాకాలంగా చేస్తున్నటువంటి పనే. అందులో విమర్శలు కూడా రావచ్చు. విమర్శలు చేస్తున్నాము. కాని బిల్లును బలపరిచే సందర్భంలో నేను శ్యామలరావుగారివిమర్శ గురించి ఏమీచెప్పడం లేదు. వారు చక్కగా మాట్లాడారు అయితే ప్రతి పక్షాలవారంతాఈవెనుకబడిన హరిజనులను అణచడానికి కుట్ర పన్నుతున్నారని అర్థం వచ్చేట్లు వారు చెప్పడంవల్ల ఒక విధమైన వైల్డ్ వేగ్ ఎలిగేషన్సుగావచ్చింది. జనరల్‌గా అన్ని ప్రతిపక్షాల గురించి చెప్పారు. ఫలానా వారు ఫలానా పాలసీ చెప్పారు, మేము దానిని అంగీకరించము, అది పొరపాటు అని ఖండించండి. మాకేమీ అభ్యంతరం లేదు. కాని జనరల్‌గా ప్రతిపక్షాల వారు హరిజన వర్గాలను అణచడానికి కుట్ర పన్నుతున్నారని చెప్పడం ఏమాత్రం వాస్తవం కాదు. ప్రతిపక్షాలకు అటువంటి ఉద్దేశం లేదు. ప్రతిపక్షాలు పెట్టే సవరణవల్ల ఫలితాలు వేరే ఉండవచ్చు. మీ అభిప్రాయాలు వేరు కావచ్చు, ఆ విధంగా సౌమ్యంగా విడదీసి విమర్శిస్తే మాకు అభ్యంతరం లేదు. కానీ జనరల్‌గా వైల్డ్ ఎలిగేషన్ వేడితే భావ్యం కాదు. మీరు ఎ ఉద్దేశ్యంతో ఈ చట్టాన్ని తెచ్చారో ఆ ఉద్దేశానికే విఘాతం కలుగుతుందని మనవిచేస్తున్నాను. పరస్పర అవగాహనతో వళను జరుతుకోవలని పరస్పర ఎలిగేషన్సుతో కాదని మాత్రం మనవిచేస్తున్నాను.

చాలామంది సభ్యులు లేచిరి

శ్రీ సిహెచ్. శ్యామలరావు:—నేను పరిత్యేకించి అన్ని పరితిపక్షాల గురించి చేసిన విమర్శ కాదు. వాస్తవంగా కొంతమంది, కొన్ని పరితిపక్షాలవారు రిజర్వేషన్లు ఉండాలని అంటూ మిగతా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారికి లేవని చెబుతూ విమర్శించారు అన్నాను. ఒక పరితిపక్షం అసలు ఖచ్చితంగా హరిజనులకు రిజర్వేషను అక్కరలేదని అన్నారని అన్నాను. వేరుచేయగా సి.పి.ఎమ్.అని, సుందరయ్య గారు అని చెప్పలేదు. అంత డిటెయిల్స్‌లోకి వెళ్ళడానికి టైము ఇవ్వరుకనుకనేను జనరల్‌గా మాట్లాడాను తప్ప ఈ బిల్లులో రిజర్వేషన్లను బలపరచిన పరితిపక్షాల వారూ ఉన్నారు. అందులో సి.పి.ఐ వారు కోటా రిజర్వేషన్లు బలపరిచారు. వారికి మా అభివందనలు తెలియజేస్తున్నాము. అలాగే రిజర్వేషన్లను మేరకు జనతావారు సపోర్టు చేసారు. అంతమేరకు వారిని అభినందిస్తున్నాము. బలహీన వర్గాలకు, వెనుకబడిన కులాలవారికి అవకాశం ఇవ్వలేదు అనే ఆరోపణకు నేను సమాధానం చెప్పాను. పరితిపక్షాలనారందరూ కలసి హరిజనులను అణచడానికి కుట్ర పన్నుతున్నారని నేను అనలేదు. కేవలం హరిజనులకు, గిరిజనులకు మాత్రమే పాతినిధ్యం ఇచ్చి మిగతా కులాల వారిని అణచివేయడానికి, నాశనం చేయడానికి పరియత్నం చేస్తున్నారేమో, కుట్ర పన్నుతున్నారేమో అని అన్నాను తప్ప హరిజనులను అణచిపెట్టడానికి పరితిపక్షాలవారు కుట్రపన్నుతున్నారని నేను చెప్పలేదు. ఈవిషయాన్ని శ్రీ రాజేశ్వర రావుగారు గమనించాలని కోరుతున్నాను, ఈ విషయానికి సంబంధించి మాఅభిపాయాలు మేము చెప్పాము. ఏవిధంగా చూసినా ఈ చట్టంఅలా సమర్థనీయమైనది. కాబట్టి ఈ చట్టం దేశంలో పరిస్తుతంఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకురాగలదనే నమ్మకం, విశ్వాసం మాకు ఉంది. అయితే ఈఅమెండుమెంట్సుతో దేశంలో లేక గ్రామీణ వ్యవస్థనుంచి జిల్లాస్థాయివరకు అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పడంలేదు. అమెండుమెంట్సు అంటే ఎప్పటికప్పుడు మనం మార్పులు చేసుకొని పోవడానికే కదా. ఈ రోజున దేశంలో ఉన్న పరిస్థితులను, ఈ రోజున దేశంలో వచ్చిన రాజకీయ పరిణామాల వల్ల బడుగు వర్గాలలో వచ్చిన చైతన్యమును దృష్టిలో ఉంచుకొని ఈ అమెండుమెంట్సు చేశాము. మారిన పరిస్థితులలో, పెరిగిన వనరుల దృష్ట్యా అనేక అమెండుమెంట్సు చేసుకొనడానికి ఈ పరిభుత్వం సిద్ధంగా ఉంది, పరితిపక్షాల వారు ఒక ఆరోపణ చేసారు. తొందరగా ఎన్నికలు జరపాలంటూ మరొకపక్క అశోక్ మెహతా కమిటీ సిఫార్సులను వచ్చేవరకు ఆగకూడదా—ఇంత తొందరగా ఎన్నికలు ఎందుకు జరపాలి అంటున్నారు. తొందరగా ఎన్నికలు జరపాలని వారే అంటున్నారు. ఎన్నికలు తొందరగా జరపడానికి చట్టం తీసుకొనివస్తే కంగారు ఎందుకు, ఆగకూడదా అని వారే అంటున్నారు. కాబట్టి ఈ విధమైనటువంటి విమర్శలు కేవలం పరితిపక్షాలు విమర్శకోసం విమర్శ కాకుండా సహృదయంతో దీనిలో ఉన్నటువంటి మంచిని తీసుకొని ఏమైన చెడు ఉంటే సూచించి మార్పులు చేసుకొనడానికి సహకరించాలని మనవిచేస్తున్నాను, ఇది ఒక జాతీయ సమస్యగా భావించి గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో మా చేయితో మీ చేయి కలిపి—

అందరం కలసి అభివృద్ధి పథంలో పురోగమించడానికి సహకరించవలసిందిగా కోరుతూ ఈ బిల్లును బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ పి. సుందరయ్య :— అధ్యక్షా, పాయింటాఫ్ పెర్సనల్ ఎక్స్‌ప్లనేషన్. 6-00 p.m.
నేను సభా వేదికలో లేకపోయినా శ్యామలరావుగారు చేసిన ఉపన్యాసము నేను విన్నాను. వారు చక్కగా వారి పాయింటాఫ్ వ్యూ చెప్పినారు సర్వే రిజర్వేషన్లను గురించి ప్రతిపక్షాలు లన్నీ కుట్ర చేశారా లేదా అనే సంగతి అది సరే. చేశారు అనవచ్చు, ఏదైనా కావచ్చు. (శ్రీ జైపాలరెడ్డిగారు నా పాయింటాఫ్ వ్యూని విమర్శిస్తూ మా పాయింట్ ఆఫ్ వ్యూ వారు చక్కగా చెప్పారు, మేము చెప్పేది వారు బాగా చెప్పారు. మేము, ప్రభుత్వం పెట్టిన పథకానికన్నా వేరే పథకం పెట్టారు. మార్క్సిస్టు పార్టీ తరపున సుందరయ్యగారు సూచించారు అని అన్నారు, అది వారు పెట్టిన రిజర్వేషన్లకి వ్యతిరేకం అయితే కావచ్చు. కాని శ్యామలరావుగారు లేకపోతే మరొకరు కాంగ్రెస్ కి చెందినటువంటి వారు ఒక కుట్ర హరిజనులకు వ్యతిరేకంగా బరుగుతోంది, మిగిలిన పార్టీలు కాకపోయిన ప్రతిపక్షంలో మార్క్సిస్టు పార్టీ చేసింది అని అభిప్రాయం వారికి రావచ్చు. ఆ అభిప్రాయంతో నేను ఏకీభవించను. దానిని పూర్తిగా వ్యతిరేకిస్తాను. వారికి ఆ మాట అనేదానికి హక్కు లేదని నేను అనను. అది సభాసాంప్రదాయమా కాదా అనేది కూడా నేను సవాలు చేయదలచుకోలేదు. అది స్పీకరుగారికి వదులుతాను. కాని అదే రీతిగా మేము కూడా గట్టిగా విమర్శించగలము. విమర్శిస్తున్నాము కూడా అయితే మా మార్క్సిస్టు పార్టీ చేసింది హరిజనులను అణచేదానికి కుట్ర అని శ్యామలరావుగారు అనుకుంటే నాకు ఏమీ అభ్యంతరం లేదు. అది ఎవరు రుజువు చేయవలసివుంటుందంటే....మీరు ఈ రోజు గట్టిగా మాట్లాడినా అది చరిత్ర, ప్రజలు నిర్ణయించవలసి వుంటుంది, ఆ రీతిగా మనం విమర్శించుకోవచ్చు. వారు ఒక్కొక్క పర్యాయం మమ్మల్ని మేము వారిని గట్టిగా విమర్శించుకోవచ్చు. వారి విమర్శలనుబట్టి మా విమర్శలనుబట్టి కాదు మన భవిష్యత్తు అంతా ఉండేది. We have to take it in our stride. కాబట్టి వారి విమర్శలనుబట్టి మన విమర్శలనుబట్టి కాదు మన భవిష్యత్తు అంతా వుండేది. ప్రొసెస్సు తెలియజేస్తూ అవతలి ప్రజ దానిని నిర్ణయించవలసి వుంటుంది. ఈ సందర్భంలో నా పార్టీ పేరు నా పేరు వచ్చింది; కాబట్టి నేను నా పెర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తున్నాను. వారు చేసుకోవచ్చు, నా మీద విమర్శ చేయవచ్చు. వుయ్ హావ్ టు టేకిట్ ఇన్ అవర్ స్ట్రైడ్ అనేది మాత్రం నేను చెప్పదలచుకున్నాను. ఈ సందర్భంలో జైపాలరెడ్డిగారు కొంతమందిని గురించి వారు చెప్పిన వాక్యాలకు నా కృతజ్ఞత చెబుతున్నాను. వారికి నా మీద అంత అభిప్రాయం ఉన్నందుకు చాల సంతోషం. కాని యితరులకు నా మీద లేకపోవచ్చు. అది కాము యిక్కడ మనం తెలుసుకోవలసింది. ప్రజలే తేల్చుకుంటారు. అందుచేత నా పెర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ యివ్వడం మంచిది అని నేను యిక్కడ లేచి చెప్పాను.

(శ్రీ సిహెచ్. శ్యామలరావు :—అధ్యక్షా. నేను పాలసీని విమర్శిస్తూ ఉపన్యాసము చెప్పాను. తప్పిస్తే నేను వ్యక్తులగురించి ఆలోచించ వలసి వచ్చినట్లయితే నాకు సుందరయ్యగారిమీద జైపాల్ రెడ్డిగారికంటే వెయ్యిరెట్లు పూజ్యభావం ఉంది. వారిమీద వ్యక్తిగతంగా పూజ్యభావమున్నది. పూజ్యనీయులుగానే నేను భావిస్తున్నాను గౌరవిస్తున్నానని మనవిచేస్తున్నాను. పార్టీ రిత్యా ఆవేశంలో విమర్శ చేసుకున్నాము తప్ప వారిని పూజ్యనీయులుగానే భావిస్తున్నాను

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు: —ఈ పంచాయితీ జిల్లా పరిషత్తు సవరణమీద చర్చలో ముందు నేను పాల్గొనాలని అనుకోలేదు. మా నాయకులు జైపాల్‌రెడ్డిగారు మా పార్టీ దృక్పథం, వినిపిస్తున్నటువంటి భావము స్పష్టంగా మీ ముందు పెట్టారు. ఇప్పుడు కూడా నేను శ్యామలరావుగారు ఇందాకమాట్లాడిన ధోరణి వ్యతిరేకంగా వారితోబాటు కనీసం నేనుకూడా అంతబాగా మాట్లాడలేకపోయినా ఇంకా చాలాఎమోషన్ క్రియేటుచేసేలా మాట్లాడగలను. కాని మాట్లాడదలచుకోలేదు. ఇప్పటికే చాలా ఆలస్యమైనదికనుక, నాకు ఇందాక చాలా ఉద్రేకం వచ్చింది. పరిణతి పక్షాలు విమర్శించాలి, విమర్శించే హక్కు ఉండాలి అనే వాళ్ళలో నేను ఒకడిని. గట్టిగా విమర్శిస్తున్నాను. విమర్శిస్తూపోతానుఎంతమందిఅడ్డం వచ్చినా. విమర్శించే హక్కు ఉండాలి. కాని విమర్శించేవారికి ఏదో విధంగా మమ్మల్ని-ఇందాక మేము రిజర్వేషన్ను విషయంలో హరిజనుల-దరని ఏదో అణగదొక్కడం కోసం ప్రయత్నం చేస్తున్నాము అనేటునంటి భావము దింట్లోవచ్చింది కాబట్టి-మొత్తం ప్రతిపక్షాలు అన్నీ కలిసి ఆన్నారు. లేక ఒక పార్టీ అన్నప్పటికి కూడా, లేక మార్క్సిస్టు పార్టీ ని వేరు చేసి ఆన్నప్పటికీ కూడా నేను ఒప్పుకునేవాడిని కాదు. ఎందుకంటే ఆ పోలసీని ఏవరూ కూడా వ్యతిరికించలేదు. ఆ భావాన్ని అర్థంచేసుకోకుండా మాట్లాడినందువల్ల మేము ఉద్రేక పడవలసి వచ్చింది తప్పితే లేపోతే సభకు అడ్డము రావాలని లేకపోతే వభను జరగనివ్వకూడదు అనేటువంటి ఉద్దేశం మాకు లేదు. గత 30 వంవత్సరాల పరిజల దుస్థితిని మెరుగు పడడంలో దేశంలో ఉన్న రాజకీయనాయకులు చాలా వైఫల్యము పొలదారు అన్న విషయం అందరికి తెలుసు. ఈనాడు హరిజనులకు 14 శాతము రిజర్వేషను ఇచ్చినంటకు అది అంతా పోతుంది అని మేము పరిపాదించిన 25 పర్సంటు బ్యాకువర్డు క్లాస్‌కి మహిళలకు 20 పర్సంటు ఇచ్చిన అంతలోనే మొత్తం ఈదుస్థితి తొలగిపోతుంనని కూడా మేము అనుకొనడం లేదు ఇవి అన్ని కూడ ఆ డైరక్షన్‌లో ఒకస్టేజ్ అనే ఉద్దేశంతో హరిజనులనుగిరిజనులను పైకితీసుకురావడం కోసం వారికి సమాజంలో సమానమైనటువంటి స్థానం కల్పించడానికి జరిగే ప్రయత్నాలతోబాటు ఈ మిగతా వెనుక బడిన వర్గాలకు కూడా మిగతా బలహీన వర్గాలకు కూడా, మిగతా బలహీన వర్గాలు అని పేర్కొన బడినటువంటి మహిళకు కూడా సమాన అవకాశాలు కల్పించాలని మాత్రమే మేము కోరుతున్నాము. అలా మేము కోరుతుంటే వారికన్న మోర్ ప్రోగ్రెసివ్‌గా మోర్ రేడికల్‌గా మేము ఒక అడుగు ముందుకు వేసి ఈవర్గాలకు కూడా రిజర్వేషను ఇచ్చి వారికి కూడా సరిఅయిన ప్రాతినిధ్యం కల్పించాలి.

మాత్రమే మా కోరిక. ఆ కోరిక మంచిది అనుకుంటారా దీంట్లో లాజిక్‌ని చూస్తారా ఇది సమాజ ప్రగతికి ఉపయోగపడుతుందని ఈ వర్గాలు పైకి వచ్చే దానికి కూడా అవకాశం కలుగుతుందని భావిస్తారా వారి ఒప్పుకుంటారు లేదా ఇది మంచిది కాదు, ఇంకా కొంత కాలం పాటు ఈ వర్గాలకు అవసరం అని వారు భావిస్తారా దానిని కూడా అంగీకరిస్తారు ప్రతి పక్షాలు ఏదో రిజర్వేషన్ పోలసీని వ్యతిరేకిస్తున్నారు అని అనడం...ఇందాక చెప్పాను హరిజనులు వగైరాలు పాయిఖానాల దగ్గర పడి ఉండవలసిన పరిస్థితిచ్చింది అని చెప్పడం జరిగింది. దీనికి ఈ దేశాన్ని పాలించే రాజకీయ నాయకులు అధికారాన్ని హస్తగతం చేసుకున్న వ్యక్తులు, వాళ్ళ యొక్క చేష్టలు వాళ్ళ యొక్క పరిపాలనా వ్యవస్థ మొత్తం దీనికి కారణం కాదా అని ఆలోచించవలసిందిగా నేను అందరికి మనవి చేస్తున్నాను. మీరు ఒక్కరూ చేశారని నేను ఎన్నో వైనో వేసి పెట్టి చూపించదలచుకోలేదు. మనం కాదా కారణం అలాంటప్పుడు తప్పు మన దగ్గర ఉన్నప్పుడు పొరబాటు మన దగ్గర ఉన్నప్పుడు మీరు ఏవో మార్పులు తీసుకువచ్చి ఆ మార్పులద్వారా తగ్గించాలి తప్ప మీరు మా మీద పడి మేము ఏదో ప్రతిపక్షాలవాళ్ళము మేము అడ్డము వచ్చాము అనే భావమూ కల్పించడం న్యాయసమ్మతమేనా? ఆలోచించవలసి దిగా మాత్రమే వారికి మనవి చేస్తున్నాను.

ఇక పోతే ప్రజాస్వామ్య పునరుద్ధరణలో మనం సమితి వరకు డైరక్టు ఎలక్షన్స్ కావాలి అంటున్నాము. ఈ డెమోక్రటిక్ ఎలిమెంటు ఇందులో చాల ఉంది అని చెప్పి మంత్రిగారు చెప్పారు. మంచిదే. నిజమే. మేము ఎప్రిషియేటు చేస్తున్నాము మంత్రిగారిని. కాని నిజంగా మోటివ్ వేరేఉందా-ఎందుకు మోటివ్స్ ఎటిబ్యూట్ చేయవలసి వచ్చింది అ లేటు సమితి వరకు పనికి వచ్చిన డెమోక్రటిక్ ఎలిమెంటు జిల్లా పరిషత్తులో ఎ దుకు పనికి రాదు అనేది మాత్రమే మా ప్రశ్న. బయట కూడా ప్రజల యొక్క అభిప్రాయం. కారణం ఏమిటంటే అన్ని స్థాయిలలోనూ డైరెక్టు ఎలక్షన్సు ఉండాలని తద్వారా ప్రజా ఆరోగ్యములో నిజంగా అభిమానం చూరగొన్న వ్యక్తులకు అవకాశాలు కల్పించండి. ఉదయం మంత్రిగారు చెప్పారు. వీరందరినీ కాశ్మీరుకో ఎక్కడికో తీసుకు వెళ్ళి-ఏదో ఊరుపేరు చెప్పారు నాకది గుర్తు లేదు కాని ఈ సర్పంచ్‌లను అందరిని అక్కడికి తీసుకు వెళ్ళి అది చూపాలి ఇది చూపాలి ఏదో చూపిస్తామని-మరి జిల్లా పరిషత్తు ఎలక్షన్సులో మిగతా గ్రామ పంచాయతీ ఎలక్షన్సులోనూ, సమితి ఎలక్షన్స్‌లోనూ ఉంటు దని మీరు అనుకుంటున్న పరిస్థితి ఇక్కడ ఉండదా? గెలిచిన వ్యక్తులను మభ్యపెట్టి వాళ్ళకు కూడా డబ్బు ఆశ చూపించి వారిలో ఏ బలహీనతలుఉంటాయో వాటికి వారిని లొంగదీసి వారు లొంగుతారని నేను అనడంలేదు మీరు అన్నారు కాబట్టి అక్కడ బలహీనతలకు లోబడతారు అని అన్నారు కాబట్టి జిల్లా పరిషత్తు ఎలక్షన్స్‌లో మరి అదే ప్రశ్న ఉత్పన్నం కాదా? అందుకని ప్రజా స్వామ్యం పట్ల సంపూర్ణమైన అవకాశం ఉందని మీరు రుజువు పరచ దలచుకంటే జిల్లా పరిషత్తుకి కూడా ప్రత్యక్ష ఎన్నికలు పెట్టండి మేము కూడా అభినందిస్తాము. మేము కూడా సంతోషిస్తాము మేము కూడా కన్‌గ్రాట్యులేట్ చేస్తాము. మీకన్నా ఒక అడుగు ఎప్పుడూ కూడా ముందే

ఉంటాముగాని, ప్రజా స్వామ్య సూత్రాలను రక్షించడమే మా కర్తవ్యం గాని పర్మిజా స్వామ్య బతుణ చేయాలి ప్రజల యొక్క హక్కు త్రొక్కి వేయాలి అనే అభిప్రాయం ఏనాడు అయినా పొరబాటున కూడా కలలో కూడా, గ్రహపాటున కూడా మా పార్టీకి గాని ఈ నాడు ఇక్కడ ఉన్నటువంటి ప్రతిపక్షాలకు గాని అలాంటి పరిస్థితికి వస్తారని నేను అనుకోవడం లేదు. ఇప్పుడు ఇక్కడ శ్యామల రావుగారు చాల హీటు పుట్టించారు. అందుకని నేను మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే—Let the Minister take the challenge and prove that it is more progressive and more radical than the Janata Party or the Opposition Party. Let him order for direct elections for Zilla Pasishads ఆ విధమైనటువంటి ఎమెండు మెంటు తీసుకురమ్మనండి. మేము అంగీకరిస్తాము. 14 పర్సంటు హరిజనులు రిజర్వేషన్‌తోబాటు, మూకన్న మోర్ ప్రోగ్రెసివ్‌గా మోర్ రాడికల్‌గా, ఈ మిగతా వర్గాలకు మహిళలకు బ్యాక్‌వర్డు క్లాసెస్‌కి, అప్పుడు మేము ఏక్సెప్టు చేస్తాము వారు కూడా రేడికల్సే; వారికి కూడా నిజంగా బలహీన వర్గా పట్ల, పేద వర్గాలపట్ల నిజమైన అభిమానం ఉంది కేవలం మాటలలో చెప్పడమే కాదు నిజంగా చేతల్లో కూడా చేసి చూపుతున్నారు అనే అభిప్రాయం మాకే కాకుండా యావత్తు ప్రజానీకానికి వస్తుందని మొన్న పొరబాటున గెల్చిన మీ గెలపుని గట్టిగా నిలబెట్టడానికి కూడా అవకాశం దొరుకుతుంది.

(ఇంటరప్షన్స్)

ప్రజలు పొరపాటు చేయడం సహజం. ఒకసారి నన్ను గెలిపిస్తారు. మరొకసారి నేను సక్రమంగా చేయకపోతే ఓడిస్తారు. నేను మంచివాన్ని అనుకున్నప్పుడు మళ్ళీ గెలిపిస్తారు. నా ఉద్దేశ్యంలో మాత్రం నేను గెలవడం మంచి ని నేను అనుకుంటున్నాను. నా పర్మిత్యర్థి ఓడిపోవడం కూడా అతని పొరపాటువల్లనే ఓడిపోయాడని నేను భావిస్తున్నాను అలాంటప్పుడు మీరు పొగ్రెసివ్‌గా, రాడికల్‌గా ఉండే మంచి పనులు చేసి, ఈ డెమోక్రాటిక్ ఎలిమెంట్‌ను ఇంకా ఎక్కువగా ఈ వ్యవస్థలో చొప్పించి అప్పుడు మమ్మల్ని చాలెంజి చేయండి. అప్పుడు మీరు మా సవాలు ఎదుర్కోవాలి. తప్పితే ఏదో మీరు ఈ రోజు ఏమీ చేయకుండా మొదట్లోనే అధికారంలోకివచ్చి ఎన్నో రోజులు కాకుండానే మేము ఏదో చేస్తుంటే మీరు అడ్డం వస్తున్నారు అనే భావం కల్పించడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. అందువల్ల ప్రజాసామ్య పరిరక్షణకోసం ఈ ప్రజాసామ్య ఎలిమెంటును దీంట్లో బాగా రప్పించడంకోసం జిల్లాపరిషత్తు ఎన్నికలు కూడా పర్మిత్యక్షంగా జరపాలని, గ్రామ సర్పంచ్‌లు ఎవరయితే పర్మిత్యక్ష ఎన్నికల ద్వారా వస్తారో వారికి సమితిలో ఓటింగులో పాల్గొనే అవకాశం కల్పించాలని వారు పొరబాటు చేస్తే వారిని దించేసే మార్గాన్ని కూడా ఈ బిల్లులలో చొప్పించాలని మంత్రిగారికి మనవి చేస్తూ అలాంటి మార్గంలో ముందరకు వెళ్ళినప్పుడు మా ప్రతిపక్షాల సహకారం ఉంటుందని మనవిచేస్తున్నాను.

6-10 p. m.

(శ్రీ హెచ్. సత్యనారాయణ(ఆదోని):—పొరపాటున గెలిచారు అనడం అన్ పార్లమెంటరీ అవుతుంది. కనుక దానిని ఎక్స్‌పంజ్ చేయమనికోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—అది అన్‌పార్లమెంటరీకాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. టి. ఎల్. ఎస్. చౌదరి (అనంతపురం):—అధ్యక్షా. పంచాయతీ రాజ్ మంత్రిగారు సమగ్రంగా ఆచరణాత్మకమైన, విప్లవాత్మకమైన మార్పులతో చేసిన చట్ట సవరణను సమర్థిస్తూ కొన్ని సవాళ్ళు, పరిణామాలు వచ్చే పరిస్థితిలో ఈ చర్చకు అవకాశం కల్పించిన సభ్యులయొక్క ఆవేశం. ఆవేదన అర్థంచేసుకోడానికి పరియత్నిస్తూ నా అభిప్రాయాలు కొన్ని తెలుపడానికి పూనుకుంటున్నారు. ఉదయం ప్రతిపక్ష ఉపనాయకులు జైపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చట్ట సవరణ తలా తోక లేనిది అన్నారు. మరి ఏ తలా తోక వున్న పంచాయితీరాజ్ వ్యవస్థలో వారు ఈ వైపున కూర్చున్నారో వారే చెప్పాలి. అలాగే జిల్లా పరిషత్తులకు ప్రత్యక్ష ఎన్నికలు జరపండి మేము సవాలు విసురుతున్నాము అని కూడా అన్నారు. మాది సవాళ్లకు వెనక్కుపోయే పార్టీ గానీ ప్రభుత్వం గానీ కాదుగానీ ప్రతిపక్షాలు సవాళ్లు విసిరినారు కాబట్టి మేము ముందుకు వస్తామని కయ్యానికి కాలుదువ్వే తత్వం మాత్రం మాది కాదని, ఒక వేళ మీకు సవాలుచేసే హక్కు ఎంత ఉందో అంతకన్నా ఎక్కువ హక్కే మాకు ఉందని స్పష్టం చేస్తున్నాను. మీరు కేంద్ర స్థాయిలో ఈరోజు ఈదేశ సారథ్యాన్ని నిర్వహిస్తున్నప్పుడు అత్యంత ప్రధానము, కీలకమూ అయినపదవులు, అధ్యక్షులు ప్రధానమంత్రి, ఈ రెండుపదవులకు కూడా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించినతరువాతనే మేము మి సవాలుకు సిద్ధంగా ఉంటామని. మీరు ఆవిధంగా నిర్వహిస్తారా అని ప్రతిసవాలు చేస్తున్నాను. అందుకు మీరు సంసిద్ధత వ్యక్తపరిస్తే మీరు ప్రజాసామ్యవాదులే, లేదంటే ప్రజాస్వామ్యవాములు కాదని ఒప్పుకున్నట్లు అవుతుంది ప్రజలముందు అవేశ కావేషాలకు లోనుకాకుండా అర్థం చేసుకోవాలని ఆదిలోనే అర్థించాను. ఎందుకంటే ఉదయం జైపాల్ రెడ్డిగారు మాట్లాడుతూ ఇంకోమాట అన్నారు. మీకు బ్రూట్ మెజారిటీ ఉంది అన్నారు. మాకు ఉన్నది బెనవలెంట్ మెజారిటీ అని మీరే గుర్తించి ఆ స్థానంలో కూర్చున్నారు. మీది రూడ్ మైనారిటీ అని ప్రతిక్షణం గుర్తు చేస్తున్నారు. ఇక ప్రజాసామ్యం ప్రజాస్వామ్యం అంటున్నాము. ఎవరిది ప్రజాస్వామ్య పక్షమో. ఎవరిది ప్రజాస్వామ్య వ్యతిరేక పక్షమో మొన్న ప్రజలు తీర్పు ఇచ్చారు. మీరు 9 రాష్ట్రాలలో శాసనసభలను రద్దు చేసినప్పుడు కూడా దేశం అంతా అల్లకల్లోలితం అయింది. ఈరోజు మీ అసమర్థమైన పరిపాలన, ఒక దారితెన్నూ లేని పరిపాలన ప్రజలలో ఎంతో ఏహ్యభావాన్ని సృష్టించింది, ప్రజలే చెబుతారు. ఈరోజు మీకు నిజంగా సవాలు ఎదుర్కొనే శక్తి సామర్థ్యం ఉంటే. ప్రజాసామ్యం మీద నమ్మకం ఉంటే కేంద్రప్రభుత్వం గద్దెదిగి మధ్యంతర ఎన్నికలకు రండి, ఏ పార్టీకి ప్రజలలో విశ్వాసం ఉన్నదీ, ఏ పార్టీకి ప్రజల అండదండలు ఉన్నదీ; ఎవరు ప్రజాస్వామ్యవాదులో నిరూపిస్తాము.

ంటగప్ష న్సు—చాలా మంది సభ్యులు ఒకేసారి లేచి మాట్లాడటం మొదలు పెట్టారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఇలా అందరూ కూడా ఒకేసారి లేచి మాట్లాడడానికి నేను అనుమతించను. నా అనుమతి లేకుండా అలా మాట్లాడితే అదంతా ఎక్స్‌పంజ్ అవుతుంది.

శ్రీ బి.టి.ఎల్ ఎన్. చౌదరి:—నేను సవాలుకు సవాలు అన్నాను కానీ అంశాన్ని అతిక్రమించడం లేదు. ప్రతిపక్షాలు ఏ సవాలు అయినా ప్రజాస్వామ్య పద్ధతిలో వచ్చేటీరులో మేము ఎప్పుడు సిద్ధంగానేఉన్నామని ప్రకటిస్తూ, ప్రజలపైన మాకు విశ్వాసం ఉందికాబట్టి ఈవిధంగా అనేధైర్యం మాకు వచ్చిందని మనవిచేస్తున్నాను అనాదిగా ఒక బూజుపట్టిన చట్టాన్ని కాస్త విప్లవాత్మకమైనటువంటి పద్ధతిలో అట్టడుగున పడిపోయిన వారికి దగ్గరగా పోయే పరిస్థితిలో ఒక చట్టానికి మార్పుతేవాలనే ఒక మౌళికమంత్రాన్ని గుర్తించేట్లు ఒక సవరణ ఈ సభముందుకు తెస్తేదానికి ఇన్నిసవాళ్ళు ప్రతిసవాళ్ళు ఏలాలా? ప్రజాస్వామ్యంమీద నమ్మకంఉన్న ప్రతిపక్షం ఇప్పుడు ఒకమార్గాన్ని చూపాము. ఇదేఅంతమధ్యేయంఅనికాదు. మార్గంలో పోతే ధేయం కనబడుతుందనే నమ్మకం పక్షాలకు ఉంది. మాకు ఉంది. దానినే మీనుంచూడా వ్యక్తపరుస్తున్నారు గానీ అచరణలో పరిణితిచూపించవలసిన అవసరం లేదని మరొకసారి జ్ఞాపికి తెస్తున్నాను. ఈ చట్టంయొక్క ధ్యేయం గ్రామాలలో ఉన్న అందరిప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని చేస్తున్నది తప్ప ఏ ఒక్క మార్గానికో, లేక కులపార్టీ వర్గం మీద నడిచే వ్యవస్థకో పరిమిత కాదు. అన్ని వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని ఈ చట్టానికి సవరణలు తేవడంజరిగింది. ఇదే దాని సమగ్రమైన రూపంకాదు. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నో మార్పులు వస్తూ ఉంటాయి. ఇప్పటికి ఇది విప్లవాత్మకమైన పరిణామం. రాబోవు కాలంలో ప్రజలకు అత్యంత సన్నిహితంగా ఉండే పార్టీ మాది కాబట్టి ఎంత విప్లవాత్మకమైన మార్పులు తేవాలో చట్టరీత్యా అమలుచేస్తాము కార్యక్రమాలుకూడా చేపడతాము. ఆ విషయం ప్రజలకు తెలుసు. మీకు తెలుసు; తెలిసినా బయట పెట్టలేని దుర్బలులు కారని నిరూపించుకోవలసిందని మిమ్మల్ని అర్థిస్తూ, ఈ చట్టాన్ని సంపూర్తిగా సమర్థిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జి. వి. రత్నయ్య (మంగళగిరి) :—అధ్యక్షా. చాలాసరదాగాను ఉంది సంతోషంగానూ ఉంది. అయితే వాద ప్రతివాదనలు చేసుకోవచ్చునుగాని అన్ పార్లమెంటరీగా ఆవేశ కావేశాలకు మనం లోనైతే నాగరికత లక్షణాలు మనకు తక్కువ ఉన్నాయని ప్రజలు అనుకుంటారు. ఒకటి మాత్రం మనం అందరం గుర్తించాలి. మనం మాట్లాడేప్పుడు కొన్నిసూచనలు చేయవచ్చు. రాజకీయంగా రెచ్చగొట్టే విధంగా ఈ పక్షంనుంచి ఆ పక్షంగాని. ఆ పక్షంనుంచి ఈ పక్షంగాని మాట్లాడడంకొంచెంతగ్గించుకోవాలి. లేకపోతేచాలా కష్టం. పంచాయితీరాజ్ శాఖామాత్యులు పరిషత్ పెట్టిన బిల్లుమీద చాలామంది మాట్లాడిన తరువాత నేను కూడా సమితి పరిసిడెంటుగా కొన్ని సంవత్సరాలు చేయడం జరిగింది కనుక.

నాఅనుభవాలు మాత్రం సూచనాప్రాయంగా చెబుతాను నా అభిప్రాయాలు వారు అమోదించాలని కాదు. అయితే అందులో వాస్తవ దృష్టితో చూడమని మంత్రిగారిని కోరుకుంటున్నాను. గ్రామాలను చాలా మంచిస్థితిలో ఉంచాలని, 6-20 p.m.
గ్రామీణ వ్యవస్థ పెంచాల , మంచి ఔన్నత్య స్థితికి తీసుకువెళ్ళాలి అనేది ప్రధానమైన లక్ష్యం అట్టడుగున ఉన్నవారు గ్రామాలలో ఉన్నారు, వారికికొన్ని రిజర్వేషన్లు కల్పించడంలో నా అభ్యంతరం లేదు. కాని ఒకటిమాత్రం నేను మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. అది ఏమిటంటే నాకు తెలిసినంతవరకు గ్రామాల్లో చాలా కక్షలు పర్వడ్డాయి అంటే, యిటీవల కాలంలో పార్లమెంటు ఎలక్షనులు ఒక దఫా, ఎసెంబ్లీ ఎన్నికలు ఒక దఫా జరిగి వాటికి ఓటు చేసినతరువాత ప్రజలు అన్నీ మరచిపోయి వాళ్ళు తెలిసినంతవరకు ఐక్యంగానే ఉంటున్నారు. రాజకీయాల కక్ష భావం వారిలో కనబడుతోందని నేను అనుకోను. పంచాయతీ సమితులు రాకపూర్వం బి.డి.వోల ఆఫీసులుగా, ఎక్స్‌టెన్షన్ కమిటీలుగా ఉన్నంత కాలం గ్రామాల నుండి సర్పంచ్‌లు అక్కడికి వెళ్ళినప్పుడు వారు తమ గ్రామాలకు బావి కావాలని, అడగడమో, రోడ్డు కావాలని అడగడమో లైబ్రరీ కావాలనిఅడగడమో అనే సత్ సంకల్పము వారిలో ఉండేది. ఇక పంచాయతీ సమితులుగా వీటిని మార్చిన తరువాత కాపు వారికి సమితి కావాలి. కమ్మవారు ప్రెసిడెంటు కావాలి లేక రెడ్డిగారు కావాలి, లేకపోతే యీ వర్గం వారు, ఆ వర్గం వారు అనడం ప్రారంభమైంది నేను కూడా నిన్న మొన్నటిదాకా కాంగ్రెసులోనే ఉన్నాను. స్నేహితులు అనుకుంటున్న వాస్తవము ఏమిటంటే రాజకీయ పార్టీలకు యీ వేళ ప్రజాస్వామ్యం ఉన్నా లేకపోయినా యీ పంచాయతీ సమితులలో ఉన్నటువంటి రాజకీయ కక్షలు ప్రభుత్వానికి అండగా ఉన్నాయి అనేటటువంటిది యిటీవలి కాలంలో చాలా మంది అనేటటువంటి మాట సరే అది కొంతకాలం వుండవచ్చు. మరికొంత కాలం తరువాత ఉండకపోవచ్చు కాని వాస్తవం గురించి మనం వాటిని ఆలోచించాలని నేను వారికి మనవిచేస్తున్నాను మైనారిటీస్‌కు, స్త్రీలకు రిజర్వేషన్లు కావాలి అన్నారు. కొంత రిజర్వేషను పెడితే ఇంకాస్త రిజర్వేషను కావాలని అడగడం సహజం. ఇంకొక ముఖ్యమైన సూచన నేను చేస్తున్నాను. ఈమధ్య కాలంలో ఎలక్షన్ పైములో కిడ్‌నేపింగులు జరుగుతున్నాయి. మా మంగళగిరి పంచాయతీ సమితి ఎలక్షన్ పైములో నలుగురైదుగురిని తీసుకు పోయి నల్గొండలో పెట్టారు. ఇంకా ఎక్కడో ఎలక్షనయితే అక్కడ వారిని తీసుకుపోయి నిజామాబాద్‌లో పెట్టారు. ఆ ఎలక్షన్ పైములు తీసుకువచ్చి ప్రజంట్ చేసేవారు ఈ పరిస్థితులు జరగుతున్నాయని ఆలోచించే మంత్రిగారు యిది పెట్టినట్టున్నారు. అయితే మీరు పెట్టే దానిలో ఒక పెద్ద ప్రమాదం ఉన్నది. ఈ సమితి అధ్యక్షుని సరాసరి ఎన్నుకోవాలన్నారు. బహుశా మరి ఎలక్షన్ అయితే కొంత ఖర్చు అటూ యిటూ యెంత పెట్టినా లెక్కలు అన్నీ వేసి చూపెడుతున్నారు. ఇప్పుడు యీ ఎలక్షన్లవల్ల ఒక్కొక్క సమితిలో

యెంత ఖర్చవుతుందో మీరు ఆలోచించండి. కొన్ని కోట్ల రూపాయలు తగలబడి పోతాయని నేను మనవిచేస్తున్నాను. ఇది వాస్తవంగా మనము పంచాయతీ సమితి అధ్యక్షులుగా లేక గ్రామ సర్పంచులుగా అంతో ఇంతో సర్వీసు చేయాలనే మోటివ్‌తోటి బిల్లును ఆలోచించాలని నేను వారికి మనవి చేస్తున్నాను. ఇది ఆలోచించకపోతే ఈ ఎర్పడినటువంటి కక్షలు గ్రామాల్లో సర్పంచ్, తరువాత సమితికి కేపర్ చేయాలని శాశ్వతంగా 5 సంవత్సరములు, 10 సంవత్సరములు, 15 సంవత్సరములు ఇంకా కొంత మంది 20 సంవత్సరములు కూడా ఉంటూ, ఇటువారు అటుపోరు, అటువారు ఇటుపోరు, ఈ పద్ధతులలో కక్షలు ఏర్పడేటువంటి ప్రమాదం ఉంది. దానికి నాకు తెలిసినంత వరకు చాలా వరకు వీటిని ఎడ్వయిజరీ కమిటీలుగా, డెవలప్‌మెంటు కమిటీలుగా ఉండేలా ఆలోచించి గ్రామాలను అభివృద్ధిచేసే పద్ధతిలో ఆలోచించాలని నేను వారికి మనవి చేస్తున్నాను. ఇది చేయకుండా, పోటాపోటీలుగా మన గ్రామీణ వ్యవస్థలో ఎలక్షన్లు నిర్వహించినట్లయితే గ్రామీణాభివృద్ధి జరగదు. జరగడం కల్ల. అది జరగదని నేను మనవి చేస్తున్నాను. ఇంకొకటి, విసుర్లు ప్రతి విసుర్లు మనము చేసుకుంటూ ఉన్న వాస్తవం ఒకటి ఉంది. హరిజనులు వారిని వారే అభివృద్ధి చేసుకోవాలంటే, మన రాజ్యాంగంలో 30 సంవత్సరాల తరువాత ఒక దఫా అగ్రకులాలవారు, మరొక దఫా హరిజనులు ప్రధానమంత్రి కావాలని, ఆలాగే ఒక దఫా అగ్రకులాలవారు ముఖ్యమంత్రి అయితే మరొకదఫా హరిజనులు ముఖ్యమంత్రి కావాలని చెప్పి మనము రాజ్యాంగములో మార్పు తీసుకువచ్చి అట్లాగ వారిని వారు అభివృద్ధి చేసుకొనే విధంగా రాజ్యాంగములో అవకాశం ఇస్తే ఎవరికీ ఏమి అభ్యంతరంలేదు. మరి ఇందులో ఇలాంటి వాస్తవాలను ఆలోచించకుండా, కొన్ని రిజర్వేషను ఇచ్చి మనము హరిజనులను ఉద్ధరిద్దామన్న వాస్తవం కాదు. తప్పకుండా పెట్టండి. ఏమీ అభ్యంతరంలేదు. కానీ గ్రామీణ అభివృద్ధికి పంచాయతీ సమితులకు మనము బడ్జెటును, కావలసిన సదుపాయాలతోటి గ్రామీణ వ్యవస్థలో కక్షలు, కార్పణ్యాలు లేకుండా అందరూ అన్ని పార్టీలు, అన్ని కులాలవారు కలసి ఉండడానికి కావలసిన సామరస్యం తెచ్చే దోరణిలో బిల్లును వీలయినంతవరకు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. సభ్యులు చేసే సూచనలు మంత్రిగారు ముఖ్యంగా అలోచించాలి. గ్రామాలలో ఇదిచాలా కంటకంగా ఉంది. ఎలక్షన్లవల్ల ఏర్పడేటువంటి కక్ష భావం పెంచే పరిస్థితులు గ్రామాలలో కానవస్తున్నాయి. ఈ పరిస్థితులు మన పంచాయితీ ఎన్నికలకు దోహదం కాకూడదని, ఇది ముఖ్యంగా ఆలోచించాలని మనవి చేస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ యన్. వెంకటరత్నం నాయుడు (రాపూర్):—అధ్యక్షా, గత నాలుగయిదు సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆశించినటువంటి పంచాయితీరాజ్ బిల్లు మనముందు ఈ రోజు చర్చనీయాంశముగా ఉంది. ఈ పంచాయితీలకు, పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు ఒక సవరణచట్టం తేవాలని వెంగళరావుగారి ప్రభుత్వమే గాక అంత క్రితం ప్రభుత్వంకూడా ఆలోచనలో ఉన్నదని మనకందరకు తెలుసు. నరసింహం కమిటీ, వెంగళరావు కమిటీ-ఈ

కమిటీలు అన్నీకూడ దీని మీద చాలా సుదీర్ఘంగా ఆలోచనలుచేసి వారి సిఫార్సు లను చేయడం జరిగింది. ఆ కమిటీల రిపోర్టులు దృష్టిలో పెట్టుకొని, ఈ ప్రభుత్వం మరికొన్ని కమిటీలనువేసి వాటినన్నిటిని సమన్వయపరచి ఒక సమగ్ర మైనటువంటి బిల్లును తేవడానికి చక్కని ప్రయత్నం చేసింది. దాని పరిణామమే ఈనాడు మనముందు బిల్లు రూపంగా తయారై ఉందని అనడం సిస్సందేహం. ముఖ్యముగా, ఈ బిల్లులోని ప్రధానమైన అంశం పరోక్ష ఎన్నికలు, ఈ పరోక్ష ఎన్నికలు గ్రామస్థాయి నుండి. సమితి స్థాయివరకు, పంచాయితీ స్థాయి నుండి, పంచాయితీ సమితి స్థాయి వరకు జరపడం ఉచితంగా ఉంటుందని భావించడం జరిగింది. దీనిలో జిల్లాపరిషత్తులకు పరోక్ష ఎన్నికలు ఎందుకు జరపడంలేదని ప్రతిపక్షాలవారు అంటున్నారు. ప్రభుత్వ పక్ష సభ్యులు కూడా కొంతమంది వారి వ్యక్తిగత అభిప్రాయం వెలిబుచ్చారు. అయితే జిల్లాపరిషత్తు స్థాయిలో పరోక్ష ఎన్నికలు పెట్టాలి అంటే ఆదిచాలా పెద్ద కాన్‌స్టిట్యూయన్సీ అవుతుంది. ఒక పార్లమెంటు నియోజకవర్గం కన్నా పెద్దది అవుతుంది. ఇక్కడ సభ్యులు గ్రామస్థాయిలో ఎన్నుకోబడినటువంటి పంచాయితీ ప్రెసిడెంట్లకు సమితులలో ఎటువంటి వాయిస్ లేకుండా పోతుందని సర్వేసర్వత్రా వినపడుతోంది. ఒక నిరాశ, నిస్పృహ కనబడుతోంది. అయితే దీనిని మనము ఇంకొక విధంగా మలచుకొనేటటువంటి అవకాశం ఉంది. దానిని గురించి ఆలోచించాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సమితి స్థాయిలో మనం కౌన్సిలర్స్‌ను ఎన్నుకొని తరువాత పంచాయితీ సమితి ప్రెసిడెంటును కూడా ప్రత్యక్ష ఎన్నికలద్వారా ఎన్నుకొనిన తరువాత వీరికి అక్కడ ఏమాత్రం చలామణి లేకుండా పోతుంది. మేము గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు చెప్పుకొనే దానికి దిక్కులేకుండా పోతుంది, మేము ఎవరిముందు ఎట్లా చెప్పుకోవాలి అనే ఆదుర్దా వారికి లేకుండా చేయాలంటే కనీసం మూడు మాసాలకు ఒకేసారి ఎటూ గ్రామస్థాయిలో సర్వజన సభ జరిపేదానికి అనుకూలం కల్పిస్తున్నామో, కేవలం పంచాయతీ సమావేశాలే కాకుండా గ్రామ సమావేశాలు ఏర్పాటుచేసేదానికి ఎట్లా వీలు కల్పిస్తున్నామో ఆ మాదిరిగానే ఒక సర్వ సభ సమావేశం పంచాయితీ సర్పంచ్‌లకు కల్పిస్తే వారికి ఎలాంటి అవకాశాలు, హక్కులు లేకపోయినా కనీసం వారి విన్నపాలు విని వారికి కావలసిన సదుపాయాలు ప్రభుత్వపరంగా ఏమి వస్తున్నాయో తెలియ జేసేటందుకు అవకాశం కల్పించాలని నేను సూచన ప్రాయంగా చెబుతున్నాను. ఇకపోతే ఎన్నికల విధానములో కూడా ఇంత పెద్దమార్పు తెచ్చిన తరువాత ఇది విప్లవాత్మకమైన మార్పుని ప్రభుత్వ పక్ష సభ్యులు చెప్పడంలో అది ఏమీ అతిశయోక్తికాదు. నేను చెబుతున్నాను. 1959 వ సంవత్సరములో అధికార వికేంద్రీకరణ పేరుతో పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పడినప్పుడు అనేకమంది రాజకీయ విజ్ఞత ఉన్న పెద్దలు. మేధావులు ఒక విధంగా చెప్పినారు. దీనిని ప్రత్యేకంగా వారి చేతిలో పెట్టుకునే దానికి వారి గుప్పెటలో పెట్టుకొనే దానికి గ్రామస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పెద్దలకు దూరం, అంతరం, అంతరాంతరాలు పెరుగుతున్నాయనిచెప్పి అందుకు ఈ అధికార వికేంద్రీకరణ పేరుతో

కేంద్ర ప్రభుత్వంవారు గ్రామస్థాయి నుండి ఏజంట్లను ఏర్పాటు చేసుకుంటున్నారు అనేమాట ఆ రోజుల్లో వచ్చింది. అయినా యిప్పుడు ఆది కాదు పాఠ్యి. ఈ పరోక్షపు ఎన్నికలలో యిటువంటి దానికి అవకాశం వున్నది. ప్రత్యక్ష ఎన్నికలలో దానికి అవకాశం లేకుండా పోతుంది ఈ ప్రభుత్వం ఈ సవాల్‌ను ఎదుర్కొంటుందనే దానిలో సందేహం లేదు. ప్రజాస్వామ్యం వైపు పురోగమిస్తున్నాము. అధికార వికేంద్రీకరణ వైపు పురోగమిస్తున్నాము. అనేదానికి చక్కటి నిదర్శనం. సమితులలో ప్రత్యక్ష ఎన్నికలు ప్రవేశపెట్టడం జరిగింది. జిల్లా పరిషత్ స్థాయిలో ఎందుకు పెట్టలేదని వివరించారు. ప్రతిపక్షం గాని, ప్రభుత్వం పక్షంగాని అత్యధిక సంఖ్యలో సభ్యులను ఉద్దేశ్యంగా వున్నది. రాజకీయంగా తీసుకొని మన పార్టీ చిహ్నాలు ఎందుకు యివ్వకూడదని వున్నది. అది యిచ్చినట్లయితే వేచి పోతుంది కౌన్సిలర్స్‌కు అక్కర లేదు. కౌన్సిలర్స్ స్థాయిలో, పంచాయితి సమితి అధ్యక్షుల స్థాయిని జిల్లా పరిషత్ అధ్యక్షుల స్థాయిలో పెట్టవచ్చు సమితి ప్రెసిడెంట్సు ఏ పార్టికి సంబంధించి ఉంటే ఆ పార్టీ వారు జిల్లా పరిషత్ లో వస్తారు. ఇది ప్రత్యక్ష ఎన్నిక అయినా, పరోక్ష ఎన్నిక అపాయా మరొక ఫలితాలు వస్తాయని ఊహించవలసిన అవసరం లేదు.

6-30 p.m.

(శ్రీ ఎస్. పి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు):— అధ్యక్షా, ఈ పంచాయతీ సమితి జిల్లా పరిషత్ ఎమెండ్‌మెంట్ బిల్లు ప్రవేశపెట్టారు. నరసింహం కమిటి, వెంగళరావు కమిటి, అశోక మెహతా కమిటి వున్నది. ఇంత త్వరగా ఎందుకు పెట్టారు? ఆ కమిటి రిపోర్ట్ వచ్చేంతవరకు ఆగకూడదా అని అంటున్నారు రాడికల్ చేంజెస్ తీసుకు వచ్చి పెట్టాము అన్నారు. ఈ రాడికల్ చేంజెస్ తీసుకువచ్చి యింకకు ముందే పెట్టాల్సింది. యింత కాలం ఎందుకు? పంచాయతీల పదవీ కాలాన్ని పొడిగిస్తున్నాము. ఇప్పటికీ వచ్చే సంవత్సరం మార్చివరకు పొడిగించి ఉన్నారు. ఈ అవకాశం లేకుండా యింతకు ముందే చేసి ఈ బిల్లు యింకా త్వరగా యింట్రడ్యూస్ చేసి ఉంటే బాగా ఉండేదని మనవిచేస్తున్నాను. సమితుల విషయంలో యింతకు ముందు అన్ని డిపార్టుమెంటుల వారు ఆ సమితులలో పార్టిసిపేట్ చేసి గ్రామాభివృద్ధికి కావలసిన దోహదం యిస్తూ ఉండేవారు. ఇది ఎందుకు వచ్చినదో గాని యింకకు ముందు ప్రభుత్వం ఉన్నప్పటినుంచి కొన్ని కొన్ని డిపార్టుమెంట్స్‌ను ఈ సమితి తీసివేస్తున్నారు. డాక్టర్స్, యానిమల్ హజ్‌బెండరీ ఒకటొకటి తీసివేస్తున్నారు. ఇక మిగిలినది టీచర్స్ వున్నారు. ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ వున్నది. ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ పైన జిల్లా పరిషత్ కంట్రోల్ ఎక్కువగా ఉంటోంది. వారిని కూడ తీసివేసినందువల్ల సమితులకు పని లేకుండా ఉండే పరిస్థితి వచ్చినది. యానిమల్ హజ్‌బెండరీ గాని, పబ్లిక్ రిలేషన్స్ గాని సమితి యొక్క కంట్రోల్‌లో ఉండాలని మనవిచేస్తున్నాము. సమితికి యిచ్చే ఫండ్స్‌లో ఎక్కువ భాగం వారి వేతనభత్యాలకే సరిపోతున్నది. గాని అభ్యుదయ కార్యక్రమాలకు ఏ మాత్రం సరిపోవడం లేదని మనవిచేస్తున్నాను ప్రతి సమితిలో ఉండే పాఠశాలలకు బిల్డింగ్ కట్టి యివ్వడానికి రోడ్స్ మెయిన్ టెనెన్స్‌కు డబ్బు లేకుండా పోతున్నది. పాఠశాల బిల్డింగ్ లేకపోతే పోయింది,

అన్ని పాఠశాలలలో బ్లాక్ బోర్డ్సుకు సమితి అధికారులు డబ్బు యిచ్చే రిస్థితి లేదు. బ్లాక్ బోర్డ్ కూడ లేకుండా గ్రామంలో భిక్షం ఎత్తుకుని పాఠశాల నిర్వహణంలో సాధ్యమయ్యే పని కాదు. పాఠశాల నిర్వహడానికి కావలసిన ఫర్నిచర్, బ్లాక్ బోర్డ్ సమాకూర్చకపోతే పంచాయితీ రాజ్య వ్యవస్థ నిరుపయోగం అవుతుంది. స్టాఫ్ కూడ సమితి యొక్క పూర్తి కంట్రోల్‌లో ఉండడ లేదు. పేరెంట్స్ డిపార్ట్‌మెంట్ యొక్క కంట్రోల్ సగం, సమితి యొక్క కంట్రోల్ సగం ఉంటోంది వారెవరు పిటికి విషయం చెప్పకుండా పేరెంట్ డిపార్ట్‌మెంట్‌కు జవాబు చెప్పుకుంటూము అంటున్నారు, సమితిలో పని చేసుకుండా ఉంటున్నాడు. సమితిలో యింకుము. కమ్యూనిటీకి డెవలప్‌మెంట్ ఫండ్స్ యిస్తూ ఉండే వారు. అవి చాలా తగ్గిపోయి నామ మాత్రంగా యిస్తున్నారు. సమితి గాని జిల్లా పరిషత్ గాని గ్రామాలలో అభ్యుదయ కార్యక్రమాలు తీసుకోవాలంటే సమితికి ఫండ్స్ లేకుండా యిటువంటి కార్యక్రమాలు చేట్టలేని స్థితిలో ఉన్నారనేది అందరు అంగీకరిస్తూనే ఉన్నారు. సమితికి ఫండ్స్ ఎక్కువగా కేటాయిస్తే వారు అభ్యుదయ కార్యక్రమాలు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

14 పర్సంట్ గాని, 5 పర్సంట్ గాని రిజర్వేషన్స్ చాలవు అని మనవి చేస్తున్నాను. మిగిలిన వెనుకబడిన వర్గాలకు, వెనుకబడిన జాతులకు ముఖ్యంగా మైనారిటి కమ్యూనిటీస్‌కు ప్రాతినిధ్యం లేదు. కాబట్టి వారికి కూడ యిందులో ప్రాతినిధ్యం కల్పిస్తేనే వెనుకబడిన వారికి నిజమైన సహాయం చేస్తాము. పంచాయితీ రాజ్య వ్యవస్థలో భాగస్వాములుగా చేర్చుకోగలము అని మనవి చేస్తున్నాము రెవెన్యూ అధికారులు సమితులు, జిల్లా పరిషత్‌లతో సమన్వయ కృషి చేయాలనే సూచన వున్నది, శాసిల్దారు సమితి మీటింగు వరకు ఎటెండ్ కావడ మాత్రమే మంత్రిగారు తీసుకువచ్చారు. అంతటితో ఆగకుండా మిగిలిన కార్యక్రమాలలో భాగస్వాములు అయ్యేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను. సమితి అసెంబ్లీ తాలూకు కాన్‌స్టిట్యూయన్సిగా చేస్తాము అంటున్నారు. ఇంతవరకు రాలేదు. అసెంబ్లీ కాన్‌స్టిట్యూయన్సికి సమానంగా సమితి తీసుకురావాలంటే కష్టసాధ్యం. ఇప్పుడున్న సమితులు 10 ఏళ్లు ఉంటాయి 10 ఏళ్లు అయిన తరువాత కాన్‌స్టిట్యూయన్సి మార్చేటప్పుడు సమితి హెడ్‌క్వార్టర్స్ గవర్నమెంట్ బిల్డింగ్ కట్టుకొన్నది మార్చే అవకాశం ఉండదు సమితులలో పెట్రోల్ జీపులు యిస్తున్నారు. వారికొంత డబ్బు యిస్తారు. లోన్సు కలెక్షన్‌కు పెళ్ళడానికి సరిపోతుంది. బి.డి.ఒ.లు కొన్ని స్థలాలలో వసూలు చేయడానికే సరిపోము. డిసెల్ యింజన్స్ వచ్చాయి. వాటిని ఆ విధంగా ఆల్టర్ చేసి బి.డి.ఒ. గాని, అధికారులు గాని సమితులలో ఎక్కువగా టూర్ చేసి కార్యక్రమం చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలి. సమితి వరకు డైరక్టు ఎలక్షన్స్ తీసుకువచ్చారు. జిల్లా పరిషత్తుకు ఇండైరక్టు ఎలక్షన్ పెట్టారు. అది ఎంతమాత్రం సమంజసం కాదు. జిల్లా పరిషత్‌కు కూడ డైరక్టు ఎలక్షన్ పెడితే న్యాయం చేసినవాళ్ళం అవుతామని మనవిచేస్తున్నాను. పార్టిబైజ్ ఎలక్షన్ పెడితే చాల మంచిది. పార్టీ తరఫున కూడ సింబల్ యిచ్చి ఎలక్షన్స్ పెట్టాలని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిపెచ్. వెంకటశేషారెడ్డి (సర్వేపల్లి):—పంచాయితీరాజ్ శాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన ఈ ఎమెండ్‌మెంట్ బిల్లును బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. 1959 సంవత్సరంలో పంచాయితీరాజ్ స్థాపించినప్పుడు అనేక నిధులు కేటాయించడం జరిగింది. ఆరోజు ప్లానింగ్ శాఖామాత్యులు, పంచాయితీ రాజ్ శాఖామాత్యులుగా ఉన్న చెన్నారెడ్డిగారి నాయకత్వాన మూడు పువ్వులు ఆరు కాయలుగా పంచాయితీరాజ్ విస్తృత పరచి ప్రజాప్రాతినిధ్యం పైన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇటీవల మారిన పరిస్థితులలో ముగ్గురు ముఖ్యమంత్రులు ఈ అధికారాలు కలెక్టరులకు ధారాదత్తం చేసి ఏ అభివృద్ధి కార్యక్రమానికి గ్రాంట్స్ కేటాయించకుండా పంచాయితీరాజ్‌ను నాశనం చేయడం జరిగింది

6-40 p m

అధ్యక్షా మీకు ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. ఆ మంత్రిమండలిలో సభ్యులుగా వున్న శ్రీరామమూర్తిగారు, యీ పంచాయితీరాజ్యం నాశనానికి కారణమయిన ప్రభుత్వంలో మంత్రిగా వుండినవారు, ఇరవై సంవత్సరాలు అనేక అధికారాలు అనుభవించి, బలహీనవర్గాల వారిని వెనక్కు నడిపించి యీరోజున వారు ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని చెప్పడం—గురివిందగింజ తనకింద నలుపు నెరగదు అన్న సామెతను గుర్తుకు తెస్తున్నారు. ఇది చాల శోచనీయమైన విషయం. ఆయన మంత్రిగా వుండగా, యీ హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాల వారికేమీ సేవ చెయ్యలేదు ఏనాడూ వారు అందుకు పాటుపడలేదు. ఈనాడు మంత్రిపదవి పోయి, ప్రతిపక్షంలోకి పోయి ఆ విధంగా మాట్లాడడం మంచిదికాదనే సంగతి గుర్తించమని మనవిజేస్తున్నాను. జనతాపార్టీ నాయకులు వెంకయ్యనాయుడు గారు, జైపాల్ రెడ్డిగారు—మేము రాడికల్‌గా ముందు వుంటాము అని చెప్పారు. మాతో ఎవరూ పోటీ చెయ్యలేరు-అని కూడా వారు అన్నారు సవాల్‌కు ప్రసిసవాల్ విసిరారు. నిన్న వోటింగు జరిగినప్పుడు వారి పార్టీ మూడు ముక్కలుగా అయినదనే సంగతి గుర్తించవలందిగా వారికి మనవిజేస్తున్నాను. జనతాపార్టీ అంతా ఒకటిగా వోటు చేయలేదు కొంతమంది అనుకూలంగాను, కొంతమంది ప్రతికూలంగాను, కొంతమంది తటస్థంగాను వోటు చేశారు. అందువలన వారు తాము రాడికల్‌గా ఉన్నామని చెప్పడం శోచనీయం. ఆరునెలల సమయంలోనే ప్రగతిశీల భావాలుగల, ఎంతో అనుభవం గల మంత్రి చెన్నారెడ్డిగారు, అశోక్ మెహతా కమిటీ సిఫార్సులకు దగ్గరగా, గ్రామస్థాయిలో పరిపాలన సమర్థవంతంగా నడపడానికి వీలుగా యీ సవరణలు తీసుకురావడం జరిగింది. ప్రత్యక్షంగా ఎన్నికలలో పాల్గొని అక్కడ అధికారంలోకి రావడానికి అవకాశం కల్పించారు. ఇది నిజమైన ప్రజాస్వామ్యానికి ఉదాహరణ అని నేను మనవిజేస్తున్నాను. ప్రతి ఒక్కరూ విస్తృతస్థాయిలో యీ ఎన్నికలలో పాల్గొనడానికి అవకాశం ఉంటుంది. అలాగే కౌన్సిలర్స్ గురించి కూడా, అలాగే పంచాయతి అధ్యక్షులను సమితులలో ఎక్స్‌అఫిషియో సభ్యులుగా చేర్చమని నేను మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే నిధులుకూడా పిరికి ఎక్కువ వుండేట్లు చూడాలి. అలాగే కో-ఆపరేటివ్ సొసైటీస్ నుంచి ఎన్నికయిన ప్రతినిధులకు యిందులో ప్రాతినిధ్యం యివ్వడం కొత్త విషయం;

ఇన్ని మంచి అంశాలతో, ప్రజలకు ఉపయోగపడే విధంగా దీనిని ప్రవేశపెట్టిన పంచాయతీ రాజ్ మంత్రిగారికి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశం కర్మ (ఇచ్ఛాపురం):—అధ్యక్షా, ఈ పంచాయతీరాజ్ సమితుల సవరణ బిల్లు సందర్భంలో రెండు నిమిషాలు మాత్రం మాట్లాడదలచుకున్నాను. నేను సమితి ప్రెసిడెంటుగా చేసినప్పుడు వచ్చిన కొన్ని అనుభవాలు మంత్రిగారి దృష్టికి తెస్తాను. పంచాయతీ సమితుల చట్టం ఇంతకుముందు అమల్లో వుందిగాని, ఆచరణలో మాత్రం అంత మంచి ఫలితాలు సాధించే విధంగా మాత్రం లేదు. కొన్ని కార్యక్రమాల అమలులో కొంత చెడుగు వుంది. విద్యావిధానం చూస్తే నాటికి 60 స్కూల్సుకు బిల్డింగ్సు వుండవు. బిల్డింగ్సు వుంటే మాస్టర్సు వుండరు, మాస్టర్సు వుంటే పిల్లలు వుండరు; దీనికి బాధ్యులు ఎవరు? అనేది గమనిస్తే చాలా పెద్ద గ్రామాలలో ఆ స్కూల్సు కంట్రోల్ చేసేది—బి.డి.ఓ, ఇ.ఓ ఎడ్యుకేషన్, వారి కంట్రోల్ వుండి, పరిస్థితి యీ విధంగావుంది. చాలాచోట్ల స్కూలు బిల్డింగు నిర్మాణానికి అక్కడ కంటిగ్బ్యూషన్ యిచ్చే పరిస్థితి వుండదు. అందుకని నేనొక సూచన చేస్తాను. చిన్న గ్రామాలలో రేకులతో, చౌక సామానుతో పందిరిగా వేసి రెండు మూడు వేలు ఖర్చు పెట్టి చేస్తే కొంత పరిస్థితి బాగుపడుతుంది. అక్కడ ఎలాగూ పెద్ద భవనం నిర్మించే పరిస్థితి లేదు. అందువలన ఆ విధంగా నయినా చేయమని సూచిస్తున్నాను.

ఇక జిల్లా పరిషత్తు రోడ్లు, ఉదాహరణకు సెలవంక రోడ్డు వుంది. అది అక్కడ 15 సం.ల నుంచి మరమ్మతు చేస్తున్నారు. మనుషులు, బళ్లు నడిచే పరిస్థితి లేదు. ఇంజనీరింగు డిపార్టుమెంటును భోగట్టా చేస్తే ఆ చివర, యీ చివర కాంట్రాక్టర్సు వస్తున్నారు, సెంటరుకు మాత్రం రావడం లేదు అంటున్నారు. సమితి రోడ్ల విషయంలో కూడా గ్రాంట్సు తక్కువగావున్నాయి. 68లో సైక్లోన్ వచ్చింది రోడ్లన్నీ పాడైనాయి. మా తాలూకాలోని ఇరవై రోడ్లలో పది రోడ్లు మరమ్మత్తు చేశారు. తక్కినవది రోడ్లు మరమ్మతు లేకుండా వున్నాయి. ఇంజనీరింగు డిపార్టుమెంటును అడిగితే మాకు తగినంత గ్రాంటు లేదు, మాకు గ్రాంట్సు కల్పించండి, మేము చేస్తాము అని తిరిగి మాకే చెబుతున్నారు. ఇంతకుముందు మిత్రులు చెప్పినట్లుగా, అక్కడ తగిన గ్రాంట్సు లేవు, వున్నది స్టాఫ్ మెయిన్‌టెనెన్స్‌కే సరిపోతున్నది. డెవలపుమెంట్ కార్యక్రమాలు చేపట్టడానికి ఎటువంటి అవకాశమూ లేదు. అందువలన, గ్రాంట్సు పెంచించి సమితులు తగిన అభివృద్ధికార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం కల్పించవలసిందిగా మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ధనరాజు (ఆచంట) :—అధ్యక్షా, ఈ బిల్లు ప్రవేశపెట్టినందుకు 6-50 p. m.
మంత్రివర్యులు బాగారెడ్డిగారిని అభినందిస్తున్నారు. 14 హరిజనులకు రిజర్వేషను చేయడం విషయమై ఎన్నో వాదోపవాదలు జరిగిగాయి. వరదల కారణంగా ఇప్పుడే నేను రావడం జరిగింది. నిన్ననే శాసన సభలో పంచాయితీ బిల్లు ఆమోదించినట్లు వార్త వినగానే ప్రజలందరూ ఎంతో సంతోషించడం

జరిగింది. బాగారెడ్డి గారిని వారు అభినందించడం జరిగింది. ఈ బిల్లును ఆమోదించిన వారు తమ నియోజక వర్గాలకు వెళ్లినప్పుడు వారే తెలుసుకుంటారు. ప్రజల ధోరణి ఏ విధంగా ఉందో. రిజర్వేషను అనేది మాకు ఎవరి దయవల్లనో వచ్చిందికాదు. ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని విషయాలలోను శాసన సభ నియోజక వర్గాలలోను హరిజనులకు రిజర్వేషను ఉండాలని ప్రతిపాదించి ఉన్నాడు అందువల్లనే మీ మధ్య మేము 60 మందిమి ఈ నాడు కూర్చోగలిగి ఉన్నాము. ఇటువంటి మహా భాగ్యం ఆ నాడు ఆ మహానుభావుడు సృష్టించకపోతే మేము ఇక్కడ ఉండేవారం కాదు. ఇక్కడ 50-60 మంది హరిజనులు శాసన సభ్యులుగా ఉన్నప్పటికి 14 శాతం రిజర్వేషను విషయంలో ఇంత వాదోపవాదాలు జరుగుతున్నాయంటే మా దురదృష్టమని విచారిస్తున్నాను. 31 సంవత్సరాలుగా పంచాయతీ రాజ్ వ్యవస్థ జరిగింది. సర్పంచ్‌లను మేమే ఎన్నుకున్నాం నిష్పక్షపాతంగా చెప్పాలంటే గ్రామాలలో హరిజనవాడలు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుంది. గ్రామాలలో బలహీన వర్గాలకు చెందిన స్త్రీలు పడుతున్న బాధలు చెప్పలేము. వర్షం కురుస్తున్నప్పటికి ఒక హరిజన స్త్రీ ఫర్లాంగు రెండు ఫర్లాంగులు వర్షంలో బావికి వెళ్లి బిందెడు నీళ్లు తెచ్చి ఇంట్లో పెడితే తెచ్చిన నీళ్లు కాళ్లు కడుక్కోడానికి సరిపోని పరిస్థితి ఉంది. అటువంటి వారికి కొంత సహకారం ఇచ్చి ముందుకు తీసుకురావాలంటే ఇంత వాదోపవాదాలు జరగడం విచారకరమైన విషయం. రిజర్వేషను విషయమై అందరూ మాట్లాడారు నేను అంతగా మాట్లాడవలసిన అవసరం లేదు. ఈ బిల్లు తెచ్చినందుకు బాగారెడ్డి గారికి తీర్మిర్తి చిరస్థాయిగా ఉండిపోతుందని చెబుతున్నాను. జిల్లా పరిషత్తులలో కూడా తెలంగాణాకు ఒకటి, రాయలసీమలో ఒకటి, కోస్తా ప్రాంతంలో ఒకటి హరిజనులకు రిజర్వు చేయాలని కోరుకుంటున్నాను. ఆరుమాసాలైన తరువాత నాకీ అవకాశం కల్పించిన అధ్యక్షులవారికి హృదయపూర్వక నమస్కారములు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ బి. నిరంజనరావు :— అధ్యక్షా, ఈ బిల్లు, (శ్రీ బాగారెడ్డి గారు చెప్పినట్లు, విప్లవాత్మకమైన బిల్లు. ఈ బిల్లు చట్టమైన తరువాత 16 వేల మంది గ్రామ పంచాయతీ అధ్యక్షులకు సమితులలో సంబంధం లేకుండా పోతుంది. ఆ విధంగా ఇది విప్లవాత్మకమైనదే. బాగారెడ్డి గారికి ప్రక్కనే కూర్చున్న మంత్రి గారు సెంట్రల్ బ్యాంకుకు డెలిగేటుగా పోవడానికి క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ ప్రసిడెంటే పోవాలి, మరొకరికి డెలిగేటుగా ఉండకూడదు అన్నారు. ప్రతి గ్రామంలోను గ్రామ పంచాయతీతోబాటు కోఆపరేటివ్ సొసైటీలున్నాయి. సహకార సంఘం ప్రసిడెంటు సెంట్రల్ బాంకుకుపోవడానికి ఇదివరకున్న డెలిగేటు పద్ధతి తీసివేశారు. ఆయనకే అధికారం ఇచ్చారు అదే విధంగా గ్రామ పంచాయతీకి చేశారు. మరొక విధంగా కూడా ఈ బిల్లు విప్లవాత్మకమైనది. 20 సంవత్సరాలుగా ఎస్.ఎస్.ఎస్ కార్యక్రమాలు కాని సి.డి కార్యక్రమాలు కాని వచ్చినప్పటినుంచి పంచాయతీ సమితులకు పంచాయతీలకు ఉంటున్న లింక్ ఒక్కసారి స్క్రాపు చేసిపారేశారు. ఇదివరకు ఏ కొంచమైనా కోఆర్డినేషను ఉంటే అది పోతుంది. ఆ విధంగా కూడా ఇది విప్లవాత్మకమైనదే

ఎక్కడైతే లింక్ అవసరమో, అంటే పంచాయతీకి సమితికి, అది లేకుండా చేస్తున్నారు. ఎక్కడైతే అనవసరమో, అంటే సమితికి జిల్లా పరిషత్తుకు అక్కడ లింక్ ఉంచుతున్నారు. ఇది నిజంగా విప్లవాత్మకమైనది. వారి మాట వారికే చెల్లుబాటు అవుతుంది. పార్టీకి సంబంధించిన రాగ ద్వేషాలతో సంబంధించి నేను మాట్లాడడం లేదు. పంచాయతీ సభ్యులు వచ్చినప్పటి నుంచి నేను పంచాయతీ సమితి అధ్యక్షునిగా పనిచేశాను. స్టేటు ఛాంబరు సెక్రటరీగా అనేక రాష్ట్రాలు తిరిగి చూశాను. నాకు ఉన్న అనుభవంతో చెప్పాలంటే, ఈ బిల్లు చాలా దురదృష్టకరమైనది. రిజర్వేషన్లు గురించి కాదు, ఇవ్వండి ఇవ్వకపోతే. దానిని గురించి పెద్దగా భేదాభిప్రాయం లేదు. అసలు ఈ సెక్రటరీ సిస్టం ఎందుకు వచ్చింది ? పంచాయితీకి పంచాయతీ సమితికి జిల్లా పరిషత్తుకు లింక్ ఏ సందర్భంలో పెట్టారు ? దానిని డిలింక్ చేయవలసిన ప్రత్యేక కారణాలు ఏమి ఉన్నాయి ? ఈ విషయమై మంత్రి గారు ఏమీ చెప్పలేదు. ఒకటి చెప్పారు. పంచాయతీ సమితి అధ్యక్షులుగా ఎన్నిక కావడానికి మేము కూడా కాంక్షలు పెట్టాము. డబ్బు దుర్వినియోగమైంది. పంచాయతీ సమితి అధ్యక్షుని ఎన్నిక నేరుగా జరగాలని పెట్టడంతో ఆ దోషం పోతుంది. పంచాయతీ సమితి అధ్యక్షుని ఎన్నికకు కాంపులు పెడుతున్నారు, పంచాయతీ అధ్యక్షులు సమితి అధ్యక్షులు ఒక వెస్టెడ్ ఇంటరెస్ట్‌గా డెవలపు అవుతారు, అందువల్ల డిలింక్ చేస్తున్నాం అనడానికి కూడా లేదు. పంచాయతీ అధ్యక్షుని నేరుగా ఎన్నిక చేస్తున్నారు. సమితి అధ్యక్షుని నేరుగా చేస్తున్నారు. అందువల్ల వెస్టెడ్ ఇంటరెస్ట్ పెరిగే అవకాశం లేదు. ఎందువల్ల ఈ విధంగా డిలింక్ చేస్తున్నారనేది ఆ సైడ్ నుంచి ఎవరూ చెప్పలేదు. 1958 వరకు మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలలో గ్రామసీమలలో ఖర్చుపెట్టవలసినంత డబ్బు ఖర్చు పెట్టలేక పోయారు. దానికి కారణం నాన్ – అఫీషియల్స్‌ను అఫీషియల్స్‌తో కలుపలేకపోయాం. కలిపే మార్గం కనిపించలేదు. మొట్టమొదటి సారిగా ఎడ్వైజరీ కమిటీలని వచ్చాయి. వాటికి ఆర్.డి.వోలను అధ్యక్షులుగా పెట్టి అక్కడ ఉన్న సర్పంచ్‌లలో ఒకరిని వైస్ ప్రెసిడెంటు చేసి కార్యక్రమాలు జరుపుతూ వచ్చారు. వారి తీర్మానాలు మాండేటరీ చేయడం కూడా జరిగింది. అప్పుడు బలవంతరాయి మెహతా కమిటీ ఈ విషయాలన్నీ బాగా చర్చించి ఇంతకంటె ఎఫెక్టివ్‌గా నాన్-అఫీషియల్ ఇన్‌వాల్వ్‌మెంటు చేయాలి కనుక సెక్రటరీ సిస్టం ఇన్‌వాల్వ్ చేశారు. అనేక రాష్ట్రాలలో పంచాయితీల చట్టం, పంచాయితుల సమితుల చట్టం చేసినప్పుడు పంచాయతీ అధ్యక్షులను పంచాయతీ సమితి మెంబర్లుగా చేయడం జరిగింది. మన రాష్ట్రంలో వుంది, మద్రాసులో వుంది, బీహారులో వుంది, రాజస్థానులో వుంది, యు.పి.లో వుంది, ఒరిస్సాలో వుంది, దాదాపు భారతదేశంలో సగం జనాభా గలిగిన ఈ రాష్ట్రాలలో వున్న పంచాయతీ అధ్యక్షులు సమితులలో సభ్యులుగా వున్నారు. మహారాష్ట్రలో పంచాయితీ మెంబర్స్ ప్రెసిడెంటును నేరుగా ఎన్నుకొని కౌన్సిలర్స్‌తో కలిపి ఎలక్టోరోల్ కాలేజిని ఏర్పాటు చేశారు. గుజరాత్‌లో సర్పంచ్‌ల నుండి ఎలక్టోరోల్ కాలేజి సమితి ప్రెసిడెంటును ఎన్నుకుంటున్నది. యం.పి.లో, పంజాబులోవున్న పంచాయతీలు సమితి ప్రెసిడెంటును

ఎన్ను కొంటున్నారు. హిమాచల్ ప్రదేశ్ లో డైరెక్టుగా నామినేట్ చేశారు కర్నాటక మహారాష్ట్ర తప్పితే దేశం మొత్తం యూనిఫారమ్ గా వున్న పద్ధతిని మరచి, గ్రామాలన్నీ యూనిట్ గా, గ్రామాలను బేస్ గా తీసుకొని డెవలప్ మెంటు కార్యక్రమాలు చేసేటప్పుడు పంచాయతీ అధ్యక్షులను సమితికి సంబంధం లేకుండా చేస్తే ఏ విధంగా అభివృద్ధి సాధించడం సాధ్యమవుతుందో నాకు అర్థం
7-00 p. m, కావడం లేదు. ఒక గ్రామంలో పాఠశాల పెట్టాలన్నా, వెటర్నరీ డిస్పెన్సరీ పెట్టాలన్నా గ్రామ హెడ్ తో సమితి ప్రెసిడెంటుకు, సిబ్బందికి కూడా సంబంధం వుంటుంది ఈ విధంగా డీలికింగ్స్ జరిపితే లాభం వుంటుందని మీరు కన్విన్స్ చేస్తే మేము సంతృప్తి పడతాము. కాని ఇప్పుడు ప్రభుత్వం చెప్పే డీలికింగ్ చాలా ప్రమాదమైనది. పంచాయతీలను ఏర్పాటు చేసేటప్పుడు కాన్స్టిట్యూయంట్ ఎసంబ్లీలో బ్రహ్మాండమైన చర్చ జరిగింది. పంచాయతీలను డాక్టర్ అంబేద్కర్ వ్యతిరేకిస్తూ చెప్పిన మాటలను మీకు చదివి వినిపిస్తాను. "I hold that these village republics have been the ruination of India. I am therefore surprised that those who condemned provincialism and communalism have come forward as champions of the village. What is a village but a sink of localism, a den of ignorance, narrow-mindedness and communalism? I am glad that the Draft Constitution has discarded the village and adopted the individual as its unit". ఇది వారి అభిప్రాయం దీనిని ఆనాడు అనంతశయనం అయ్యంగార్, టంగుటూరి ప్రకాశంపంతులుగారు, జవహర్ లాల్ నెహ్రూ వ్యతిరేకించి భారతదేశం డెవలప్ కావాలంటే ఇండివిడ్యువల్స్ యూనిట్ కాదు, గ్రామ పంచాయితి యాజ్ ఎ యూనిట్ గా తీసుకోవాలన్నారు. భారతదేశం అంటే 80 పర్సంట్ మంది గ్రామాలలో నివసిస్తున్నారు. భారతదేశం డెవలప్ మెంట్ అంటే గ్రామాల డెవలప్ మెంట్ అన్నమాట. అప్పుడు వున్న గ్రామ పంచాయితీ వ్యవస్థ గురించి చాలా సభలలో, కమిటీలలో కోట్ చేయడం జరిగింది. Charles Mcgraffer అనే యూరేపియన్ గ్రామీణ వ్యవస్థ గురించి చెప్పిన మాటలు కాన్స్టిట్యూయంట్ అసంబ్లి చర్చలలో కూడా వచ్చింది. "Glorious tributes were paid to the system of Gram Panchayats. The village units are really republics, largely having nearly everything; they want within themselves and independent of any foreign relations. They seem to lose where nothing is lost." This is a very glorious tribute. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గ్రామ పంచాయతీల యొక్క స్టేటస్ ను పెంచాలని ప్రయత్నం చేశారు. ఈ రోజు మన ప్రభుత్వం గ్రామ పంచాయతీలను డిలిమిట్ చేయడం వల్ల ఏ విధంగా డెవలప్ అవుతుందని అడుగుతున్నాను. డెవలప్ మెంట్ యాక్టివిటీస్ జిల్లా పరిషత్తు నుండి సమితికి, సమితి నుండి పంచాయితీకి రావాలి. ఈ విధంగా బిల్లు వున్నప్పుడు అది ఏవిధంగా సాధ్యమవుతుందని అడుగుతున్నాను. ఇప్పటికైనా ఆలస్యం కాలేదు. ప్రభుత్వం ప్రిస్టేజ్ కి పోకుండా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. 16 వేల మంది గ్రామ పంచాయతీ అధ్యక్షులకు డెవలప్ మెంట్ కార్యక్రమాలలో ఇన్వాల్వ్ చేయకపోతే, వుయ్ ఆర్ లూజింగ్ దెమ్ టు వన్ స్ట్రోక్ ఆఫ్ దిస్ యాక్ట్. మొన్ననే అమరనాథరెడ్డిగారు చేశారు. క్రెడిట్

సొసైటి పెట్టిసిడెంటును ఎవెక్ట్ సొసైటీలో పెట్టారు. దానికి దీనికి ఎందుకు తేడా చూపాలని అడుగుతున్నాను. రెండూ గ్రామాలలోనే వుంటునప్పుడు తేడా ఎందుకు చూపుతున్నారని అడుగుతున్నాను. దీనిని బట్టి మాకు అర్థం అవుతున్నది ప్రభుత్వం రెండు నాల్కలతో వ్యవహరిస్తున్నదని. మీరు చేయ దలచుకుంటే జిల్లా పరిషత్తును కూడా డిలిమిట్ చేయండి జిల్లా పరిషత్తుకు ఒక పద్ధతి, సమితికి ఒక పద్ధతి. పంచాయితీకి ఒక పద్ధతి పెడితే ప్రజలు డౌట్ చేస్తారు ఇందులో రెండు క్లాజులు వున్నాయి. లా డిపార్టుమెంటువారు పరిశుత్వానికి ఏమి సలహా ఇచ్చారో నాకు అర్థం కావడం లేదు కాని నిన్న రాత్రి ఎన్నిసార్లు చెప్పినా మంత్రిగారు వి'ంచుకోలేదు. మంత్రిగారిని మరొక్కసారి చదవవలసిందిగా కోరుతున్నాను. ఎవరు చదివినా అర్థమవుతుంది. హరిజనులకు రిజర్వేషన్ ఇస్తారా 7, 8 పంచాయితీలు వస్తాయి ఈ 7, 8 పంచాయితీలలో ఎక్కువ జనాభా వున్న పంచాయితీలకు బై రొటేషన్ ఇచ్చినప్పుడు లార్జెస్ట్ జనాభా అని ఎందుకు అనాలి? ఆల్ఫాబెటికల్ ఆర్డర్ పరిశీకారం ఇవ్వండి, ఒకటి నుండి 8 వరకూ ఫస్ట్ టరమ్, 8 నుండి 16 వరకూ సెకండ్ టరమ్. ఈ క్లాజు చదివినన్న కూడా అబ్సర్డు అని చెప్పాను, ఇప్పుడు కూడా అబ్సర్డు అని చెబుతున్నాను దీనిని మంత్రిగారు తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను. సమితిలో వున్న అన్ని పంచాయితీలకు బై రొటేషన్ రిజర్వేషన్ వస్తుందా, అది చెప్పండి. లార్జెస్టు జనాభా వున్న పంచాయితీలనే ఎన్నిక చేస్తామంటారా స్టిక్ ఆన్ టు దట్. ఒకసారి ఎక్కువ జనాభా, ఒకసారి రొటేషన్ ఏమిటిది? పేజి 8లో ఏమి వ్రాశారో ఒక్కసారి చూడండి.

"In every Panchayat Samithi, out of the total number elected members determined under Section 3-A, fourteen percent thereof (excluding the number reserved for members belonging to the Scheduled Tribes) shall be reserved, by rotation, from term to term for the members belonging to Scheduled Castes in the manner prescribed, so, however, that the Ward in respect of which an elected member is so reserved shall, as far as practicable, be the Ward where the proportion of the population of the S.Cs. to the total population of the Ward is the largest."

ఏ వార్డులో అయితే హైయస్ట్ జనాభా వుంటుందో, ఏ గ్రామ పంచాయితీలో హైయస్ట్ జనాభా వుంటుందో ఆ పంచాయితీని రిజర్వ్ చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం. తరువాత టరమ్‌లో అంతకంటే తక్కువ వున్న జనాభాను ఎన్నిక చేస్తే లార్జెస్ట్ జనాభా ఏమి అవుతుంది? రేవ పేజీలో ఒక జిల్లాలో 14 పర్సంట్ సమితి ప్రెసిడెంటులను రిజర్వ్ చేయాలనుకున్నారు చేయండి. హరిజనులు ఎక్కువ వున్న సమితులను రిజర్వ్ చేయాలా చేయండి, ఇక రొటేషన్ ప్రసక్తి లేదు. హరిజనుల సమితి పరియా మారితే అదీ మారుతుంది. వారి జనాభా తగ్గితే మరొక చోటికి మారుతుంది. ఎలక్షన్ కమిషన్ మారుస్తున్నట్లు మీరూ మార్చండి. రొటేషను

ద్వారా చేయదలచుకుంటే డ్రాఫ్ట్ ది వర్డ్ లాంగ్వేజ్లు పాపులేషను, అధికారం మీ వద్ద వుంచుకుని మీకు అనుకూలమైనట్లుగా చేస్తామంటే ప్రమాదం, ప్రజలు అసహ్యించుకుంటారు, రిజర్వేషను మంచిదే. పంచాయితీలకు, సమితులకు రొటేషను ప్రకారం చేస్తే కాన్స్టేంటుగా ఫ్రిక్షన్ పెరగడానికి అవకాశం వుంటుంది. పది పర్సంట్ హరిజనులు వున్నచోట రొటేషన్ ప్రిన్సిపల్ కాని, లాంగ్వేజ్ జనాభా ప్రిన్సిపల్ గాని లేకుండా చేస్తే 90 పర్సంట్ జనాభా బాధ పడే పరిస్థితి వుంది. పంచాయితీలలో అన్ని కులాలు ఇన్వాల్వ్ అయ్యేట్లు చేయండి. పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు వీకర్ సెక్షనుకు అన్యాయాలు చెయ్యటం లేదని చెప్పడం లేదు. అనేక పంచాయితీ సమితులు జిల్లా పరిషత్తులు కులాన్ని అడ్డంపెట్టుకుని ఉద్యోగాలు ఇచ్చి వీ-ర్ సెక్షనుకు, హరిజనులకు అన్యాయం చేసిన సంఘటనలు వున్నాయి. ఇప్పుడున్న చట్టంలో ఆ ప్రివెన్షన్ను రెక్టిఫై చేయాలి. సమితి ప్రెసిడెంటు కాని, జిల్లా పరిషత్ చైర్మన్గాని పొరబాటు చేస్తే అది జనరల్ బాడీలో పెట్టాలని మేము మీటింగులో చెప్పేవాళ్ళం. నేను ఇవన్నీ భూతల స్వర్గం అని, సర్వతోముఖాభివృద్ధికి కాని, నిత్యకల్యాణం పచ్చతోరణంగా చేస్తాయని కాని చెప్పడం లేదు. 14 పర్సంటు అంటే షెడ్యూల్డ్ కాస్టు వారు ఎక్కువమంది సమితి మెంబర్స్గా వస్తారు.

The Samithi is a larger body having 60 persons-7 or 8 are there whereas in Panchayats the representation of S.Cs. would be 3 to 4. So you are giving to Panchayats ex-officio members. ఆ విధంగా మీ ఆశలు నెరవేరతాయి. లా డిపార్టుమెంటును మందలించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఇలా ఎందుకు డ్రాఫ్ట్ చేశారో మందలించండని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ANNOUNCEMENT

re: Joining of some members in the Congress party (I)

Mr. Deputy Speaker:—I have received letters from 1. Sri B. Gopathrudu, 2. Sri K. Kondal Rao and 3. Sri V. Narayanappala Naidu informing that they have joined the Congress Party (I). I have also received a letter of the Andhra Pradesh Congress Legislature Party (I) informing me that Sri B Gopathrudu, Sri K. Kondal Rao Sri V. Narayanappala Naidu have been admitted into the Congress Party (I).

7-15 p. m. The House now stands adjourned to meet again at 8-30 A.M. tomorrow.

(The House then adjourned to meet again at half past eight of the clock on Friday, the 1st September, 1978.)